PSBH

దుంగా దిలీప్ కుమార్

# ప్రాక్టికల్ ఇంగ్లీష్




## జనరల్ గ్రామర్

415
దిలిప్ - ప్రాక్టికల్
118201

ప్రజాశక్తి బుక్‌హౌస్

# ప్రాక్టికల్ ఇంగ్లీష్

## జనరల్ గ్రామర్


రచన

దుంగా దిలీప్ కుమార్

*B.Sc, M.A(Eng), M.A (Phil), M.A (Soc,), M.Ed.,*



PSBH ప్రజాశక్తి బుక్‌హౌస్

27-30-4, ఆకులవారి వీధి, గవర్నర్‌పేట, రాఘవయ్యపార్కు వద్ద

విజయవాడ - 520 002. ఫోన్ : 9490099202

415
6.5833

PSBH

Title : Practical English
Author : Dunga Dileep Kumar
: Cell No : 9502996321
ప్రచురణ సంఖ్య : 1414
ముద్రణ : ఫిబ్రవరి, 2017
వెల : ₹. 220 /-

ACC No. 11870 1
- 500032

ప్రతులకు

PSBH

ప్రజాశక్తి బుక్‌హౌస్
27-1-54, కారల్‌మార్క్స్ రోడ్, గవర్నర్‌పేట,
విజయవాడ -2, ఫోన్ : 0866 -2577533,

బ్రాంచీలు
విశాఖపట్నం, కాకినాడ, విజయవాడ, గుంటూరు,
ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు.

ముద్రణ
ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, విజయవాడ
website : www.psbh.in
prajasaktipublishinghouse@gmail.com

12627

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | పేరులోనే ఉన్నది పెన్నిధి (Nouns) | 9 |
| 2. | వస్తు సముదాయం - (Noun- Plural) | 13 |
| 3. | బదులుగా వచ్చేవి - Pronoun | 17 |
| 4. | నేటి గురించైనా చెప్పాలంటే? Adjectives | 21 |
| 5. | గమ్మత్తయిన The | 25 |
| 6. | అనగా అనగా ఒక రోజు (Indefinite articles-a/an) | 29 |
| 7. | మంచువలె తెల్లగా (Adjectives-2) | 33 |
| 8. | తేనెకన్న తీయగా (Comparatives) | 37 |
| 9. | ఎక్కడ... ఎప్పుడు...ఎలా? (Adverbs) | 41 |
| 10. | ఇంతకీ ఎక్కడ? Prepositions of place | 45 |
| 11. | కదిలే బొమ్మలు Prepositions of place -2 | 49 |
| 12. | కాలంతో పని Prepositions of time | 53 |
| 13. | General Prepositions | 57 |
| 14. | పదాలు లోపించడం Ellipsis | 61 |
| 15. | విశేషణాలతో Adjective + Preposition | 65 |

| | | |
|---|---|---|
| 16. | విశేషణాలతో - 2 Adjective + Preposition-2 | 69 |
| 17. | విశేషణాలతో - 3 Adjecties + Prepositions-3 | 73 |
| 18. | తోక ప్రశ్నలు Question Tags | 77 |
| 19. | తోక ప్రశ్నలు - 2 Tags-2 | 81 |
| 20. | ప్రశ్నలు కాని ప్రశ్నలు | 84 |
| 21. | ఎంత తరచుగా? Frequency Adverbs | 88 |
| 22. | ప్రశ్నలు వేయడం ఎలా? (Interrogative sentences) | 91 |
| 23. | ప్రశ్నలు వేయడం ఎలా? | 95 |
| 24. | ఇంతకీ విశేషణమా లేక క్రియా విశేషణమా? | 98 |
| 25. | ఎంత? ఎన్ని? Some-any వాడకం | 101 |
| 26. | Some And Any | 104 |
| 27. | Superlative Degree | 108 |
| 28. | Interjection | 111 |
| 29. | ప్రత్యేకమైన విశేషణాలు | 114 |
| 30. | It తో ఉపయోగాలెన్నో? | 118 |
| 31. | Reflexive Pronouns ప్రతిబింబాలు | 122 |
| 32. | Informal English | 126 |
| 33. | Informal English-2 మొదలు లేని వాక్యాలు | 130 |
| 34. | Informal English - 3 | 134 |
| 35. | Informal English - 4 So - వాడకం | 138 |
| 36. | సంఖ్యలు - కొలతలు | 142 |
| 37. | ఆశ్చర్యాలను ప్రకటించటం ఎలా? | 146 |
| 38. | In Order To | 149 |
| 39. | Adverb గా Well | 152 |

| | | |
|---|---|---|
| 40. | '-ed' Adjectives | 155 |
| 41. | 'ed' - Adjectives - 2 | 158 |
| 42. | 'ed' Adjectives - 3 | 161 |
| 43. | It is good that.... | 165 |
| 44. | As if.... | 168 |
| 45. | Either... or ఏదో ఒకటి | 171 |
| 46. | Common Adverbs - 1 Back | 174 |
| 47. | Common Adverbs -2 Down | 177 |
| 48. | Common Adverbs - 3 Off | 180 |
| 49. | రెండు విధాలుగా పనిచేసే One | 184 |
| 50. | రెండు విధాలుగా పనిచేసే One - 2 | 187 |
| 51. | రెండు విధాలుగా పనిచేసే One | 190 |
| 52. | Partives - మొత్తంలో ఓ భాగం | 193 |
| 53. | Partives - 2 | 196 |
| 54. | Partives - 3 సమూహాలు | 199 |
| 55. | Partives - 4 కొలత పాత్రలు | 202 |
| 56. | 'Ing"-Nouns | 205 |
| 57. | ing' Nouns-2 | 207 |
| 58. | 'Ing' Nouns - 3 | 209 |
| 59. | 'Ing" Nouns-4 | 212 |
| 60. | Feeling | 215 |
| 61. | వీటిని లెక్కించలేం Uncount Nouns | 218 |
| 62. | Uncount Nouns -2 | 221 |
| 63. | Uncount Nouns - 3 ఒకే ఒక్కటి | 224 |

| | | |
|---|---|---|
| 64. | Uncount Nouns - 4 Mass Nouns | 227 |
| 65. | Plural Nouns - 1 | 230 |
| 66. | Plural Nouns - 2 | 233 |
| 67. | Plural Nouns - 3 | 236 |
| 68. | Plural Nouns - 4 | 239 |
| 69. | Plural Nouns - 5 | 242 |
| 70. | Plural Nouns - 6 | 245 |
| 71. | Compount Noun | 248 |
| 72. | కొన్ని వర్ణనలు - 1 | 251 |
| 73. | compound adjectives - 1 | 254 |
| 74. | compound adjectives - 2 | 257 |
| 75. | compound adjectives - 3 | 260 |
| 76. | Compound Adjectives - 4 | 263 |
| 77. | Compound Adjectives - 5 | 267 |
| 78. | Compound Adjectives - 6 | 271 |
| 79. | Compound Adjectives - 7 | 274 |
| 80. | ఎత్తును గూర్చి చెప్పడం ఎలా? | 277 |
| 81. | వయసు గూర్చి చెప్పడం ఎలా? | 280 |
| 82. | Some Expressions continued | 283 |
| 83. | Foreign compound adjectives | 286 |
| 84. | Compound nouns-3 - | 289 |
| 85. | Different types of expressions - 1 | 292 |
| 86. | Different types of expressions - 2 | 295 |
| 87. | Different types of expressions - 3 | 298 |
| 88. | Gerunds | 301 |

# ముందుమాట

Ellipses అంటే ఏమిటి?

Partives అని వేటినంటారు?

Ing - Nouns వాడకం ఎలా?

one - way, grey - haired people మొదలైన పద సమూహాల వ్యాకరణ విశేషాలేమిటి?

Informal English వాడుకలో మెళకువలేమిటి?

ఇలాంటివే మరెన్నో విశేషాలను వివరించే పుస్తకమే "ప్రాక్టికల్ ఇంగ్లీష్'. ఆంధ్రభూమి పత్రికలో రెండు సంవత్సరాల సుదీర్ఘకాలం ధారావాహికంగా ప్రచురించబడిన వ్యాసాల సంపుటి ఇది. బోధనా రంగంలో విశేష అనుభవం కలిగిన దిలీప్ గారు నిత్యజీవితంలో ఇంగ్లీషు భాష ఉపయోగాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకంగా పరిశీలించి ఈ వ్యాసాలను రూపొందించారు. రోజురోజుకీ ఇంగ్లీషు ప్రాధాన్యత పెరుగుతున్న విషయం పాఠకుల గ్రహింపులో ఉన్నదే. తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయాలన్నా, మాట్లాడాలన్నా ప్రత్యేక సాధన అవసరమే. అపారమైన ఇంగ్లీషు భాషా సంపద అంతా అందుకోగలగడం సాధ్యం కాని పని. అందుకనే రోజూవారీ వ్యవహారాల్లో తప్పని సరిగా ఉపయోగించే ఇంగ్లీషు పదాలను, పద సమూహాలను ఉపయోగించి సరళ సుబోధకంగా దిలీప్ గారు ఈ పుస్తకంలో వివరించారు. ఇంగ్లీషు భాషపై పట్టు సాధించాలనే విద్యార్థులకు చక్కగా ఈ పుస్తకం ఉపయోగపడుతుంది. ఈ పుస్తకాన్ని పాఠకులు ఆదరిస్తారని ఆశిస్తున్నాం.

- ప్రజాశక్తి బుక్ హౌస్

1




# పేరులోనే ఉన్నది పెన్నిధి (Nouns)

What Lovely things.
They hand hath made;
The smooth plumed bird
In its emerald shade,
The seed of the grass,
The speck of stone
Which the way faring ant
stirs and hastes on!

ఇందులో కవి, ఈ ప్రపంచంలో కన్పించే అనేకానేక వింతలకు, ఆ సృష్టికర్తను కొనియాడతాడు.

ఆదిలో మానవుడు, తన చుట్టూ ఉన్న వస్తువులను తాను గుర్తించడానికి, ఇతరులకు తెలియజేయడానికి వీలుగా, వాటికి వేరు వేరు పేర్లు పెట్టాడు. కొన్నింటికి అవి చేసే శబ్దాలను పట్టి పేరుపెట్టడం జరిగిందని అంటారు. అందుకే snake అనే పదంలో, పాము కొట్టే 'బుస' శబ్దం లీలగా గోచరిస్తే, Water అనేది ఎక్కువ భాషలలో దాని ద్రవ లక్షణాన్ని తెలియజేస్తుంది. పై పద్యంలో వచ్చిన birds, grass, stone, ant మొదలైన వాటన్నిటిని Common Nouns అనవచ్చు. ఇటువంటివే river, mountain, tree, animal, house, town, man, woman మొదలైనవన్నీ. ఇంగ్లీషుకున్న గొప్ప గుణం ఏమంటే, ఎన్నో భాషల నుండి పదాలను తనలో కలిపేసుకొంది. అందుకే అదంత విస్తృతమైంది. దాదాపు 120 భాషలలోని పదాలు ఇప్పుడు ఇంగ్లీషులో కన్పిస్తున్నాయి.

మచ్చుకు.

| పదం | భాష |
|---|---|
| garage | - French |
| tea | - Chinese |
| mosque | - Arabic |
| rickshaw | - Japanese |
| coffee | - Turkish |
| igloo | - Eskimos |
| ranh | - Spanish |
| blitz | - German |
| sputnik | - Russian |
| bamboo | - Malay |

అదే విధంగా, మన భాషలలోని, హిందీ నుండి Raja, Mahout అనే పదాలు, మళయాళం నుండి coir అనే పదం ఇంగ్లీషులో ప్రవేశిస్తే, తెలుగులోని పందికొక్కు ఇంగ్లీషులో bandicoot అయింది.

అయితే పై పేర్లన్నీ వేరు వేరు జాతులను సూచిస్తే, కొన్ని ప్రత్యేకమైన వాటిని సూచించే పదాలు అవసరం అయింది. అలా, ప్రత్యేకంగా ఒక మనిషిగాని, ఒక స్థలం గాని, ఒక వస్తువునకు గాని చెందునట్టి పేర్లనే proper Nouns అని అంటారు. చూడండి, boy అనేది ఎంత మందినో సూచించినా Rama అనేది ఒక్కరిని మాత్రమే తెలియజేస్తుంది. ఇటువంటి వాటిలో ముందు Geographical names తీసుకొంటే Asia, Africa అనే ఖండాల పేర్లు, India, Japan అనే దేశాల పేర్లు, London, NewYork, New Delhi అనే నగరాలు, The Godavari, The Narmada అనే నదులు, The Aravali, The Neelgiri అనే పర్వతాలతో పాటు, The Andaman and Nicobar Islands అనే దీవులు, The Pacific అనే సముద్రాలు, అనే కాలువల పేర్లు - ఇలా వరుసగా చెప్పు కుంటూ పోతుంటే ఎన్నో ఎన్నెన్నో...

ఈ proper Nouns లో విశేషమేమంటే వీటి మొదటి అక్షరం Capital Letter అవుతుంది. ఏదో ఒక్కరినో, లేదా ఒక్క దానినో మాత్రమే. సూచిస్తుంది కదా - అందుకని.

అయితే ఇక్కడ ప్రత్యేకంగా గుర్తుంచుకోవలసిందే మంటే, Proper Nounsను descriptive sense లో ఉపయోగించి నట్లైతే, అది Common Noun అవుతుంది. Shakespeare is the greatest dramatist of England. (proper noun) ఈ రెండో వాక్యంలో Shakespeare అనేది ఒక గొప్ప నాటకకర్తను సూచిస్తుంది. కనుక అది Common Noun.

అలాగే calendar items కొన్ని ఉన్నాయి.

Sankranthi, Good Friday, Independence Day మొదలైన పండుగల పేర్లు, నెలల పేర్లు, వారాల పేర్లు – ఇవన్నీ కూడా proper nouns జాబితాలోనికే వస్తాయి.
ఘన, ద్రవ, వాయు పదార్థాలైన Material Nouns అన్నీ Non-count లెక్కలోనికే వస్తాయి.
Ice, sand, clay, chalk, coal, mud, gold, silver, milk, water, oil మొదలైనవన్నీ ఇటువంటివే.
అయితే కొన్ని countableగా కూడా ఉపయోగపడ్డాయి.

| **Uncountable** | **Countable** |
|---|---|
| 1) I'm going out to buy a **paper** | paper is made from wood |
| 2) I'll have a (cup of) **coffee,** please. | Did you remember to buy **coffee?** |

అయితే ఈ క్రింది Non-count Nounsను, మనం కొన్ని పదాలు ముందు చేర్చడం ద్వారా Count Nouns చేయవచ్చు.

| **Uncountable** | **Countable** |
|---|---|
| advice | - a piece of advice |
| luck | - a stroke of luck |
| lightning | - a flash of lightning |
| Thunder | - a clap of thunder |

ఇకపోతే మరికొన్ని వస్తువులు గాని, జంతువులు గాని, చెట్లు గాని, చివరకు మనుష్యులు గాని సమూహాలుగానే గుర్తింప బడతారు. ఇటువంటివే collective Nouns, పశువుల మంద, తోడేళ్ళ గుంపు అటు వంటివే.

**a herd of** cattle/deer/goats/swine
**a pack of** hounds/wolves/asses jackals
**a swarm** of bees/ants/Locusts/flies
**a shoal** of fish, a flock of sheep,
అలాగే **a groove of** trees, a bouquet of flowers.
a mob of people
a gang of criminals
a bunch of crooks

ఇంతకీ ఇవన్నీ మన కళ్ళెదురుగా ఉండే వస్తువుల పేర్లే. మరి ఇంతకీ వ్యక్తుల గుణాలు, భావాలు, అను భూతులు ఇవేవీ కంటికి కన్పించవు గదా! వీటి పేర్లను కూడా Nouns అనే అన్నా. వాటి విభాగం మాత్రం **Abstract Nouns.**


Honesty is the best policy అనే వాక్యంలో Honesty అనేది abstract Noun అన్నమాట. అటువంటివే Beauty, hope, joy, pity, leisure, bravery, kindness, truth, non-violence, అలాగే heat, air అనేవి కూడాను.

ఈ Noun ఎలా ఏర్పడ్డాయో ఒకింత చూద్దాం -

కొన్ని adjectives నుండి, కొన్ని verbs నుండి, మరి కొన్ని వేరే Nouns నుండి, వివిధ రకాలైన suffix లు కలుపగా ఏర్పడినవే.

| **adjective** | **-** | **Noun** | **verb** | **- Noun** |
|---|---|---|---|---|
| wise | - | wisdom | see | - sight |
| idle | - | idleness | Think | - Thought |

| **Concrete Noun** | | **Abstract Noun** |
|---|---|---|
| friend | - | friendship |
| thief | - | theft |




2

# వస్తు సముదాయం - (Noun- Plural)

The men, gathered there, called their wives to bring all the children to arrange desks and benches.

సృష్టిలో అన్ని ఒక్కటొక్కటే ఉండవు. మనుషులు గాని, జంతువులుగాని, వస్తువులుగాని, అన్నీ సమూహాలుగానే ఉంటాయి. వీటికి బహువచనం వచ్చేటప్పుడు ఏ inflections వాడతారు అనేది చాలా ఆసక్తికరమైన విషయం. అదీ - ఇంగ్లీషు భాషకు సంబంధించి మరీను. ఏమంటే, అవి అనేక భాషల మిశ్రమం కాబట్టి.

పై వాక్యంలో men, wives, children, desks, benches అన్నీ బహువచనాలే - వివిధ రూపాలు.

ఒకప్పుడు ఇంగ్లాండ్‌లో బహు వచనానికి 'n'వాడడం సహజంగా ఉండేది. అయితే అది క్రమంగా తగ్గి 's'కు చోటిచ్చినా, క్రింది పదాలు మాత్రం అలాగే ఉండిపోయాయి.

Ox-Oxen

Child - Children

Brother-brothren

(ఇది కూడా క్రమంగా brother-s గా మారింది).

అంతెందుకు, షేక్స్‌పియర్ ఒకచోట కళ్ళకు eyen అని వాడాడు.

ఇకపోతే plural numberకు s లేదా es విశ్వజనీనమైంది.

books, boys, cars, chairs, tables మనకు తెలిసినవే. అయితే పదం చివర S, Sh, X, Ch మొదలైన అక్షరాలొస్తే అప్పుడది. 'es' చేరడం వలన బహువచన మౌతుంది. Classes, asses, brushes, fishes, kisses, boxes, foxes, benches, watches, churches అయితే 'Ch' అనేది'చ' శబ్దం పలికితేనే ఇలా వస్తుంది. అయితే అలా కాకుండా 'క' శబ్దం పలికిందనుకోండి. Monarch అనే

దానికి బహువచనం monarchs. ఇక పోతే – చివర 'Y' వచ్చే పదాలకు 'Y' బదులు ies చేరడంతో plural number అవుతుంది. babies, ladies, cities, flies, stories మొదలైనవి.

అయితే దీనికి కూడా ఒక exception ఉంది. ఆ 'Y' కు ముందు Vowel (a,e,i,o,u) వచ్చినదనుకోండి. అప్పుడు సాధారణ "S" మాత్రమే వస్తుంది.

day-days boy - boys
essay-essays toy-toys
money-monkeys guy-guys
storey-storeys

అలాగే ఆ Noun చివర O అక్షరం వస్తే దానిని 'es' చేరగా plural అవుతుంది. Mangoes, potatoes, heroes, buffaloes కాని ఆ 'O' కు ముందు Vowel వస్తే ఈ rule వర్తించదు.

radio-radios bamboo-bamboos
ratio-ratios cuckoo-cuckoos

కొన్ని పదాలకు చివర voiceless 'f' వస్తే అది plural numberలో 'ves'గా మారి, voice కలిగిన జడ్ శబ్దం 'Z' పలుకబడుతుంది.

Calf-calves Shelf-shelves
thief-thieves half-halves
loaf-Loaves Self-selves

పెళ్ళంటే విముఖత ప్రదర్శించే వాళ్ళుచెప్పేదేమంటే...
Wife is a knife to cut your life అని.

అయితే ఇంగ్లీషు భాషలో ఇంత వైవిధ్యమెందుకొచ్చింది? ఏమంటే ఇంగ్లాండులోని స్థిర నివాసులు celts. ఆ తరువాత Anglosaxons ఆక్రమించారు. రోమనుల పాలనలో ఇంగ్లాండు నాలుగు శతాబ్దాలు ఉంది. ఫ్రెంచి వారు 200 సంవత్సరాలు పరిపాలించారు. వీటన్నిటి మిశ్రమంగా ఏర్పడినదే ఇంగ్లీషు.

ఇకపోతే Toothకు plural numberగా teeth ఎలా అయిందనే ప్రశ్న ఎవరికైనా రాక మానదు. క్రీ.శ. 700–800 సంవత్సరాల మధ్య, అంటే Old English Period తొలికాలంలో, pluralsకు సంబంధించి, vowelsలో మార్పు (Mutation) సంభవించింది. 'ఉ'కారము 'ఈ'కారముగా మారడం వలన.

Tooth-teeth, foot-feet, goose-geese అయినవి. అలాగే 'ఔ'కారము, 'ఐ' కారముగా మారినవి.

mouse-mice, louse-lice.

ఈ క్రింది మార్పులు కూడా దీనిలో భాగమే.

man-men, gentleman-gentlemen,
woman-women, watchman-watchmen.
ఇకపోతే కొన్ని foreign plurals ఉన్నాయి. వాటిని (Greek) యథాతథంగా ఇంగ్లీషులో తీసుకొన్నారు.
Axis-Axes, crisis-crises, Basis-bases, Oasis-Oases, analysis-analyses, thesis-theses.
వీటన్నిలోను 'i' బదులు 'e' వాడబడుతుంది.
Formula అనే దానికి general plural form అయితే formulas. కాని Mathematicsలో అది formulae అవుతుంది. అదే విధంగా antenna అనే దానికి ఎలక్ట్రానిక్స్‌లో antennas అని వాడితే, biologyలో మాత్రం antennae అనే ఉపయోగిస్తారు. ఇవి రెండు Latin పదాలే. ఇలా రెండు రకాలైన plurals ఉన్నటువంటివే nebula, vertebra.
అలాగే లాటిన్ భాషలో 'm' చివర వచ్చే కొన్ని పదాలకు plural లో 'm' బదులు 'a' వస్తుంది.
ఉదా: curriculum - curricula
bacterium - bacteria
ovum - ova
erratum - errata
stratum - stratra

అయితే forum, stadium, ultimatum లకు మాత్రం regular plural అయిన 's' వస్తుంది.

కాని క్రింది వాటికి మాత్రం రెండు రకాలు వాడతారు.

aquarium, medium, memorandum, symposium. లాటిన్ భాషలో 'ex', 'ix'లతో అంతమయ్యే పదాలకు plural లో 'ices' వస్తుంది.

index - indices, codex - codices.

క్రింది పదాలకు మాత్రం regular plural, foreign plural లను రెండింటిని వాడతారు.

apex, vortex, appendix, matrix మొదలైనవి.

కొన్ని French words, 'eau' లేదా 'eu'తో అంతమౌతాయి. ఫ్రెంచి భాషలో వాటి plural form గా 'x' వచ్చినా, మన regular plural అయిన 'S' కూడా వాడతారు. ఏది వాడినా కూడా పలకడం మాత్రం /Z/ శబ్దమే.

eg: adieu, bureau, tableau, plateau.

ఇవి ఇలా ఉంటే, ఇక compound words గురించి చూద్దాం. కొన్ని

పదాలకు regular plural అయిన 'S' చివర వస్తుంది. eg. Weekends, bed-rooms, motor-bikes, glass dishes మరికొన్ని compound words లో 'S' ను, ముఖ్యమైన పదానికి జత చేస్తారు.


| | |
|---|---|
| passer-by | passers-by |
| son-in-law | sons-in-law |
| father-in-law- | fathers-in-law |
| on-looker | on-lookers |
| step-mother- | step-mothers |
| maid-servant- | maid servants |

అన్నట్లు, ఇవన్నీ plural లో వేరే పదాలు suffix గా వస్తాయన్న మాట. కాని కొన్నిటిలో అసలేవి రావు. అంటే అవి రెండింటిలోను ఒకటే. వాటినే zeroplurals అంటారు.

ఉదా: sheep, grouse, plaice, salmon.

ఇందులో grouse అనేది ఒక పక్షికాగా, plaice, salmon అనేవి రెండూ వేరు వేరు రకాల చేపలు.

3



# బదులుగా వచ్చేవి - Pronoun

Nurse: Can I help you?
Visitor: Yes.The man, who lives opposite mine was admitted here this morning.
Nurse: What's his name?
Visitors: I'm afraid I don't know. But he was admitted in 21st ward.
Nurse: Go right through the first two wards on your right, then turn left. That'll be the ward you want.

పై సంభాషణలో వాడిన I, mine, you, your, he, his, him వంటివి అన్నీ కూడా తన గురించి, ఎదుటి వారి గురించి, బయట వారి గూర్చి చెప్పేవే. ఇలా Nouns కు బదులుగా వచ్చే వాటిని Pronouns అంటారు. Pro అంటే లాటిన్ భాషలో 'బదులుగా' అని అర్థం.

Personal Pronounsలో మనం చెప్పుకోవలసి వస్తే, 1st, 2nd, 3rd person గా విభజింపవచ్చు.

| | Singular | | Plural | |
|---|---|---|---|---|
| | subject | object | subject | object |
| 1st person | I | me | we | us |
| 2nd person | You | You | You | You |
| 3rd person | he | him | they | them |
| | she | her | | |

it it

'నేను' అని సూచించే I ఎప్పుడూ Capital letters లోనే ఉంటుంది. ఏమంటే అటువంటి వ్యక్తి మరొకరుండరు. కనుక అసలు I అని అనడానికి కూడా కారణముంది. ప్రతి సారి తనను తాను చూపుదు వేలుతో చూపించుకోవడం వలననే, అవే చివరకు I గా మార్పు చెందినదని భావిస్తున్నారు. మనం మామూలుగా వాడే ఈ వాక్యాలు చూడండి:

I am at my seat. We read **our** books

You write with **your** pen. He broke his arm.

She lost **her** slate. They finished **their** work.

పై వాక్యాలలో అండర్‌లైన్ చేసిన వాటినన్నింటిని possessive forms అంటారు. ఏదైనా కలిగి ఉండడాన్ని తెలియజేస్తుంది.

ఇకపోతే, subject forms అయిన I, he మొదలైన వాటిని object forms అయిన me, him మొదలైన వాటిని ఉపయోగించడంలో చాలా తికమక పడుతుంటారు. ఈ వాక్యాలను చూడండి.

Mohan and I are good friends.

Would you and your sisters like to come with us?

ఈ వాక్యాలలో వరుగా 3rd person తరువాత 1st person వచ్చింది. You and he have finished your work.

You, he and I shall go to Pune.

పై వాక్యాలలో వరుసగా 2nd person, 3rd person తరువాతనే 1st person వచ్చాయి. కనుక ఏదైనా విషయం చెప్పేటప్పుడు అనుసరించవలసిన వరుస ఇదే. కాని, ఒక్కో సమయంలోఏదైనా తప్పు ఒప్పుకొంటున్నా, బాధాకరమైన విషయం చెప్తున్నా, మొట్టమొదట మన గురించి చెప్పి, తరువాత ఎదుటివాని గురించి, ఆ పిదపనే 3rd person ప్రసావన తీసుకురావాలి.

I and he made a clean breast of our guilt.

I and you have been ruined

I and Leela can never live together.

మరో విషయం.

Who invited Mohan? అని ప్రశ్న అడగగానే I అని చెప్పాలా లేదా me అని చెప్పాలా అనే సంశయం వస్తుంది.

The young man looked rather like Murali, but it wasn't him/he.

Who's that? - It's me/it is I.

Saritha knows all about it. It was her/she, who told me.

పై వాక్యాలలో subject pronouns అయిన he, I, she మొదలైన వాటి వాడకం formal English. అదీగాక దానిని old fashioned గా పరగణిస్తున్నారు కూడా. ప్రస్తుత కాలంలో object pronouns (him, me, her) వాడకం సాధారణమైపోయింది. అంతేగాక informal speech లో బాగా వాడుతున్నారు.

We ను ఎప్పుడు వాడతారు?

ఎవరైనా తన గురించి చెప్పుకొనేటప్పుడు 'మేము' అనడం సహజం.

Let us bask in the sun.

We had a jolly time at gulmarg.

అలాగే, ఎడిటర్లు, కవులు, రాజులు మొదలైన వారు సాధారణగా 'We' నేవాడతారు.

We are greatful to all, who have patronised this book. It is our royal pleasure. 'We' దానికి అర్థం మేము, మనం అని ఉన్నా, అది సందర్భాను సారంగా వర్తిస్తుంది.

We're late-Yes, we'd better hurry (we=you and I)

We're late. You'd better hurry then. (We=someone else and I)

'You' వాడకం చాలా విరివిగా జరుగుతుంది.

రిసీవ్ చేసుకోవడం

Glad to meet you

It is a pleasue to see you.

నియమాలు చెప్పడం

You cannot enter the temple, unless you take off your shoes.

**Proverbs**

As you sow, so shall you reap.

You cannot know wine by the barrel.

You halt before you are lame.

You never know what you can do till you try.

మరొక విషయమేమంటే, pronoun వాడడం ఒక్కోసారి తప్పనిసరి అవుతుంది. మరోసారి వాడగూడదు.

ఎలాగంటే,

well, he's quite tall

You describe him to me.

అనే వాక్యాలలో he him అనే pronouns తప్పక వాడాలి.

ఎంత informal speech అయినా కూడా Well, is quite tall.

You describe to me. అనే వాక్యాలు వాడడం తప్పు.

అలాగే...

Rama is quite tall అనవచ్చు కాని, Rama, he's quite tall అనగూడదు.

ఇకపోతే, వీటిలో ప్రత్యేకమైనవి Reflexive pronouns, possessive from చివర self గాని selves గాని రావడం వలన ఆ పని యొక్క ఫలితాన్ని, ఆ పని చేసిన వాడే పొందితే అదే reflexive pronoun.

I fell over and hurt myself.

The artist painted himself lots of times.

We hid ourselves.

The company's directors have given themselves a big pay rise.

She enjoyed herself.

ఈ వాక్యలలో object గా గాని compliment గా గాని ఉపయోగపడ్డాయి.

కాని కొన్నిటిలో ఇవి prepositionsతో పాటు వస్తాయి.

Please tell me something about yourself.

She was sitting there by herself.


ఒక్కోసారి pronoun ను నొక్కి వక్కాణించడానికి దీనిని వాడతారు.

I myself saw the thief. He himself killed the lion.

I hope you enjoy yourself (=have a good time)

Can we just help overselves? (=Take eg.food)

4



# వేటి గురించైనా చెప్పాలంటే? Adjectives

ఒక అపార్ట్‌మెంట్ గురించిన advertisement చూడండి.

Paradise Apartments

An excellent choice for an independent summer holiday, these large apartments are along an inland waterway in a quiet residential area. The friendly resort of gulftown with its beautiful white, sandy beach is only a short walk away. Restaurant and gift shop nearby.

ఒక రకంగా చెప్పాలటే adjective అనేది Noun ను modify చేస్తుంది. దాని గురించి చెప్తుంది. వివరణ ఇస్తుంది. ఈ adjectives పైన అడ్వర్‌టైజ్‌మెంట్‌లో, వాటియొక్క physical qualities చెప్పవచ్చు. (large, quite, friendly) రచయిత అభిప్రాయం కావచ్చు. (excellent, beautiful) లేదా ఒక areaను వివరించవచ్చు. (residential) Adjectives అనేవి చాలా విషయాలను తెలియచేస్తాయి.

An American writer అనే దానిలో writer యొక్క origin .

an inland waterway -place.

a weekly newspaper - frequency

a complete failure -

a total failure -

a grand success - degree

an essential safeguard
a necessary evil - necessity
the probable result - degrees of certainity లను తెలియజేస్తాయి.

A young, talented, experienced and hard working person అనే దానికి a person అనే దానికి ఎంతో తేడా ఉంది. పై విశేషాలన్నీ ఆ వ్యక్తి గురించి చెప్పేవే. ఎప్పుడైతే adjectives అనేవి Noun గూర్చి చెప్తాయన్నామో అవి Nouns కు ముందైనా రావచ్చు లేదా వాటి తరువాత అయినా రావచ్చు.

It is a **large empty** stadium.
Vijayawada is a **lovely** city.
I bought a **black and white** sweater.
A **noisy** party kept us awake.
It is a **difficult** problem.

ఈ రకంగా ముందు ఉంటే, వీటిని attributive position లో ఉన్నాయంటాము.

అవే adjectives మరి Nouns తరువాత అంటే predicative position లో కూడా వాడవచ్చు.

Vijayawada is **lovely**
The sweater was **black and white**
The party seemed very **noisy,**
Things are getting so **difficult.**

**అలాగే ఇవి చూడండి.**

He is tall, dark and handsome, అనే దానిని he is a tall, dark and handsome person. అని కూడా చెప్పవచ్చు.

He is cold, tired and hungry.
a tired and hungry child.

ఇక పోతే కొన్ని adjectivesను attribute గానే వాడగలం. అంటే Nouns కు ముందు మాత్రమే.

a real hero (degree)
a perfect idiot (degree)
poor things (sympathy)
a certain address (specific)

అయితే ఇవే adjectivesను వేరే Nounsతో predicativeగా కూడా సాధ్యమే.
attributive predicative

real wood - The wood is real
a perfect day - The day was perfect
a poor result - The result was poor.

అలాగే కొన్ని adjectiveను ఒక్క predicative position లో మాత్రమే ఉపయోగించుకోగలం.

The children were soon asleep.

అంతేగాని asleep children కాదు.

The manager seemed pleased with the sale figures.

ఇలా, ఒక్క predicative గా మాత్రమే వినియోగించబడే adjectives ను మూడు గ్రూపులుగా చేయవచ్చు.

1)'a' అక్షరంతో ప్రారంభమయ్యే పదాలు (అంటే prefix a)

asleep ashamed
awake alone
alive alike
afraid

2) feelings ను వ్యక్తపరచేవి.

pleased, glad, content, upset

3) health ను గూర్చిన adjectives

well, fine, ill, unwell.

ఈ Adjectives ను మరో రకంగా విభజించవచ్చు.

| expressions | size | age | colour | definions | feelings |
|---|---|---|---|---|---|
| handsome | tall | young | blue | Indian | happy |
| beautiful | short | old | black | histotical | sad |
| smart | big | wite | good looking | small | disappo -inted |

ఇంతకీ మనం చెప్పాలనుకొన్నదేది?

ఏమంటే, మనం action గూర్చి లేదా ఒక వ్యక్తి యొక్క పనిని గూర్చి వివరాలంటే adjective ఒకలా వాడాలి. లేదా వ్యక్తిని గూర్చి చెప్పాలంటే మరోలా వాడాలి.

She is a beautiful dancer. (=Her dancing is beautiful)

The dancer is beautiful. (=The dancer is a beautiful person)

ఈ క్రింది వాటిలో adjectives ఆ వ్యక్తులను గూర్చికాక వారి యొక్క action ను modify చేస్తాయి.

He is an interesting writer.

She was a frequent visitor.
He is a heavy smoker.
Mohan is an old friend.
Personal referenceతో ఉన్న adjectives.
ఇవి Noun phraseకు ముందుగా ఉండి, definite determiner అయిన theను తీసుకొంటుంది.
The extremely old need a great deal of attention.
The young in spirit enjoy life.

5



# గమ్మత్తయిన The

I bought a radio and a CD player, but the CD player didn't work.
The women over there work with my sister.
ఈ వాక్యాలలో the CD player అనగానే ఇంతకు ముందు చెప్పబడినది, నీకు తెలిసినది అయిన CD player, అలాగే the women అనగానే, నేను చూపిస్తున్నవారు ఆ విధంగా నీకు తెలిసనవారు అని అర్థం.
ఏదైనా ఒక Noun ను ఇటు చెప్పేవారు, అటు వినేవారు ఖచ్చితంగా గుర్తించగలుగుతారో లేక దానిని అర్థం చేసుకోగలుగుతారో, అప్పుడే అది difenite noun అనబడుతుంది.
మరోలా చెప్పాలంటే, 'ఏది', 'ఏమిటి', 'ఎవరది' అనే ప్రశ్నలకు సరైన జవాబులు ఇవ్వగలుగుతారో అదన్నమాట definite noun.
అలాగే మరికొన్నిటిని చూద్దాం.
Please close the door (అదే - నీవుచూస్తున్నదే).
He's been to the North pole (తప్పనిసరిగా అదే - ఏమంటే అది ఒక్కటే గనుక).
Articles లో A,An ను indefenite articles అనీ, Theను Definite article అని అంటారు.
ఎందువలన The కు అంత ప్రాముఖ్యతో చూద్దాం.
The Sun rises in the east.
ఎప్పుడైతే ఆ చెప్పబడినది ఒక్కటే ఉండడం, మరొక టిపి దీ లేకపోవడం కూడా the వాడకంలో సూచింపబడుతుంది.

The moon is shining brightly.
The earth revolves round the sun.
The sky is blue.
Geographical namesలో rivers, oceans, seas, gulfs, straits, groups of islands, mountain ranges వీటన్నిటి ముందు The ఉపయోగింపబడుతుంది.
The Pacific ocean, The Krishna, The Red sea, the persian Gulf, the Bay of Bengal, The straits of Gibrattar
The Andaman and Nicobar Islands, the Himalayas
అలాగే ఈ వాక్యాలు చూడండి.
The cow is a useful animal.
The fox is a cunning animal.
The Lion is the King of beasts.
వీటిలో Cow, fox, lion అనేవి, ఏవో కొన్నిటిని మాత్రమే సూచించడం లేదు. ఆయా జాతుల మొత్తాన్ని గూర్చిచెప్తున్నాయి.
అలాగే The Gita, the Bible, The Koran - (Sacred Books) the Tribune, The Indian Express (papers).
కొన్ని సమయాలలో కొన్ని adjectives వాడడం వలన అవి ఏవో కొన్నిటిని సూచించక, పూర్తి వర్గాన్నే తెలియజేస్తుంది.
**The rich** should not look down upon the poor.
**The mean** willingly believe what they wish.
**The good** are always the merry.
ఒక్కొక్కసారి, double comparativesను తెలియపరచడానికి The చాలా బాగా ఉపయోగపడుతుంది.
The more noble, the more humble.
The more the merrier, the fewer the better cheer.
The deeper, the sweeter.
The sooner the better.
అలాగే అన్నిటిలోకి ఉత్తమమైనవి, మేలైనవి అలాగే చెడ్డవీ కూడాను. వాటినే superlatives అంటారు. వాటిని కూడా The తో గుర్తిస్తారు.
Mahatma Gandhi was the **greatest** man of the world.
**The busiest** man has the most leisure.
The best mirror is an old friend.
The noblest vengence is to forgive.

అదే విధంగా, దేనినైనా ప్రత్యేకంగా చెప్పాల్సినపుడు ఆ విశేషణాలనే నామవాచకాలుగా ఉపయోగించారనుకోండి - అప్పుడు కూడా the వస్తుంది.

The bold and the beautiful.

అలాగే ఈ క్రింది వాక్యాలు చూడండి.

Siva asked his wife to put on the kettle, while he looked in the paper to see what was on the T.V.

ఈ వాక్యంలో చెప్పిన Kettle, paper, T.V. మొదలైనవి చర్చింపబడ్డాయని కాదు. ఇవి వారి నిత్య జీవితంలో ఒక భాగం.

అలాగే What is the climate like? అని అంటారు. వాతావరణం ఎలా ఉందని అడిగే సామాన్యమైన ప్రశ్న.

An Indian (ఎవరో ఒక భారతీయుడు (specific reference )

The Indian (ఇది అందరకు సంబంధించినది - ప్రతి భారతీయుడు - అని అర్థం. (అంటే generic reference అన్నమాట. )

అటువంటివే,

The British, the French, The Japanese అదే విధంగా - మరికొన్ని వాక్యాలు చూద్దాం.

The tiger is in danger of dying out.

I hate the telephone.

I can't play the piano.

Who inented the telescope?

ఈ వాక్యాలలో Singular countable Nouns తీసుకొని వాటి ముందు The చేర్చడం ద్వారా, మొత్తం ఆ variety (class) నే సూచించడం జరిగింది. ఇక్కడ పులి అనేది ఒక్కటి కాదు. మొత్తం జాతి అంతా ఇటువంటివే మరికొన్ని..

I love the sea.

Do you like living in the country.

కాళిదాసును భారతదేశపు Shakespeare అంటారు. అంటే అంత గొప్ప నాటక కర్త అని అర్థం. ఇక్కడ Shakespeare అనేది వ్యక్తినికాక నాటక కర్తను సూచిస్తుంది. దానికోసమే The వాడతాం.

Kalidas is the **Shakespeare** of India.

Bangkok is the **Venice** of the East.

Always speak the truth.

The Cotton of Egypt is superior to that of India.

ఈ క్రింది వాక్యాలను పరిశీలిస్తే the వాడకం ఎంత సొగసుగా ఉంటుందో తెలుస్తుంది.

Milk is sold by the litre. (Measurement)
Cloth is sold by the metre.
We shall fight to the last (till the end).
The old man is on the point of death.
Donot leave our friends in the lurch.
You are in the wrong.
He played the fool.
He is on the brinkof ruin.

6



## అనగా అనగా ఒక రోజు (Indefinite articles-a/an)

Once there was a man. He wore a hat.
He was sitting on an elephant eating an apple.
He saw a thief running away with a purse.

ఇలా పిల్లలకు అప్పుడప్పుడు కథలు చెప్తూ ఉంటాం. ఒకవేళ పిల్లలు This is a water అనగానే, ఆ వాక్యం తప్పని చెప్తాం. ఏమంటే Waterను మనం లెక్కించలేం కనుక, అంటే మనం చూసే వస్తువులను లెక్కించవచ్చు. అంటే అవి ఎన్ని ఉన్నాయో చెప్పవచ్చు. అటువంటి వాటినే COUNT NOUNS అంటాం. Pen, pencil, book, house మొదలైనవన్నీను.

అలాగే మరికొన్ని, మనం లెక్కించలేనటువంటివి. grass, warmth, honour అనేటటువంటివి. అవే Non-count nouns.

ఇదిలా ఉంటే, ఒకవేళ పిల్లలు 'I want a cars' అన్నారనుకోండి. వెంటనే మనం 'ఒక కార్లు' అని వాడడం ఏమిటి అని మనం సరిదిద్దుతాం.

కనుక, Count Nouns అనేటటువంటివి, అది కూడా - అవి singular లో ఉన్నట్లైతే, వాటి ముందు 'a' లేదా 'an' వాడతాం. తెలుగులో 'ఒక' అని అర్థం వచ్చేటటువంటిది, ఇంగ్లీషులో రెండు పదాలెందుకని, వెంటనే పిల్లలకు సందేహం వస్తుంది.

ఇది పూర్తిగా speechలో flow కోసం ఉద్దేశించబడింది. ఎలాగంటే, a apple అలాగే an apple అని ఉచ్చరించండి. 'an apple' అన్నంత freeగా, 'a apple' అనేది రాదు. అదీగాక a apple అనాలంటే, 'a' తరువాత ఆగి, మరల apple అనాలి. ఏ పదాలైతే vowel sound అంటే అచ్చు శబ్దముతో ప్రారంభ మౌతాయో,

వాటి ముందు 'an' ఉపయోగించడం వలన, సంధి ఏర్పడి fluent గా మాట్లాడడం సాధ్యమౌతుంది.

an ant, an aeroplane, an elbow, an egg, an onion an ink bottle, an Indian, an orange, an umbrella.

ఇక consonant sound అంటే హల్లు శబ్దంతో ప్రారంభమయ్యే పదాలకు ముందు 'a' వాడతారు.

a ball, a cat, a dog, a man, a woman, a toy అయితే, ఈ vowel sound అనే దానితో వచ్చింది చిక్కంతా. ఏమంటే, మనం ముందే అనుకొన్నట్లుగా English భాషలో అనేక భాషల నుండి వచ్చిన పదాలు, కోకొల్లలుగా కలిసాయి.

ఇలా కలిసిన కొన్ని పదాలకు spellings యధాతథంగా ఉండి, pronunciation అంటే పలకడం మార్పు చెందింది. అలాగే మరికొన్నిటికి spelling మారి, pronunciation మాత్రం అలాగే ఉండిపోయింది. అందుకనే ఇంగ్లీషులో చాలా పదాలకు, spelling కు పలకడానికి పొంతన కుదరదు.

ఇంగ్లీషులో a,e,i,o,u అనేవి అచ్చులు, ఐదు మాత్రమే ఉన్నా, అచ్చు శబ్దాలెన్నో.

European, University అనే పదాలు అచ్చులతో ప్రారంభమైనా, మొట్టమొదట ప్రారంభమయ్యేది హల్లు శబ్దంతోనే. అందుకే 'a' వాడతారు. ఏమంటే European అనే దానిని యూరోపియన్ అని పలకాలి.

He is a European.

If the society is to exist as a unity, its members must have shared values.

Is there a university in this town?

He told me about a unicorn.

He is a one-eved man.

ఇకపోతే కొన్ని పదాలకు తొలుతగా consonant వచ్చినప్పటికి అది silent గా ఉండడంవలన, అచ్చు శబ్దమే పలుకుతుంది. 'hour'లో 'h' silent కనుక, ముందు an మాత్రమే వాడతారు.

The interview lasted for an hour.

She is an honour to the profession.

They managed an honourable 2-2 draw.

She's got an honest face. It is an historical novel.

ఇంతకీ చెప్పొచ్చేదేమంటే, a, an రెండు కూడా ఫలానా వస్తువని నిర్దేశించి చెప్పకపోవడం వలన, వీటిని Indefinite Articles అనబడుతాయి.

ఇప్పుడు, ఈ Indefinite articles ఎక్కడెక్కడ వాడబడతాయో చూద్దాం.

ఒక్కోసార మనం abbreviations వాడేటప్పుడు, ఆ మొదటి అక్షరం vowel sound పలికితే, an వస్తుంది.

He is an MLA. I met an M.P.

It is an L-Plate. They gave an S.O.S. Call.

It is an X-ray-machine. She is an L.L.B. కొన్ని పదాలు సగాన్ని మాత్రమే సూచించదానికి half వాడతాం. దానికి ముందు 'a' వస్తుంది.

a half-holiday, a half-share, a half-portion

ఒక్కోసారి, ఒక గ్రూపును లేదా సమూహాన్ని గూర్చి మొత్తం చెప్పాలనుకొంటే, ఒక singular count noun వాడి, దాని ద్వారా సూచిస్తాం. అప్పుడా పదానికి ముందు a/an వాడతాం.

ఉదాహరణకు - కారులన్ని insure చేయబడాలని చెప్పాలను అనే వాక్యాన్ని.

All cars/any car must be insured. A car must be insured అని అంటారు.

All children need/ Any child needs love. అనే వాక్యాన్నే A child needs love అని చెప్తాం.

A child cries, when he is hungry.

A helicopter can take off vertically.

ఒకో సమయంలో వాక్యంలో Noun ను గూర్చి చెప్పవలస వస్తుంది. దానినే noun complement అంటారు. అలాగే వ్యక్తులను గూర్చి చెప్పేటప్పుడు, వారి వృత్తులను కూడా చెప్తాం.

It was an earthquake. She is a teacher

She'll be a dancer. He is an actor.

అలాగే దేని గురించైనా చెప్పేటప్పుడు, దాని quantity ను, అంటే అది ఎంతో తెలియజేస్తాం. అప్పుడు కూడా a/an వాడతాం.

a lot of, a couple, a dozen

a great many, a great deal of

అదే విధంగా number ముందు కూడా -

He gave me a hundred dollars.

a thousand, a million.


అలాగే, ఒక వస్తువు ధర కాని, స్పీడు కాని, ratio కాని చెప్పాలన్నా, వాటి ముందు ఈ indefinite article తప్పనిసరి.

He drove the car at sixty kilometres an hour. Rice costs ten rupees a kilo.

ఒక రకమైనవి సూచించేటప్పుడు కూడా, వీటి వాడకం కద్దు.

Birds of a feather flock together.
Two of a trade seldom see eye to eye.
ఇంతకీ మనం Exclamatory sentences అంటే ఆశ్చర్యార్థక వాక్యాల గూర్చి ప్రస్తావించనే లేదు. వీటిలో ఆ వాడకం చూడండి.!

What a beautiful building!
What a strange night!
Such a long queue!
What a pretty girl!




7

# మంచువలె తెల్లగా (Adjectives-2)

The sleeping beauty.
Experience the dreamy luxury.
Feel the sensational quilting.
It's ever so comforting.
New dimensions in comfort. (Moonbeam Matterss).

ఇది అడ్వర్‌టైజ్‌మెంట్ల యుగం. తమ products ను అమ్ముకోవడానికి, వినియోగదారులను ఆకర్షించుకోవడానికి, అనేకానేక సొగసైన పదాలతో, ఆ products యొక్క గుణగణాలను వర్ణించి జనాల మతి చెడగొడుతున్నారు అమ్మకందారులు. పైన చెప్పినదంతా ఒక పరువు గురించిన వివరణే. ఇందులో వాడిన dreamy, sensational, comforting మొదలైన పదాలన్నీ adjective లనే అనబడతాయి.

ప్రస్తుత రోజుల్లో adjectives యొక్క అవసరం ఎంతైనా ఉంది. పాటల casette ను విడుదల చేస్తూ, ఒక రికార్డింగ్ కంపెనీ ఇచ్చిన ad - The Golden collection.

A treasure of unforgettable melodies.

అలాగే ఒక పెయింటింగ్ కంపెనీ - It was incredible

The dreary walls suddenly looked so cheerful.

The rough, pitchy surface took on a

silky, new smoothness.
ఒక కొబ్బరి నూనె కంపెనీ -
Do you see that woman with lovely, luxuriant hair?
Ask her the reason for her so charming, gleaming hair.
ఇలా ఎక్కడ చూసినా ఏది విన్నా - అన్నీ మనసు ప్రభావితం చేయనుద్దేశించినవే.
అలాగే మీరు కూడా, దేనినైనా ఎలా వర్ణించాలో, ఏమేం పదాలు వాడాలో తెలుసుకోవాలి. ఉదాహరణకు - మీరు ఆహార పదార్థాల గూర్చి చెప్పాలనుకోండి. అప్పుడు వాడవలసిన పదాలు - delicious, crisp, wholesome, fresh, nutritious, nourishing, vitaminised.
అలాగే బట్టల గూర్చి వివరించాలనుకున్నా, వర్ణించాలన్నా stylish, fine, lovely, smart, elegant ఇలాంటి పదాలు గుర్తుంచుకోవాలి.
ఇప్పటి వరకు మనం Nouns గూర్చి వివరించే రకరకాల adjectives ను గూర్చి మాట్లాడుకొన్నాం గదా. అయితే అన్ని adjectives ఒకేలా ఉండవు. కొన్ని dull గా ఉంటాయి. చూడండి tall అనే విశేషణముంది. దానితో వాక్యం చేయాలంటే, He is tall అనాలి. అంతే కాని He's being tall అని అనలేం. (అంటే ఎప్పుడూ పొడవే, కాని ఇప్పుడు కాదు, అని అర్థం).
అంటే tall అనే adjective ను మనం progressive aspect లో ఉపయోగించలేమన్న మాట.
అలాగే be tall అని కూడా అనలేం. (పొడవుగా ఉండమని అర్థం) అంటే దీనిని imperative గా కూడా వాడలేమన్నమాట.
ఇటువంటి adjective, కేవలం ఒక గుణం ఉన్నదా లేదా అని మాత్రమే సూచిస్తుంది తప్ప, ఆ గుణం యొక్క temporarinessను తెలియజేయదు. అటువంటి వాటిని Stative Adjectives అని అంటారు. ఉదా: tall, short, fair, fat, beautiful, ugly.
ఇలా మిగిలిన చాలా adjectives తో ఈ temporariness సాధ్యమే. ఉదాహరణకు careful అనే దానిని తీసుకొంటే,
He's being careful.
Be careful.
------ dynamic adjectives.
eg: awkward, brave, calm, careless.
cruel, extravagant, foolish, funny.
good, greedy, impudent, irritable.
jealous, naughty, noisy, rude, timid.

అయితే మనం సాధారణంగా, ఏదో ఒక గుణాన్ని మాత్రమే వర్ణించి ఊరుకోం. ఒకోసారి, రెండుమూడు పదాలు కూడా కలిపి వాడేస్తాం. అవి subjective గా అంటే attributive అయితే

a green and brown carpet.

a red, white and blue flag.

అలాగే అవి predicative అయినా కావచ్చు.

The day was cold, wet and windy.

అయితే ఇక్కడే వస్తుంది చిక్కు. ఈ విశేషణాలలో ఏవి ముందు, ఏవి తరువాత, అని. సాధారణంగా ఈ వరుసను పాటిస్తారు.

1. Size (except little)
2. General discription.
3. age, 4.shape, 5. colour
6. material, 7. origin, 8. purpose

eg: a long sharp knife

a small, round bath.

new hexagonal coins.

an old plastic bucket.

an elegant French clock.

అయితే, personality లేదా emotions కు సంబంధించిన adjectives మాత్రం, వర్ణన (discription) తరువాత మాత్రమే వస్తాయి.

a small suspicious official.

a pale anxious girl.

an inquisitive brown dog.

a long patient queue

a kindly black doctor.

అయితే, ఏవి ఎలా ఉన్నా, మనకు నిత్య జీవితంలో కొన్ని గుణాలు, రంగులు, లక్షణాలు మనలో ముద్రించుకుపోయాయి. మిగిలిన వాటి గురించి చెప్పాలంటే వీటితో పోలుస్తాం.

తెలుపు రంగు అనగానే మంచు, మల్లెపూవు, లిల్లిపూవు

ఎరుపు అనగానే రక్తం, ఆకుపచ్చ అంటే ఆకులు మనకు టక్కున గుర్తుకొస్తాయి.

ఇటువంటి వాటినే common comparisions అంటారు. మనకు ఈ విషయంలో మొట్టమొదట వచ్చేవి మొక్కలు, జంతువులు.

as pure as lily, as green as grass.

as fair as a rose, as busy as a bee.
as selfish as a fox.
as faithful as a dog.
as stupid as a donkey.
ఇక ప్రకృతి, విశాల విశ్వము, మిగిలినవన్నీను.
as gay as the spring (అందమైన)
as loud as thunder. as fickle as weather (చంచలం)
as fast as light.
as hard as stone. as ancient as the stars. ఇలా చెప్పుకొంటూ పోతుంటే ఎన్నో, ఎన్నెన్నో మన మనసును ఆకట్టుకొంటాయి.

**8**

# తేనెకన్న తీయగా (Comparatives)

Gold and copper

Gold is much softer than copper, so it is easier to hammer into shape. It is not very strong. A gold knife might look very fine but would not have much use for skinning a bear, so from early times gold became the metal for ornaments. copper is much harder, it would have been much more difficult for early man to shape, but the finished article was more durable.

ఇద్దరు వ్యక్తులనో, రెండు వస్తువులనో పోల్చినపుడు సాధారణంగా ఒకటి మరొకదానికన్నా ఎక్కువనో తక్కువనో చెప్తాం. దానికే adjectives యొక్క రెండవ రూపమైన comparative degree ను ఉపయోగిస్తాం.

Simla is cooler than Delhi.

My picture is more beautiful than yours.

He is less intelligent than his brother.

Neelima is wiser than all the girls of her class.


ఇక్కడే, ఇలా ఎక్కువ తక్కువలు వివరించడానికోసమే adjectives యొక్క మూడు రూపాలను వాడుతుంటారు. వాటినే positive degree, comparative degree and superlative degree అంటాం.



కొన్ని పదాల చివర "r", "st" వాడడం వలన ఇవి ఏర్పడతాయి.
Able-Abler - Ablest
brave - braver - bravest
wise - wiser - wisest
సాధారణంగా ఇవన్నీ "e" చివర వచ్చే పదాలే.
అలా కాని వాటికి "er", "est" చేరుస్తారు.
bold - bolder - boldest
great - greater - greatest
sweet - sweeter - sweetest
మరికొన్ని పదాల చివర "Y" ఉన్నట్లయితే, దానిని "i" గా మార్చి "er", "est" చేరుస్తాం.
easy - easier - easiest.
happy - happier - happiest
కాని క్రింది పదాలలో అలాంటి మార్పు రాదు.
gay - gayer - gayest
grey - greyer - gayest
అయితే మరికొన్ని పదాలకు more, most లను చేరుస్తాం.
doubtful - more doubtful - most doubtful
obscure - more obscure - most obscure
interested - more interested - most interested
అలాగే single consonant తో అంతమయ్యే పదాలలో ఆ consonant ను మరొకటి కలిపి ఆ తరువాత "er", "est" లు కలుపుతాం.
big - bigger - biggest
fat - fatter - fattest
red - redder - reddest
ఇవి కాక, మరికొన్ని irregular comparisions ఉన్నాయి. వాటి గూర్చి మనం తరువాత ముచ్చటించుకొందాం.
ఇంతకీ ఇలా మూడేసి రూపాలున్న adjectives ను gradable adjectives అంటారు. సాధారణంగా అన్ని dynamic adjectives కూడా gradable గానే ఉంటాయి. మరికొన్ని ఉంటాయి చూశారూ - ఉత్త కొరకరాని కొయ్యలు. వాటితో ఇలాంటి degrees కుదరవు. అవే టెక్నికల్ పదాలైన atomic (atomic scientist) hydrochloric (hydrochloric acid) మొదలైనవి. origin కు సంబంధించిన British, American మొదలనవి. వీటిని non-gradable adjectives అంటాం.

మరింతకీ, T గూర్చి, కాస్త తీరిగ్గా ఆలోచిద్దాం.
Mango is sweeter than apple.
అంటే ఆపిల్ కన్నా మామిడి తీయనైనదని అర్థం.
అలాగే iron is more useful than any other metal అంటే మిగిలిన ఏ లోహం కన్నా ఇనుము ఉపయోగకరమైనది. ఇలా comparative degree వచ్చినప్పుడు, సాధారణంగా 'Than' అనేది ఆ adjective తరువాత వస్తుంది.
I earn less than he does (less than he earns)
He knows more than I did at his age.
అయితే కొన్ని Latin comparatives ఉన్నాయి. అవి "er" తో కాక "or" తో అంతమవుతాయి. అప్పుడు Than బదులు to వస్తుంది.
He is inferior to me in intelligence.
She is junior to me in service.
This event is prior to that.
ఇకపోతే ఈ adjectives అనేవి ఎలా ఏర్పడ్డాయా అనే దానిపై దృష్టిసారిస్తే ఎన్నో ఆసక్తికరమైన విషయాలు మనలను ఆకట్టుకొంటాయి.
కొన్ని adjectives మాత్రమే, common nouns నుండి వాటి గుణాలను వ్యక్తీకరించడానికి ఏర్పడినవే -
Boy - Boyish, child - childish
clerk - clerical, earth - earthen
hero - heroic, king - kingly
మరికొన్ని, abstract nouns నుండి వచ్చాయి.
air - airy, hope - hopeful
anger-angry, luck-lucky
envy-envious, merit - meritorious
మరికొన్ని - ఇతర adjectives నుండే -
black - blackish, red - reddish
ఇవన్నీ కూడా, ఆయా main words చివరలో అంటే suffix గా ish, ical, ic, ish, en, ly, ful, ous మొదలైనవి చేరగా ఏర్పడినవి.
ఇక మరో చిత్రమైన విషయేమంటే, కొన్ని adjectives కూడా ఇలా nouns నుండి వచ్చినవే. కాని ఇంగ్లీషు పదాల నుండి కాదు. వాటి Latin పదాల నుండి, ఉదాహరణకు cordial అంటే హృదయపూర్వకమైన' అని అర్థం. అయితే ఈ పదానికి heart కు ఏమిటి సంబంధం అంటే, గుండెను లాటిన్ భాషలో cordis అంటారు. కొన్ని పదాలు చూద్దాం.

| Noun | లాటిన్‌భాషలో దాని పేరు | adjective |
|---|---|---|
| mother | -maternus | - maternal |
| father | - pater | - paternal |
| cow | - vaccinus, vacca | - vaccine |
| flower | - floris | - flora |
| friend | -amicus | - amicable |
| tooth | - dentis | - dental |
| year | - annus | - annual |
| youth | - juvenis | - juvenile |
| town | - urbanis | - urban |
| village | - rural's | - rural |
| god | - divinus | - divine |



9

# ఎక్కడ... ఎప్పుడు...ఎలా? (Adverbs)

ఏదైనా పని జరిగిందని చెప్పినా, జరుగుతున్నదని చెప్పినా, అదెలా జరిగిందో లేదా ఎక్కడ జరుగుతున్నదో తప్పనిసరిగా అవసరమవుతుంది. అలా పని యొక్క వివరాలను చెప్పే పదాలనే adverbs అని అంటారు.
ఇవి ఒక్క క్రియలనే కాక, adjectives, prepositions ను కూడా విస్తరించి లేదా మార్పుచేసే పదాలన్న మాట.
అదెలాగో చూద్దాం
They ran **fast.** (వేగంగా)
He spoke **loudly.**
She writes **badly.**
He acted **foolishly.**
God does His work slowly but surely.
పైన చెప్పిన వాక్యాలలో, అండర్‌లైన్ చేసిన పదాలన్ని ఆయా పనులు ఏలా జరుగుతున్నావో చెప్తాయి. వీటన్నిటిలోనూ ఒక పోలిక ఏమంటే, ఒక్క fast అనేది తప్ప అన్ని పదాల చివర "ly" అనే suffix వచ్చి చేరుతుంది. ఇటువంటి వాటినే Adverbs of Manner అంటాము. అలాగే bravely, well, just, thus, so మొదలైనవి కూడా ఈ కోవలోనికే చెందుతాయి.
మరికొన్ని వాక్యాలు చూద్దాం.
The boys are playing **outside.**

The child ran **hither and thither.** (చెల్లాచెదరుగా)
My teacher lives **here.**
The train stops **there.**
మరి ఈ వాక్యాలలో దేని గురించి చెప్తాయి? ఆయా పనులు ఎక్కడ జరుగుతున్నాయో వివరిస్తున్నాయి. అందుకనే వీటిని Adverbs of place అనవచ్చు. అలాంటివే మరికొన్ని పదాలు in, out, anywhere, forward etc.
పోతే, I shall come to see you **today** evening.
He wrote to me **yesterday.**
I go to school **daily.**
He went to office **late.**
మరి ఈ వాక్యాలలో ఆ పనులు ఎప్పుడు జరిగాయో తెలియజేస్తున్నాయో, అంటే ఆ సమయాన్ని గూర్చి వివరిస్తున్నాయన్నమాట. వీటిని **Adverbs of time** అని అంటారు. వీటికి చెందినవే after, ago, before, then, tomorrow, today, soon, recently, shortly మొదలైనవన్నీ.
ఇక మరో రకం చూద్దాం.
She always comes **late.** (ఎల్లప్పుడు)
He came to see me **once.**
My friend **often** writes letters to me. (తరచుగా)
He is **seldom** in time (ఎప్పుడూ కాదు)
పైన చెప్పిన ఈ వాక్యాలలో ఆ పని ఎన్నిసార్లు జరిగిందీ, ఎంత తరచుగా జరుగుతూ ఉంటుంది అనే విషయాన్ని వివరిస్తుంది. అందుకనే వీటిని **Adverbs of number** అంటారు.
ఉదా: once, twice, thrice, again, never మరికొన్ని వాక్యాలు మరో రకం.
I am **very** happy.
He is **completely** tired out.
I am **quite** done up.
He has **partly** finished his work.
ఈ వాక్యాలలోని పదాల యొక్క ప్రత్యేకత ఏమంటే, ఆ పనులు ఎంతెంత మేర జరిగాయి, అనే దానిని తెలియజేస్తాయి. అందుకనే వీటిని **Adverbs of quatity or degree** అంటారు.
అలాగే much, more, almost, too, little, fairly, rather, nearly అనే పదాలు కూడా ఈ రకానికి చెందినవే.
అంతే గాక because, as, since అనేవి కారణాలను తెలియజేసేవి కనుక, వీటినేమో

Adverbs of Reason అంటారు.
అలాగే So, therefore, consequently అనే వాటికి Adverbs of - result అని పేరు.
ఇవిలా ఉంటే, ప్రశ్నలడుగుతాం కదా.. వాటిలో వాడబడే when, where, how, why మొదలైనవి కూడా adverbs గానే పనిచేస్తాయి.
**Where** did you meet him?
**How** long did you stay there?
**When** can I meet you again?
**How** have you done your papers?
ఇలా ప్రశ్నలడగడానికి ఉపయోగపడేవి కనుకనే వీటిని, Interrogative Adverbs అంటారు.
ఇవే 'wh' పదాలు, అలాగే రెండు వాక్యాలను కలిపే చోట వుంటే... అప్పుడు వాటిని Relative Adverbs అంటారు.
This is **where** we live.
Please tell me **why** you are sad.
Let me know **when** you will come.
ఇకపోతే, ఈ adverbs అనేవి, మగిలిన parts of speech ను (adjective, preposition phrase, noun phrase and adverbs) ఎలా modify చేస్తాయో చూద్దాం.
That was **very** funny film.
It is **extremely** good of you.
She has **really** beautiful face.
ఇందులో funny, good, beautiful అనేవి adjectives కాగా, very, extremely, really అనేవి వాటి గురించి చెప్పే advebs అన్నమాట.
అలాంటివే మరికొన్ని పదాలు:
deeply anxious, strikingly handsome
highly mtehigent, sharply critical
ఇకపోతే కొన్ని adverbs, వేరే ఇతర adverbsను గూర్చి వివరిస్తాయి.
They are smoking very heavily.
ఈ వాక్యంలో పొగ త్రాగడం గూర్చి చెప్పే పదం heavily అనేది ఒక adverb అయితే, very అనేది దానిని highlight చేస్తుంది. ఒక రకంగా ఇది ఆ adverb ను intensify చేస్తుంది.
అలాగే, They didn't injure him **that** severely (informal)

I have seen so **very** many **letters** like that one.
అదే విధంగా prepositional phraseను కూడా ఇవి ప్రభావితం చేస్తాయి.
The nail went right through the wall.
His parents are dead against the trip.
ఇందులో through the wall (గోడ ద్వారా), against the trip (ప్రయాణానికి వ్యతిరేకంగా) అనేవి prepositional phrases అయితే right, dead అనే వాటిని adverbs మరింత నొక్కి వక్కాణిస్తున్నాయన్న మాట.
మరో రకం వాక్యాలు చూద్దాం.
He told me **such** a funny story.
ఇక్కడ a funny story అనేది noun phrase అనబడుతుంది. దానిని గూర్చి కాస్త గట్టిగా చెప్పే పదమే such అనే adverb.

10



# ఇంతకీ ఎక్కడ? Prepositions of place

మీ చిన్న తమ్ముడు మీరున్న రోడ్డు మీద వెళ్తూ ఓ హోటల్ వరకు వచ్చి, అక్కడెవరెరున్నారో చెప్పమని అడిగారనుకోండి. వాడు అప్పడేం చెప్తాడు.

There are some people inside the cafe.

One man is waiting outside the cafe.

అంటూ లోపలెవరున్నదీ, బయట ఎవరున్నదీ చెప్తాడు. ఈ inside, outside పదాలు మనుష్యులకు, cafeకు గల సంబంధాన్ని తెలియ జేస్తున్నాయి.

ఇంట్లో వస్తువుల గురించి చెప్పాలనుకొంటే

There's a television on the table.

There's a photo on top of the television.

There's a dog under (neath) the table అంటూ వివరిస్తాం.

ఇప్పటి వరకూ మనం position గూర్చి చెప్పుకొన్నాం గదా. ఇలా రెండు Nouns కు మధ్యగాని లేక pronouns కు మధ్యగాని ఉండే సంబంధాన్ని తెలియజేసేవే prepositions.

నిజానికి అన్ని భాషలలోనూ ఇవి ఉంటాయి. అయితే వీటిని మనం అనువాదం వలన గుర్తుంచుకోవడం కష్టం. అందువలన వాడకం వలన మాత్రమే వాటిపై పట్టు వస్తుంది.

ఈ prepositions లో ఒక వస్తువు స్థిరంగా ఉంటే, అవి ఎక్కడ ఉన్నవో చెప్పేవి

లేదా కదలికలో ఉంటే, ఎక్కడ నుండి ఎక్కడకో చెప్పే వాటిని - prepositions of place అంటారు. కొన్నిటిని చూద్దాం. రాజు మెట్లు దిగి వస్తుంటే, లతపైకి వెళ్తూ ఎదురైందనుకోండి. అప్పుడేమంటాం.

Latha is going up the steps and he's coming down the steps.

వీటిలో up, down -- prepositions గదా!

అలాగే The bus is at the bus stop.

It's going from the city centre to the university.

చూడండి. ఒక లారీ హైదరాబాద్‌కు దూరంగా విజయవాడ వైపు వెళ్తుందనుకో -

The lorry is travelling away from Hyderabad towards Vijayawada.

ఈ prepositions లో కొన్ని కాస్త confusing గా ఉంటాయి.

అలాంటి వాటిలో at, on, in.

ఈ వాక్యాలను చూడండి.

She's at her desk.

The book is on the desk.

The pen is in the drawer.

దీనికి ఒక చిన్న విషయం గుర్తుంచుకోవాలి.

At అనేది one-dimensional. అంటే ఒక దానిపైననే దాని concentration అంతా. ఇక్కడ point సూచిస్తుంది.

The car was waiting at the signal.

There's someone at the door.

ON అనేది సాధారణంగా two - dimensional

Don't leave your glass on the floor.

There were lots of pictures on the walls.

ఇక్కడ వస్తువులు రెండు కొలతలు సూచిస్తాయి. ఒక మూడోది - ఎత్తు లేదా లోతును సూచించే మూడవ కొలత వస్తే - అప్పుడు.

IN-three-dimensional.

I had five pounds in my pocket.

Who's that man in the green sweater?

There was a man sitting in the waiting room.


ఇప్పుడు మరో రకమైన ఉదాహరణ చూద్దాం.

ఒక వ్యక్తికి ఫోన్‌చేసి ఎక్కడున్నావని అడిగామనుకోండి. హొటల్ వద్ద ఉన్నానంటాడు. ఏం చేస్తున్నావంటే, హొటల్‌లో భోజనం చేస్తున్నానంటాడు. చూశారా. తెలుగులోనే హొటల్ అనే noun తో రెండు prepositions వాడుతున్నాం. మరి ఇంగ్లీషులో

కూడా అంతేకదా!
It was cold in the library. We were at the library.
at, on in వాడబడే ఈ క్రింది phrases చూడండి.
మనం నిత్యమూ వాడేవే ఇవన్నీ.
at 52 asoka road.
at your house.
at the station.
at home, at work, at play
at school.
at the seaside.
at the back.
at the end of.
on the third floor.
on the platform.
on the page.
on the screen.
on the beach.
on the island.
on the right.
on the back of an envelope.
in Spain.
in Grove Road.
in the lesson.
in a book.
in a newspaper.
in the country.
in the middle.
in front of.
in a queue.
in a line.
in a row.
It's very hot at the centre of the earth.
Turn right at the next corner.
ఇప్పుడు, atకు inకు మరో చిన్న తేడాను చూద్దాం.

The plane stops for an hour at Chennai. She lives in Chennai.
పై వాక్యంలో మొదటి Chennai అనేది ప్రయాణంలో ఒక point మాత్రమే కాని రెండో వాక్యంలో పూర్తిగా cover చేస్తుంది. మరో వాడకం చూద్దాం.
మనం రెండు స్థలాల గూర్చి ఒకేసారి చెప్పేటప్పుడు, సాధారణంగా పెద్ద స్థలాల విషయంలో in చిన్న స్థలాల విషయంలో at వాడుతుంటాం.
He was born at Eluru in Andhra Pradesh. The English won the battle fought at Plassey in Bengal.
ఒకోసారి విడివిడిగా కూడా వాటిని ఉపయోగిస్తారు.
He lives in Kolkata. He is now in England.
The party stopped at an inn.
ఇలాంటివే, కాస్త తకమ పెట్టే మరో గ్రూపు ఉంది. అవే on, over, above. చూడడానికి మూడింటి అర్థాలు ఒకేలా తోస్తాయి.

11



# కదిలే బొమ్మలు Prepositions of place -2

మనం, మన వస్తువులు అవి ఉండే స్థలాల గూర్చి తెలుసుకొన్నాం గదా. ఇప్పుడు అవి కదులుతుంటే - వాటిని ఏయే prepositions వాడి తెలియజేయాలి అనే దాని గూర్చి ముచ్చటించుకొందాం.

We were at the cafe.

We went to the cafe.

పై రెండు వాక్యాలలో we, cafe ల మధ్య సంబంధమే రెండురకాలుగా తెలియజేయబడింది. మొదటి వాక్యం position (స్థితి)ని తెలియజేస్తే రెండవ వాక్యం movement (కదలిక)ను సూచిస్తుంది.

మరో ఉదాహరణ చూద్దాం.

They were sitting in the cafe.

We went into the cafe.

ఇక్కడ in, into లకు కూడా అదే తేడా.

There are twenty desks in the room.

He jumped into the river.

అలాంటివే on, upon అనేవి కూడా.

She stood on the balcony.

The cat sprang upon the mouse.

The books are lying on the table.

The king sat upon the throne.

అలాగే - పైన train వెళ్ళేటప్పుడు క్రింద టన్నెల్ గుండా - కార్లు, లారీలు తిరుగుతుంటాయి గదా.

The road goes through a tunnel.

The car is going into the tunnel.

A lorry is coming out of the tunnel.

సాధారణంగా మనమంతా, రోడ్డు వెంబడి వెళ్తూ ఉంటాం. కాని కొద్ది మంది రోడ్‌క్రాస్ చేస్తూ ఉంటారు. ఇక్కడ వాడే prepositions వేరు, along అంటే దారి వెంబడి, across అంటే అడ్డంగా.

The woman is walking along the pavement.

We walked across the canal by a foot bridge.

They cruised along the canal for a few miles.

బోట్ మీద గాని, ఓడలో గాని వేరువేరు ప్రదేశాలు చూసుకొంటూ ప్రయాణించడాన్ని cruise అంటారు. ఇలా పడవపై, గోదావరి నదిలో ప్రయాణిస్తూ భద్రాచలం వెళ్ళడాన్నే తెలుగులో ఒక సినిమా తీశారు.

ఇక్కడ preposition down అనే preposionనుకూడా అప్పుడప్పుడు ఉపయోగిస్తారు.

They cruised down the Nile.

అంటే నైలు నదిలో విహారమన్నమాట.

You can get across the channel by ferry.

కాస్త పెద్ద పడవను ferry అంటారు. across అంటే ఒక ప్రక్క నుండి మరో ప్రక్కకు.

He walked across the field.

I drew a line across the page.

Where's the nearest bridge across the river?

కదలికలను సూచించడానికి వాడే, మరో మంచి - preposition - through అంటే ద్వారా అని అర్థం.

The water flows through the pipe.

I looked through the telescope.

అంతెందుకు - బిజెపి నాయకుడు మహాజన్‌పై తమ్ముడి కాల్పులు - దూసుకెళ్ళిన బుల్లెట్లు - వార్త మీరు చదివే వుంటారు.

ఆ బుల్లెట్లు వేటి ద్వారా దూసుకువెళ్ళాయో చూద్దాం.

Bullets travelled through right lower part of chest, through the diaphragm, and then through the liver damaging the pancreas.

చలనమంటే, ప్రయాణం కూడా వస్తుంది కనుక, ఇప్పుడు మనం వేరువేరు వాహనాల

గూర్చి చూద్దాం.

We can travel to Goa in train గాని in bus అని గాని, in air అని గాని వాడగూడదు.

వాహనానికి ముందు by అనే preposition వస్తుంది. కనుక we can travel to Goa by bus అనాలి.

I would like to travel by air.

We are going by boat.

ఎవరైనా ఊరి నుండి రాగానే, మనం అడిగే మొదటి ప్రశ్న

"How did you come?"

దానికి జవాబు - "By car."

అదే వరవడిలో కొద్ది మంది 'నడచి వచ్చాను' అని చెప్పడానికి

"By walk" అంటారు. కాని అది తప్పు. ఏమంటే bus, car లాగా, walk అనేది వాహనం కాదు. కనుక సరైన జవాబేమిటంటే -

"We came on foot" అనాలి.

ఇప్పుడు మనం, ప్రసాద్ అనే అతని ప్రయాణ సన్నాహం గూర్చి చదువుదాం. ఆఫీసులో పని ఒత్తిడి వలన, బయల్దేరుదాం అనుకొన్న సమయానికి కాస్త ఆలస్యంగా వచ్చాడు. ఇక ట్రైన్ ఎక్కేవరకు వరకు ఉరుకులు, పరుగులు.

Mr and Mrs. Prasad came out of their house in a hurry.

They got into their car quickly.

Mr. Prasad drove it through the open gate, and on to the road.

Once on the road, he stepped at the railway station.

Mr. Prasad bought ticket for his wife, at one of the counters.

They hurried to the gate.

The ticket-collector said, "No need to hurry. The train is an hour late.

Please go to the waiting room"

ఇందులో Prepositions వేగాన్ని ఎంత బాగా వివరించినామో చూశారుగా. అలాగే మానసిక అనుభూతులు, భావాలు స్పష్టంగా వీటితో పలికించవచ్చు.

move అనే పదం కదలికను తెలియజేస్తుంది. అంతే కాదు మనసు కదిలిపోవడాన్ని కూడా సూచిస్తుంది. ఆమె పరిస్థితి చూసి వారు చలించిపోయారు.

భావోద్వేగానికి లోనయ్యారు.

We were deeply moved by her plight.

ఆ భయంకర దృశ్యాలు వారిని కంట తడి పెట్టించాయు.



సుందరయ్య గ్రంథాలయ సంస్థ ★ ACC No. 118701 ★ 032

Grown men were moved to tears at the horrific scenes.
అవలి ప్రక్కకు వెళ్ళడాన్ని over అనే preposition ను బాగా ఉపయోగిస్తారు.
The horse humped over the wall.
Was the ball over the goal-line?
Somehow, we had to get over the river.
ఎలాగోలా మేము ఆ నదిని దాట వలసి వచ్చింది.
అలాగే, సమాంతరంగా కదలడానికి under చక్కగా వినియోగపడుతుంది.
Leela crawled under the bed in an attempt to hide.
The town lies under a thick black cloud of smoke.

12



# కాలంతో పని Prepositions of time

See you at one O'clock.
They arrived on Friday.
We met in 2001.

సాధారణంగా prepositions అనేవి Nounకుగాని Pronoun కు గాని ముందుంచబడి, వాటికి మిగిలిన వస్తువులకు గల సంబంధాన్ని తెలియజేస్తాయని మనం చర్చించుకొన్నాం. కనుకనే at an inn, in the USA, on the table మొదలైనవన్నీ ముచ్చటించుకొన్నాం.

కానీ, పై వాక్యాలను చూడండి. ఒక పని జరిగింది ఎన్ని గంటలకు, ఏ రోజున, ఏ సంవత్సరంలో అనే వాటిని గూర్చి మనకు వివరిస్తాయి. ఈ at,on, in అనే prepositions వీటినే prepositions of time అని పిలుస్తారు. వీటిని మన సౌలభ్యం కోసం రెండు రకాలుగా విభజిద్దాం.

You must be back **by** five O'clock.
She has been ill **since** yesterday.
He will take the medicine **from** the 1st of January.
I shall return **before** Friday next.
The vidyalaya has been closed **since** May.
They have been building the house **since** 2004.

పై వాక్యాలు చూడండి. కొన్ని పనులు ఎప్పటి నుండి ప్రారంభమౌతున్నాయో

చెప్పుకొన్నాం. మరి కొన్ని పనులేమో ఎప్పటికి పూర్తవుతున్నాయో తెలుసుకొన్నాం. ఆ వాక్యాల్లో చెప్పిన five O'clock, yesterday, 1st January, Friday next, May, 2014 అనేవి కాలాన్ని సూచించేవి. కనుక ఇక్కడ మనకు తెలిసేది point of time అన్న మాట. వాడబడే prepositions ఏవంటే - by, since, from, before మొదలైనవి.

ఇక మరో రకం ఉన్నాయి.

I shall be back **in** an hour.

He stayed there **for** two days.

She has been here **for** the last three months.

I have been studying English **for** three years.

I have not heard of him **for** a long time.

ఈ వాక్యాలలో మనకు an hour, **two** days.

Last three months, Three years, a long time అనేవి, ఆ పనిఎంత కాలం జరిగిందో - దానిని తెలియజేస్తుంది. అంటే - period of time అన్నమాట. వీటికి ఉపయోగించబడే prepositions ఏవి - in, for మొదలైనవన్నమాట.

కనుక వీటన్నిటిని మనం prepositions of time అనొచ్చు. ఒక ఇప్పుడు, కాస్త వివరాల్లోకి వెళదాం. At అనేది ఒక ప్రత్యేక సమయాన్ని అంటే particular time సూచిస్తుంది.

at halfpast five.

at breakfast.

at that time.

at the moment.

అలాగే ఈ at అనేది చిన్న చిన్న సెలవు దినాలను తెలియ జేయడానికి కూడా

at Chistmas.

at Thanks giving.

at the weekned.

కాని అమెరికాలో on the weekend అంటారు.

ఇకపోతే, On అనేది ఒక ప్రత్యేక రోజును తెలియజేస్తుంది.

On Tuesday.

On 15th August, on that day.


On Easter Sunday.

అలాగే కొన్ని సమయాల్లో, వెనువెంటనే జరిగిన దానిని సూచించడానికి కూడా on ఉపయోగిస్తారు.

On his arrival, the President held a press conference.
మరి in సంగతేమిటి - కాస్త ఎక్కువ కాలాన్ని సూచిస్తుంది.
in the next few days.
in the summer holidays.
in spring.
in July.
in 2005
in the 19th century.
అలాగే, రోజులో ఒక భాగాన్ని on తోనే సూచిస్తారు.
in the afternoon, in the morning కాని, ఆ భాగం ఫలానా రోజు - అని చెప్పాలంటే, దానికి on వాడడం సాధారణం.
On Tuesday afternoon.
On Saturday mornings.
On the evening of 14th.
అయితే - ఈ వాడకానికి భిన్నమైనవి కూడా ఉన్నాయి.
Some animals come out at night ఈ క్రింది వాక్యాలలో తేడా గమనించండి.
I heard a noise in the night (అంటే రాత్రి ఏదో ఒక సమయంలో)
The windows are shut at night. (రాత్రిపూట అని అర్థం)
ఇంటర్‌లో 1st rank వచ్చిన వాడిని interview చేస్తే వాడు చెప్పిన విషయాలివి.
I always get up at five O'clock.
I work best in the morining.
Daddy phones me everday at lunch time.
I usually go out in the evening.
My birthday is on April 15th.
My favourite hero is Chiranjeevi.
He was born in August.
ఇక, మనం టైం గూర్చి చెప్పడానికి రకరకాల prepositions వాడతాం.
It is 15 minutes to 9.
It is a quarter to 9.
ఈ రెండు రకాలుగాను చెప్పవచ్చు.
అలాగే 9 గంటల 10 నిమిషాలని చెప్పాలనుకొందాం.
బ్రిటిష్ ఇంగ్లీషులో It is ten past nine అంటారు. అదే అమెరికన్ ఇంగ్లీషు అయితే - ఆ వాక్యం.

It is ten after nine.
ఇకపోతే, అప్పుడు టైం 8.50 అయిందనుకోండి, అంటే 9 గంటలకు పది నిముషాలుందన్నమాట.
It is ten to nine అని బ్రిటిష్ ఇంగ్లీషు.
It is ten of nine అనేది అమెరికన్ ఇంగ్లీషు.
ఇకపోతే ఎప్పటి నుండి, ఎప్పటి వరకు అనేవి from, to ద్వారా సూచిస్తాం.
The exhibition will be open from 10 in the morning to six in the evening.
The market is open from Monday to Saturday.
I work from 10 a.m to 5 p.m.
He is available from Wednesday to Friday.

13



# General Prepositions

ఫంక్షన్ సరిగ్గా 8 గంటలకు ప్రారంభమౌతుంది.
గోపాల్ 5.50 ని.లకు వచ్చాడు. అంటే పది నిముషాల ముందు వచ్చాడన్న మాట.
మోహన్ సరిగ్గా 6 గంటలకు వచ్చాడు. అంటే కరెక్ట్ టైముకు వచ్చాడు.
దానినే మరోలా చెప్పాలంటే -
Gopal came **intime** for the function.
Mohan came **on time** for the function.
అలాగే
The ambulance got there just **in time** to save somebody's life.
చూశారా - in, on లకు అంత తేడా ఉంది.
in అనేది సాధారణంగా ఎంత కాలం ఆ పని జరిగిందో తెలియ జేస్తుంది.
Columbus crossed the Atlantic in seventy days.
Surely, he can change a wheel in fifteen minutes.
అయితే ఈ రెండు వాక్యాల్లో తేడా గమనించండి.
You can walk there in half an hour. (అంటే అర గంట పడుతుందని అర్థం)
I shall write to you in a week. (ఈవారంలో)
I'm going out in half an hour. (అంటే ఇప్పటి నుండి అరగంట తరువాత నేను బయటకు వెళ్తానని అర్థం)
ఒకవేళ అదే వ్యక్తి

I'll be back within an hour. (అంటే గంట పూర్తయిలోగా అని అర్థం)
I shall write to you within a week. (వారం పూర్తి కాకుండా)
You should receive a reply within seven days.
ఏదైనా ఒక పని జరుగుతూ ఉంటే, ఎంతకాలం నుండి అది జరుగుతూ వస్తుందో చెప్పడం అలవాటు.
We have been waiting for twenty minutes.
ఇరవై నిముషాలపాటు ఎదురు చూస్తూనే ఉన్నాం. అలాగే ఎవరైనా ఇల్లు కడుతూ ఉంటే..
How long have you been building this house? అని అడుగుతారెవరైనా.
అలాగే పని మొదలుపెట్టిన సమయం చెప్పాలనుకోండి-
'We've been waiting since twelve O'clock.
ఇక్కడ for అనేది జరిగిన కాలాన్ని సూచిస్తే since అనేది ప్రారంభ సమయాన్ని తెలియజేస్తుంది.
ఒక వ్యక్తి జ్ఞాపకాలు.
I once stayed at that hotel for a week.
అలసిన విద్యార్థి చెప్పేది.
I just, want to sit down for five minutes.
థియేటర్‌కు వెళ్ళడం మానేసి ఎన్నాళ్ళయిందో.
We haven't been to the theatre for months.
వాళ్ళిక్కడ 1995 నుంచి ఉన్నారట.
The Parkers have lived here since 1995.
ఆమెను నేను సెప్టెంబర్ నుండి చూడనే లేదు.
I haven't seen her since September.
ఇక్కడ మరో విషయమేమంటే, ఏదైనా పని జరిగిందంటే దానిలో ఎంతమందికి ఫలితం లభించిందనే విషయంపై వేర్వేరు prepositions వాడతారు.
ఇద్దరే ఉన్నారనుకోండి. అప్పుడు between వస్తుంది.
The father's property was divided equally between the two brothers.
ఒక సారి సూర్యదేవుడికి, వాయుదేవుడికి మధ్య ఒక తగవు వచ్చిందట.
Once a dispute arose between the sun and the moon.
ఇంతకూ ఆ పేపరు వేటి మధ్య పడింది?
The paper had fallen down between the desk and the wall.
ఒకవేళ, అదే - రెండుకన్నా ఎక్కువ మంది అయితే, అప్పుడు among వాడాలి.

ఈ పళ్ళు అందరకూ పంచమని చెప్తే, అక్కడ ఇద్దరికన్నా ఎక్కువ మంది ఉన్నారని అర్థం.

Distribute these fruits among all the boys.

The boys are quarrelling among themselves.

మరికొన్ని రకాల పనులుంటాయి. అవి ఎవరిచేతనో చేయబడతాయి. ఏదో వస్తువుల చేతనో, ఆయుధాల చేతనో చేయబడతాయి. కనుక ఇక్కడ వ్యక్తులను సూచించడానికి by వాడితే, వస్తువులు లేదా ఆయుధాలను తెలియజేయడానికి with వాడాలి.

The bird was killed by the hunter with an arrow.

The dog was beaten by him with a stick.

He was stabbed by his enemy with a dagger.

ఒకోసారి విడిగా కూడా ఇవి రావచ్చు.

The farmer cut the crops with a reaper.

reaper అంటే కొడవలి.

అలాగే ఈ క్రింది వానిలో for, duringల మధ్య తేడా గమనించండి–

My father was in hospital for six weeks during the summer.

అంతే గాని during six weeks అనగూడదు.

It rained during the night for two or three hours.

Cool drinks will be served during interval.

I'll come and see you for a few minutes during the afternoon.

They met during the war, (యుద్ధ సమయంలో)

She said nothing for a long time.

I woke up several times during the night.

రిపబ్లిక్ దినోత్సవంనాడు ఢిల్లీలో ఎర్రకోటపై పతాకావిష్కరణ జరగగానే మార్చ్‌ఫాస్ట్ జరుగుతుంది. చాలా మందిపిల్లలు March fast అనుకొంటారు. కాని అది తప్పు. అది marchpast. ఇక్కడ past అనేది preposition అన్నమాట.

A car drove past the door.

A man is walking past the house.

ఒక వ్యక్తి వయసు తీసుకొంటే

He is past seventy అంటాము

అలాగే టైము చెప్పేటప్పుడు


It's half past eleven already అని తొందరపెడతాము.

ఇంతకీ మనం OF గూర్చి మాట్లాడుకోలేదు గదా!

నిజానికి దీనిని మనం బాగా వాడతాం –

I want a bunch of flowers for my mother.
The table is made of wood.
I've never heard of this.
ఇంతకీ, ఇప్పటి వరకు మనం ఏయే prepositions వాడాలో తెలుసుకొన్నాం. కాని అవి వాడకపోయినా ఆ అర్థం వచ్చేవి చూద్దాం.
See you next week. (in the next week అనగూడదు)
Come anytime. (informal గా వాడతారు)
Are you free this evening? We stayed all day. Let's meet one day. (ఏదో రోజు కలుద్దాం).

14



# పదాలు లోపించడం Ellipsis

ఇంగ్లీషు మాట్లాడటానికి మనం ఎలాగైనా కాస్త ఇబ్బంది ఫీలవుతాం. మనమే కాదు - ఇంగ్లీషు మాతృభాష కాని వారెవరైనా సరే అంతే. ఇంగ్లీష్ అనే మాటేమిటి? అసలా మాటకొస్తే ఏ భాష అయినా అంతే. తెలుగు కూడా దీనికి భిన్నమేమీ కాదు.

ఈ పలకరింపు చూడండి. How are you?

దానికి జవాబు Fine. Thanks.

దీనికి మరింత వివరంగా తెలుగులో వాడకం గూర్చి చూద్దాం.

'ఎన్నింటికి వచ్చావ'ని అడిగితే, 'పదింటికి' అని జవాబిస్తాం. అలాగే ఈ సంభాషణ చూడండి. -

ఎన్ని కుర్చీలు కావాలి?

మూడు.

ఎవరుచెప్పారిలా?

గోపాల్.

అంతేగాని, 'నేను పదింటికి వచ్చాను'. 'గోపాల్ చెప్పాడిలా', 'నాకు మూడు కుర్చీలు కావాలి' అని పూర్తి వాక్యాలు వాడము.

ఇంగ్లీషు వాడకం కూడా అంతే.

'What time are you coming?; "About ten."

(I'm coming about ten అనడం కన్నా ఇది చాలా సహజంగా ఉంటుంది.)

'Who said that?" 'Gopal.'

(Gopal said that అని వాడడం అరుదు.)
ఇలా, జవాబు చెప్పేటప్పుడు, తిరిగి రిపీట్ చేయకుండా, కొన్ని పదాలు తగ్గించడాన్ని, ఇంగ్లీషులో ELLIPSIS అంటారు. ఇవి నేర్చుకోనిదే Spoken English అంత పట్టుబడదు.
'ఏమిటీ సాయంకాలం వాడు బయటకు వెళ్లినట్టున్నాడు?'
'అవును. పనిచేస్తున్నాడు' అనడం. ఎంత సబబుగా ఉంటుంది!
He's out this evening?
Yes. Working.
నిజానికి, వ్యాకరణపరంగా ఆలోచిస్తే, ఇవి అసంపూర్ణ వాక్యాలు. కాని వాడకంలో ఉన్నవి, సహజంగా వచ్చేవి ఇవే. కనుక ఇవి ఎన్ని రకాలుగా వినియోగించవచ్చో తెలుసుకొందాం.
దీనిలో బాగా వాడుకలో ఉన్నది. - subject, auxiliary verb. అత్యవసర పదాలు -
Can he swim?
Yes, he can.
(Yes, he can swim అనే జవాబుతో పోలిస్తే, ఇది సులభమూ, త్వరగా ఆ భావాన్ని ఎదుటి వ్యక్తికి కలిగించగలం).
Has it stopped raining?
No. It hasn't.
Are you enjoying yourself?
I certainly am.
Yul'll be on holiday soon.
Yes, I will.
Don't forget to telephone.
I won't.
You didn't phone her last night. Did not
అదే విధంగా, dummy Do యొక్క రూపాలు కూడా బాగా వాడడం చూస్తాం.
ప్రశ్నలు వేసేటప్పుడు కాని, negative sentences లో కాని do తీసుకొని వస్తే, దానిని 'Dummy Do' అంటారు. Do, Does, Did అనేవి దాని రూపాలు.
She likes cakes?
She really does.
That surprised you.
It certainly did.
అదే విధంగా have రూపాలు కూడా వినియోగపడతాయి.


Have you a light?
Yes, I have.
Be రూపాలు కూడా అంతే.
Is she happy?
I think she is.
ఇంట్లో తల్లి విసుక్కొంటూ ఉంటుంది. 'వాడు అక్కడకు చేరగానే ఫోన్ చేస్తానన్నాడు. కాని ఇంతవరకు చేయలేదు' అంటుంది. అంటే దానర్థం- వాడు ఫోన్ చేయలేదని.
He said he'd phone but he didn't.
I was planning to go to Visakhapatnam next week, but I can't.
ఈ వాడకం చూడండి-
ఆమె కోపంగా ఉంటుందనుకొన్నా - సరిగ్గా అలాగే జరిగింది.
వాడికి అసలు స్నేహితులే లేరని చెప్పాడా? కానీ ఉన్నారు.
ఇలాంటివి ఇంగ్లీషులో ఎన్నో ఉన్నాయి.
I thought she would be angry and she was.
He says he hasn't any friend, but I know he has.
ఏమిటి! నీవు, రవీ పెళ్ళిచేసుకొంటున్నారా?
అనుకొంటున్నాం -
Are you and Ravi getting married?
We hope to.
(అంటే We hope to get married అని అర్థం)
కొద్ది మంది కోతలు ఇలా ఉంటాయి.
I don't dance much now but I used to a lot.
అలాగే -నీవు రావాలనుకున్నప్పుడు రా అనడానికి -
Come when you want to come అనాలి.
కాని, ఇలా వాడడం సర్వసాధారణం
Come when you want.
అలాగే have a good time అని ఎవరైనా అంటే I'll try అని జవాబిస్తాం.
ఒక్కోసారి, ఆ subject (pronouns) మరియు be రూపం వాడకుండానే, ఆ భావాన్ని పండిస్తారు.
Start, when ready.
(ఇది start, when you are ready అనే దానికి సంక్షిప్త రూపం)
కొన్ని కంపెనీలు ఈ విధంగా ప్రకటిస్తాయి.
When ordering, please send Rs.100/- for postage and packing.

'అవసరమైతే ఫోన్ చేయి' అనడాన్ని phone me if (it is) necessary అంటాం.
అలాగే business letters లో.

I'am enclosing my cheque for Rs.4000/- (as was agreed.)

ఇక్కడ బ్రాకెట్‌లో ఉన్నవి చెప్పనక్కరలేదు.

15



# విశేషణాలతో Adjective + Preposition

ఒక వ్యక్తి యొక్క భాష ఎలా ఉందనేవి, అతను prepositionsను సరిగ్గా వాడుతున్నాడా లేదా అనేదానిపైననే తెలుస్తుంది. అలాగే – తెలుగులో మనం వాడే విభక్తి ప్రత్యయాలైన **గురించి, యొక్క, తో, చేత** మొదలైనవే ఇంగ్లీషులో **about, of, with, by** లే అయినా కూడా, కొన్ని సందర్భాలలో తెలుగుకు ఇంగ్లీషుకు బాగా తేడా ఉంటుంది. వాటిని నేర్చుకోవడానికి అత్యుత్తమ పద్ధతి, వాటిని వాడడమే.

ఇంగ్లీషులో కొన్ని భావాలను పలికించాలంటే, ఆ పదాల తరువాత ప్రత్యేకమైన లేదా ఒకే రకమైన prepositions మాత్రమే ఉపయోగించాలి. ప్రస్తుతం ఏ adjective తరువాత ఏ preposition వాడాలో మనం తెలుసుకొందాం.

భయపడడం, భీతిని చెందడం మొదలైన అర్థాలనిచ్చే పదాలైన afraid, scared, frightened, terrified మొదలైన వాటి తరువాత of తప్పనిసరిగా వాడాలి. కొద్దిమందికి పాములంటే కొద్ది మందికి చీమలంటే, మరికొద్ది మందికి ఒంటరితనమంటే చెప్పలేనంత భయం.

Ramu is afraid of snakes, while Sitha is afraid of darkness.

అవతలి వారికి కాస్త ధైర్యం చెప్తాం కూడా.

It's all over. There's nothing to be afraid of now.

Are you afraid of spiders?

I'm frightened of walking home alone in the dark.

The dark అనే దానిని Noun గా కూడా ఉపయోగిస్తారు.
ఎత్తయిన ప్రదేశాలన్నా, ఉన్నత స్థానాలన్నా కొద్దిమంది వణికిపోతారు.
She is scared of going out alone.
He is scared of heights.
He's terrified of losing her.
అలాగే - The rat is afraid of the cat.
ఇక, మరికొన్ని ఫీలింగ్స్ ఉన్నాయి. ఏదైనా చిన్నది జరిగితే.
అవమానింపబడినట్లు అనుకోవడం (ashamed), కొన్ని సంఘటనలకు పూర్తిగా nervous అవడం, అలాగే చిన్న పని చేయగలిగినట్టైతే confident గా అవడం, లేదా గర్వపడడం (proud) చేస్తుంటారు.
ఈ భావాన్ని స్ఫురింపచేయాలంటే, ఈ పదాల తరువాత of వాడాలి.
అమె తన ప్రవర్తనకు తానే సిగ్గుపడింది.
She was deeply **ashamed** of her behaviour at the party.
దీనిపై ఒకోసారి అవతలి వారిని మందిలిస్తాం కూడా -
You should be **ashamed** of yourself for telling such lies.
The horse may be nervous of cars.
అలాగే కొద్దిమంది తాము విజయం సాధించగలమని ఎనలేని నమ్మకంతో ఉంటారు.
The team feels **confident** of winning.
He is **confident** of success.
కొద్ది మందికి వారు సాధించిన విజయాలు చూసుకొని ఎంతో గర్వపడుతుంటారు.
Sania Mirja is proud of her achievements.
అలాగే మన ఇష్టాన్ని తెలియజేయడానికి (fond) ఎవరినైనా నిందించేటప్పుడు (ac-cuse), మనం తప్పు చేసినట్లు ఫీలవడాన్ని (guilty) లేదా మనం అలసిపోవడానికి tired) వాడే విశేషణాల తరువాత of తప్పనిసరి.
స్వప్నకు సంగీతమంటే ఇష్టమైతే, సావిత్రికి జంతువులంటే ఎంత ఇష్టమో -
Swapna is **fond of** music while Savithri is very fond of animals.
Children are **fond of** sweets.
Leela is **fond of** cooking while Rani is fond of going to parties.
ఒకోసారి ఇతరులపై నేరం ఆపాదిస్తారు.
He was **accused** of theft.

They boy was **accused** of stealing a watch.

మనం తప్పుచేసినా లేక జరిగిన అనర్థానికి బాధ్యులమైనా ఆ ఫీలింగ్ మనలను వెంటాడుతూనే ఉంటుంది.

He is **guilty** of his misconduct (చెడు ప్రవర్తన).

The are **guilty** of theft.

We're all **guilty** of losing our temper sometimes.

అందరూ అలసిపోతారు ఏదో ఒక సమయంలో, కాని ఎవరు దేనివలన అలసిపోయారు అనేదే అసలు విషయం.

I'm tired of endless waiting. She is tired of walking.

They were tired of playing for an hour in the hot sun.

He was sick and **tired** of all the arguments.

ఈర్ష్య, అసూయలు మానవ సహజమే అయినా, కొద్దిమంది చాలా తేలికగా వీటికి లోనవుతారు.

Veena is jealous of my success.

Ganesh was jealous of his friend's ability to play football so well.

Everyone is so envious of her.

Some are envious of rich people.

మన ఫీలింగ్ రకరకాలు. కొన్నిటి ఎడల ఆసక్తి చూపుతాం. కొన్నిటి పట్ల ఉత్తేజితులవుతాం. కొన్ని విషయాలలో ఆందోళన పడతాం. మరికొన్నిటి పట్ల భయపడతాం. ఆ పదాలైన anxious, crazy, curious, enthusiastic, worry మొదలైన పదాల తరువాత about ను వాడతారు.

She is **crazy** about foot ball.

I've been **crazy about** him, since the first time I saw him.

You don't sound very **enthusiastic about** the idea.

(ఆ ఐడియా నీకంత నచ్చినట్లు లేదు.)

She was even less **enthusiastic about** going to Spain.

She was **curious about** the affair.

He seemed anxious about the meeting.

అతను మీటింగ్ పట్ల చాలా ఆతృతగా ఉన్నట్లు కన్పిస్తుంది.

He is anxious about his health.

The mother was anxious about her children's safety, when they were out after dark.

చిన్నపిల్లలు చీకట్లో బయటకు వెళ్తే, తల్లికి ఎక్కడ లేని ఆందోళన.

The children are anxious about their results.

వ్యాధి ప్రబలడం పట్ల డాక్టర్లు ఆందోళన చెందుతారు.


Doctors are worried about the possible spread of the disease.

I'm not worried about her-She can take care of herself.

They were **upset about** this set back

వారు దీనితో చాలా ఆశాభంగం చెందారు.

There's no point getting upset with this poor result.



16

# విశేషణాలతో ` 2 Adjective + Preposition-2

ప్రతి ఒక్కరికి సాధ్యాసాధ్యాలుంటాయి.
కొద్దిమంది ఒక్కో పని బాగా చేయగలుగుతారు. మరికొద్ది మంది చేయలేకపోతారు.
వీటికి ఉపయోగించబడే good, brilliant, hopeless మొదలన adjectives తరువాత at అనే preposition వస్తుంది.

James is good at skating.

Naveen is brilliant at maths.

But Neelima is hopeless at Languages.

ఈ రోజుల్లో ఆరోగ్యం గురించి పట్టించుకోవడం చాలా ఎక్కువైంది. ఆరోగ్యానికి ఏది మంచో, ఏది చెడో ఏ మేగజైన్‌లో చూసినా ఉంటుంది.
శారీరక వ్యాయామం మనకందరకు మంచిది. అదే విధంగా, ఎక్కువ తినడం ఎవరికీ మంచిది కాదు.

ఇక్కడ bad, good అనే adjectives తరువాత for వాడతారు.

Physical exercise is **good for** all.

Too much sun isn't **good for** you.

It's probably good for Mohan to get some criticism now and then.

అలాగే bad for కూడా వాడతారు.

Over eating is **bad for** him

ఒక్కోసారి చెప్పులు కాలిని damage చేస్తాయి కూడా.

Those shoes are bad for her feet.
Weather like this is **bad for** business.

మనం మరొకరితో మాట్లాడడం లేదా ప్రవర్తించడం రకరకాలు - మంచిగా ఉండవచ్చు. దయగా ఉండవచ్చు. నమ్రతగా ఉండవచ్చు లేదా దురుసుగా ఉండవచ్చు. ఇటు వంటి సందర్భాలలో adjectives తరువాత to అనే preposition వస్తుంది.

He was very **good to** her, He helped her a lot.
She is vey **kind to** me. She took care of me in that new place.
She was very **good to** me, when I was ill.
The boy was always **kind to** animals.

అలాగే మనకు ఎవరైనా సహాయం చేసినట్లైతే, మనం చెప్పవలసింది.

It was kind of you to help me.

ఇంటికి ఎవరైనా guests వస్తుంటే, వారితో మర్యాదగా ప్రవర్తించమని, నమ్రతగా వ్యవహరించమని పిల్లలకు చెప్తాం.

Be polite to our guests.
It is polite to say "thank you" and "please.
The waiter was barely polite to us.

పిల్లలు తల్లినెదిరిస్తే, ఎందుకు తల్లితో అలా మాట్లాడావని మనం వాళ్ళను కోప్పడతాం.

Why are you so rude to your mother?

అలాగే, తింటూ మాట్లాడడం సభ్యత కాదు.

It's rude to speak, when you're eating.

చూశారా! ఒక adjective తరువాత preposition మారేటప్పటికి వాటి వాడకం ఎంత మారిపోయిందో - అలాగే మరికొన్ని పదాలున్నాయి. మనం సంతోషపడినట్లైతే happy, pleased, delighted మొదలైన adjectives వాడతాం. అయితే మనకు దగ్గరగా ఉన్న వాటితో సంతోష పడుతుంటే, ఆ సమయంలో with వాడతాం.

We're **pleased with** our new flat.
The boss should be pleased with you.
I'm not **happy with** his work this term.
I was delighted with her presents.

అలాగే జనరల్‌గా చెప్పాల్సి వస్తే at కాని about కాని వాడుతున్నారు.


We're pleased about the election results.
She was delighted at the news of the wedding.

ఎవరికైనా కోపం రావడం సహజం. ఒకోసారి చిరాకు పడతాం. మరికొన్ని సమయాలలో ఉద్రేకపడతాం. అయితే ఇక్కడ మనకు కోపం కల్గించే వాటిని గూర్చి

చెప్పవలసి వస్తే at కాని about కాని వాడాలి. వ్యక్తులపై కోపం వస్తే with వాడతారు.
సురేష్ టిక్కెట్ల సమస్యతో విసిగెత్తిపోయాడు. కోపం వచ్చింది కూడా.
Suresh was **annoyed** at the mix-up over his ticket.
He was **annoyed** with the travel agent.
Siva was **angry with** his sister for breaking his model airplane.
The passengers grew angry **about** the delay.
He felt **angry** at the injustice about the delay.
He felt **angry** at the injustic of the situation.
పరిస్థితులలా చేజారిపోయేలా చేసుకొన్నందుకు, తన మీద తనకే విపరీతమైన కోపం వచ్చింది రవికి.
Ravi was **furious with** himself for letting things get so out of control.
తానెలా మోసగింపబడిందో తెలుసుకొని ఉద్రేక పడిపోయింది రాణి.
Rani was absolutely furious at having been deceived.
అలాగే మనం సానుభూతి చూపించే విషయంలో కూడా, వ్యక్తులకైతే for వాడడం, విషయాలకైతే about వాడడం సహజం. I'm sorry about the delay. I'm nearly ready.
I felt **sorry for** Sathish. He has a miserable time.
మనం సాధారణంగా కొన్నిటి గురించి నెర్వస్‌గా, ఆందోళనగా ఉంటాం. అప్పుడు anxious about వాడితే, వేటికొరకు అయితే ఆందోళనతో ఎదురుచూస్తుంటామో లేదా కోరుకొంటామో అప్పుడు anxious for ఉపయోగిస్తారు.
I'm **anxious about** my health.
He seemed **anxious about** the meeting.
I'm **anxious for** the results of the test.
Parents are naturally **anxious** for their children.
వాళ్ళంతా ఆ తప్పిపోయిన అమ్మాయి గూర్చి worry అవుతున్నారు.
They're **concerned** about the missing girl.
వాళ్ళ ధ్యాస, యావ అంతా ఆ అమ్మాయి క్షేమంపైనే.
They're **concerned for** her safety.
ఎవరైనా ఏదైనా సహాయం చేస్తే, మనం వారిపట్ల కృతజ్ఞులమై ఉంటాం. ఇక్కడ వ్యక్తులకైతే to వాడతారు. సహాయానికి for వాడతారు.
I'm very greatful to you for many favours.
We're extremely grateful to all the teachers for their help.
అలాగే మనం ఎవరినైనా ఏదైనా information అడగాలంటే, We would be

greatful for any information, you can give us.
అలాంటిదే confident అనే పదం కూడా.కొన్నిపనులు చేయడం పట్ల నమ్మకం కలిగి ఉంటాం.
The teacher wants the children to feel confident about asking questions, when they don't understand.
మరికొన్నింటిని విశ్వసిస్తాం.
The team feels **confident** of winning.
He is confident of his success.
అలాగే, అందుబాటులో ఉండడానికి available అని, బాధ్యుడని చెప్పడానికి responsible అని వాడుతుంటాం. అయితే వేర్వేరు prepositions తో వేర్వేరు అర్థాలెలా వస్తాయో గమనించండి.
The van is **available** to all the members.
The van is **available** for hire.
The doctor was not **available** to us.
The lawyer was not **available** for comment regarding the case.
He is **responsible** for this trouble.
The ministry is **responsible** to the parliament.
Be polite to all.

17



# విశేషణాలతో - 3 Adjecties + Prepositions-3

"ఫలానా వారికి పెళ్ళి" అనగానే, 'ఎవరితో?' అని అడగడం అలవాటు. ఆ పద్ధతిలోనే ఇంగ్లీషులో కూడా.

Noorjahan was married with Jehangir అని వ్రాస్తారు. కాని ఈ వాక్యం తప్పు. ఏమంటే ఇక్కడ preposition 'to' వస్తుంది. కనుక Noorjahan was married to Jehangir అని వ్రాయాలి. ఇలా కొన్ని adjectives తరువాత ఒక ప్రత్యేకమైన preposition మాత్రమే వాడాలి. అటువంటివి మరికొన్నిటిని చూద్దాం.

ఏదైనా పరీక్షనో, ప్రోగ్రామో జరిగినప్పుడు, దానికి హాజరయ్యారో లేదో అనే టాపిక్ రావడం సహజం. అయితే ఇక్కడ present అనే adjective తరువాత to రావాలి, absent అనే దాని తరువాత from అని వాడాలి.

There were 200 people **present** at the meeting.

Most fathers wish to be **present** at the birth of their child.

They were absent from work/school/a meeting.

ఇదే విధంగా safe from, different from అనేవి కూడా వాడుకలో ఉన్నాయి.

They aimed to make the country **safe from** terrorist attacks.

మనకందరకు తెలుసు - బ్రిటిష్ ఇంగ్లీష్‌కు, అమెరికన్ ఇంగ్లీష్‌కు తేడా ఉన్నదని.

American English is significantly different from British English.

Your brother is quite different from you.

ఏదైనా ప్రసిద్ధి చెందినది - అనగానే దేనికని అడుగుతాం.

Kashmir is **famous for** its natural beauty.

Thomas Edison is **famous for** having invented the electric light.

ఇలా, ఫలానా వాటికొరకు - అని చెప్పుకోవడానికి పనికి వచ్చే accountable, answerable, competent, disqualified, eligible, prepared, ready, fit suitable మొదలైన పదాల (adjectives) తరువాత for అనే preposition వాడబడుతుంది.

The programme is not **suitable for** children.

The soil in our backward is **suitable for** growing tomatoes.

Someone must be held **accountable** for the killings.

Ministers must be made **answerable for** their decisions.

He is **competent for** that work.

He is **disqualified for** the post.

Only those over 7- are **eligible for** the special payment.

I was not **prepared** for all the problems, it caused.

When I finish packing my suitcase, I'll be **ready** for the trip.

She is **fit for** the job.

The food is not **fit for** human consumption.

ఏదైనా నిండుగా ఉందా, ఖాళీగా ఉందా అని చెప్పే full, empty అనే రెండు పదాలకు of అనే preposition వాడతారు.

The bucket is **full of** water.

Venu poured himself a full glass of milk.

The sky was **full of** brightly coloured fireworks.

The room was **empty of** furniture.

మనం కొన్నిటి గురించి serious గా తీసుకొంటాం. మరి కొన్నిటి గూర్చి worry అవుతాం కూడా.

I'am **serious about** what I said.

He's really **serious about** Rani and wants to get engaged.

I'm **worried** about his future.

ఎవరు దేనిలో interested గా ఉంటారో, దానిలో absorb అవుతారు. అంటే లీనమైపోయి పనిచేస్తారు. అటువంటి దానిలోనే successful అవుతారు కూడా. వీటన్నిటి తరువాత in అనే preposition నే వాడతారు.

He is much **interested** in cricket.

I'm very **interested** in history.


ఒకోసారి ఇటువంటి నోటీసు కన్పిస్తుంది.

**Any one interested in joining the club should cantact us at the address below.**

She seemed totally **absorbed** in her book.
She is not paying attention in anything.
I was not very successful in winning the contract.
They were successful in winning the contract.
ఈసారి synonyms గూర్చి చూద్దాం. సరిసమానమైన అర్థాలు కల్గి ఉన్న పదాలకు synonyms అంటారు. Same, similar అటువంటివే. Same అంటే అచ్చుగుద్దినట్లు ఒకేలా ఉండడం. Similar అంటే పోలికలు కలిగి ఉండడం, అయితే వాడుకలో మాత్రం same as, similar to అని ఉపయోగిస్తారు.
This one works exactly the **same** way as the other.
I'd like one the **same** as yours.
Her teaching style is **similar** to that of most other teachers.
This is **similar** to my last job.
Latin comparatives అయిన superior, inferior, junior, senior మొదలైన adjectives తరువాత to వస్తుంది.
Modern music is often considered inferior to that of the past.
This model is technically superior to its competitors.
He is senior to me.
Latha is junior to Mani.
ఒక కన్ను లేదు, కాలు లేదు అని చెప్పడానికి blind, lame అనే adjectives తరువాత in వస్తుంది.
He is blind in one eye.
She is lame in one leg.
Blind అంటే గ్రుడ్డి అనే ఒక అర్థం మాత్రమే కాదు. blind to అంటే పట్టించుకోకపోవడం, గమనించక పోవడం అనే అర్థం కూడా వస్తుంది.
She is blind to her husband's faults.
అలాగే, rich, poor అంటే ధనిక, పేద అనే అర్థాలు మాత్రమే కాదు. సారవంతమైన, అధికంగా గల అని అర్థం వచ్చేటట్లు rich in అని, లోపించిన, అతి తక్కువగా ఉన్న అని అర్థం రావాలంటే poor in అని ఉపయోగిస్తారు.
Oranges are **rich** in vitmin C.
The area is **rich in** wildlife.
That country is **poor in** natural resources.
This soil is **poor in** nutrients.
మరికొన్ని ఉదాహరణలు చూద్దాం.

She was **astonished at** his rudeness.
He is **blessed with** good health.
The girl is **boastful** of her wealth.
We are **desirous** of success.
He is **gifted** with abilities.
She is **proud** of her position.
The boy is **short** of money.
He is **victorious over** difficulties.

18



# తోక ప్రశ్నలు Question Tags

"Not a very good film, was it?"

ఇద్దరు కలసి వెళ్తూ మాట్లాడుకొనే దానిలో సాధారణమైన ప్రశ్న ఇది. ఇంతకూ వారిద్దరూ సినిమా చూసి, అదంత బాగా లేదనుకొనే సందర్భం.

అయితే ఇది చాలా informal గా ఉపయోగించే పద్ధతి. ఇదే రాతలో గాని, formal గా మాట్లాడుకొనేటప్పుడు గా, ఈ ప్రశ్న ఇలా ఉండదు. దీనికన్నా కాస్త మెరుగ్గా, అంటే పూర్తి వాక్యం వాడతారు. పైన చెప్పిన ప్రశ్నే, formal ఇంగ్లీష్‌లో ఇలా ఉంటుంది.

It was not a very good film, was it?

ఇటువంటివే మరికొన్ని చూడండి -

John has gone, hasn't he?

The boat has left, hasn't it?

You are coming, are n't you?

You are n't coming, are you?

You went there yesterday, didn't you?

మామూలు ప్రశ్నలకు, వీటికి గల తేడా ఏమిటి?

అది తెలుసుకోవాలంటే, ముందు వీటి లక్షణాలేమిటో చూద్దాం.

John has gone, hasn't he?

మొట్టమొదటివి hasn't he అనే దానిని Tag అంటారు. దీనిలో వాక్యంలోని aux-

iliary verb తిరగబడింది. Noun స్థానంలో pronoun అయిన he వచ్చింది. వాక్యం positive లోఉంటే Tag మాత్రం nagative లో ఉంది.

ఇప్పుడు, మరికాస్త వివరంగా చర్చిద్దాం. ఈక్రింది వాక్యాలు గమనించండి.

That's the postman, isn't it?

You do take sugar in tea, don't you?

They promised to re pay us within six months, didn't they ? (formal).

ఇవి సాధారణంగా, ఏదైనా ఒక విషయాన్ని నిర్ధారణ చేసుకోవడానికి లేదా ఒక విషయంలో వాళ్ళ యొక్క అంగీకారాన్ని పొందదానికి వాడతారు. ఒక వ్యక్తి కొత్త సెక్రటరీ అవునా, కాదా తెలుసుకోవడానికి, లేదా అవుననే దానికి cofirm చేసుకోవడానికి You're the new secretary, aren't you?

అలాగే మరో వ్యక్తిని, అతడు కాదని రుజువు చేసుకొనేందుకు.

You're not the new secretary, are you?

కనుక, ఏదైనా information ను check చేసుకోవడానికి లేదా ఒక విషయంపై నిర్ధారణకు, వారి అంగీకారాన్నికూడా తీసుకోవడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. వీటిలో వాక్యం positive లో ఉంటే not వాడవలసి వస్తుంది. అంటే negative tag ను వాడాలి. ఒకవేళ వాక్యమే negative లో ఉన్నట్లైతే, దానికి not లేనటువంటి, అంటే Non-negative tag ను ఉపయోగించాలి.

It's cold, is n't it?

It's not warm, is it?

ఇకపోతే, సహాయక క్రియల సంగతికి వద్దాం.

వాక్యంలో be, haveల రూపాలు గాని లేదా models గాని ఉంటే tag లో అవి repeat చేయబడతాయి.

Be రూపాలు - is, am, are, was, were.

have రూపాలు - have, has, had.

models - will, would, shall, should, may, might, can, could, must మొదలైనవి.

She can speak Tamil, can't she?

The meeting is at ten, isn't it?

You didn't, to Leela, did you?

You wouldn't like a puppy, would you?

He has played well, hasn't he?

ఒక వేళ వాక్యంలో గనుక auxiliary verbs (సహాయక క్రియలు) లేనట్లయితే, అప్పుడు question tag లో dummy do ను వాడతాం.

You like idlies, don't you?
Mohan gave a cheque, didn't he?
He wants freedom, doesn't he?
దీనిలో మనం గుర్తుంచుకోవలసినదొకటుంది.
ఒకవేళ, మనకు ఆ విషయం తెలియక, అడిగాడనుకోండి - అప్పుడు స్వరాన్ని పెంచుతాం. అంటే tag లో We use a rising into nation.
ఎలాగంటే He's coming, is n't it?
The meeting's at four O'clock, is n't it?
ఒకవేళ మనం ప్రశ్నించేది, మనకు తెలిసిన దానిని confirm చేసుకోవడానికి లేదా నిర్ధారణ చేసుకోవడానికైనట్లయితే, అప్పుడు స్వరం తగ్గుతుంది.
It's a beautiful day, isn't it?
కాని వ్రాయడంలో మాత్రం ఒకటే. అది ఆ సందర్భాన్ని బట్టి అర్థం చేసుకోవాలి.
ఇక requests విషయానికొస్తే, అవతలి వారిని కాస్త ప్రాధేయపడడం, నెమ్మదిగా బుజ్జగించినట్లు లేదా ప్రేమగా అనునయిస్తూ అడగడం tag లో సాధ్యమవుతుంది.
ఉదా: కాస్త amount ఇచ్చి సాయం చేయకూడదూ?
You could't lend me the amount, could you?
అలాగే ఏదైనా సమాచారం కావలసివస్తే -
You haven't seen my watch any where, have you?
ఇంతవరకు మనం main sentence లో not అనేది వాడడం చూశాం. కాని కొన్ని వాక్యాల్లో, వాటిని వాడకుండానే ఆ అర్థాన్ని సూచించవచ్చు. అప్పుడు tag non-negative వాడాలి.
ఎలాగంటే! వేసవికాలంలో నీళ్లు దొరకడం చాలా కష్టం అంటారు. అంటే అవి దాదాపు దొరకనట్లే లెక్క.
You never say what you're thinking, do you?
(అంతేగాని వాక్యంలో not లేదు కదా అని don't you అని వాడకూడదు.)
It is no good, is it? (isn't it అనేది తప్పు)
It's hardly rained at all this summer, has it?
ఒక్కోసారి వాక్యంలో nothing, nobody, somebody ఉన్నట్లయితే మరి వాటి సంగతేమిటి అనే ప్రశ్న వస్తుంది.
Nothing, somethingలను tag లో it ద్వారా సూచించాలి.
Nothing can happen, can it?
Somebody, nobody, everybody లకు they వాడాలి.
Nobody phoned, did they?

Somebody, wanted a drink, didn't they? who was it?
మరో విషయం - There అనేది main sentence లో గనుక ఉన్నట్లైతే, tag లో కూడా అదే వస్తుంది.
There weren't any problem, were there?
You like this article, don't you?
దీనిలో Modern trends ను తరువాత touch చేద్దాం.

19

# తోక ప్రశ్నలు - 2 Tags-2

Good manners కు, polite way of speaking కు ఇంగ్లీషువారు పెట్టింది పేరు. ఇటువంటి వాటికి Tag వాడకం British English లో సర్వసాధారణం.
కాస్త సాయం చేయరాదూ అని అడగాలంటే Give me a hand, will you?
కొద్దిగా కూర్చోగూడదూ, కూర్చోవచ్చుగదా!
Do sit down, won't You?
అలాంటివే మరికొన్ని వాడకాలు చూద్దాం.
Open the wind, would you?
Shut up, can't you?
ఇటువంటి వాక్యాల్లో, present days లో Tag లో modals వాడకం ఇంగ్లాండ్‌లో బాగా ఉంది.
ఒకోసారి వాక్యంలో negative వచ్చినా, will వాడుతున్నారు.
Don't forget, will you?
ఇకపోతే, అవతలి వారికి చెప్పే వాక్యాల గురించి చూశాం. మరి'మనంకలిసి చేద్దాం' అనే వాటి సంగతేమిటి? ఇటువంటి వాక్యాల్లో, అంటే Let us do అనే రకమైన ప్రయోగాల్లో, Shall we అనే దానిని Tag లో వాడుతున్నారు. అంటే వారిని కూడా కలుపుకొని చెప్తున్నారన్నమాట.
ఏదైనాసలహానో, అభ్యర్థనో అయితే, ఇలా ఉంటాయి.
మనం పార్టీ చేసుకొందాం, ఏం?
Let's have a party, shall we?
Let's go, shall we?
ఇదే సందర్భంలో Latest trends ను కూడా మనం దృష్టిలో ఉంచుకోవాలి. ఇంగ్లీషు గ్రామర్‌లో చెప్పుకోదగ్గ మార్పులు వచ్చాయి.
I am తో main sentence ఉంటే, దాని చివర Tagలో amn't వాడడం లేదు. aren't వాడుతున్నారు.

I'm late, aren't I?
I'm busy, aren't I?
ఇవన్నీ ఇలాఉంటే, tag గూర్చిన విషయాలు మరోసారి మననం చేసుకొంటే, main sentence లో positive ఉన్నట్లయితే, అంటే not గాని, లేక ఆ అర్థం ఇచ్చే పదం కాని లేనట్లయితే, tag లో not రాదు. అంటే Non-negative-tag వస్తుంది.
కాని -
ఈమధ్య, అలా కాకుండా కూడా వాక్యాలు వాడుతున్నారు. కొన్నిప్రత్యేక సందర్భాలలో. ఎవరో ఏదో అన్న దానికి, మనం స్పందిస్తూ ఏదో చెప్తాం. వాటినే attention signals అంటారు. దానిలో మన ఆశ్చర్యాన్నో, ఆసక్తినో లేక మనకుండే అనుబంధాన్నో సూచిస్తూ, అదే విషయాన్ని repeat చేస్తాం.
భరత్ ఎంతకీ పెళ్ళి వద్దని భీష్మించుకొని కూర్చొని ఉన్నాడు. అటువంటిది హఠాత్తుగా వచ్చి, పెళ్ళికి సిద్ధమేనని చెప్తే, ఎంత ఆశ్చర్యం!
So You're getting married, are you? How nice? ఇంతకీ ఆ అమ్మాయి డాక్టర్ అవ్వాలని తీవ్రంగా నిశ్చయించు కొందన్నమాట. అలాగే కానీ - మంచిదే. ఇటువంటి భావాలకు ఇంగ్లీషులో Tag వాడుతున్నారు.
So she thinks, she's going to become a doctor, does she? well. well.
You think. You're funny, do you?
ఈ రకమైన ప్రయోగాలలో Main sentence అంటే ప్రధాన వాక్యం positive లో ఉన్నా, Tag కూడా positive లోననే ఉంది. ఒక్కోసారి మనం కొన్ని ఊహించి, దాని నిర్ధారణ కోసం Tag వాడుతాం.
మీ అమ్మగారు ఇంట్లోనే ఉన్నారు, కదూ?
Your mother's at home, is she?
This is the last bus, is it?
You can eat chapathi, can you?
Your car is outside, is it?
You've bought this book, have you?
అలాగే, main sentence లోనూ, Tag లోనూ nagative గా British English లో కొన్ని ముఖ్య సందర్భాలలో అంటే aggressive గా ఉండే సన్నివేశాల్లో, కోపంగా, ఆవేశంగా ఉన్నప్పుడు వీటిని వాడుతున్నారు. ఇంతకీ నా వంట మీకు నచ్చడం లేదన్నమాట' అంటూ భార్య ఒకోసారి భర్తపై విరుచుకుపడుతుంది.
I see. You don't like my cooking, don't you?
So, you're not coming with me, aren't you?

So, you can't finish the work today, can't you?
ఇటువంటి సందర్భాలలో, తానొక conclusions వచ్చినట్లు గానో లేక అవతలి అన్న మాటలను యథాతథంగా తిరిగి అంటుండడాన్ని సూచిస్తూ, Oh, so మొదలైన పదాలను వాడుతారు. ఇక్కడ tone కాస్త sarcasticగా, అంటే పరిహాసంగానో, వ్యంగ్యంగానో ఉంటుంది.
So, that's your game, is it?
So, you haven't touched a drop for years, haven't you?
ఇక దాని తరువాతది Ellipsis. ఒకోసారి Tag వాడే వాక్యాలు పూర్తిగా చెప్పం. ఒక్కోసారి ఆ pronouns ను అలాగే verb ను కూడా వదిలి వేస్తాం. ఇలాకొన్ని పదాలు వదిలివేయడాన్నే ellipsis అంటారు. అయితే విషయాన్ని మాత్రం ఆ సందర్భాన్ని బట్టి అర్థంచేసుకోవాలి.
Nice day, isn't it?
అంటే దానర్థం - It's a nice day, isn't it అన్నమాట.
Arguing with my brother, was she?
అంటే she was arguing with my brother అని అర్థం.
ఇటువంటి వాటిని, సాధారణంగా informal గా వాడే సందర్భాలలో - అంటే chat లో ఉపయోగిస్తుంటారు.
Had a good time, did you?
Your uncle at home, is he?
John be here tomorrow, will he?
కొన్ని typical and problematic sentences చూద్దాం.
I suppose he is coming, isn't he?
I've got to settle last month's account, haven't I?
You've been waiting for a long time, haven't you?
There's a book on this by Prasad Rao, isn't there?
I must turn right for the station, mustn't I?
He may not be able to meet her at the station, may he?
I may see you tomorrow, mayn't I?
I am going to find it difficult to get vegetarian food in this area, aren't I?
Everyone likes her, don't they?
Dr. Rao, I believe, is innocent, isn't he?
Either Sridhar or Kumar will stay, won't he?
Let's buy it, shall we?

20



# ప్రశ్నలు కాని ప్రశ్నలు

Tell me when you are going on holiday.
నిజానికి, ఒక కుర్రవాడు తన తోటివాడు సెలవులకు ఎప్పుడు వెళతాడో తెలుసుకోవాలని అడిగే ప్రశ్న ఇది. అయితే దీనిలో విశేషమేమంటే, మామూలుగా ప్రశ్నకు అంటే Interrogative sentence కు ఉండే లక్షణాలేవీ ఉండవు. వాక్యం చివర ప్రశ్నార్థకం ఉండదు. Word order లో మార్పు ఉండదు. ఎలాగంటే, Tell me when are you going on holiday? అనే వాక్యం తప్పు.
ఏమంటే, ఇక్కడ When are you going on holiday? అనే ప్రశ్నను, declarative sentenceతో కలిపినప్పుడు, వీటి లక్షణాలను కోల్పోయి, ఆ declarative sentence లో ఉండేటట్లు subject తరువాత verb వచ్చి, చివర full stop తో అంతమౌతుంది. అలాంటివే మరికొన్ని ప్రశ్నలు.
I want to know where he has gone.
I'd like to ask you why you have done this. పిల్లలు బయటకు వెళ్ళినా లేక ఏదైనా పొరపాటు చేసినా, పెద్దవాళ్ళు వేసే ప్రశ్నలు కాని ప్రశ్నలు.
I'd like to know when you have left the campus.
ఇక మనం, Spoken English విషయానికొస్తే, కొన్ని సందర్భాలలో word order ను పాటించకుండా కూడా ప్రశ్నలు వేస్తుంటారు.

You're working late tonight?

నిజానికి ఇది ప్రశ్నే అయినా, word order మారలేదు. కనుక subject తరువాత verb మామూలు వాక్యంలో ఉన్నట్లే, దీనిలో కూడా ఉంది. ఇటువంటి ప్రశ్నలను Declarative Questions అంటారు.

ఒకోసారి, మనకు తెలిసిన విషయాన్నే నిర్ధారణ చేసుకోవడానికో లేక ఆశ్చర్యపోతూనో, తిరిగి ప్రశ్నిస్తాం. ఒక వ్యక్తి కారుతోపాటే ఉంటే, అతడు ఎప్పుడు కొన్నాడా అని ఆశ్చర్యపోతాం. అలాగే అతని బాస్‌ని చూపించినప్పుడు, ఇతడేనా మీ బాస్! అని మరోసారి అడుగుతాం.

This is your car?

That's the boss?

అలాగే విశాఖపట్నం వెళ్తున్నానని, మీ friend చెప్పాడనుకోండి.

You are going to Visakhapatnam?

అయితే ఇక్కడో విషయం గుర్తుంచుకోవాలి. ఈ ప్రశ్నలలో word order మారలేదు గదా అని, where you are going? అని మాత్రం అనకండి.

ఏమంటే, wh పదాలైన where, what, who, how మొదలైన ప్రశ్నార్థక పదాలతో మొదలైతే మాత్రం word order interrogative sentence లాగానే ఉంటుంది.

ఇక మరో రకానికి వస్తే, ఒక్కోసారి మనం పూర్తిగా ప్రశ్న అడగం. చిన్న చిన్న పదాలతో ఆ భావాన్ని తెలియజేస్తాం. 'వాడు ఊరువెళ్ళాడు తెలుసా?' అని ఎవరైనా అంటే, 'ఎప్పుడు?' అంటాం. ఇది ఇంగ్లీషులోనూ ఉంది. ఈ సంభాషణ చూడండి.

Ramu: Saritha is leaving her job.

Somu: When? (ఎప్పుడు?)

Ramu: I'm going out.

Somu: Who with? (ఎవరితో)

Ramu: The boss wants to see you.

Somu: What for? (దేనికోసం)

Ramu: The buses aren't running.

Somu: Why not? (ఎందుకు పోవడం లేదు?)

ఇక మరికొన్ని సందర్భాలుంటాయి. ఎవరైనా ఏదైనా విషయం చెప్పినప్పుడు, మన ఆశ్చర్యాన్నో, విభ్రాంతినో తెలియజేసేలా, వాళ్ళు అన్నదానినే తిరిగి అంటూ, ప్రశ్నార్థక పదాన్ని జోడిస్తాం. ఈ క్రింది ఉదాహరణలు చూడండి.

అసలు పెళ్ళి మాటెత్తితేనే ఎగిరిపడేవాడు పెళ్ళి చేసుకొంటున్నా నంటే ఎంత ఆశ్చర్యం!

Seetha: I'm getting married.

Geetha: You are getting married?

Seetha: Take a look at that.
Geetha: Take a look at what?
Seetha: She's invited thirty people to dinner.
Geetha: She's invited how many?
Seetha: We're going to Amaravathy on holiday.
Geetha: You're going where?
Seetha: I've broken the flowervase.
Geetha: You've broken what?
ఇటువంటి ప్రశ్నలను Echo questions అని అంటారు.
ఇప్పుడు మరో రకమైన వాటిని గూర్చి చర్చిద్దాం.
ఇద్దరు కలిసి మాట్లాడుకొంటున్నప్పుడు, ఒకరు చెప్తూంటే, మరొకరు శ్రద్ధగా ఆలకిస్తూ చిన్న చిన్న ప్రశ్నలు వేస్తూ తన ఆసక్తిని తెలియబరుస్తూ ఉంటాడు. నిజానికి ఇవి పూర్తి ప్రశ్నలు కావు. సాధారణంగా auxiliary verb తోనో లేక question tag తోనో ఉంటాయి.
Mohan: It was a terrible party.
Ravi: Was it? (నిజంగానా?)
Mohan: Yes.
girl friend తలనొప్పిగా ఉన్నదని చెప్పినప్పుడు.
Kalpana: I've got a headache.
Krishna: Have you, dear? I'll get you a tablet అంటూ పరుగెడతాడు షాపుకు.
Sireesha: We had a lovely holiday.
Suneel: Did you?
Sireesha: Yes. we went to Bangalore.
స్నేహితుడు ప్రేమలో పడ్డాడని తెలిస్తే.
Pavan: Madhu likes that girl next door.
Prakash: Oh, does he?
ఎవరైనా చెప్తున్నప్పుడు ఎదుటివారు పరాకుగా ఉంటే చాలా చిరాకనిపిస్తుంది.
Siva: I don't understand, what you say.
Sreenu: Don't you? I'm sorry.(నేనేమీ చేయలేదు)
వీటన్నిటిని Attention signals అంటారు. ఇవన్నీ ఇలా ఉంటే, అసలు కొద్ది మంది ప్రశ్నలు వేసేది ఏమీ తెలుసుకోవాలని కాదు. అవతల వారికి అర్థమయ్యేలా చెప్పడానికి మాత్రమే.

పిల్లవాడు ఆటనుండి కాస్త ఆలస్యంగా వస్తే తండ్రి. "ఇప్పుడు టైం ఎంతయిందో తెలుసా?" అంటూ గదమాయిస్తాడు. దీనర్థం, తండ్రికి టైమెంతో తెలియదని కాదు.
Do you know what time it is?
అలాగే, కొడుకుపై తల్లికి ప్రేమ ముంచుకు వచ్చినట్లైతే,
'ఎవరమ్మా ఇంత బంగారు బాబు?" అంటుంది.
Who's a lovely baby?
షర్టు కన్పించదేమిటని భర్త విసుక్కొంటుంటే, ప్రక్కనే ఉన్న షర్టును చూపిస్తూ "ఇదేమిటి?" అంటూ గడుసుగా అడుగుతుంది భార్య.
Husband: I can't find my shirt.
Wife: What's this, then?
ఇటువంటి ప్రశ్నలకే Rhetorical Questions అని పేరు.
ఇక మరికొన్ని ప్రశ్నలుంటాయి. అవి జవాబులు ఆశించి వేసే ప్రశ్నలు కావు. ఏమంటే, మనం కొన్ని సమయాల్లో విసుగెత్తి, దానికి ఏరకమైన పరిష్కారం లేదని భావించ, దానినే ప్రశ్న రూపంలో వ్యక్తం చేస్తూ ఉంటాము.
What's the use of asking him? (వాడిని అడిగి ప్రయోజన మేముంది)
How do you expect me to find milk chocolate on a sunday night? (అంటే అది దొరకడం సాధ్యం కాదని తెలియజేయడం)

# 21

# ఎంత తరచుగా? Frequency Adverbs

నేడు ఏ నగరం చూసినా సిటీ బస్సుల హవా కొనసాగుతోంది. వాటి గురించి సంభాషణలూ సాధారణమైపోయాయి. ఆ బస్సుల గూర్చిన ఈ క్రింది statement చూడండి.

The buses are **usually** over crowded.

Buses run **frequently** between the city and the airport.

We **usually** go by car.

**Sometimes** I go by bus, but she always travels by auto.

ఇక్కడ బస్సులు నడవడం కాని, మనం ప్రయాణించడం గాని ఎంత తరచుగా జరుగుతుంది? సాధారణంగానా, తరచుగానా, అప్పుడప్పుడునా లేక ఎప్పుడూ జరుగుతుందా?

ఇలా ఒక పని ఎన్నిసార్లు జరుగుతుందో వివరించే పదాలనే Frequency Adverbs అంటారు. ఇప్పుడు వీటిని కాస్త వివరంగా చూద్దాం.

మనం కొన్ని పనులు **సాధారణంగా** జరుగుతూ ఉంటాయని చెప్తాం.

The bus doesn't usually stop here.

Lions usually hunt at night.

I'm usually home by 6 O'clock.

కొన్ని పనులు మనం అప్పుడప్పుడు మాత్రమే చేస్తుంటాం. కాని ఎప్పుడూ కాదు.

**Sometimes** we spend a weekend in the country.

He **sometimes** writes to me.

ఇక ఎప్పుడూ జరిగేవి లేక సంభవించేవి.

It's **always** cold here.

She **always** arrives at 7.30.


The children **always** seem to be hungry.

He **always** tells lies.

ఇకపోతే, అరుదుగా జరిగేవి మరికొన్ని పనులు.
She is **rarely** seen in public now a days.
We **rarely** agree on what to do.
It's a **rarely** performed play. (literal)
మరికొన్ని పనులుంటాయి. అవి మనం అంత తరచుగా చేయము.
అటువంటి వాటికి seldom అనే పదాన్ని వాడతాము.
He had **seldom** seen a child with so much talent.
She **seldom**, if ever, goes to the theatre.
They **seldom** watch television these days.
Seldom had he seen such beauty.
వీటి కోవలోనికి చేరే మరో ముఖ్య పదం NEVER
Never అనేది negative అర్థాన్నిచ్చే పదమని మనం ముందే తెలుసుకొన్నాం.
I've never felt so embarassed in my life.
ఇవన్నీ ఇలా ఉంటే, కొన్ని పనులను చేయడానికి మనకు సుతరామూ ఇష్టం ఉండదు. చేయం కూడా.
He has **never** been abroad (ఎప్పుడూ, విదేశాలకు వెళ్ళలేదు)
He has **never** been to China.
You **never** help me. (నీవు నాకెప్పుడూ సాయం చేయవు)
We **never** thought this would be so hard. (ఇది ఇంతకష్టమని మేమెప్పుడూ అనుకోలేదు)
You **never** told me you and my cousin Ramesh were old friends.
ఇకపోతే, మనం కొన్ని పనులను తరచుగా అంటే ఎక్కువసార్లు చేస్తుంటాం.
We **often** go there.
How **often** do you goto the theatre?
I see her quite **often.**
Try to exercise as **often** as possible.
Will you ever learn?
అయితే, ఈ **ever** అనే పదాన్ని ప్రశ్నలలో బాగా ఉపయోగిస్తుంటారు.
నీవెప్పుడైనా జిరాఫీని చూశావా?
Have you **ever** seen a giraffe?
Have they **ever** visited us?
Did you **ever** visit Nepal?
అయితే, ever తో పాటు not చేర్చి చెప్పవచ్చు.

I haven't ever been to Manali
He hasn't ever been in an aeroplane.
She hasn't ever tried rasagullas.
అలాగే, negative verb తో పాటు ever వాడినా,
positive verb తో never వాడినా అదే అర్థం వస్తుంది.
I haven't ever been on an elephant.
I have never been on an elephant.
ప్రశ్నల్లో ever అనే దానిని, subject తరువాత వాడతాం.
Has your rabbit ever eaten your carrots?
Did you ever sleep in the classroom?
Negative sentences లో verb తరువాత వస్తుంది.
I haven't ever seen the Ocean.
He doesn't ever come late for lunch.
Ever తో కొన్ని వాక్యాలు చూడండి.
I don't think he ever helps his old parents.
If she ever goes to England, she will see the British Museum.
అలాగే degrees of comparison లో కూడా
She is happier now than ever.
ఇక Frequency Adverbs విషయంలో గుర్తుంచుకోవలసిన మరో ముఖ్యమైన పాయింట్ ఏమంటే, వాటి యొక్క position.
వీటిని be రూపాలైన is, am, are, was, were మొదలైన వాటి తరువాత వాడాలి. కాని ముందు కాదు.
She is usually right.
(She usually is right అని వాడకూడదు.)
It was certainly cold. Gopal is always late.
Savithri was never absent from the class.
అలాగే Auxiliary verbs తరువాతనే.
She has probably forgotten. He has never helped me.
He will never tell a lie. She has seldom gone to a movie.
అదే విధంగా, Main verb కు ముందుగానే ఉంచాలి.
He always forgets my birthday. He always speaks the truth.
She usually gets angry.

22



# ప్రశ్నలు వేయడం ఎలా?-2
## (Interrogative sentences)

ప్రశ్నలు వేయడం ఒక కళ. అందుకే యక్ష ప్రశ్నలు మహా భారతంలో అంత ప్రముఖ స్థానాన్ని పొందాయి. మనకు కావలసిన సమాచారాన్ని అవతలి వ్యక్తి నుండి రాబట్టడం అంత తేలికైన విషయం కాదు. ప్రశ్నలో ఏ కాస్త తేడా వచ్చినా, అవతలివాడు దానిని, మరోలా అర్థం చేసుకొనే ప్రమాదముంది.

తెలుగులో ప్రశ్నించడం తేలిక. పదాల వరుసను ఏమీ మార్చనక్కరలేదు. 'నీవు దానిని చూసావా?' అనే ప్రశ్నకు 'నేను దానిని చూశాను' అనే జవాబుకు తేడా క్రియా పదం చివర చిన్న ఉకారం మాత్రమే. కాని ఇంగ్లీషులో అలా కాదు. అందుకే, ఇక్కడ చాలా మంది కాస్త కన్‌ఫ్యూజ్ అవుతారు.

a) Is it good?
b) Yes. It is good.
a) Are they students?
b) Yes. they are students.
a) Have you seen it?
b) No. I have not seen it.

పైన చెప్పిన వాక్యాలలో (a) అని చెప్పినవన్నీ ప్రశ్నలు. వాటినే Interrogative sentences అంటారు. వాటి క్రింద ఉన్నవే జవాబులు లేక Assertive sentences. మరి ఈ రెండింటికున్న తేడా ఏమిటని ఆలోచిస్తే – పదాల స్థాన చలనమని అర్థమవుతుంది.

Assertive sentences లో మొదట subject దాని తరువాత verb వస్తాయి. అదే Interrogative Sentences అయితే verb మొదటకు వస్తుంది. పైన చెప్పిన మూడు ప్రశ్నలలోను వచ్చిన క్రియలు. Is, are, have లను సహాయక క్రియలు లేదా Auxiliary Verbs అంటారు. ఇవే కాదు ఏ సహాయక క్రియలైనాసరే, ప్రశ్నలలో ముందుకు వచ్చి నిలబడతాయి. ఈ క్రిందివి ముఖ్యమైన auxiliary verbs.

| Be రూపాలు | have రూపాలు | Modals |
|---|---|---|
| is, am, are | have | will, shall |
| | | would, should |
| was, were | has | can, could, may |
| | had | might, must |

వీటితో ప్రశ్నలను కొన్నిటిని చూద్దాం.

మనం ఏమైనా తెలుసుకోవాలనుకొంటే - ఇలా అడుగుతాం.

Is it very cold in December?

Is there a forest near your village?

మీరు ఆకలిగా ఉన్నారనుకోండి.

I'm hungry. Is there anything to eat?

ట్రైన్‌లో ప్రయాణిస్తుంటే, ఎవరైనా వచ్చి, కాస్త జరగమన్నారను కోండి. మనం కొద్దిగా జరిగి అడిగే ప్రశ్న.

Is it ok?

ఒక్కోసారి, అవతలి వారిని, మందలిస్తూ కూడా ప్రశ్నలడుగుతాం.

Is it safe to walk in the middle of the road?

Is it safe to ride fast on a motor bicycle in a busy street?

Is it the way to talk to elders?

ఇక, ఎదుటి వారిని ప్రశ్నించడం మరో రకంగా కూడా ఉంటుంది. ఎవరైనా కొత్త వారు కలిసారనుకోండి.

Are you Mr.Rao?

ఇక ఆ వ్యక్తి గురించి ఎన్నో ఆరాలు తీస్తాం.

Are you fond of crackers?

Are you interested in reading books?

Are you ready for outing?

Are you happy here?

అలాగే అవతలివారు అనారోగ్యంగా ఉన్నట్లనిపిస్తే అడిగే ప్రశ్నలు వేరు.

Are you ok?

Are you alright?
ఇంకా మనకు వివరాలు కావాలంటే, ఇలా అడుగుతాం.
Have you ever seen an accident on the road?
Have you helped anyone in trouble?
Have you ever sailed in a ship?
Have you seen an Alsatian dog?
Have you read any stories about scientists?
Has she played well?
ఇక Modals తో ప్రశ్నలు మరో రకం.
అవతలి వారి శక్తి సామర్థ్యాలు తెలుసుకోవడం.
Can you swim across the Godavari?
Would you feel afraid, if you were alone in a strange place?
ఎదుటివారి పేరు అడగాలంటే.
May I Know your name, please?
మరి, ఎవరి పర్మిషన్ అయినా తీసుకోవడానికి.
May I come in, sir?
May I have a look at your book?
బట్టల దుకాణంలో అడిగే ప్రశ్న.
Will you please show me some good saries?
ఇకపోతే అవతలివారి ఇష్టాలు తెలుసుకోవడం.
Would you like carrot halwa?
తోటివారిని polite గా request చేయడం.
Could you please open the window?
ఇంతవరకు, మనకు అన్నీ auxiliary verbs మాత్రమే ఎదురయ్యాయి. అయితే ఒకవేళ వాక్యంలో main verb ఉన్నట్లయితే మాత్రం, ఆ verb మొదటి స్థానానికి రాదు. తన assistant ను పంపుతుంది. ఈ main verbs కు Do family కు చెందిన do, does, did అనేవి ఇలా సహకరిస్తాయి. అప్పుడు verb మొదటి రూపానికి వస్తుంది.
They like it. Do they like it?
She plays well. Does she play well?
I went there. Did I go there?
ఇలా వచ్చే ప్రశ్నలనుకూడా కొన్నిటిని చూద్దాం.
ఎదుటి వ్యక్తిని ఇంటర్వ్యూ చేయడం లాంటిది, ఇటువంటి do తో వచ్చే ప్రశ్నలలో

చూడవచ్చు.
Do you get up early in the morning?
Do you play football?
Do you feel angry, when someone spoils your new shirt?
Do you know the rules of the road?
Do you come to school by bus or on foot?
Do you sleep in the class?
Do you know the story of the Buddha?
ఈ రకమైన ప్రశ్నలలో ఎక్కువగా objective type లేదా Yes or no questions మాత్రమే ఉంటాయి.

## 23



# ప్రశ్నలు వేయడం ఎలా?

Which festival do you like more?
How do you celebrate Dipavali?
మనం క్రిందటివారం, auxiliary verbs లేదా main verb తో ఉన్న objective type questions చూశాము. అయితే ఈ సారి, ప్రశ్నలో ముందు భాగాన where, what, who మొదలైన interrogative words వస్తాయి. Word order మారడం, ఆ ప్రశ్నల మాదిరిగానే ఉంటాయి. వీటిని Wh-type questions అంటారు. ఈ ఉదాహరణ చూడండి.
This is a book.
What is this?
పైన చెప్పిన Assertive sentence లో మొదట this అనే subject రాగా, is అనే verb దాని తరువాత వచ్చింది. అయితే, రెండవ వాక్యమైన interrogative sentence లో what అనే interrogative పదం కొత్తగా చేరింది. ఇక word order విషయానికొస్తే, is అనే verb ముందు వచ్చి, తరువాత this అనే subject వచ్చింది.
He is going to hospital.( Assertive sentence)
Where is he going? (Interrogative sentence)
అయితే, is మొదలైన సహాయక క్రియలు (Auxixiliary verbs) అయితే, అవే ముందుకు వస్తాయి. కాని go, come, like, feel, do మొదలైన main verbs మాత్రం, do, does మరియు did అనే పదాలను సాయం తీసుకొంటాయి.
I like tea.
(s) (v)

What do you like?
(Auxiliary verb) (subject)
They went to market.
Where did they go?
(Auixialiary verb) (subject)
నిత్యజీవితంలో వీటిని చాలా బాగా వాడతాం.
మన ఇంటికెవరైనా క్రొత్త పిల్లలు వచ్చారనుకోండి. వెంటనే వారి పేరు, తండ్రి పేరు, ఏం చేస్తారు, అన్నదమ్ములు అక్క చెల్లెళ్ళ గురించి ఎన్నో ప్రశ్నలు వేస్తాం.
What's your name?
How old are you?
What's your father?
How many brothers and sisters have you?
అలాగే ఇద్దరు స్నేహితులు గాని, పరిచయస్తులు గాని పలకరించుకొనే తీరు.
How do you do?
(దీనిని హౌడీడు అనాలి)
రైల్వేస్టేషన్‌కు వెళ్ళినట్లయితే, ఫలానా ట్రైన్ ఎప్పుడొస్తుంది, అది తిరిగి ఎప్పుడు బయలుదేరుతుంది, టికెట్ ఎక్కడ తీసుకోవాలని అడుగుతాం.
Excuse me, when does the train for Vijayawada arrive?
What's its departure time, please?
హొటల్‌లో ఎవరైనా దిగడానికి వెళ్ళినట్లయితే, అక్కడ ఉన్న రిసెప్షనిస్ట్ అడిగే మొదటి ప్రశ్న.
What can I do for you, sir?
మీరు రూం కావాలని చెప్పగానే, మీరు చేసే పని, ఎటువంటి గది కావాలో వివరాలు తెలుసుకొంటాడు.
What's your occupation, sir?
What kind of accommodation do you need?
క్రొత్తగా ఉద్యోగంలో చేరన ఒక అబ్బాయిని, తెలిసిన వాళ్ళు పలకరించడంలో పద్ధతే వేరు.
Well, Bharath, my boy. How are you? Happy here?
How do you get on with your boss?
ఇంట్లో ఏదైనా విందు ఇస్తున్నట్లయితే, ఆలస్యంగా వచ్చిన వారిని ఇంటి యజమాని ఆలస్యమయిందేం? ఇంక రావేమో అనుకొన్నా అంటాడు.
Why are you late, Nalini? I began to wonder if you would come at all.
భోజన సమయంలో అడుగుతూ వడ్డించడం అతిథులను ఆహ్లాద పరుస్తుంది. కాస్త ఈ సూప్ వడ్డించుకొంటారా, గులాబ్‌జామ్ వేసుకోగూడదూ మొదలైనవి, వాటిలో

కొన్ని..
How about some sweet corn soup, sir?
Sir, why don't you try gulab jamoon?
Can I offer you some biryani?
Then what will you have, sir?
వేరే ఊరు వెళ్ళినప్పుడు టాక్సీడ్రైవర్‌తో సంభాషణ తప్పనిసరి. ఆ హోటల్ ఎంత దూరం, చార్జీ ఎంత అవుతుంది మొదలైన విషయాలన్ని వస్తాయి మరి.
Passanger: Drive me to a hotel.
Taxi driver: Which hotel would you like to go to, sir?
Passanger: which one is cheap but good?
Taxi driver: Padmaja Hotel, sir.
Passanger: How far is it from here?
Taxi driver: About eight kilometers.
Passanger: What is the fare for waiting for an hour?
ఎవరైనా అనారోగ్యంగా ఉన్నట్లయితే, అతని బంధువులను పలకరించడం వేరుగా ఉంటుంది.
How is your uncle now? How long has he been ill?
Why don't you take him to any corporate hospital?
ఇప్పటివరకు మనం, Wh పదం తరువాత, auxiliary verb కాని do form కాని రావడం చూశాం. అయితే కొన్ని సందర్భాలలో దీనికి భిన్నంగా కూడా ఉండవచ్చు. ఏమంటే, ఈ Wh పదం (What, where, when, how, who మొదలైనవి) వాక్యానికి subject గా వ్యవహరించినట్లైతే, do form అవసరం ఉండదు.
తలుపెవరు తీసి ఉంటారు? అని అనడానికి.
Who left the door open? అనాలి.
Who did leave the door open అనగూడదు.
ఇలాంటివే మరికొన్ని వాక్యాలు చూద్దాం.
Who made all this? Who planned the programme?
Which costs more-the blue one or the grey one?
అంతేగాని which does costs more అనడం తప్పు.
What happened? అంటారు తప్ప What did happnen? అని అనరు.
అయితే emphasis కోసం, అంటే నొక్కి చెప్పడం కోసం do form ఉపయోగించవచ్చు.
Well tell us. What did happen, when your father found you?
So, who did marry the princes, in the end?

# 24

# ఇంతకీ విశేషణమా లేక క్రియా విశేషణమా?

ఏదైనా ఒక పదం - నామ వాచకం గూర్చి చెప్పేటట్లయితే - అంటే దానిని వివరించేదైతే, దానిని విశేషణం (Adjective) అంటారని, అలాకాక ఆ పదం క్రియను గూర్చి - అంటే ఆ పని ఎలా జరుగుతున్నదీ చెప్పేదయితే - దానిని క్రియా విశేషణం (Adverb) అని పిలుస్తారని మనం ఇది వరలో తెలుసుకొన్నాం.

Carefully, beautifully అనేపదాలు Adverb గా పనిచేస్తాయి గనుక, పదం చివర ly ఉన్నట్లయితే, అది తప్పనిసరిగా క్రియా విశేషణమని చాలా మంది భావిస్తారు. ఇక్కడే వస్తుంది చిక్కు. కొన్ని పదాలు ly చివర లేకపోయినా adverb గా పనిచేస్తాయి. మరికొన్ని పదాలు, ly ఉన్నాసరే Adverb లా పనిచేయవు. అలాకాక మరికొన్ని పదాలు ly చివర ఉండి, ఇటు Adjective గాను, అటు Adverb గాను రెండు రకాలుగాను పనిచేస్తాయి. వాటి గురించే మనం కాస్త జాగ్రత్తగా ఉండాలి.

Easily అనే పదం ఉంది. ఇది క్రియావిశేషణమై, ఏదైనాసరే ఎటువంటి ఆటంకాలు లేకుండా చేయగలగడాన్ని ఇది సూచిస్తుంది.

I can **easily** finish it tonight.

The museum is **easily** accessible by car.

అలాగే, త్వరితంగా జరగడాన్ని కూడా తెలియజేస్తుంది.

She gets bored **easily.**

He's **easily** distracted.

కానీ, ఇది కాదు అసలు సమస్య. Easy అనేది adjective గా మనకు తెలుసు. easy paper, easy life, easy money అని వాడుతూ ఉంటాం. ప్రస్తుతం దీనిని కూడా adverb గా ఉపయోగిస్తున్నారు.

ఏదైనా చెప్పడం తేలికే, చేయడమే కష్టం అంటారు.

That's easier said than done.


దేనినైనా తేలికగా తీసుకో అంటుంటారు.

Take it easy, it is common.

అలాగే go easy అంటే నెమ్మదిగా వెళ్ళమని.
అదే విధంగా, fair deal అంటే అందరికీ అమోదయోగ్య మైనదని అర్థం. ఇది విశేషణమే.
Fair price, a fair question అనేవి మరికొన్ని ఉదాహరణలు.
అయితే - నియమాలను ఉల్లంఘించకుండా చేసే పనిని గూర్చిచెప్పాలంటే fair వాడుతున్నారు.
to pay fair, to fight fair, to hit something fair and square.
అంటే - నిజాయితీగా ఆడుతున్నంత కాలం, వాళ్ళు నిన్ను గౌరవిస్తారని చెప్పడమే దీని భావం.
ఇలాంటిదే మరో పదం **Fine**
Fine performance.
Fine clothes.
Fine workmanship.
పై ప్రయోగాల్లో, fine అనే పదం adjective గా ఉపయోగించాం. కాని ఈ వాక్యాలు చూడండి.
Keep going like that - you're doing fine.
That arrangement suits me fine.
ఇక్కడ, ఇది adverb గా ఉపయోగపడింది.
అలాగే, ఎవరైనా I want a fast car అన్నారనుకోండి. అంటే దాని అర్థం, వేగంగా ప్రయాణించే కారు కావాలన్నమాట. అయితే, fast అనే పదంతో మరో ప్రయోగం చూడండి.
A car goes **fast.** (వేగంగా)
Don't drive so **fast.**
Whithin a few minutes, she was **fast** asleep. గాఢ నిద్రలో పడింది.
ఈ వాక్యాలలో fast అనే పదం, adverb గా వాడబడింది.
ఇక, అదే వరుసలో నడిచే, hard అనే పదం విషయానికొద్దాం.
Babu is a **hard** worker.
The fighter hit his opponent with a **hard** blow.
ఈ వాక్యాలలో ఇది adjective గా ఉపయోగబడడం మనకు సుపరిచితమే.
మరైతే ఈ వాక్యాలు చూడండి. వీటన్నిటిలో అది Adverb.
Mohan works **hard** on his farm.
It rained so **hard** yesterday that all the roads were flooded.
He was still breathing **hard** after his run.
ఇలాంటదే మరో పదం **high** దీని వాడకం adjective గా ఎక్కువ.
That mountain is very **high** (ఎత్తైనది)

The building is forty stories **high.**
The bird was **high** in the sky.
He had **high** ranks in the army.
కాని అదే పదం adverb గా ఎలా ఉపయోగపడుతుందో చూడండి.
He climbed **high** up the hill.
మనకు clean అనగా 'శుభ్రమైన' అనే అర్థం వెంటనే స్ఫురిస్తుంది.
After playing football, Naveen changed into clean clothes.
Clean air, clean drinking water, a clean sheet of paper అనే వాడకాలు మనలో బాగా ఉన్నాయి.
కాని, అదే clean అనే పదం ఇప్పుడు అమెరికన్ ఇంగ్లీషులో ఎంత బాగా వాడబడుతుందో!
Sorry! I didn't turn up. I clean for got.
అంటే పూర్తిగా మరచిపోయానని అర్థం.
The explosion blew the cooker clean through the wall.
The arrow went clean my room today.
ఇక మరో పదం **dead** అనేది.
dead body అంటే ఎవరైనా భయపడతారు.
ఇక్కడ dead అనేది adjective గానే ఉపయోగపడుతుంది.
dead leaves, dead wood, dead battery మొదలైనవన్నీ అవే.
I can't call my mother because the telephone is dead.
అయితే informal English లో అమెరికన్లు ఈ dead అనే పదాన్ని adver'ు గా చాలా నేర్పుగా ఉపయోగిస్తున్నారు.
నీవు చాలా కరెక్ట్ అని చెప్పాలంటే - You're dead right.
అతడు దానికి పూర్తిగా వ్యతిరేకం. He is dead against it.
He's dead slow, I was **dead** scared.
ఆహ్లాదమైన పరిసరాల్లో చేసే long walk (దూరప్రయాణం)ను hike అంటారు.
ఇక్కడో చిత్రమైన విషయమేమంటే, ఈ dead అనే దానికి ly వాడగా ఏర్పడే deadly అనే పదాన్ని adjective గా వాడుతారు.
Cyanide is a **deadly** poison. deadly అంటే ప్రాణాంతకమైన అని అర్థం.
The two countries became **deadly** enemies, when they went to war.
The policeman took **deadly** aim at the fleeting murderer.

25



# ఎంత? ఎన్ని? Some-any వాడకం

Are there any books on the table?
Yes, there are. There are some books on the table.
'టేబిల్‌పై పుస్తకాలేమైనా ఉన్నాయా' అంటే 'ఆ! కొన్ని ఉన్నాయి' అనుకోవడం చాలా తరచుగా జరిగేదే. నిత్యజీవితంలో ఇటువంటివి ఎన్నో సంభవిస్తాయి.
Are there any desks in the classroom?
There are some desks in the classroom.
Are there any maps on the wall?
There are some maps on the wall.
ఈ రకమైన సంభాషణలలో, ప్రశ్నలకు any, జవాబులకు some అనే adjectives వాడడం సర్వసాధారణం. పైన చెప్పిన వాటిలో, ఈ రెండు adjectives కూడా బహువచనంలో ఉన్న నామ వాచకాలను (books, desks, maps) గూర్చి వివరిస్తున్నాయి. అంటే count nouns గూర్చి చెప్తున్నాయన్న మాట.
ఇప్పుడు మరో రకమైన ప్రశ్నలను చూడండి.
Is there any water in the tub?
Yes. Thee is some water in the tub.
ఆ తొట్టెలో 'నీళ్ళు ఉన్నాయా' అంటే 'ఆ కొద్దిగా' అన అనడం సహజం. ఇటువంటివివే మరికొన్ని.

Is there any coffee in the mug?
Yes. There is some coffee in the mug.
Is there any oil in the bottle?
Yes. There is some oil in the bottle.
ఇక్కడ కూడా చర్చించబడింది. పరిమాణమే అయినా, ఈ Nouns మనం లెక్కించలేం. అందుకే water, coffee, oil మొదలైన వాటిని Non-count nouns అంటారు. దీనివలన మనకు తెలిసే విషయం ఒకటే. ప్రశ్నలలో any అనే దానిని, అవును అని చెప్పే జవాబులలో some అనే adjective లను వాడుతూ ఉంటారు. అయతే వీటి వాడకం ఎంత వైవిధ్యమో ఇప్పుడు చూద్దాం.
డ్రాయర్లో స్టాంపులేమైనా ఉన్నాయా? నీ దగ్గర డబ్బులేమైనా ఉన్నాయా, ఇంతకీ apple ఏమైనా కొన్నావా... అనే ప్రశ్నలు చాలా తరచుగా వేస్తూ ఉంటాం.
Ane there any stamps in the drawer?
Have you any money?
Did you buy any apples?
అలాగే, నా ఫ్రెండ్స్ కొద్దిమంది వస్తున్నారంటాం. వచ్చిన వారిని 'కొన్ని అయినా fruits తీసుకోండి' అంటాం. వాడి పుస్తకాలను కొన్నింటిని అటకపైకి ఎక్కించాడని చెప్తాం.
Some friends of mine are coming to visit.
Please have **some** fruits.
He kept **some** of his books in the attic.
Give some loaves of bread. I like **some** modern music.
**Some** of the girls want to start a volley ball team,
అయితే latest trend ఏమంటే, some అనే పదాన్ని ప్రశ్నలలోను any అనే పదాన్ని మామూలు వాక్యాలలో కూడా వాడుతున్నారు.
Did you catch **some** fish? (నా ఉద్దేశం నీవు కొన్ని చేపలు పట్టే ఉంటావు)
Would you like **some** cornflakes? (కొన్ని cornflakes తీసుకో)
Could you lend me **some** money? (please lend me some money)
Would you like **some** milk in your coffee? (నీ కాఫీలో కొంచెం పాలు కలపనా?)
Can I get you some coffee? I've just made some.
I've got plenty of paper. Would you like some?
ఇకపోతే, సాధారణ వాక్యాలలో any ఉపయోగాన్ని చూద్దాం.
'ఏదైనా సరే, ఎవరైనా సరే' అనే భావాన్ని స్ఫురింపజేయడానికి any వాడుతున్నారు.

'ఏరంగువి తీసుకొంటావ్?' అనడిగితే, 'ఏదైనా సరే' అంటుంటారు.
నీకిష్టమైన ఏదైనా పుస్తకం తీసుకో - అని అంటాం.
Which colour do you want? Any colour will do.
Take any book, you like. Pick any greeting you want.
అలాగే, 'ఏదైనా ఒక సమయంలో వీలు చూసుకొని రాకూడదూ' అంటే, 'అలాగే, నీకెప్పుడన్పిస్తే, అప్పుడే వస్తా' అనడం ఆత్మీయుల మధ్య అతి సహజం.
Can you come sometime this week?
Yes, at any time, you like.
ముఖ్యంగా, 'ఏదైనా ఫరవాలేదు' అని తెలియజేయడం దీనిలో ముఖ్యోద్దేశం.
You can choose any colour, you like. (నీకిష్టమైన ఏ రంగైనా తీసుకో)
Play any music, I don't mind what you play. (నీకిష్టమైన రాగమాలాపించు. నాకేదైనా ఫరవాలేదు)
The delegation will be here at any time. (వారు ఏ సమయంలోనైనా రావచ్చు.)
ఎవరైనా ఏదైనా అడ్రస్ అడిగారనుకోండి. 'అదా! అది ప్రతి ఒక్కరికి తెలిసినదే. రోడ్డున పోయే వారెవరైనా సరే నీకు దారి చూపించగలరు' అన జవాబుచెప్తాం.
Everyone knows townhall. Any passer-by will be able to direct you.
అలాగే, ఏదో ఒక సీటులో కూర్చో, ఏదైనా ఫరవాలేదు - Take any seat.
ఇందులో మరో విషయముంది. 'ఎవరైనా సరే ఇలాగే చేస్తారు' అనే దానిని ఈ పద్ధతిలో బాగా వివరించవచ్చు.
Any teacher will tell you that students learn at different rates.
Any child can do this problem.
Any doctor will tell you that smoking is bad for you.
He gets angry with any man, who looks at his sister.
Any doctor can tell you, if you've got flu.
వాడు ఏదో ఒకపని చేయడు. వాడికి ఆసక్తి కలిగినదే చేస్తాడు.
He doesn't do just any work. He chooses jobs that interest him.
ఇంతకీ, రేపటి గురించి మరచేపోయావు. అది ఏదో ఒకరోజు కాదు - నా పుట్టిన రోజు - It is'nt just any day - It's my birthday. అలాగే, ఏదైనా తేలికగా లభించే దానికి విలువుండదు. Anything that is lightly got is little valued.

26



# Some And Any - 2

మనం ఇంతకు ముందు, ఈ Some, Any అనే adjective లు ప్రశ్నలుగాను, జవాబులుగాను అంటే interrogative sentences లోను, Assertive Sentences లోను ఎలా ఉపయోగించబడతాయో చూశాం. ఇప్పుడు వాటిని Affirmatie Sentences, Negative Sentences లో ఎలా వినియోగించ బడతాయో చూద్దాం.

I've got some money. (నా వద్ద కొంత డబ్బు ఉంది.)

He has bought some bread. (వాడు కొంత బ్రెడ్ కొన్నాడు.)

వీటిని affirmative sentences లేదా ధనాత్మక వాక్యాలని అంటారు. వీటిలో some వాడకం జరిగింది.

He hasn't got any money. (వాడివద్ద ఏమీ డబ్బులేదు)

He hasn't bought any bread. (వాడు బ్రెడ్ ఏమీ కొనలేదు)

వీటిని Negative Sentences లేదా రుణాత్మక వాక్యాలని అనవచ్చు. వీటిలో any ఉపయోగిస్తారు.

అంతే గాని I've got any money అనేది తప్పు.

He hasn't bought some bread అని వాడకూడదు.

ఇప్పుడు వీటిని ఉపయోగించి కొన్ని వాక్యాలను ప్రయోగిద్దాం.

Are there any big hotels?

No, there aren't any big hotels here. There are some small tea shops.
ఇక, some అనే పదంతో కొన్ని వాక్యాలు.
There's some mud on the carpet.
Thee's still some oil in the bottle.
Have some more sweets. (అతిథి మర్యాద)
I shall buy some books.
అలాగే, ఎవరో ఒకరు, ఏదో ఒకటి అని సూచించడానికి ఈ some తరువాత Singular Noun వాడతారు.
Some idiot dropped a milk bottle. (పాలసీసాను ఎవరో వెధవ నేల పాలు చేశాడు).
The flight was delayed for some reason. (or other)
(ఏదో కారణంతో విమానం ఆలస్యంగా బయలుదేరింది).
భవిష్యత్తులో ఏదో ఒక రోజును సూచించాలంటే..
I'll be famous some day, one day.
ఏదో ఒక రోజుకు నేను పేరు తెచ్చుకొంటాను.
You must come and see me some time.
ఏదో ఒక రోజు వచ్చి నన్ను చూడాలి సుమా!
ఇకపోతే any వాడే negative sentences.
పరీక్షలకు అసలు ఏమీ రివిజన్ చేయలేదు. నేను ఫెయిలవడం ఖాయం.
I haven't done any revision for the exam. I know I'll fail.
I didn't eat any meat. I couldn't get any vehicle there.
(అక్కడ నుండి రావడానికి వెహికల్ ఏదీ దొరకలేదు)
You can't go out without any shoes. (ఏయ్, చెప్పులేవీ వేసుకోకుండా బయటకు వెళ్ళకు).
I can't find any nails. How can I complete the work?
పైన చెప్పిన వాక్యాలన్నీ లేదు, కాదు అన సూచించేవే. దానికొరకే not వాడకం జరిగింది. అయితే మరికొన్ని వాక్యాలలో not వాడకుండానే 'లేదు, కాదు' అనే అర్థం కానవస్తుంది. అటువంటి వాక్యాలలో కూడా any అనే పదాన్ని ఉపయోగిస్తారు.
'నాకసలు ఖాళీ టైమెక్కడ' అంటుంటారు కొద్దిమంది.
I never have any spare time.
మనమీమధ్యకాలంలో గెలిచన ఆటలే లేవు.
We've won hardly any games this session.
ఏరకమైన ప్రతికూలత లేకుండా, నేనీ పరిస్థితిని చక్కదిద్దాలనుకొంటున్నాను.

I'd like to get this settled without any hassle.
చేతిలో పైసా లేదు.
I've got hardly any money.
He forbids any talking in the class.
Hema can ride a bike without any help now.
The car hardly uses any petrol.
(ఈ కారుకు పెట్రోల్ అవసరమే లేదు)
He never listens to any one. (వాడు ఎవరి మాట వినడు)
I doubt that you'll find any bread now. (ఇప్పుడు నీకు బ్రెడ్ దొరుకుతుందంటే అనుమానమే).
We got there without any difficulty.
She never has any fun.
I refuse to give any help.
(వాడికి ఏ చిన్నసాయం చేయడానికి, నేను ఒప్పుకోలేదు.)
You seldom hear any birds here.
ఏ పిట్టల కూతలు ఇక్కడ నీకు విన్పించడమన్నా విన్పించవు.
ఈ some, any అనే వాటి వాడకం తెలిస్తే, అలాంటివే.
somebody/anybody.
Someone/anyone. Something / anything.
Somewhere / anywhere.
ఈ క్రింది ఉదాహరణలు చూడండి.
There's somebody outside. (బయట ఎవరో ఉన్నారు)
Does anybody understand this? (దీనిని ఎవరైనా అర్థం చేసుకోగలరా?)
Would you like something to drink? (నీకు తాగడానికి ఏమైనా కావాలా?)
She didn't say anything. (ఆమె ఏమీ మాట్లాడలేదు)
ఏదైనా వెతుకులాటలో ఉన్నప్పుడు,
'అబ్బే! నేనక్కడ వెతికాను. అది మరెక్కడో ఉంటుంది' అంటుంటారు.
I've already looked there. it must be somewhere else.
వాడు ఇండియా దాటి బయట ఎక్కడికీ పోలేదు.
He's never been any where outside India.
ఇప్పుడు మరిన్ని ఉదాహరణలు చూద్దాం.
బట్టలు కావాలని విసుక్కోవడం మామూలే.
I haven't got any thing to wear to the party.

Give me something to wear.
Don't just stand there. Do something.
ఈ రకమైన సంభాషణలు స్నేహితుల మధ్య చోటు చేసుకొంటాయి.
Did you go anywhere interesting?
Can we go somewhere warm?
There was someone in the phone box.
Never trust anyone who has a perfectly tidy desk.
Did anyone see you?
It couldn't have been me - it must have been someone else. (a new person). Could you do something for me?
I'll do anything you ask me to. Has anybody seen Jaya?
Somebody took my. raincoat by mistake.
ఏది ఏమైనా ఎంతో కొంత నేర్చుకోవడం మంచిది.
**Something is better than nothing.**

# 27

## Superlative Degree

Experience is the best teacher.
అనుభవాన్ని మించిన గురువు మరొకరు లేరు.
The greatest talkers are the least doers.
ఎక్కువగా మాట్లాడే వాళ్ళు పని చేయడం తక్కువ.
Honey has the (undertnes) percentage of glucose.
Akbar was one of the greatest Mughal Kings.
He is the wisest of all the boys in the classs.
Usha is the most intelligent girl that I have ever seen.
You are the least industrious boy in the class.

ఎవరి గురించైనా లేదా దేని గురించైనా వివరించేటప్పుడు మంచో, చెడో అంటాం. రకరకాల గుణాలైన పొడవు,పొట్టి, ఎత్తు, పల్లం మొదలైన గుణాలను గాని వేగంగా, నెమ్మదిగా మొదలైన క్రియా విశేషణాలను గానివాడతాం. అందులోనూ, మిగిలిన వారితోనో, మరి దేనితోనో పోల్చినప్పుడు, 'అన్నిటికన్నా' ఏది అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. వాటినే మనం Degrees of comparison అని, అన్నిటికన్నా ఉత్కృష్టమైన దానిని superlative degree అని పిలుస్తారు. పై వాక్యాలలో అండర్‌లైన్ చేసిన పదాలన్నీ superlative degree కే చెందుతాయి.

ఈ క్రింది వాక్యాలను చూడండి.
Haritha is a clever girl. (Positive degree)
Haritha is cleverer than any other girl in the class. (comparative degree)
Haritha is the cleverest of all the girls in the class (superlative)

అంటే దీనర్థం ఏమిటి? క్లాసులో పిల్లలందరికంటే హరిత తెలివైనది. అదేమరోమాటలో చెప్పాలంటే, హరితకు సమానమైన వాళ్ళు మరొకరు లేరన్నమాట.

మరిప్పుడు clever అనే adjective కు er మరియు est అనేవి చివరి చేర్చడం వలన comparative degree మరియు superlative degree ఏర్పడ్డాయి కదా.

It's the most beautiful face. I've ever seen.
ఇదుగో ఇక్కడ, suffix ఏదీ రాదు. కానీ beautiful అనే దానికి ముందు మాత్రం more, most అనే పదాలు ముందు వచ్చి చేరి, వేరే రూపాలు ఏర్పడేటట్లు చేస్తాయి.
Useful-more useful - most useful
recent - more recent - most recent
అయితే మరి, ఏయే పదాలకు ఇలా more, most వాడితే comparative, superlative degrees అవుతాయనే ప్రశ్నకు John Eastwood యొక్క Oxford guide to English Grammar లో ఈ రకమైన సమాధానం లభిస్తుంది.
ఏయే adjectives రెండు సిలబిల్స్ కలిగి ఉంటాయో, వాటికి more, most లు ఉపయోగించవలసి వస్తుంది.
మరో మాట - ఒకసారి ఉచ్చరించగలిగే పదాన్ని గాని,పదం యొక్క భాగాన్ని గాని syllabls (సిలబస్) అంటారు.
Useful అనే పదంలో "Use" అనేది ఒక syllable, "ful" అనేది మరో syllable.
కొన్ని ఉదాహరణలు చూద్దాం.
fulతో అంతమయ్యే పదాలు - helpful, careful, hopeful, peaceful, useful etc.
Less తో అంతమయ్యేవి. hopeless, useless.
ing తో అంతమయ్యే పదాలు - pleasing, tiring, boring, willing etc.
ed తో అంతమయ్యే పదాలు - anyoyed, confused, amused, surprised, ashamed etc.
మరికొన్ని - certain, eager, afraid, cautious, correct, exact, famous, foolish, formal, frequent, mature, modern, normal etc.,
అయితే ఈ క్రింది పదాలు కొన్ని సమయాలలో er, est లను, మరికొన్ని సందర్భాలలో more, most లను తీసుకొంటాయి.
able, common, cruel, feeble, gentle, handsome etc.
ఇకపోతే ఈ superlative degree ఉపయోగించేటప్పుడు గుర్తుంచుకోవలసిన ముఖ్య విషయమేమంటే, ఆ adjective కు ముందు the అనబడే definite article సాధారణంగా వస్తుంది.
The nearest way is commonly the foulest.
The longest day must have an end.
Mohan is the most intelligent of them all.
అయితే, కొన్ని సందర్భాలలో మాత్రం ఈ రూల్‌ను అతిక్రమించడం జరుగుతుంది.
ఈ superlative పదానికి ముందు possessive adjective (నాయొక్క, మీ యొక్క

మొదలైనవి) వచ్చినట్లైతే the వాడడం సాధ్యంకాదు.
He is my dearest friend.
అంతేగాని He is my the dearest friend అనలేం.
అలాగే, ఈ superlative పదంతోనే, అవతలివారిని సంభోదిస్తున్నా కూడా, the వాడరు.
dearest one! When shall we see you again?
మరొకటేమంటే, ప్రస్తుత రోజుల్లో వాడుతున్న common, formal English లో superlative పదాన్ని very అనే అర్థం వచ్చేటట్లుగా కూడా ఉపయోగిస్తున్నారు. ఇటువంటి సందర్భాలలో కూడా the వాడడం జరగదు.
It's the most exclusive store in secunderabad.
It's most exclusive store. (very exclusive)
అలాగే, ఒక్క superlative పదం మాత్రమే వచ్చి, తరువాత Noun రాకపోయినా కూడా the వాడరు.
He's the nicest man. (Noun)
He's nicest, when he's had a few drinks.
England is best in spring.
Wolves are most dangerous, when they're hungry.
The streets are quitest in the early morning.
వీటిలో మరో ప్రయోగం ఏమంటే, superlative తరువాత, సాధారణంగా time లేదా place కు సంబంధించిన phrase కాని లేక clause కాని వస్తుంది.
It's going to be the most exciting pop festival ever.
Which is the tallest building in the world? (phrase)
Of all Saturn's moons, Titan is the biggest.
It's the most marvellous painting, I've ever seen. (clause)
My father is the least aggressive person, I know.
అన్నట్లు మీకు తెలుసా, సంతృప్తిని మించిన ఐశ్వర్యం లేదు.
తీయనైన గీతాలన్నీ, బాధను వ్యక్తం చేసే పాటలే.
The greatest wealth is contentment with a little.
Our sweetest songs are those that tell of saddest thoughts.

28



# Interjection

ప్రపంచంలో ఏ మూల ఉన్నవారైనా, ఏ భాషవారైనా భావోద్రేకా లకు తేలికగా లోనవుతారు. మనసులో హఠత్తుగా కలిగే సంతోషాన్ని గాని, ఆశ్చర్యాన్ని గాని, విచారాన్ని గాని, చివరకు భీతిని గాని తెలియజేయడానికి అసంకల్పితంగాకొన్ని పదాలు వాడతారు. తెలుగులో 'ఓహ్! అయ్యో!' ఉన్నట్లే, ఇంగ్లీషు భాషలో కూడా "Ah! Oh! Alas" మొదలైనవి ఉపయోగిస్తారు. వీటినే Interjections అంటారు. అసలు పాసవుతాడా లేదా అనే భయంతో తలమునకలవుతున్న వాడికి, మంచి రిజల్ట్స్ వచ్చాయనుకోండి. అప్పుడు వాడి ఆనందానికి హద్దులే ఉండవు.

"Hurrah! I have passed" అంటూ పరిగెడతాడు. ఇక ఆటలలో గెలిచిన వారి సంగతి చెప్పనక్కర్లేదు. "Hurrah! We've won the match అంటూ ఎదుటి వాడిని ఎత్తి పడేస్తాడు.

ఒక్కోసారి మనలను సంభ్రమాశ్చర్యాలు ముంచెత్తుతాయి.

'ఎంత మనోహర దృశ్యం! అని నిలబడిపోతాం.

"Oh! What a lovely sight"

ఒకో సమయంలో మనమెంత పరధ్యానంలో పడతామంటే, మనకు ఎవ్వరైతే కావాలో, వారు లోపలకు వచ్చినా కూడా, ఆ అడుగుల సవ్వడి కూడా మన వీనులకు చేరదు.

"Oh! I didn't hear you come into the room" అని బోలెడు ఆశ్చర్య పోతాం. ఒకోసారి, అవతలి వారిని నెమ్మదిగా పిలవడానికి గాని, లేదా మనవైపు వారి దృష్టిని మరల్చడానికి కూడా "Oh" అని interjection వాడతారు.

"Oh! Rani! could you help me a moment!"

కొన్ని సమయాలలో, మరోలా జరుగుతూ ఉంటుంది. అవతలివారు చెప్పే విషయాలు, అప్పటి వరకు మన దృష్టికి ఎందుకు రాలేదా అన్పిస్తుంది. వెంటనే మనం, 'అవునా!' అని తెగ ఆశ్చర్యపోతామనంటే నమ్మండి.

'అన్నట్లు మోహన్‌ను నిన్న చూశాం తెలుసా' అని హఠాత్తుగా అడిగితే, మన రియాక్షన్ ఎలా ఉంటుందనుకున్నారు.

"We saw Mohan Yesterday"

"Oh! How is he?"

'లీలకు జాబ్ వచ్చింది' అని అనగానే – 'నిజంగానా!' అని అనేస్తాం.

"Leela has a new job."

"Oh! has she!"

ఏదైనా ఉన్నదన్నట్లుగానో, నిజమన్నట్లుగానో అవతలి వారు భావించి చెప్తుంటే, నిజంగా అది కాకపోయినట్లయితే మన అవస్థ చెప్పతరం కాదు. "Oh! no!" అంటూ explanation ఇవ్వడానికి తెగ తిప్పలు పడతాం.

ఎప్పుడో కొన్న బొమ్మ గురించి స్నేహితుడు,

"How beautiful that toy was!" అంటూంటే. "Oh! no! I've broken it" అంటూ చెప్పలేక చెప్తాం. మనకుకావలసిన వాడు, ఏదైనా సాధించాడంటే మెచ్చుకోకుండా ఉండలేం. అది ఆటలోనైతే ఇక చెప్పేదేముంది.

"Bravo! Well kicked" అని ఎత్తేస్తాం.

ఇంకా కొన్ని సమయాలలో, అవతలివారు ఏ చిన్న శబ్దం చేసినా చిన్న మాట మాట్లాడినా విసుక్కోవటం ఖాయం.

"Hush! Don't make a noise" అని అనేస్తాం.

"Hush! Keep quiet. He is studying" అని గదమాయిస్తాం. ఏదైనా ఒక ప్రదేశాన్ని గాని, గదిని గాని కొన్ని రోజులు శుభ్రం చేయకుండా ఉంచేస్తే, అది మురికిగా ఉండడమే కాక, ఒకోసారి భరించరానంత చెడువాసన కూడా రావచ్చు.

"It stinks! Pooh!" అని ముక్కు మూసుకుంటాం.


కొన్ని విషయాలు మనలను విచారగ్రస్తులుగా చేస్తాయి. వాటిని చెప్పడం కూడా బాధాకరమే. దీనికి "Alas" వాడతాం.

"Alas! He is dead"

ఎంతో మందికి ఆకలనేది వారి జీవితంలో భాగమైపోయింది.

"For many people, alas! hunger is part of everyday life."
మనిషన్నవాడు ఏదో ఒక పనిచేయాలి. అదే అతడు, పనీపాటా లేకుండా, సోమరిగా తిరుగుతుంటే, ఎంత బాధ వేస్తుంది చెప్పండి.
"Alas! that a man should be so lazy!" ఒక్కోసారి మన మీద మనకే నమ్మకం పోతుంది. ఇకమన పని అయింది. ఇంకేమీ చేయలేమని అనిపిస్తుంది.
"Alas! I am undone"
వరదలలో సర్వం కోల్పోయిన వారెందరో ఉంటారు. ఎవరి నడిగినా "Alas! I have lost my all" అనే బాధపడతారు.
ఇవేగాక, "Ha!" "Ah!" "Lo!" మరియు "Pooh!" అనే వాటిని కూడా interjections గా ఉపయోగిస్తారు.
ఇవికాక, మరికొన్ని Phrases ఉన్నాయి.
ఎవరైనా మంచి పని చేస్తే, "Well done!" అని అభినందిస్తాం. చిన్న పిల్లలు గాని, మనకు కావలసిన వాళ్లు గాని అలిగితే, వాళ్ళను "Dear me!" అంటూ సముదాయింపజేస్తాం. చదువులో కాని, ఆటల్లోగాని పిల్లలు ముందంజ వేస్తుంటే, "Oh, come on - cheer up!" అంటూ ప్రోత్సహిస్తుంటాం.
అంతెందుకు, బార్‌లలో, పార్టీలలో, గ్లాసులు పైకెత్తి, "cheers!" అని చెప్పుకోవడం, ఎన్ని సినిమాలలో చూళ్ళేదు అంతేకాదు, స్నేహితులు పార్టీకో, పనిమీదనో వెళ్ళి తిరిగి వచ్చి, ఎవరిళ్ళకు వారు వెళ్ళే ముందు "Cheers then. See you later" అంటూ విడిపోతారు. ప్రాచీనకాలంలో, ఒకరికొకరు వీడ్కోలు చెప్పడానికి "I bid you adieu!" అనేవారు. "adieu" అంటే goodbye అనే అర్థం వస్తుంది. ఫ్రెంచి భాషలో DIEAE అంటే భగవంతుడని అర్థం. ADIEU అంటే to God అన్న మాట. అంటే, భగవంతుడినితో ఉంటాడని దానర్థం.
అలాగే స్పానిష్ భాషలో ADIOS అన్నా కూడా ఇదే అర్థం వస్తుంది. దానిని కూడా goodbye అన్నట్లుగానే వాడతారు. ఇంతకీ Good అనే దానికి మూలరూపం "God" అనేదే. అంటే Good bye అంటే God be with you అని అర్థం.

29



# ప్రత్యేకమైన విశేషణాలు

చాలా మందికి చిన్నచిన్న విషయాలలో సందేహాలు వస్తూ ఉంటాయి. అవి తీరకుండా ఆ పదాలు వాడాలంటే సంకోచం. కానీ ఎవరినైనా అడగాలంటే చచ్చేటంత బిడియం. అటువంటి వాటిలో elder/older ఒకటి.

నిజానికి కాస్త లాజికల్‌గా ఆలోచిస్తే, వీటి మధ్య తేడా అవగతమౌతుంది.

elder, eldest అనే పదాలు పూర్తిగా వ్యక్తులకు మాత్రమే ఉపయోగిస్తారు. అది కూడా కుటుంబంలో ఉన్న వారిలో ఎక్కువ వయసు ఉన్నవారిని గూర్చి చెప్తారు.

He is my elder brother. అంటే అతను నాకన్నా పెద్దవాడు అన్న.

అలాగే elder sister అంటే అక్క

అదే విధంగా eldest అనేదానిని, ముందుగా పుట్టిన వారి గురించి చెప్పేది.

ఒక తండ్రి తన పెద్దకొడుకును పరిచయం చేస్తూ He's my eldest son అంటాడు.

elder, eldest అనే వాటిని సోదరుడు, సోదరి, కుమారుడు, కుమార్తె, మనమడు, మనుమరాలు మొదలగు వారి విషయంలో ఉపయోగిస్తారు. ఇందులో మరొకటుంది.

Shastendra Rao is my elder brother (నాకన్నా పెద్దవాడు ఒక్కడే)

She is my eldest sister (నాకన్నా పెద్దవారు అంటే అక్కలు ఎక్కువ మంది ఉన్నారు)

ఇంతకీ elder అనేది, ముందుగా పుట్టిన వారిని ఉద్దేశించేది.

ఇక older, oldest అనే పదాలు ఒక్క వ్యక్తులను గూర్చే కాక, వస్తువులను గురించి కూడా వివరిస్తుంటాయి. ఇవి పూర్తిగా వయసులో పెద్దరికాన్నిమాత్రమే సూచిస్తాయి.

He is the oldest of his surviving sons. (అతని యొక్క జీవించి యున్న

కొడుకులలో పెద్దవాడితడే)
ఇక ఇప్పుడు, మిగిలిన వాటి గురించి చూద్దాం.
This is the oldest temple in the city.
నగరంలోని పాత దేవాలయం ఇదే.
This is the oldest tree in the forest.
అడవిలో బాగా పురాతన వృక్షమిదే.
అలాగే eldest తో మరికొన్ని ఉదాహరణలు.
My eldest brother deals in cotton.
This is the oldest tree in the groove.
అలాగే ఇద్దరి వయసును పోల్చడానికి older ను వాడతారు. కాని elder అనేది పెద్దవారిని గూర్చి మాత్రమే చెప్తుంది. అలాగే, elder, older వాడడంలో గుర్తుంచు కోవలసిన విషయ మొకటుంది.
older తరువాత than వస్తుంది.
కాని elder తరువాత than రాదు.
He is older than Gopal.
అంటే వాడు గోపాల్ కన్నా వయసులో పెద్దవాడు.
అంతేగాని He is elder than Gopal అనడం తప్పు.
My elder sister is much oldern than I.
My elder brother wants to be a lawyer.
అంతేకాదు - ఇంగ్లీషు భాషలో పెద్దవారని తెలియజేసే elder అనే పదానికో ప్రత్యేక స్థానముంది.
రమ్యకు పెద్దలంటే అమిత గౌరవం.
Ramya has great respect for elders.
ఇప్పుడు, ఇటువంటివే మరో రెండు పదాలు చూద్దాం.
Farther మరియు further అనేవి అటువంటివే.
Varanasi is farther from Patna .
A further reason exists.
మొదటి వాక్యంలో దూరాన్ని రెండవ వాక్యంలో అదనంగా అనే అర్థాన్ని మనం చూడవచ్చు. అయితే ప్రస్తుతం మారుతున్న కాలంలో దూరాన్ని తెలియజేయడానికి farther/farthest తోపాటు further/furthest కూడా వాడుతున్నారు. అయితే, 'అదనంగా' అనే అర్థానికి మాత్రం కేవలం further/furthest మాత్రమే ఉపయోగించడం జరుగుతుంది. అయితే దూరాలకు farther వాడకం ఎక్కువ. మరి వీటితో కొన్ని వాక్యాలు చూద్దామా

This is the farthesr shore of the lake.
The little boat drifted farther and farther from the dock.
They live at the farther side of town.
Nampally station is farther from my home than Secunderabad station.
నిజానికి, ఈ దూరం అనేది ప్రదేశానికి, కాలానికే గాక దిశకుకూడా వర్తిస్తుంది.
Let us walk a little further.
Nothing can be farther from the truth.
ఇక - farthest కూడా అటువంటి ప్రయోగమే.
-the farthest point of the journey.
Jhonsy sat farthest from the front of the room.
He lives farthest away from school.
The town lies just over the farthest hill.
ఇకపోతే further/furthest చూద్దాం.
Cook for a further 2 minutes.
(మరో రెండు నిమిషాలపాటు పొయ్యి మీద ఉంచు.)
Have you any further questions?
(ఏమైనా అడిగేదేమైనాఉందా అనే formal question.)
అడ్వర్టయిజ్‌మెంట్ చివర్లో ఉండే వాక్యం.
for further details, call this number.
The student went tothe encyclopedia for further information on space travel.
Let's hope there are no further problems.
మరిప్పుడు latest కు last కు తేడా చూద్దాం.
This jacket is the latest fashion.
లేటెస్ట్ అనే దానిని వాడటంలో ఎవరూ పొరపడరు.
Have you heard the latest news?
మరి last అంటే చివరిదన్న మాట.
I had my hair cut last week.
This is the last time I lend anyone my car.
He came last in the race.
అయితే, విశేషమేమంటే, last అనే దానిని 'ఈమధ్యనే' most recently అనే అర్థంలో కూడా వాడుతున్నారు.

When did you see him last?
(నీవు చివరలో ఎప్పుడు చూశావ్ అతన్ని?)
I saw him last in Vijayawada two years ago.
ఇదే సందర్భంలో later, latter అనే వాటిని కూడా తెలుసుకోవడం బావుంటుంది.
ఈ later అనేది comparative degree.
This is a later edition of the book than that.
She found happiness in her later years.
ఇక latter విషయానికొస్తే రెండు వస్తువులు, విషయాలు ఉన్నప్పుడు, రెండవ దానిని latter తో సూచించవచ్చు.
The latter point is more important.
The teacher gave me two books, one by Mr. Rao and another by Mr. Ramu. I found the latter more interesting.

30



# It తో ఉపయోగాలెన్నో?

Where is your car?
It is in the garage.
I've bought a new pen; everybody has liked it.
పై వాక్యాల్లో it అనేది కారును, పెన్‌ను ఉద్దేశించి చెప్తుంది.
ఇటువంటి non-human అయిన వాటిని అంటే - వస్తువు, ఒక పదార్థం, ఒక పని, ఒక ఫీలింగ్, ఒక ఐడియా, ఒక స్టేట్‌మెంట్ - ఇలా వీటన్నిటిని సూచించడానికి it అద్భుతంగా పనికి వస్తుంది.
I kept a file here. Did you see it?
No, Sir.
OK! start a new file and put this letter in it.
We have Rs.50,000. Will it be enough for a deposit?
He threw the ball to me and I caught it.
Look at this water. It is a funny colour.
అంతే కాదు. జంతువులు, వృక్షాలను కూడా it తో ప్రతిక్షేపిస్తారు. The rat nibbled at the ropes with its sharp teeth.
Look! It is going up that tree.
It ను ఉపయోగించి భావాలను ప్రస్ఫుటించడం తేలిక.
It was exhausting.
Love is a funny thing, is n't it?
Everyone knows they cheated everybody. It was obvious.

బాగా చిన్నపిల్లలను it అనడం వాడుకలోఉంది.
The baby loves to be with its mother.
Her baby is due next month. She hopes it will be a boy.
ఏదైనా ఒక నిజం ఉన్నదనుకోండి, అలాగే ఒక పరిస్థితి ఎదురైందనుకోండి. When the factory closes, it will mean 3000 people losing their jobs.
ఫాక్టరీ మూతబడిందనుకో - దానర్థం, మూడు వేల మంది ఉపాధి కోల్పోయినట్టే.
I find it strange that she doesn't want to go.
ఆవిడ నిజంగా వెళ్ళాలనుకోకపోవడం, నాకు చాలా వింతగా వుంది.
సంభాషణలో it అనేది ఇట్టే చోటు చేసుకొంటుంది.
ఫలానా రోజున నీవెక్కడున్నావని అడుగుతుంటారు.
Yes, I was at home on sunday.
What about it? (మరి ఇదేమిటి, అని అడుగుతాం)
మరీ మనల్ని ఎవరైనా గాయపడేటట్లు మాట్లాడేస్తుంటే.
Stop it, you are hurting me.
ఇక ఫోన్‌లో మాట్లాడేటప్పుడు, చెప్పనే అక్కరలేదు.
It's your mother on the phone.
Hai, Mom! It's me. (It is me)
Hello, Prathap! It's Ganesh here.
అలాగే వ్యక్తుల నుదహరించి చెప్పాలన్నా కూడా-
Who is this photo of? Is it your sister?
Was it you, who put these books on my desk?
ఇక ఆశ్చర్యం కల్గించే విషయాలైతే చెప్పనక్కరలేదు.
What a lovely flower it is!
What a horrible night it was!
వాక్యాలలో Noun ను గాని, pronoun ను గాని నొక్కి చెప్పాలంటే -
It was Naveen, who broke the window pane.
It is she, who hid behind the curtain.
It was Mohan, who told me the truth.
కొన్ని వాక్యాలలో subject ఉండదు. అప్పుడు it అనేది preparatory subject గా ముందుకు వస్తుంది.
కొద్ది మందితో మాట్లాడటం చాలా హాయిగా ఉంటుంది. It is nice to talk to her.
కానీ ఇదే భావాన్ని To talk to her is nice అనడం అంత బాగుండదు.
ఆమె తిరిగి రాకపోవడం ఆశ్చర్యమే.

It is sur prising that she didn't come back.
ఇలాంటివే మరికొన్ని ఉదాహరణలు చూద్దాం.
It is important to book early.
It is impossible to reach there in time.
It is healthy to take milk.
It is silly to get upset about small things.
పైన చెప్పిన వాక్యాలన్నీ adjective తో వివరించాము.
అలాగే Main verbs వాడి కూడా చెప్పవచ్చు.
It upsets me to hear her complaining.
It annoys me to hear him talk like that.
ఒక్కోసారి వాక్యంలో Noun అనేది లేకుండా, ఆ స్థానంలో it వచ్చి కూర్చుంటుంది. ఇంతకూ దానిలోని ముఖ్యమైన noun (subject) ఏదో, మనం ఆ సందర్భాన్ని బట్టి అర్థం చేసుకోవలసిందే.
It is raining అంటే వర్షం కురుస్తుందని అర్థం. It అంటే వర్షమని మనం తెలుసుకోవాలి.
It is blowing hard. (ఇక్కడ It అంటే గాలి)
It is fine today. (వాతావరణం)
It's quite warm at the moment.
It is still early. (సమయం)
It is two miles from here (దూరం)
It is three kilometers to the beach.
It is ten past twelve. (కాలం)
It is cold today.
ఒక్కోసారి, మనకు కొన్ని విషయాలు ఏదో సూచించినట్లు అన్పిస్తుంది.
It looks as if she's going to win.
(చూస్తుంటే ఆమె విజయం సాధించేలా ఉంది)
It looks as though we'll miss the train.
(మనం ట్రైన్ మిస్ అవుతామనిపిస్తుంది)
ఒక్కోసారి అవతలి వాళ్ళు పొరబడ్డారని అన్పిస్తే అసలు విషయాన్నినొక్కి చెప్పాల్సి వస్తుంది.
It is not you I love, it is Sareesh.
It is not Rao that's the boss, it is Giri.
It's not the music I hate, it's the words.

It wasn't my glasses I lost, it was my keys.

కొన్ని విషయాలు మనకు ఆశ్చర్యాన్ని, భ్రిగ్భాంతిని కలుగజేస్తాయి.

It was strange that she hadn't remembered my name.

It's a pity that he can't come.

It shocked me that she stole the money.

ఏది ఏమైనా జీవితంలో మనమెన్నో విషయాలు నేర్చుకొంటాం. జరిగిపోయిన దానికి విచారించి ప్రయోజనం ఉండదు.

It is no use crying over spilt milk.

ఏదైనా గొడవ జరిగిందంటే, దానికి ఇరుపక్షాలు బాధ్యులే. It takes two to make a quarrel.

ఏదైనా జరిగిన తరువాత మేల్కొనడం తేలిక.

It is easy to be wise after the event.

నవ్వనివాడు ఏదో కోల్పోయినట్లే -

It is a great loss to a man, when he cannot laugh.

ఏది ఏమైనా, జీవితమంతా నేర్చుకోవచ్చు.

It is never too late to learn.

31



# Reflexive Pronouns

# ప్రతిబింబాలు

I fell over and hurt myself.
నేను క్రింద పడి, దెబ్బ తగిలించుకున్నాను.
I kicked a ball అనే వాక్యంలో Kicked అనే పని యొక్క ఫలితాన్ని అనుభవించేది ball. కాని I hurt myself అనే వాక్యంలో hurt అనే పని యొక్క ఫలితాన్ని అనుభవించేది వేరెవరో కాదు. స్వయంగా ఆ పని చేసేవాడే. ఇటువంటి సర్వనామాలను Reflexive Pronouns అంటారు.

Myself, ourselves - I person
Yourself, yourselves - II person
himself, herself, itself - III person.


ఇలా నాకు నేనే, మాకు మేమే అనే వాడకాలు సర్వసాధారణం. 'కత్తితో వేలు తెగింది' అని ఎవరైనా అంటే -
'ఎవరు చేశారిలా?' అని అడుగుతాం.
'అబ్బే, ఎవరో కాదు. నా చేతులలోనే జరిగింది' అని సమాధానం ఇస్తాం.
I cut my self on a knife.
అబ్బ! మాట్లాడలేక పోయామనుకో.

I found myself unable to speak.
నాకీ మధ్య ఒంట్లో అంత బాగుండటం లేదు.
I haven't been feeling myself recently.
అలాగే కొద్ది మందికి, ఎవరి ప్రమేయము, ప్రభావము లేకుండా వారంతట వారే తమను తాము రుజువు చేసుకోవాలని ఉంటుంది.
I needed space to be myself.
అలాగే ఒకోసారి, ఎదుటి వారిని, 'గాయమెలా అయింద'ని అడుగుతాం.
'నీవు మామూలుగా, ఎప్పటిలా లేవు' అని కామెంట్ చేస్తాం.
Have you hurt yourself?
You don't see quite yourself today.
కొద్ది మంది తమంతట తామే పరిచయం చేసుకొంటారు.
కొద్దిమందికి ఒకోసారి తమను చూసి తామే సిగ్గుపడే పరిస్థితి వస్తుంది.
He introduced himself.
Prathap ought tobe ashamed of himself.
రాణికి, తననుచూసి తనే ఎంత గర్వపడుతుందో! నిజంగా ఆమె విజయం అటువంటిది.
Rani must be proud of herself.
ఇలాంటివే మరికొన్ని ఉదాహరణలు చూద్దాం.
The cat was washing itself.
Does the VCR turn itself off?
The company has got itself into difficulties.
ఇక్కడ మనం గమనించవలసింది ఒకటుంది. ఈ క్రింది వాక్యాలలో him మరియు himself ల మధ్య తేడా గమనించండి.
Mohan painted himself. (అంటే తన బొమ్మ తనే గీసుకొన్నాడు.
Mohan painted him. (అంటే మరొకరి బొమ్మ వేశాడన్న మాట)
ఒక్కొక్కసారి, మనం చెప్పే విషయం, మరింత వివరంగా చెప్పడానికి ఈ Reflexive Pronouns వాడతాము.
I bought these chocolates for myself. (నా కోసమే, మరెవరికో కాదు.)
Tagore has a very high opinion of himself. (అతని గురించి మాత్రమే. మరొకరి గూర్చి కాదు)
సాధారణంగా preposition తరువాత, Reflexive Pronouns ను వాడుతుంటారు.
If you're going to succeed in life, you must believe in yourself.
We're old enough to look after ourselves.
ఇలాంటివే మరికొన్ని...

I cut myself shaving this morning. (I cut me అనకూడదు.)
He tried to kill himself (ఇందులో him వాడితే అర్థం మారిపోతుంది.)
The lights switch themselves on at night.
(ఆ దీపాలు రాత్రివేళ వాటంతట అవే వెలుగుతాయి)
ఒక్కోసారి ఈ Reflexive Pronouns వివరించేది subject గూర్చి కాక, మరొకదాన్ని గూర్చి అయి వుంటుంది.
His letters are all about himself.
I told her the truth about herself.
ఇక అద్దంలో మనలను మనం చూసుకోవడం ఎంత ఆసక్తికరం!
We looked at ourselves in the mirror to check our makeup.
అలాగే ఇద్దరు పిల్లలు, చెరో అద్దం తీసుకుని ముఖాలు చూసుకొన్నారనుకోండి.
They are looking at themselves అంటాం.
అదే వారిద్దరు ఒకరినొకరు చూసుకొన్నారనుకోండి.
They are looking at each other అంటాం. వారిద్దరు పరస్పరం letters రాసుకొంటూ ఉంటారు.
Harini and Raj Kumar write to each other every week.
ఇక కొన్ని మామూలు వాడకాలు ఉన్నాయి. ఎవరైనా ఒంటరిగా ఉన్నారని సూచించడానికి by oneself అని వాడతారు.
I live by myself (నేను ఒక్కడినే ఉంటాను.)
How long were you by yourself in the house.
(ఈ ఇంటిలో ఒంటరిగా ఎన్నాళ్ళుంటావిలా?)
He lives all by himself.
ఇక ఈ Reflexive Pronouns వల్ల మరో పెద్ద ఉపయోగముంది. దేనినైనా నొక్కి చెప్పడానికి, importance ఇవ్వడానికి ఇవి వాడతారు.
I painted the room all by myself. (ఎవరి సాయం తీసుకోలేదు)
Are you sure you did this exercise by yourself?
(ఏమిటీ ఇదినీవే చేశావా?)
He managed to repair the car by himself.
I my self saw the house.
The wall itself fell. (గోడ దానంతట అదే పడిపోయింది.)
She wants a room all to herself. (తనకు మాత్రమే ఒక ప్రత్యేక రూము, వేరెవరితోనూ కలసి కాదు.)
ఇకపోతే IDIOMS (జాతీయాలు)గా వీటిని వాడడం కూడా కద్దు.

I hope you enjoy yourself. (have a good time)
Did the children behave themselves?
పిల్లలు (బాగా నడుచుకున్నారా?)
Can we just help ourselves? (food --- serve చేసుకొందామా)
Make yourself at home. (Be free and feel free)
ఇకపోతే, కొన్ని verbs తో Reflexive Pronouns ను వాడరు. wash, bath, shave, dress, underss, change (your cloths) మొదలైనవి.
Tharun dressed quickly and went down to breakfast.
అయితే ఆ action కష్టమైనప్పుడు మాత్రం Reflexive Pronouns వాడతారు.
The old man was unable to dress himself.
My back was very painful, but I managed to get my self dressed.

32



# Informal English

ఇంగ్లీషు భాషలో కొన్ని వింత పోకడలున్నాయి. మాట్లాడే టప్పుడు, పుస్తకంలో ఉన్నట్లుగా ఉండదు. మన సౌకర్యం కోసం, ధారాళంగా మాట్లాడటం కోసం, కొన్ని పదాలను కలిపివేసి మాట్లాడతాం.

ఉదాహరణకు There is a boy అనే వాక్యం ఉన్నదనుకోండి. దీనిలో There మరియు is అనే రెండు పదాలను కలిపివేసి There's a boy అని వాడతారు. ఇది వ్రాతలో ఉండదు. కాని సంభాషణను, అదే విధంగా వ్రాసినా లేక Direct speech లో చూపించినా, ఆలోచించినా అక్షరాలకు గుర్తుగా పైన కామా (apostrophy) ఉంచుతారు. ఇలా వాడిన పదాన్ని short form అంటారు.

Auxiliary Verb అయిన is ను 's గాను, am ను 'm గాను, are ను 're గాను సూచిస్తారు.

వ్రాతలో (formal)

I am a boy.

Here is a book.

They are useless.

మాట్లాడేటప్పుడు (informal)

I'm a boy.

Here's a book.

They're useless.

అయితే ఇక్కడో విషయముంది.
He's the most handsome man, I know.
He's been living in Eluru for the last few months.
ఇక్కడ is తరువాత noun లకు రెండింటి మధ్య తేడా తేలికగా గమనించవచ్చు.
మామూలుగా is తరువాత noun గాని, adjective గాని verb యొక్క progressive form గాని ఉంటుంది.
She is a student - She's a student.
It is late - It's late.
She is playing tennis. - She's playing tennis.
అయితే, has తరువాత present perfect లో verb యొక్క మూడవ రూపం (past participle) వస్తుంది. కనుక 's గుర్తు తరువాత verb మూడవ రూపం ఉంటేదానిని Present perfect tense గా గుర్తించాలి.
He has gone there - He's gone there.
Present Perfect tense లో have వచ్చినప్పుడు, దానిని మాట్లాడేటప్పుడు (weak form) 'వ్' అని ఉచ్చరిస్తారు. అందుకనే 've అని దానిని చూపిస్తారు.
I have lived here all my life - I've lived here all my life.
I have played tennis three times this week. - I've played tennis three times this week.
ఇక Modals అయిన, will, would లను, 'll గాను, 'd గాను సూచిస్తారు.
I will pay it. - I'll pay it.
I will phone you - I promise. - I'll phone you - I promise.
You would better go - you'd better go.
ఇక negative పదం అయిన "Not గూర్చి చెప్పనక్కర్లేదు. Auxiliary Verb (సహాయ క్రియ) + not లను కలిపి n't వాడతారు.
ఈ ఉదాహరణలు చూడండి.
It's cold, isn't it?
She didn't see him. (did not)
Your car won't start. (will not)
He won't talk to anybody.
I'm sorry, you can't come in here. (cannot)
I'm not hungry - I don't want anything. (do not)
He hasn't got any money.
He pretended he couldn't swim. (could not)

We'll play tennis as long as it doesn't rain.

అయితే ఇలా contractions (short forms) మాత్రం, భావాన్ని సరళంగా, సామాన్యంగా చెప్తున్నప్పుడు మాత్రమే వాడతారు. కాని ఆ పనిని నొక్కి చెప్తున్నప్పుడు మాత్రం, విడివిడిగా ఉపయోగిస్తారు.

I'll come tomorrow. (నేను రేపువస్తాను)

I will come tomorrow. (నేను రేపు తప్పనిసరిగా వస్తాను.)

ఇంతవరకు మనం auxiliary verb గూర్చి, not గూర్చి మాత్రమే సంక్షిప్త పదాలను చూశాం. కాని Let us go అనే దానిని సంక్షిప్తంగా Let's go అంటారు.

Let's start now, so that we're sure to have enough time.

కొన్ని సందర్భాలలో, సంభాషణలు ఎలా ఉంటాయో చూద్దాం.

తల్లీకొడుకుల సంభాషణ చూడండి.

Vinod: Look, mother! See what I've caught?
Mother: What's that? Oh, a fish. It isn't dead, is it?
Vinod: No, mother. As soon as caught it, I put it in water.
Mother: I'm glad. Where did you catch it?
Vinod: In a pond near the temple. It's full of fish.
Mother: It's a deep pond. Didn't I tell you not to go near it?
Vinod: I'll be all right, mother. I can swim.

మామిడికాయలు కొనడం

Customer: I want some good mangoes.
Shopkeeper: I haven't got any badones, madam.
Customer: How much are they?
Shopkeeper: Four rupees each, madam.
Customer: That's very expensive. Haven't you got any cheaperones?
Shopkeeper: Would you like some of these Ras-puris, madam? They're only a rupee each.
Customer: All right. I'll have two dozen.

అలాగే, ఊరికి బయలుదేరుతున్న ఒక భార్యాభర్తల సంభాషణను చూడండి. అన్ని జాగ్రత్తలు తీసుకొన్నా, చివరకు కారులో పెట్రోల్ మరచిపోతే – ఇందులో have యొక్క strong మరియు weak forms చూడవచ్చు.

Wife: Have you locked the garage, dear?
Husband: Yes, I have. And I've checked all the doors and windows. Have you told the milk man to stop the milk?

Wife: Yes. I have. I told him we won't be back till next Saturday? Where s the cat? Have you given it to the man next door?
Husband: No, I haven't, but I'm sure it'll be all right.
Wife: Have we forgotten anything.
Husband: No, I'm sure we haven't. Come on, Let's go.
Wife: Yes, Let's go.
Husband: I've forgotten to put the petrol in.
Wife: Just like you! Now I suppose we'll have to push it to the petrol station.

33



# Informal English-2
# మొదలు లేని వాక్యాలు

నిజానికి మనం ఇంగ్లీషు మాట్లాడడానికి, బ్రిటిష్ వాళ్ళు ఇంగ్లీషు మాట్లాడడానికి చాలా తేడా ఉంది. మనం మాట్లాడేది గ్రామర్ పరంగా, టెక్స్ట్ పరంగా, కాని అదే ఇంగ్లీషు మాతృభాషగా ఉన్నవారైతే, వారు అర్థానికి అధిక ప్రాధాన్యత నిస్తారు. అవతలి వారికి అర్థమైతే చాలు అనేటట్లుంటుంది వారి వరస. అదీగాక త్వరితంగా మాట్లాడేటందుకై వారు కొన్ని పదాలను వదిలివేస్తారు కూడా. ఇదంతా Informal English కోవకు వస్తుంది.

ఈ నేపథ్యంలో వాక్యంలోని తొలి పదాలను వదిలివేసి మాట్లాడడం కూడా కద్దు. ఈ క్రింది వాక్యాలను చూడండి. కారు సరిగ్గా నడవడం లేదు చెప్పడానికి,

Car's running badly అంటారు.

అసలు వాక్యమేమిటంటే,

The car is running badly.

ఇటువంటివే మరికొన్ని వాక్యాలు చూద్దాం.
Train's late again
(The Train is late again)
Bus is coming.
(The bus is coming)
పై వాక్యాలలో The అనబడే definite article ను లోపింప చేశారన్నమాట.
అలాగే Must dash అంటే I must dash అన్నమాట. దీనిలో I అనబడే personal pronoun ను వాడకపోయినా ఆ అర్థం వస్తుంది.
మన ఇంట్లో మిక్సీయో, గ్రైండరో సరిగా పనిచేయకపోతే మెకానిక్ దగ్గరకు తీసుకుపోయామనుకోండి. వారు పెదవి విరిచి "Won't work" అంటాడు. అంటే It won't work అని అర్థం
నేను ఒక్క ముక్క అర్థం చేసుకోలేక పోయా అని చెప్పడానికి Couldn't understand a word అన్నారంటే I couldn't understand a word అని అర్థం.
ఆమె చేస్తున్నదేమిటో ఆమెకే తెలియడం లేదు.
Doesn't know what she's doing
(She doesnot know what she is doing)
నేనసలు అక్కడ లేనే లేను.
Haven't been there.
(I haven't been there.)
వాడే తెలివైన వాడనుకొంటాడు.
Thinks he's clever.
(He thinks he is clever)
మరికొన్ని వాక్యాలలో Possessives ను omit చేస్తారు.
మా అన్నయ్య సెలవులో వున్నాడని చెప్పాలంటే Brother's on holiday అంటారు.
(My brother is on holiday)
ఇక ఇవే కాకుండా, కొన్నిటిలో auxiliary verbs మరియు Be అంటే is, am, are, was, were, be మొదలైనవి వదిలివేస్తారు. ఇవేగాక this, that మొదలైన demonstratives ను, వాక్యాలను పరిచయం చేసే there is మొదలైన వాటిని కూడా లోపింపజేసి వాక్యాలు వాడుతున్నారు. క్రింది ఉదాహరణలు చూడండి.
నేను ఉద్యోగం మారాను.
Changed my job.
(I've changed my job)
అలాగే - నీవు ఫ్రెంచి భాష మాట్లాడుతావా అని అడగాలంటే, Do you speak

French? అని అనాలి.
కాని Informal గా speak French? అంటున్నారు.
నీ వద్ద లైటు ఉందా అని అనాలంటే?
Have you got a light అనాలి. కాని informal గా "Got a light?" అని వాడుతున్నారు.
ఇలాంటివే కొన్ని వాడకాలు చూద్దాం.
ఏదైనా వస్తువు కొనాలంటే, వెయ్యి రూపాయలు అవుతుందని చెప్పాలంటే, "Cost you Rs.1000" అంటున్నారు.
కాని అసలు వాక్యం "That'll cost you Rs.1000"
నేనన్నదేమిటో నీకర్థమైందా?
Know what I mean?
(Do you know what I mean?)
ఆ పూవులు జాగ్రత్త.
Careful of the flowers.
మనం క్షణమైనా వృధా చేయగూడదు.
No time to waste.
ఇంతకీ మోహన్‌ను చూశావా?
Seen Mohan?
(Have you seen Mohan?)
ఇంట్లో ఎవరూ లేరు.
Nobody at home.
(There's nobody at home.)
అయితే Informal English లో కూడా మనం కొన్ని విషయాలు పాటించాలి.
Stressed words అయిన పదాల ముందున్న Pronoun లేకుండా వాక్యాలు చెప్పవచ్చు. ఎలాగంటే.
I haven't seen him అనే దానిని Haven't seen him అని అనవచ్చు. అలాగే I can't swim అనే వాక్యాన్ని can't అని చెప్పవచ్చు.
కాని, Have seen him, can swim అనగూడదు. ఏమంటే Affirmative auxiliaries అయిన have, seen అనేవి unstressed words కనుక. అలాగే, Personal Pronouns అయిన you, she మొదలైన వాటి తరువాత auxiliary verb ను లోపింప చేయవచ్చు. ఇది సాధారణంగా ప్రశ్నలలో ఉపయోగిస్తారు.
you're coming? అనే దాని బదులు

You coming? అని వాడవచ్చు.
అయితే I మరియు It తరువాత సాధ్యం కాదు.
I am late? అనేదాని బదులు I late? అని వాడకూడదు. అలాగే It's raining అని అడగాలి గాని It raining? అనడం తప్పు.

34

# Informal English - 3

"Get up!"
"I am"
He said he'd write but he hasn't.
పైన చెప్పిన వాక్యాలలో "I am" అనేవి పూర్తి వాక్యం కాదు. అసలు ఆ వాక్యం I am getting up అని ఉండాలి. అలాగే He hasn't అంటే He hasn't written అని అర్థం.
ఇద్దరి మధ్య జరిగే సంభాషణలో ఒకరు చెప్పిన దానికి జవాబుగా చెప్తూ గాని, లేదా తానే చెప్తున్న వాక్యంలో గాని ఒక పనిని తిరిగి మళ్ళీ చెప్పకుండా, ఒక auxiliary verb ను, అంటే సహాయక క్రియను మాత్రమే వాడి సరిపుచ్చేస్తాం. పై వాక్యాలలో అలాగే జరిగింది. getting, written అనే verb లను లోపింపజేస్తాం.
కొన్ని ఉదాహరణలు చూద్దాం.
'నేనీ వేళ నిన్ను కలవలేను. రేపు కలుస్తాను' అని చెప్పాలంటే I can't see you today but I can see you tomorrow అని అనాలి. కాని దానినే simple గా "I can't see you today but I can tomorrow" అంటున్నారు. అంటే దానిలో see అనే క్రియ మళ్ళీ వాడటం లేదన్నమాట. ఈ రకమైన ప్రయోగాలు Informal English లోనే సాధ్యమవుతుంది. క్రింది ఇచ్చిన Informal గా వాడే వాక్యాలకు formal గా ఉపయోగించ వలసినది బ్రాకెట్‌లో ఇవ్వబడ్డాయి.
'అన్నట్లు, రవికి ఫోన్ చేయడం మంచిది కదా!' అంటే 'అలాగే చేశా'నని చెప్తాం.
You'd better phone Ravi.
"I have"
(I have phoned Ravi)
ఆ model shirts లో నేనొకటి తీసుకున్నానా. చూస్తే మధు కూడా ఒకటి తీసుకొన్నాడు.



I've bought one of those shirts, and Madhu has too. (Madhu has bought too)

అవినాష్ ఈదలేడు. కాని నేను ఈదగలను.

Avinash can't swim, but I can.

(but I can swim)

నేను తనని ఇష్టపడటం లేదని అనుకొంటుంది. కాని నేను మాత్రం ఆమెను ఇష్టపడుతున్నాను.

She thinks I don't like her but I do. (but I do like her)

పవన్ ఇక్కడనుండి వెళ్లాలనుకోవడం లేదు. అలాగే లీల కూడా వెళ్ళాలనుకోవడం లేదు.

Pavan doesn't want to go from here, and Leela doesn't either (but Leela doesn't want to go either)

'ఇదుగో చూడూ' ఈ కారును clean చేయాలి. అంటే 'అవును చేయాల్సిందే' అని జవాబిస్తాం.

That car needs cleaning.

ఈ క్రింది సంభాషణలో పదాలను ఎలా omit చేశారో చూడండి.

"I came round because I really think, the whole thing is too absured."

"So do I. I always did." (అవును. నేనూ అలాగే ఆలోచిస్తాను.)

"You can't have half as much as I did. I mean really, when one comes to think of it."
"Oh. I know. And I dare say if you hadn't, I should have my self."
ఇవేగాక, కొన్ని సందర్భాలలో short answers ఉంటాయి. సంభాషణలో చిన్న చిన్న సమాధానాలు చెప్పేటప్పుడు pronoun తో పాటు auxiliary verb అంటే సహాయక క్రియను మాత్రమే వినియోగిస్తారు.

"Can he drive a car?"
"Yes, he can"
"Has the rain stopped?"
"No. it hasn't"
"Don't forget to phone"
"Iwon't"
"She likes cakes"
"She certainly does."


ఇటువంటివే మరికొన్ని ఉదాహరణలు చూద్దాం.
'నీవు రెడీయేనా' అంటే ఔననో, కాదనో చెప్తాం.

"Are you ready?"
"Yes, I am/No. I'm not"
"Do you speak Tamil?"
"Yes, I do/No. I don't."
"It's too hot"
"It certainly is"
"Don't be late"
"I won't."
"Send me a post card."
"I will"
"Have you seen Leela Krishna Kumari?"
"Yes, I have/No. I haven't"
"He plays well"
"He certainly does"
"She sounded tired"
"Yes. She did"

ఒక్కోసారి తిరిగి, చిన్న చిన్న ప్రశ్నలు వేస్తాం.

"It was a terrible party."
"Was it?" (నిజమా?)
"Yes" (అవును)
"We had a lovely holiday?"
"Did you?"
"Yes, we went to Mahabalipuram."
"I've got a headache"
"Have you, dear? I'll get an aspirin."

35



# Informal English - 4

## So - వాడకం

సాధారణంగా మనం కొన్ని ప్రశ్నలకు బదులు ఇచ్చే సమయంలో, జవాబు పూర్తిగా చెప్పం. 'అలా కావచ్చు' 'నేనూ అదే అనుకొంటున్నా' అనే సంక్షిప్త సమాధానాలో సరిపెట్టడం, informal గా, ఫ్రెండ్స్‌తోను, బంధువులతోనూ జరిపే సంభాషణలలో జరుగుతూ ఉంటుందిలా..

'ఇంతకూ నీవు ఓడిపోయావా?' అని అడిగితే

'అనే అనుకొంటున్నా' అనే సమాధానం.

'వాతావరణం ఇకపై బాగుంటుందని నీవు అనుకొంటున్నావా?'

'నేనూ అదే ఆశిస్తున్నాను'

"Did you lose?"

"I'm afraid so."

"Do you think we'll have a good weather?"

"Yes, I hope so"

(అంతేగాని Yes, I hope అనగూడదు.)

"Is Anil here?"

"I think so."

(I think it అని గాని, I think అని గాని వాడకూడదు.)
ఇటువంటి జవాబులకు so అనే పదం చాలా బాగా ఉపయోగపడుతుంది. అయితే ఈ పదం సాధారణంగా be afraid, hope, suppose, think మొదలైన పదాల తరువాత వాడబడుతుంది.
కొన్ని ఉదాహరణలు చూద్దాం.
"Is it working?"
"Yes, I think so."
"Dead, aren't they?
"I'm afraid so."
"Do we want it"?
"Not sure. I suppose so."
"Is that when she said it?"
"I think so."
"It should be warmer in April."
"I hope so."
"Did he know who you were?"
"Oh, yes, I think so."
"When is it? Tomorrow?"
"Yes, I think so."
"It should be quite easy, though"
"I hope so."
"I could borrow one of your dresses, couldn't?"
"I suppose so."
ఇకపోతే, 'కాదు, లేదు' అని చెప్పే negative sentences I'm afraid not, I hope not, I suppose not, అలాగే I don't think so మొదలైన వాటిని సాధారణంగా వినియోగిస్తారు.
"Did you find out?"
" I'm afraid not."
"Will you be home late?"
"No. I don't think so."
"We're not having lunch too early. are we?"
"I hope not."
"It's not a good idea, is it?"
"No. I suppose not."

"Do they serve coffee here?"
"I'm afraid not.
Spoken English లో మరో చిత్రమైన వాడుక వుంది. అవతలి వారు ఏదైనా చెప్పారనుకోండి. వెంటనే 'నేను కూడా' మేము కూడా' మొదలైన అర్థం వచ్చే "so am I" మొదలైనవి వాడతారు. కొద్దిమంది. తాము చెప్పే ప్రతి దానికి ఒక support చూసుకొంటారు.
'కాలం మారుతుంది. దానితో పాటే నేను కూడా.'
Times have changed and so have I. 'ఉన్నవాటిలో ఆ మొట్టమొదటిది బావుంది' అని ఎవరైనా అంటే, 'మాకు కూడా అదే బావుంది' అనే వాళ్లుంటారు.
"I prefer the first version."
"so do we."
ఇటువంటివే కొన్ని వాక్యాలు చూద్దాం.
"She's from Eluru and so am I."
"I was tired and so were the others."
"I like dancing and so does he."
"I've lost the address." "So have I"
"He's tall and so is his sister.
"I love this music."
"So do I"
అయితే ఇప్పుడు మనం చెప్పుకొన్న వాక్యాలన్నీ affirmative sentences. అంటే 'అవును' అనే అర్థం వచ్చే వాక్యాలు. వీటన్నిటిలో so వాడడం జరిగింది. కాని negative sentences లో మాత్రం so వాదరు. ఇక్కడ neither, nor గాని లేక either గాని వస్తుంది.
'నాకు ఆకలిగా లేదు' అంటే 'నాకూ లేదు' అని జవాబిస్తాం.
"I'm not hungry."
"Neither am I."
"I can't run and neither can Kishore."
"She didn't understand". "Nor did I".
"I don't like her and neither do my friends."
ఇక మరో రకం ఏమంటే, మనం ఏ మాత్రం ఊహించని దానిని అవతలి వారు ప్రశ్న వేస్తారు. దానికి వెంటనే రవ్వంత ఆశ్చర్యం కల్గినా, తప్పక ఒప్పుకోవలసి వస్తుంది.
హఠాత్తుగా ఎదుటివారు, 'నీవు కూడా అక్కడే ఉన్నావటగా' అంటే ఇక ఒప్పుకోక

కుదరక, 'అ ఉన్నాను మరచే పోయా..' అని దబాయించే రకంగా ఉంటారు.
"You were there, too".
"So I was - I'd forgotten".
"There is another one."
"So there is".
ఒకోసారి, మనం పెద్ద మొత్తాన్ని గూర్చి గాని, పెద్ద సంఖ్యను గాని చెప్తూ, ఎంతో కచ్చితంగా చెప్పలేనప్పుడు, కొంతవరకు చెప్పి - or so అంటాము.
There were twenty or so people there. (సుమారుగా ఇరవై మంది)
We stayed there for an hour or so.
So many countries, so many customs.

36

# సంఖ్యలు - కొలతలు

నిత్యజీవితంలో మనం బాగా వాడేది, మనకు చాలా ముఖ్య మైనవి సంఖ్యలే. అయితే వీటి వాడకంలోని గుట్టుమట్టులు తెలుసుకోవడం చాలా అవసరం, లేకుంటే మనం చాలా పొరపాట్లు చేసేస్తాం.

అంకెలలో మళ్ళీ రెండు రకాలు, one, two, three అనే వాటిని Cardinal Numbers అంటారు. అయితే రెండవ, మూడవ అని తెలియజేసే first, second, sixth (1st, 2nd, 6th) మొదలైనవన్నీ, Ordinal Numbers అని పిలువబడతాయి.

Cardinal Numbers అయిన hundred, thousand మరియు million అనే పదాలను వాడడంలో కొన్ని మెళకువలు నేర్చుకోవడం అవసరం. వీటిని ఏకవచనంలో వాడేటప్పుడు a లేదా one ఉపయోగిస్తారు. అయితే బహువచనంలో మాత్రం "S" వాడకూడదు.

ఇంకా 100 మీటర్ల దూరమే.

There's a hundred/ one hundred metres to go.

నేను నీకు వేయిసార్లు చెప్పాను.

I've told you a thousand times.

(అంతేగాని I've told you thousand times అని అనగూడదు)

నేను ఒకసారి చెప్తే, వందసార్లుచెప్పినట్లు.

If I've said it once, I've said it a hundred times.

ఈ పూల సజ్జ విలువ కొన్ని వందల డాలర్లు వుంటుంది.

This vase is worth several hundred dollars.

నాకు సవాలక్ష పనులున్నాయి.

I still have a million things to do.

అయితే ఇక్కడ గమనించవలసినదేమంటే, సంఖ్య అపరిమితంగా వున్నప్పుడు - అంటే 'లెక్కలేనన్ని' అన చెప్పేటప్పుడు మాత్రం ఈ hundred, thousand, mil-


lion అనే పదాల తరువాత "s" వాడుతారు.
అక్కడ వందల వేల మంది ప్రమాదంలో ఉన్నారు.
Hundreds of thousands of people are at risk.
ఆ కరెన్సీ డీల్‌లోకోట్లు సంపాదించాడు.
He made his millions on currency deals.
అక్కడ జనం వేలల్లో ఉన్నారు.
There were thousands of people there.
ఒకనీటి బొట్టులో లక్షల కొద్దీ అణువులుంటాయి.
A drop of water consists of millions of atoms.
బ్రిటిష్ ఇంగ్లీషులో అంటే standard English లో hundred తరువాత మరేదైనా సంఖ్య వచ్చినప్పుడు ఆ రెండింటి మధ్య "and" వాడతారు.
two hundred and fifty
అయితే, అమెరికన్ ఇంగ్లీషులో అలా వాడరు.
two hundred fifty
అలాగే, "two" అనే బదులు, Informal English లో "a couple of" అని వాడడం జరుగుతూ ఉంటుంది.
'మనం రెండు నిమిషాలు ఆగవలసి ఉంటుంది.'
"We'll have to wait a couple of minutes."
సంఖ్యల వాడకం గూర్చి కొన్ని ఉదాహరణలు చూద్దామా.
He is free for 10 days.
There are 750 million trees.
She has been here for the last two years.
It will spread in 24 other towns and cities.
Aged 2 to 11 are eligible.
(రెండు నుండి 11 సంవత్సరాల వారంతా అర్హులే)
It is an apartment for 4
చిన్న చిన్న సంఖ్యలైతే, అక్షరాలలో రాయవచ్చు.
One of four super prizes.
two bed room (one double and one single)
ఇప్పుడు definite number వాడటం మరో రకం చూద్దాం.
One of the four letters is for you.
Four of the passengers were injured.
'సుమారుగా' అని చెప్పాలంటే -

about two years
around a thousand pounds
approximately four kilometres
ఆ సంఖ్యకు తక్కువో, ఎక్కువో చెప్పాలంటే -
more than 100 destinations
over 5 metres long
less than ten miles
below 10,000 ft.
children under 3
atleast three weeks
నీకు 75 మార్కులు దాటితే grade వస్తుంది.
You get an A grade for scores of 75 and over.
ఇక్కడ మూడు కార్లకన్నా ఎక్కువ స్థలం లేదు.
There is room for no more than three cars.
ఇక Ordinal Numbers విషయానికొస్తే, ఎన్నో ఉదాహరణలు
her 66th birthday
on the 22nd floor
The third and fourth adult passengers.
ఇక fractions (చిన్న చిన్న భాగాల) గూర్చి కాస్త ముచ్చటించుకొందాం.
వీటిలో half, quarter మొదలైనవి గాని, ordinal number గాని ఉపయోగించవచ్చు.
ఇలా వాడాలి.
1/2 - a/one half - 1 1/2 - one and a half
2/3 - two thirds -2 1/3 - two and a third
1/4 - a/one quarter - 6 3/4 - six and three quarters
4/5 - four fifths - 15/16 fifteen sixteenth -- fifteen over sixteen అని చెప్పవచ్చు.
వరదలొచ్చాయి. మూడింట రెండు వంతుల నేల నీటిలో మునిగి ఉంది.
Two thirds of the field was under water.
మనకు లాభంలో నాలుగో వంతు వస్తుంది.
We get a quarter of the profits.
మరో విషయం గుర్తుంచుకోవాలి.
సంఖ్య రాసేటప్పుడు, ఒకటికన్నా ఎక్కువ ఉంటే, దానికి noun ను బహువచనంలో వాడాలి.

We wanted one and a half hours.
I'd like six and three quarter metres, please
ఇక పాయింట్స్ (decimals) గూర్చి చెప్పాలంటే-
0.2 point two or nought point two
7.45 seven point four five
15.086 fifteen point nought eight six అయితే nought అనే దాని బదులు అమెరికన్లు zero వాడతారు.
10%ను ten percent అని రాస్తారు.



37



# ఆశ్చర్యాలను ప్రకటించటం ఎలా?

'నీళ్లు వేడిగా ఉన్నాయి' అని చెప్పాలనుకొంటే
"The water is warm" అంటాం.
అదే 'నీళ్ళు ఎంత వేడిగా ఉన్నాయి?' అని అడగాలనుకొంటే. "How warm is the water?" అని అంటాం.
కాని, 'నీళ్లు ఎంత వేడిగా ఉన్నాయో?' అని ఆశ్చర్యపోతే మాత్రం. "How warm the water is!" అంటారు.
ఇటువంటి వాక్యాలనే ఆశ్చర్యార్థక వాక్యాలు లేదా Exclamatory sentences అంటారు. ఇందులో మనం గమనించవలసిన విషయమేమంటే. How తరువాత adjective రావడం, వాక్యానికి చివర is అనే verb రావడం.
ఇటువంటివే కొన్ని వాక్యాలు చూద్దాం.
'ఆ పాట ఎంత మధురంగా ఉన్నది!'
'ఆ పూవు ఎంత అందంగా ఉన్నది!'
'నీవెంత అదృష్టవంతుడివి!' అని అనడం సహజం.
How sweet this song is!
How beautiful the flower is!
How lucky you are!

How lovely does the child look!
ఆశ్చర్యాన్ని, దిగ్భ్రాంతిని తెలియజేసేటప్పుడు "what" వాడడం కూడా ఉంది.
ఎలాంటి బాధాకరమైన సన్నివేశమది!
What a painful sight it was!
ఎంత ఆసక్తికరంగా ఉండే పుస్తకమనుకొన్నారు!
What an interesting book it is!
What a sad thing it is!
What lovely flowers they are!
అయితే, చివర "it is" "they are" వాడకపోయినా ఆ అర్థం వస్తుంది.
ఎంతాశ్చర్యం! What a surprise!
ఎటువంటి వింత జనం! What strange people!
ఎంత కుంటిసాకు! What a lame excuse!
ఎంత పతనం! What a nasty fall!
షేక్స్‌పియర్ తన నాటకంలో అంటాడిలా,
What a piece of work is man!
అలాగే, ఒకోసారి 'మేము ఎటువంటి ప్రయాణం చేశామను కొన్నారు!'
'మేముఎంత తెలివితక్కువ వాళ్లమో గదా!' అని అంటుంటారు.
What a journey we had!
What idiots we've been!
What a lot of languages your sister speaks!
అలాగే negative questions ను కూడా మనం, ఆశ్చర్యాలను తెలియజేయడానికి ఉపయోగిస్తుంటాం.
Isn't she beautiful!
'ఆమె అందంగా లేదూ!' అని ఎవరైనా అన్నారంటే, 'ఆమే చాలా అందంగా వున్నదని సూచించడమే.'
Doesn't she work hard!
Wasn't it a surprise!
Isn't that a strange picture!
Didn't we laugh!
మరోరకం వాక్యాలున్నాయి.
If only I could win the first prize!
అంటే ఫస్ట్‌ప్రైజ్ గెలవడం నా ambition అన్నమాట. అలాగే, ఏదైనా నిజం కావాలనో ఏదైనా జరగాలనో అపుకోవడానికి if only వాడుతున్నారు.

If only I were rich!
If only I knew her name!
అలాగే మన తీవ్రమైన కోర్కెను కూడా తెలియజేస్తాం.
నేను వెళ్ళేలోగా, ఆమెను కలిస్తే బావుణ్ణు!
If I could but meet her, before my departure!
If I could only help her!
మరికొన్నిసార్లు, మనం చాలా చిన్న చిన్న పదాలు వాడి మన ఆశ్చర్యాన్ని, దిగ్భ్రాంతిని తెలియజేస్తాం.
Oh no!
Lovely!
You idiot!
Stop!
Look out!
Oh, my God!
ఇక కొద్దిమంది మరో రకమైన వ్యంగ్య బాణాలు విసురుతుంటారు. 'కుర్రాడివైయుండి పనికి భయపడుతున్నావ్? అగ్నిమాపక దళంలో పనిచేస్తుండి, నిప్పులకు భయపడు తున్నావ్? యువకుడివై యుండి కష్టాలకు వెరుస్తున్నావ్?
A student and afraid of hardwork!
A fireman and afraid of sparks!
A youngman and afraid of difficulties!
ఒక్కోసారి అవతలి వారిని నిరోధించడానికి, వారు చేసిన దాని పట్ల ఆశ్చర్యపోవడానికి, ఈ రకమైన వాక్యాలు వాడుతుంటారు.
"Too late! Too late! You cannot enter now!"
'ఇంత లేటా? నీవు రాకూడదే!'
కొన్ని సమయాలలో కొన్నిటి పట్ల మన అసహనాన్ని బాధను కప్పిపుచ్చుకోలేం. వాటిపట్ల రవ్వంత ఆశ్చర్యాన్ని కూడా ప్రకటిస్తాం. ఇటువంటి వాక్యాలలో Noun మొదట ఉంటుంది.
Shame on him who behaves so!
Death before dishonour!
Shame on him, who talks against his country!
A horse! My Kingdom for a horse!

38



# In Order To

అక్కడొక సినిమా షూటింగ్ జరుగుతోంది. దగ్గర నుండి చూడాలంటే చుట్టూ జనం ఉన్నారు. అందుకని రమేష్ పక్కనున్న చెట్టు ఎక్కాడు.

Ramesh wanted to see the cinema shooting. So he climbed a tree.

ఈ మొత్తాన్నే మనం మరోలా చెప్పవచ్చు.

Ramesh climbed a tree in order to see the cinema shooting.

అలాగే చినబాబు TV వదలడం లేదని, ఆ రిమోట్‌ను బీరువా పై అరలో పెట్టారు. కాని వాడు దాన్నివదలలేదు. కుర్చీ వేసుకొని మరీ ఎక్కి తీసుకొన్నాడు.

He stood on a chair in order to reach the top shelf.

ఇక్కడ రెండు పనులను మనం సూచిస్తున్నాం. వాడు కుర్చీపై నిలబడ్డాడు అనేది మొదటిది. 'దేనికీ?' అనే ప్రశ్న వేసినట్లైతే పై అరను అందుకోవడానికి అనే జవాబు వస్తుంది.

He wanted to reach the top shelf.

So he stood on a chair.

ఇక్కడ, ఈ రెండు వాక్యాలను కలిపి ఒక వాక్యంలోని He wanted to అనే పదసమూహాన్ని తీసివేసి దీనికి బదులుగా in order to అనేమరో పద సమూహాన్ని ఉంచాం.

ఇక grammar విషయానికొస్తే రెండు simple sentences ను కలుపుతూ,

ఒకదానిలోని subject ను, verb ను తీసివేసి, దానిస్థానంలో ఆ రెండూ కానటువంటి ఒక phrase ను ఉంచుతాం. అయితే ఆ sentences యొక్క order మారుతుంది. అంతే.

దీనిలో గమనించవలసిన మరో విషయమేమంటే, ఈ రెండు వాక్యాలకు కార్యకారణ సంబంధముంది. కనుకనే వేరువేరు వాక్యాలు వాడినప్పుడు so ఉంటుంది. వాటిని కలుపగా, in order to అనేది కారణాన్ని చెబుతుంది. ఇక్కడో కథను ముచ్చటించుకుందాం. ఒకప్పుడు ఒక రాజ్యంలోనికి, ఒక ముని ప్రవేశిస్తాడు. అతని గురించి అంతకు ముందు విని ఉండడంతో అతను వీధిలో వెళ్తుండగా ప్రజలు వారివారి కిటికీల నుండి తొంగి చూస్తారు.

They leaned out of their windows in order to have a good look at him.

ఆ ముని తిన్నగా ఒక దేవాలయం వద్దకుపోయి, దాని వెలుపలున్నచెట్టు కింద కూర్చొని కళ్లు మూసుకొన్నాడు. ఇది చూసి ఒక యువకుడు అతన్ని కలవాలనుకొని దేవాలయానికి వెళ్లాడు.

The youngman went to that temple in order to meet this hermit.

దీనిని గమనించిన ముని, కనులు విప్పి చిరునవ్వుతో ఆ యువకుణ్ణి చూసి, తిరిగి కళ్ల మూసుకొన్నాడు.

The hermit opened his eyes in order to greet the youngman.

ఆ యువకుడు వెంటనే నమస్కరించి, తానేం చేసి ఆయనను సంతోషపెట్టవచ్చో అడిగాడు.

"Is there anything I can do in order to make you a happier man?" asked youngman.

దానికాముని చిరునవ్వుతో, తనపై పడుతున్న సూర్యరశ్మికి ఈ యువకుడు అడ్డుగా నిల్చున్నాడు. గనుక, అతను, తప్పుకొంటే చాలని అన్నాడు.

దానితో, తన అజ్ఞానానికి తానే నిందించుకొంటూ, ఆ యువకుడు అక్కడ నుండి వెళ్ళిపోయాడు.

అలాగే, మరికొన్ని ఉదాహరణలు చూద్దాం.

'మనిషి తినడమెందుకు' అనే ప్రశ్నకు 'బ్రతకడానికి' అనే జవాబు వస్తుంది.

They eat in order to live.

అయితే కొద్దిమంది బడుద్దాయిలు తినడం కోసమే బ్రతుకుతారు.


Some people live in order to eat.

వాళ్లొక నిధిని పూడ్చిపెట్టాలనుకున్నారు.

అందుకే వారొక గోతిని త్రవ్వారు.

They dug a hole in order to bury the treasure.
పిల్లలంతా టీచర్‌ను కలవాలని వచ్చారు.
అందుకే వారు స్టాఫ్ రూం బయట వేచి ఉన్నారు.
They waited outside the staff room in order to see the teacher.
నేను లక్ష్మికి సాయం చేయాలనుకొని, వెనకనే ఉండిపోయాను.
I stayed behind in order to help Lakshmi.
హంతకుడు శిక్ష నుండి తప్పించుకోవడానికే, దేశాన్ని వదిలి పారిపోయాడు.
The murderer left the country in order to escape punishment.
మీటింగ్‌కు ఆలస్యంగా వెళ్తే సీటు దొరకడం కష్టం. అందుకే వారు త్వరగా వెళ్లారు.
They went to the meeting early in order to get good seats.
క్రికెట్ మ్యాచ్‌సరిగా కన్పించడం లేదని, బైనాక్యులర్‌తో చూడడం మొదలుపెట్టాడు.
He used a pair of binoculars in order to see the match better.
ఆ నెల accounts ఎంతకీ పూర్తి కాలేదు. అందుకే ఆ accountant ఆ రాత్రంతా కూర్చొన్నాడు.
The accountant sat up all night in order to finish the months's work.
అప్పుడే ప్రాక్టీస్ మొదలుపెట్టిన కుర్ర డాక్టర్‌కు, ఇక్కడ అంతగా జరుగుతున్నట్లు అనిపించలేదు. అందుకే స్పెషలైజేషన్ కొరకు అమెరికా వెళ్ళాడు.
The young doctor went to the USA in order to specialize in skin diseases.
ఇంతకీ, ఏ దేశమైనా సైన్యాన్ని ఎందుకు ఏర్పాటు చేసుకొంటుంది?
The country keeps an army in order to defend itself against an attack.
ఎవరైనా డబ్బులు ఎందుకు ఆదా చేసుకొంటారనుకొన్నారు.
People save money in order to provide against sickness and oldage.

39



# Adverb గా Well

ఇద్దరు వ్యక్తులు తారసపడినప్పుడు ఒకరినొకరు పలకరించు కోవడం. ఎలా ఉన్నావని ఎదుటి వారి నడగడం - సభ్యత, మర్యాద అన్పించుకొంటుంది. అంతేకాదు, ఆత్మీయతను తెలియజేయడం కూడాను.

How are you?

I'm very well, thanks.

'నేను చాలా బాగున్నాను' అని చెప్పడానికి "well" అనే పదాన్ని వాడుతున్నాము. ఇక్కడ ఈ పదం 'ఉండడం' అన్న క్రియను విపులీకరిస్తుంది. కనుక దీనిని ADVERB (క్రియా విశేషణం) అని పిలవవచ్చు.

ఇక ఈ "well" అనే పదం విషయానికొస్తే, దీని ఉపయోగం అంతా ఇంతా కాదు. ఎన్ని విధాలుగానో, ఎన్నో వేరువేరు సందర్భాలలో దీనిని వాడవచ్చు. అందుకే కొద్ది మంది వ్యాకరణకర్తలు ఈ పదాన్ని 'బహుముఖ ప్రజ్ఞాశాలి'గా వర్ణిస్తారు. ఉదాహరణకి మనం కొన్ని సన్నివేశాలు చూద్దాం.

పరీక్షలలో బాగా రాసిన వారిని అభినందించకుండా ఉండలేం.

You did well in the exams.

కొత్తగా ఉద్యోగంలో చేరిన వ్యక్తిని 'బాగా పనిచేయి. పైకి వస్తావు' అంటాం. అదే, అతను దేనిలోనైనా కాస్త మెరుగ్గా ఉన్నాడనుకోండి.

Do well in your job, always.

కాన్పు జరిగిన తర్వాత, తల్లీ, బిడ్డ ఎలా ఉన్నారోనని ఎవరికైనా కాస్త తెలుసుకోవాలని

ఉంటుంది. ఇటువంటి జవాబు వారిని ఊరట పరుస్తుంది.

After delivery, both mother and baby are doing well.

ఎవరి గురించైనా ప్రస్తావన వచ్చినప్పుడు, 'అతడేమైనా డబ్బు సంపాదించాడా?' అని అడగడం సహజం.

Is he well off in life?

అలాగే, ఎవరైనా ఆర్థికంగా బాగా లేరని చెప్పడానికి కూడా ఈ ప్రయోగం కద్దు.

His family is not very well off.

The less well-off pensioners are finding it hard to survive on what they get.

ఏవైనా దురదృష్టకరమైన సంఘటన జరిగినప్పుడు, మనకు కావలసిన వారు, ఆ సమయంలో అక్కడ లేకపోవడం అదృష్టమనే అనుకొంటాం.

అబ్బ! అల్లర్లు జరగడానికి ముందే, అతడా ఊరువదలడం ఎంత మంచిదయింది!

He did well to leave the city before the riot broke out.

అలాగే, కొద్దిమంది ఏదైనా పనిచేసేముందు, పెద్దవారి సలహా తీసుకొంటారు. ఒక్కోసారి, అదెంత మంచిదవుతుందో!

Gopal did well to seek his uncle's advice.

కొన్ని సమయాలలో Chief guest కోసం చాలా సేపు ఎదురుచూడడం కన్నా ప్రారంభించడం మెరుగు.

You may as well begin our programme straighway; can't wait for the chief guest any longer.

ఒక్కోసారి కొన్ని పనులు చేసిన తరువాత, జరిగిన పరిణామాలను బట్టి, అలా చేయడం ఎంత మంచిదయిందోనని మనల్ని మనమే అభినందించుకొంటాం.

It's just as well that I didn't loan him any money.

కొన్ని సమయాలో అవతలి వారిచ్చే ఉచిత సలహాలకు మనకు చిర్రెత్తుకొస్తుంది.

It's all very well for you to suggest a holidy in Srinagar, but, how do I find the money for it?

దేశంలో పరిస్థితి ఏమంత బాగాలేదని కొద్దిమంది నిట్టూర్పు.

All is not well in our country.

ఇకపోతే, కొన్నిటిపట్ల మనం ఎంతో సంతృప్తిని పొందుతాం. పిల్లలు బాగా ప్రవర్తించారనో, ఆ కాన్ఫరెన్స్ బాగా నిర్వహించారనో అంటుంటాం.

The kids all behaved well.

The conference was very well organised.

The party went well.

మనం క్రొత్త వ్యక్తులతో కలిసి ఉండాలనుకొంటే వారెలాంటి వారోనని ఆరా తీస్తాం. మంచిగా చెప్తే తృప్తిగా ఉంటాం. People spoke well of him.

ఎవరైనా వ్యాపారం చేస్తున్నారంటే, ఎలా సాగుతుంది. డబ్బేమైనా సంపాదిస్తున్నాడా అని అడగడం సహజం.

The business is doing well.

ఆమెకి ఇల్లు అమ్మగా బాగానే గిట్టింది.

She did well out of the sale of her house.

కొత్తగా చేరిన పనిమనిషికి, యజమానురాలు ఇచ్చే సలహాలు Add the lemon juice and mix well.

Wash it well before you dry it.

ఇక 'సమస్య' గురించి నాకు బాగా తెలుసు' అని చెప్పడం ఒకోసారి అవసరమవుతుంది.

I'm well aware of the problem.

ఎవరైనా బాగా తెలుసని చెప్పాలన్నా, well వాడడం తప్పనిసరి.

I know him quite well.

కొన్ని ప్రదేశాలు చూడదగ్గవి ఉంటాయి.

The pyramids are well worth seeing.

మనం చెప్పిన వాటిని, అవతలి వారు సరిగ్గా అర్థంచేసుకోవాలి. అదెంత అవసరమో!

She took it very well, all things considered.

ఇక Spoken Englishలో ఈ పదం వాడుక చాలా ఎక్కువ.

ఏదైనా మనకు కచ్చితంగా తెలియకపోతే,

Well, I'm not quiet sure.

ఒకోసారి, మన భావాలను దాచుకోలేం.

Well, wasn't that fun!

కొన్ని సమయాలలో, టాపిక్ మారుస్తాం కూడా.

Well, I think I've done enough for today.

ఎవరైనా ఆరోగ్యంలో కాస్త తేరుకొంటున్నారనో లేక ఒక స్థానానికి చేరుకొనే దశలో ఉన్నారనో చెప్పడం, ఒకోసారి అవసరమవుతూ ఉంటుంది.

She is well on the way to recovery.


He is well on the way establishing himself among the top five players in the country.

ఏది ఏమైనా మనమొక్క విషయం గుర్తుంచుకోవాలి.

పిల్లలు ఏదైనా బాగా చేస్తే వెంటనే అభినందించాలిలా.

Well Done.

40



# '-ed' Adjectives

He is a disappointed man.
I saw a bearded man.
We want sophisticated electronic devices అంటే,
అతడొక నిరాశపడ్డ మనిషి, నేనొక గడ్డం కలిగిన మనిషిని చూశాను. మాకు ఆధునాతనమైన ఎలక్ట్రానిక్ పరికరాలు కావాలి - అని అర్థం.
ఈ వాక్యాలలో man, electronic divices అనే వాటిని మనం Nouns గా గుర్తిస్తాం కదా! మరి ఇవి ఎలాంటివో చెప్పే పదాలైన disappointed, bearded, sophisticated అనే పదాలను adjectives లేదా విశేషణాలు అంటారు.
ఇదిగో ఇక్కడే ఉంది విశేషం. ఏమంటే ఈ adjectives కేవలం వేరే పదాలేమీ కాదు. Verbs నుండి ఏర్పడినవే. ఎలాగో తెలుసుకోవా లంటే, మనం verb రూపాలను, ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలి. క్రియలు నేర్పేటప్పుడు, మూడు రూపాలను ముందు తెలియజేస్తారు.

| Present tense | Past tense | Past Participle |
|---|---|---|
| walk | walked | walked |
| disappoint | disappointed | disappointed |
| beard | bearded | bearded |
| sophisticate | sophisticated | sophisticated |

ఇలా ఒక verb నుండి ఏర్పడిన past participle సాధారణంగా 'ed' చేర్చగా తయారైనదే. ఇదే ఒక విశేషణంగా పని చేస్తుంది. అంటే - ఏదైనా Noun ను

గూర్చి మనకు విశదీకరిస్తుందన్న మాట.
వీటిలో మనకు మొదలు వచ్చేవి. వ్యక్తుల యొక్క మానసిక భావనలు, సంఘర్షణలు మొదలైనవి.

He was a worried old man.

There lived a bored old woman.

Sheela is an interested student.

ఇక మరికొన్ని adjective అయితే, మన feelings ను తెలియ జేయడానికి ఉపయోగపడతాయి. అయితే వీటిలో ప్రత్యేకత ఏమంటే - ఈ పదాలు డైరెక్ట్‌గా ఆ వ్యక్తిని గూర్చి చెప్పవు. ఆ వ్యక్తి యొక్క గొంతునో, వ్యక్తీకరించే భావాన్నో లేక ప్రవర్తననో వివరించడం ద్వారా - ఆ వ్యక్తి యొక్క మానసిక పరిస్థితిని వివరిస్తాయి.

She could hear his agitated voice.

(ఆందోళనతో నిండిన)

I saw her blue frightened eyes.

(భయంతో నిండిన)

His lazy walk and bored air irritated me.

వీటి ద్వారా, అతని పరిస్థితిని మనం తేలికగా అంచనా వేయవచ్చు. ఇటువంటివే మరికొన్నింటిని చూద్దాం.

ఎవరైనా, ఒక చర్చ గాని, సంభాషణ గాని చాలా ఆసక్తికరంగా జరిపినట్లయితే, దానిని an animated discussion, an imated conversation అంటారు.

అలాగే, కదిలేటట్టు కన్పించే కార్టూన్లూ, బొమ్మలు ప్రస్తుతం ఎంతో వ్యాప్తిలో ఉన్నాయి కదా!

animated cartoons.

animated graphics.

animated models.

ఎవరైనా ఏదైనా పని చాలా పట్టుదలగా చేసినట్లైతే దానిని determined effort అని అంటారు.

He made a determined effort to stop smoking.

నిబ్బరంగా ఉన్న ప్రతిపక్షం ముందు వారి ప్రపోజల్ వీగిపోయింది.

There is a special school for emotionally (మానసిక అలజడితో నిండిన) disturbed children. The Killer had a disturbed family back ground

ఎవరైనా బిగ్గరగా మాట్లాడుతుంటే, అలా చేయవద్దని చెప్పడానికి "hush" (హుష్!) అంటారు. అటువంటి వాటిని వివరించడానికే.

a hushed tone

a hushed voice

a hushed whisper (గుసగుసలు)

అలాగే కొద్ది మంది, ఏదో ఒక దానిపట్ల ఆసక్తి కలిగి వుంటారు. కొద్ది మందికి మ్యూజిక్ అంటే వల్లమాలిన ఇష్టం. అటువంటి వారిని musically inclined children అంటారు.

కొన్ని చోట్ల వాతావరణం కాస్త సీరియస్‌గా ఉంటుంది. అంటే అక్కడి వారు, ఏదో తీవ్ర చర్చలోనో, ఆలోచనలోనో ఉంటారు.

There was a strained atmosphere.

ఏదో వత్తిడికి లోనైన వాళ్లు మాట్లాడే తీరు వేరుగా ఉంటుంది. వారి మాట చూస్తే చెప్పవచ్చు, వారు ఎటువంటి పరిస్థితిలో ఉన్నారో!

He spoke in a low strained voice.

అలాగే కొద్ది మంది, మనసులో బాగాలేకపోతే, నవ్వినా కూడా అది సహజంగా ఉండదు.

She gave a strained laugh.

ఇలాంటిదే మరో పదం strangle. దీని అర్థం 'గొంతు పిసకి చంపడం' లేదా 'గొంతులో నుండి శబ్దం రాకుండా ఆపు చేయడం.'

ఏదైనా అడ్డు పడ్డట్టు లేదా ఆపు చేయబడ్డట్లు వచ్చే గొంతు శబ్దాన్ని strangled voice అని. అలా లోగొంతుకతో మాట్లాడలేక మాట్లాడడాన్ని strangeled whisper అని, నెమ్మదిగా గాలి పీలుస్తూ కష్టంగా ఫీలవడాన్ని strangled gap అని అంటారు.

ప్రక్క గదిలో నుండి ఎవరో మాట్లాడబోతుంటే నోరు నొక్కినట్లు విన్పించింది.

There was a strangled cry from the other room.

ఇలా ఏర్పడినవే ఈ క్రింది పదాలు.

| | | |
|---|---|---|
| alarmed | confused | shocked |
| amused | delighted | tired |
| appalled | pleased | troubled |
| astonished | puzzled | worried |

He looked into her troubled face.

Mohini gave a delighted smile.


41

# 'ed' - Adjectives - 2

He is a good boy అనే వాక్యంలో good అనే పదం ఆ boy ఎటువంటివాడో తెలియజేస్తుంది. కనుక అది adjective అని అంటారని మనకు తెలుసు.
అలాగే ఒక క్రియ యొక్క మూడవదైన Past participle రూపం - ఇలా adjective గా వ్యవహరిస్తుందని మనం క్రిందటి వారం తెలుసుకొన్నాం. వాటిలోనే మరికొన్నిటిని గూర్చి ముచ్చటించుకొందాం.
ఒక గదిని furnish చేయడం అంటే - ఆ గదిని ఫర్నిచర్‌తో అలంకరించడం లేదా నింపడం అని అర్థం. ఈ క్రియ యొక్క మూడు రూపాలను, మనం గుర్తుకు తెచ్చుకొంటే.

| Present tense | Past tense | Past participle |
|---|---|---|
| furnish | furnished | furnished |

అలాగే, ఒక క్వార్టర్‌ను లేదా ఇంటిని ఫర్నిచర్‌తో బాగా నింపామనుకోండి.
That is a furnished quarter/house.
ఇక్కడ ఈ వాక్యంలో is అనేది మాత్రమే క్రియ. అంతే! furnished అనేది ఆ ఇంటిని గూర్చిచెప్పే Adjective అన్నమాట. దీనినే "ed"adjective అంటారు.
అయితే, ఇక్కడ విశేషం ఏమంటే, ఎప్పుడైతే ఫర్నిచర్‌తో నిండిన గది అన్నామో, అలా కాని గది - అంటే ఫర్నిచర్‌తో నింపనిది కూడా ఉండి ఉంటుంది కదా. వీటినే మరో చెప్పాలంటే, classifying 'ed" Adjectives అంటారు. abandoned, boiled, cooked, licensed, paid, classified మొదలైన వన్నీ ఈ కోవలోనికే వస్తాయి.
close అంటే మూసివేయడమని అర్థం. అవతలి వారి అభిప్రాయాలు గాని, భావాలు గాని వాటి ప్రభావం తమపై పడకుండా కొద్దిమంది చూసుకొంటారు.
He has a closed mind.
బయటనున్న సమాజంచే ప్రభావితం కాని దానిని closed society అంటారు.
అన్నట్లు, మనకే మాత్రం తెలియని విషయాన్ని గాని, ఏ రకంగాను అర్థం కాని



వ్యక్తిని గాని a closed book అని పిలుస్తారు.
ఎక్కడైనా రెండు గ్రూపుల మధ్య గొడవ జరిగిందంటే, మామూలుగా జరిగితే అంత ప్రమాదం ఉండదు. అదే వాళ్లు ఆయుదాలతో తలపడితే - దానిని armed conflict అంటారు. అంతెందుకు - ఆయుధాలు ధరించిన గార్డులను, armed guards అంటారు.
అంటువ్యాధులు ప్రబలంగా ఉంటే డాక్టర్లు ఇచ్చే సలహా Boiled water తాగమని. అలాగే రోజుకో boiled egg తినడం, వ్యాయామం చేసేవారికి చాలా అవసరం.
అన్నట్లు తినడానికి సిద్ధంగా ఉన్న breakfast ను cooked breakfast అంటారు. అదే అమెరికన్లు అయితే a warm breakfast అని పిలుస్తారు.
కాగజ్‌నగర్ సమీపంలో, ఒకప్పుడు శరణార్థులకు ఇచ్చిన ఇళ్ళన్నీ ప్రస్తుతం ఎవరూ లేక దెయ్యాల కొంపల్లా ఉంటున్నాయి. అలాంటి భూతగృహాలను Haunted houses అంటారు. కొద్ది మంది ఏదో దయ్యం పట్టినట్లు ప్రవర్తిస్తారు. వాళ్ల చూపు కూడా అదోలా ఉంటుంది.
There was a hauned look in his eyes.
కొద్దిమందిని చూడగానే తెలుస్తుంది. వారి ఆరోగ్యం అంత బాగావున్నట్టు లేదని, పీక్కుపోయిన ముఖం, అలసటగా వేలాడిపోతున్నట్లుగా ఉంటారు.
She looked very pale and drawn.
He has a face drawn with circumstances.
Exhaustion made Leela's face drawn.
పనిలో వచ్చిన అలసట వలన ఆమె ముఖం పీక్కుపోయింది. అన్నట్లు, ఆటల్లో అప్పుడప్పుడు డ్రాలు ఉండనే ఉంటాయ.
It ended as a drawn match.
ఇక్కడ మనం మరో విషయం గుర్తుంచుకోవాలి. ఇంతవరకు మనం Regular

verbs మాత్రమే చూశాం. అంటే Present tense రూపానికి "ed" చేర్చగా, Past tense మరియు Past participle ఏర్పడతాయి. అయితే కొన్ని verbs కు మాత్రం అలా కాదు.

| | | |
|---|---|---|
| draw | drew | drawn |
| break | broke | broken |
| pay | paid | paid |
| know | knew | known |

వీటినే Irregular Verbs అంటారు. వీటియొక్క past participle కూడా adjective గా ఉపయోగపడుతుందన్న మాట. పైనమనం చూపిన drawn match అనేది అదే.

ఇకపోతే, ఈ క్రికెట్ పిచ్చి వచ్చిన తరువాత ఇళ్లల్లో కిటికీ అద్దాలు ఎప్పుడు ఏ ball ధాటికి విరిగిముక్కలవుతాయో తెలియదు.

The window was broken by a ball.

It was a broken window.

Be careful of the broken glass.

అన్నట్లు, ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక పోతే అది broken promise అవుతుంది. ప్రయాణం పూర్తిగా సాగకపోతే అది broken journey అవుతుంది. రాత్రి వేళ ఎక్కువసార్లు మేలుకోవడం జరిగి, సరిగా నిద్ర పట్టకపోతే అది broken sleep అవుతుంది. అంతెందుకు, నిరాశా నిస్పృహలతో పూర్తిగా జీవితేచ్ఛ లేనివాడిని broken marriage అంటారు.

She came from a broken home.

అంతే కాదు కొద్ది మంది తప్పుల తడకలతో broken English మాట్లాడుతుంటారు కదా!

అలాగే చిక్కగా ఉన్న ఆరంజి రసాన్ని concentrated orange juice అంటారు.

పేపర్లలో ఉద్యోగావకాశాలను తెలియజేసే classified advertisements నిరుద్యోగులను బాగా ఆకర్షిస్తాయి.

This unit is now an established part of the course.


నీటిలో బాక్టీరియా వంటివి ఉండి పాడయినట్లనిపిస్తే దానిని infected water అంటారు. అన్నట్లు AIDS వ్యాధికి మందు ఏమీ లేదు తెలుసా.

This disease has no known cure.

He is a known thief.

అలాంటివే a licensed restaurant, a paid servant, an established actor, painted wooden bowl మొదలైనవి.

42



# 'ed' Adjectives - 3

Advanced technology is the need of the hour. ఏదైనా దేశానికైనా, వ్యక్తికైనా ప్రస్తుతం అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానం కావాలి.
ఇంతకీ – ఈ tehnology అనే Noun ను వివరించే advanced అనే adjective యొక్క పూర్వాపరాలేమిటి అని ఆలోచిస్తే – అది advance అనే క్రియా పదం (verb) నుండి వచ్చినదని అర్థమవుతుంది.
advance - advanced - advanced
దానినే మరోలా చెప్పాలంటే, verb యొక్క 3వ రూపం, అదే – past participle అలా విశేషణమై కూర్చున్నదన్నమాట.
మరైతే advance అనే క్రియ యొక్క అర్థంలోనికి వెళ్తే – ముందుకు సాగడం, అభివృద్ధి చెందడం అనే భావనలో దానిని ఉపయోగిస్తారని తెలుతుంది.
The mob advanced on us, shouting angrily.
They had advanced 20 kms by night fall.
ఇక, adjective గా దీనిని ఎక్కువగానే వాడతారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలను advanced industrial countries అని, పై చదువులను advanced studies ఉన్నత స్థాయికి చెందిన ఆలోచనలను advanced ideas అని అంటారు.
కొన్ని వ్యాధులు బాగా ముదిరిపోయాయని సూచించడానికి the advanced stage of the diseses అని పిలుస్తారు.
ఇలా కొన్ని verbs యొక్క అర్థాలను ప్రత్యేకమైన రీతులలో వాటి adjective-s గా ఉపయోగిస్తున్నారు.
అంతెందుకు mark అంటే గుర్తించడమనే అర్థం ఉంది. Marked difference

అంటే కొట్టొచ్చినట్టు కన్పించే తేదా. Marked improvement అంటే చెప్పుకోదగ్గ అభివృద్ధి అని అర్థం.
There is a marked increase in profits this year.
She is quiet and studious, in marked contrast to her sister.
He showed a marked lack of interest.
చదువుపై ఎక్కువ కాలం పెట్టడాన్ని studious అంటారు.
ఇంతకీ marked man అని ఎవరినంటారో తెలుసా? ఒక వ్యక్తి యొక్క అనుపానులన్నింటిని శత్రువు గమనిస్తూ, ఏ క్షణాన్నైనా వేటు వేయడానికి సిద్ధంగా ఉంటే, అటువంటి అపాయంలో ఉన్న వ్యక్తి అన్నమాట.
Pay అంటే చెల్లించడం. అలా డబ్బు తీసుకొని పనిచేసే వాడినే paid servant అంటారు కదా!
దేనినైనా point out చేయడమంటే వేలెత్తి చూపడం అన్న మాట.
He pointed to the spot, where the house used to stand.
She pointed in my direction.
The needle of a compass points to the north.
అయితే pointed అనే adjective మాత్రం, ఒక వైపు సూదిగా ఉన్న వస్తువులకు వర్తిస్తుంది.
She has long pointed finger nails.
She has a pointed chin (మొనదేరిన గడ్డం)
It has a pointed end.
పెద్ద గుంపులో కాని, బహిరంగ సభల్లో గాని, మన వాళ్లను పట్టుకోవడం చాలా కష్టం. అలా పట్టుకోవడం లేదా గుర్తించడం కాని లేదా మచ్చలుపెట్టడాన్ని కాని spot (v) అంటారు.
మరింతకీ spotted అంటే – మచ్చలున్నదనే అర్థం.
She has a black and white spotted dress.
A leopard has a spotted coat.
ఇక, veil అనే మరో పదముంది. దేనికైనా ముసుగు తొడగడమో లేక కప్పడమో అని దీనర్థం.
A few drizzle began to veil the hall.
అయితే, మరి veiled అనే పదం గూర్చి చూద్దాం.
కొద్దిమంది ఇతరులకు డైరెక్ట్‌గా వార్నింగ్ ఇవ్వరు. పరోక్షంగా దానిని తెలియజేస్తారు. దానినే Veiled warning అంటారు. అలాంటి బెదిరింపు కూడా veiled threat అనే పిలువబడుతుంది. ఇటువంటివే veiled criticism, veiled attack మొదలైనవి.

వేరే మరో ముసుగులో వీటిని కొనసాగిస్తారన్నమాట. ఎవరి పేరో చెప్పి తిడుతుంటారు చూశారా, అదే ఇది. కొద్దిమంది ఎవరికీ అర్థం కాదు. అటువంటి స్త్రీని mysterious, veiled woman అంటారు. అలాగే, note అనే దానిని 'దేనినైనా గుర్తించడం' అనే అర్థం తీసుకొంటే, "noted" అనే పదం, 'బాగా గుర్తింపు పొందిన' లేదా 'పేరుపడ్డ' అనే భావనలో వాడతారు.

L.Vijaya Lakshmi is a noted dancer.

He is a noted authority on Indian History.

His aunt is a noted business woman in our town.

ఇక, మరికొన్ని ఇటువంటి adjectives ఉన్నాయి. వాటిని ఒంటరిగా వాడలేరు. వాటి ముందు "very" మొదలైన adverbs ను ఉంచితేగాని, పూర్తి అర్థం రాదు. చూడండి – dressed people అని మనం ఎప్పుడైనా వాడతామా? అబ్బే! అదంత సరిగా ఉన్నట్లు తోచదు.

well - dressed people అనో smartly - dressed people అని అంటే గాని సరైన అర్థం రాదు.

మరి ఈ well, smartly అనే పదాలు adverbs కదా! అలాగే, ఏ మాత్రం వంక బెట్టలేని డ్రెస్ వేసుకొన్నాడని ఎవరినైనా చెప్పాలనుకోండి – He is an impeccably dressed person అంటే చాలు.

ఒక్కొక్కరు స్పీచ్ (speech) ఇచ్చినా, ఏదైనా statement ఇచ్చినా, అందులో తప్పు పట్టడానికి ఒక్క పదం ఉండదు. అంత తూచి తూచి పదాలు వేస్తారన్నమాట.

He gave a carefully worded speech.

It is a carefully worded statement.

అలాగే, దేనికైనా వ్యతిరేకంగా రాసినా, అంత పదునైన పదాలు వాడతారు.

He gave a strongly worded letter of protest.

ఎవరినైనా ఏదైనా పని చేసేటట్లు పురికొల్పడం లేదా ఉసిగొల్పడాన్ని motivate చేయడం అంటారు. ఇలా ఉసిగొల్పబడ్డవారే motivated people అనబడతారు. కొన్ని సంఘటనలు గాని, వ్యక్తులు గాని విద్యార్థులను చదువువైపు ఆసక్తి కలిగేలా చేస్తాయి.

They are strongly motivated boys.

He is a highly motivated student.

కొందరిని కులం, మతం, జాతి మొదలగు వాటి పేరు మీద రెచ్చగొట్టి, ఇతరులపై దాడిచేసేలా చేస్తారు.

It is a racially motivated attack.

అలాగే, It was a richly deserved honour. (ఆ గౌరవానికి అతడు అర్హుడే)

They are superbly cut clothes.
He is a tall, powerfully built man.
It is a newly built station.
She is a highly trained person.
There is a seriously injured person.
It is a heavily loaded van.
That is an extremely complicated case.
He is just a poorly paid teacher.
Chiranjeevi is a well-known actor.

43

## It is good that....

పంటలు పండాలంటే, వర్షాలు కురవాలి. అది కూడా, సరైన సమయంలోనే కురవాలి. నిజంగా ఈ సంవత్సరం సరైన వానలు రావడం ఎంత మంచిదయిందో – పంటలెంత బాగా పండాయని.

It's good thing that the rains came on time year.

ఇదే వాక్యం మరోలా చెప్పాలంటే...

It's good that the rains came on time this year.

మనం వెళ్ళి కలుద్దామనుకున్న స్నేహితుడొకడు. తాను ఫలానా రోజున ఊరు వెళ్తానని ముందే తెలియజేశాడు ఒక లెటర్ ద్వారా – అలా చేయడం ఎంత మంచిదయిందో! లేకపోతే నేను చాలా ఇబ్బంది పడేవాడిని.

It is good that he wrote to me, before he left.

నిజానికి ఇవి రెండు వాక్యాలుగా చెప్పవచ్చు.

He wrote to me before he left.

It is a good thing. (Otherwise I would have been in trouble)

ఈ రెండు వాక్యాలను that అనే పదంతో కలిపామన్న మాట. అలాటివే మనకు ఆనందాన్ని కలుగజేసేవి. ఎన్నో ఉంటాయి. వాటిని వ్యక్తపరచడానికి ఈ ప్రయోగం ఉపయోగిస్తుంటాం. వేసవిలో ఎంతో తపించిన ప్రాణం, చల్లనైన వాతావరణంలో సేద తీరుతుంది. దానిని ఆహ్వానిస్తుంది కూడా.

It is good that the cool weather is coming.

పెద్దలకు అణకువగా ఉన్నవారిని చూస్తే ముచ్చటేస్తుంది. దానిని మెచ్చుకోకుండా ఉండలేం.

It is good that you are polite to older people. They will love you more.

ఇక, ఇందులో grammar పరంగా ఆలోచిస్తే, 'It' గూర్చి చెప్పుకోవాలి. ఈ వాక్యంలో ఇది impersonal గా ఉపయోగపడుతుంది.

అలాగే, ఈ వాక్యంలో వాడిన good అనే adjective బదులు, వేరే రకమైన adjectives ను కూడా ఉపయోగించి, మన భావాలను తెలియపరచవచ్చు.

గీత పరుగు పందెంలో గెలవడంతో ప్రతి ఒక్కరూ ఆశ్చర్య పోయారు.

Everyone was surpised that Geetha won the race.

దానినే మరోలా చెప్పాలంటే..

It is surprising that Geetha won the race.

దానికి నాకెంత సంతోషం కలిగిందో!

I am glad that Geetha won the race.

దీనినే ఇలా మార్చి చెప్పాలంటే.

It is good that Geetha won the race.

అందంలోకి చిన్నదైన శాంతి జూనియర్స్‌లో గెలుపొందడం ఎంతాశ్చర్యం!

It is surprising that Santhi won the Junior girls race.

అఆగే, కొన్ని జరగడం పట్ల మనం 'ఎంత అదృష్టం!' అని వాటిని మెచ్చుకోకుండా ఉండలేం.

మన కోసం వచ్చేవాళ్లు, మనం బయటకు వెళ్లేలోగా రావడం నిజంగా హర్షదాయకం, లేకపోతే వారిని miss అయ్యేవారం కదా!

It is lucky that you came now. I was just going out.

ఏదైనా ప్రమాదం సంభవించి, అప్పటి వరకు ఆ పరిసరాలలో ఉన్న స్నేహితుడు దాని నుండి అదృష్టవశాత్తు తప్పుకున్నాడంటే, ఎంత రిలీఫ్‌గా ఉటుంది!

It is lucky that you didn't stay in that house. The roof fell in.

It is lucky that Leela missed the train.

There was a very bad accident

కొత్త ప్రాంతానికి వెళ్తూ, అక్కడి భాష తెలిసి ఉన్న స్నేహితుడు మనతోనే అక్కడకు రావడం ఎంత మంచిదో!

It is lucky that Mohan is also coming to the place.

He can speak the local language.

అలాగే, మరికొన్నిటి పట్ల 'ఎంత దురదృష్టం' అంటూ నిట్టూరుస్తాం! మరి కొంత ప్రయత్నిస్తే వాడు గెలిచేవాడే.

It is unlucky that he didn't try a little harder. He almost won.

తీరా మన దగ్గరున్న డబ్బంతా ఖర్చయిపోయాక, ప్రాణ స్నేహితుడెవరైనా డబ్బడిగితే ఎంత బాధ వేస్తుందో!

It is unlucky that you didn't ask me earlier.

నవీన్ ఆడుతున్న బంతి వెళ్ళి కిటికీ అద్దాలు పగలగొట్టడం రాము కంట్లో పడింది.

రాముకు అసలే కోపం ఎక్కువ.
It is unlucky that Ramu saw him break the window.
మరికొన్నిటిపట్ల మనం ఎంతో సానుభూతి చూపిస్తాం. సరైన సమయానికి వెళ్తుందనుకున్న బస్సు మధ్యలో చెడిపోతే-
It is a pity that the bus broke down.
Our team didn't arrive in time to play.
నిజం చెప్పకపోతే, ఒకోసారి ఎంతో విపత్కర పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుంది.
It is a pity that he didn't tell the truth.
Now the people will think that he is a rogue.
కొన్నిటి కోసం వేచి ఉండక తప్పదు. అలా ఉండకపోతే -
It is a pity that he can't stay any longer.
ఒక్కోసారి కొన్ని విషయాలు ముందే చెప్పివేయడం మంచిది.
It is a pity that she didn't tell me earlier.
ఆఫీసుకు ఆలస్యంగా వచ్చిన ఉద్యోగిని చూసి, ఏ బాస్ అయినా చిరాకుపడతాడు. అయితే ఒకోసారి నిజం తెలిస్తే మాత్రం-
Boss: Well Sunil, it is a pity that you were so late, isn't it?
Sunil: Yes Sir, I said I was sorry, sir.
Boss: It is good that you apologised. But all the same, Sunil, I am afraid that I shall have to punish you.
Sunil: Sir, I left home at the proper time. But, when I was crossing the bridge, I saw my neighbour's daughter, struggling in the water. I dived in and saved her.
Boss: It is a pity, that you didn't tell me that at that time.
Sunil: You didn't give me a chance, Sir.
Boss: Oh well, all right. off you go.

**44**

# As if....

అది 1969వ సంవత్సరం, జూలై 16వ తేదీ. మానవుడిని చంద్రుని వద్దకు తీసుకువెళ్తున్న వ్యోమ నౌక అపోలో - 2 తన ప్రయాణం ప్రారంభించింది. అది భూమికి 54,016 కి.మీ. దూరం వెళ్ళిన తరువాత, దానిలో నున్న నీల్ఆర్మ్‌స్ట్రాంగ్ అనే వ్యోమగామి, భూమి వైపు తొంగిచూశాడు. తన మిషన్ కంట్రోల్ స్టేషన్ అయిన హ్యూస్టన్ అనే ప్రదేశంపై మేఘాలు కేంద్రీకరిస్తున్నట్లు అనిపించగానే, వెంటనే ఫోన్ చేశాడు.

"We're just looking at you. Looks as if there is a circulation of clouds in the area. Do you have any rain there?

దానికి అక్కడ ఉన్న రిపోర్టర్ ఆశ్చర్యపోయాడు. ఏమంటే నిజంగానే బయట వర్షం కురుస్తున్నది. నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ వాతావరణాన్ని బాగానే పసిగట్టినట్లనిపించిదతనికి.

"Yes, it is raining. Looks as if you have got a pretty good eye for weather" అన్నాడు నవ్వుతూ.

ఇలా, బయట కన్పించే కొన్ని లక్షణాలను చూసి, విషయాన్ని తెలియజేస్తాం. ఇలా తెలియజేయడానికే ఇంగ్లీషులో 'as if' అనే ప్రయోగాన్ని ఉపయోగిస్తుంటారు.

నిత్య జీవితంలో ఎన్నో సందర్భాలలో ఈ ప్రయోగం బాగా వినియోగానికి వస్తుంటుంది. ఈ సన్నివేశాలు చూడండి.

ఆ పిల్లవాడు కళ్ళు బాగా లోనికి పోయాయి. నడవలేక నడుస్తున్నట్లుంది. మాటిమాటికీ దగ్గుతున్నాడు. ఏమైనా అనారోగ్యమా... అన్నట్లుంది పరిస్థితి.

He looks as if he's been ill, poor boy.

ఆమె కళ్ళు ఎంత కాంతివంతంగా ఉన్నాయి! ముఖంపై చిరునవ్వు దోబూచులాడుతుంది. మాటిమాటికీ నవ్వుతుంది. ఏమై ఉంటుంది.

Her eyes are bright.

She can't stop smiling.

Every minute, she starts laughing.

She looks as if she has good news, lucky girl.
ఆ పిల్లవాడేమిటి, కళ్లలా పెద్దవి చేసి చూస్తున్నాడు. పళ్ళు పటపట లాడిస్తున్నాడు, శ్వాసకోసం ఇబ్బంది పడుతున్నాడు.
His eyes are wide and staring.
His teeth are rattling.
He is gasping for breath.
He looks as if he has seen a ghost.
అరె, అతని కంటిపై గాయం, షర్ట్ చిరిగి ఉంది కూడా.
He looks as if he's (he has) been fighting.
ఆమె చేతుల నిండా పిండి అంటుకొని ఉంది. ముక్కుపై కూడా తెల్లగా ఉంది.
She looks as if she has been grinding the flour.
ఆకాశం మేఘావృతమై ఉంటే, ఎవరికైనా ఏమనిపిస్తుంది.
The sky is covered with dark clouds.
It looks as if it is going to rains.
ఆనంద్‌కళ్ళు ఎర్రగా నిప్పుల్లా ఉన్నాయి. మాటిమాటికీ కళ్ళు మూతలు పడి, తలవాలుస్తున్నాడు.
Anand's eyes are bloodshot.
He is nodding his head.
It looks as if he didn't sleep well last night.
రవి వాళ్ల క్లాసులో కొత్తగా ఒకడు చేరాడు. వాడంటే, ఎవరికీ నచ్చడంలేదు. ఏమంటే అన్నీ తనకే తెలుసన్నట్టుగా మాట్లాడ తాడు వాడు.
A new boy has joined Ravi's class.
They don't like him at all.
He talks as if he knows everything.
ఒకోసారి, మనం కొన్నింటిని చూసి, దానికి ఫలానాది కారణమై ఉంటుందని ఊహిస్తుంటాం. ఇలాంటి రెండు వాక్యాలను కలిపి, as if తో ఒకే వాక్యంలో వివరించవచ్చు.
They laughed aloud.
They looked mad.
They laughed as if they were mad.
అలాగే, అబగా అన్నాన్ని నోటిలోనికి కుక్కుకునే వాడిని చూస్తే, వారం రోజుల నుండి, తిండి తిననట్లున్నాడనిపిస్తుంది.
The boy gulped down his food.

We thought he hadn't eatern for a week.
He ate as if he hadn't eaten for a week.
ఆమె నన్ను మరీ శత్రువును అసహ్యించుకొన్నట్లు అసహ్యించు కొంటుంది?
She hates me. She thinks I am her enemy.
She hates as if I were her enemy.
కొద్ది మంది పిల్లలు ఎవరో కొట్టినట్లు ఏడుస్తుంటారు.
The boy cried bitterly.
One might think someone had beaten him.
The boy cried as if someone had beaten him.
ఒక్కోసారి, continuous గా వర్షం కురుస్తూంటే, ఇక అసలది ఆగదా అని అన్పిస్తుంది.
It was raining heavily.
We thought it would never stop.
It was raining as if it would never stop.
ఎవరైనా తూలుతూ వస్తూ వుంటే, వాడు తాగి వస్తున్నాడను కొంటాం.
He walked unsteadily.
One might think he was drunk.
He walked as if he was drunk.
ఇప్పుడు మరికొన్ని ఉదాహరణలు చూద్దాం.
Mallesh spends money as if he is a millionaire.
Sundeep dresses as if he is a hippie.
Leela sings as if she is Chitra, the singer.
Ganesh laughs as if he is mad.
Swathi behaved as if nothing had happened.

**45**

# Either... or

# ఏదో ఒకటి

ఇంట్లో ఇద్దరు పిల్లలున్నారనుకోండి. వాళ్ళకు ఏది తీసుకు వచ్చినా సమానంగా తీసుకురావడం జరుగుతుంది. ఏ చిన్న తేడా రానీయము. అది పుస్తకాలైనా కావచ్చు లేదా పూవులైనా కావచ్చు. రెండు గులాబీ పూవులున్నాయనుకోండి. వాళ్ళకు నచ్చినది ఏదో ఒకటి తీసుకోమని చెప్తాం.

Look at those roses.

You can take any one.

You can take either this or that.

ఇక్కడ either...or అనేవి రెండు వాక్యాలను కలపడానికి ఉపయోగపడతాయి. ఇక్కడ this flower, that flower అనే రెండింటిని కలపడానికి ఇవి వాడబడ్డాయి.

I want tea.

Or I want coffee.

అంటే నాకు టీ కావాలి. లేదా కాఫీ కావాలని అర్థం. దానినే I want either tea or coffee అనవచ్చు. చాలా సమయాలలో మనకురెండింటిలో ఏదో ఒకటి ఎంచుకొనే అవకాశం ఉంటుంది.

ఒకోసారి, Pen కాని Pencil కాని ఏదైనా వాడవచ్చు.

You may use a pen.

You may use a pencil.

You may use either a pen or a pencil.

అలాగే విదేశాలల్లో, భారతీయ ఆహారం కాని, లేదా పాశ్చాత్య ఆహారం కాని ఏదైనా తీసుకొనే అవకాశం ఉంటుంది.

We can have Indian food.

We can also have Western food.

We can have either Indian food or Western food.
ఇంత వరకు మనం రెండు nouns మధ్య మాత్రమే choice ను చూశాం. అందుకనే either...or అనేవి ఆ రెండింటి ముందు ఉంచడం జరిగింది. ఈ ఉదాహరణ చూడండి. ఒక letter ను నేను పోస్ట్ చేయనూ వచ్చు లేదా ఒక messenger ద్వారా పంపనూ వచ్చు. ఇక్కడ రెండు వేరువేరు పనులున్నాయి. కనుక either...or అనేవి ఆ క్రియల ముందు వాడబడతాయి.

I can put it in the post.
I can also send it by a messenger.
I can either put it in the post or send it by messenger.

అతనికి డబ్బు ఖర్చు పెట్టుకోవడానికి ఇవ్వవచ్చు లేదా బ్యాంక్‌లో అతని పేరు మీద వేయనూ వచ్చు.

We can give him money to spend.
We can also put it in the bank for him.
We can either give him money to spend or put it in the bank for him.

కొన్నిటిని పచ్చివిగాను తినవచ్చు లేదా వండి కూడా తినవచ్చు.

You can eat it raw.
You can also cook it with a few chillies.
You can either eat it raw or cook it with a few chillies.

అటువంటిదే మరో జంట neither... nor అనేవి. సాధారణంగా దీనిని లేదు, కాదు అనే negative sense లోనే ఉపయోగిస్తారు.

మేము ఒక ఊరిలోని హాస్పిటల్‌కు వెళ్ళాము. అక్కడ డాక్టర్లు లేరు. నర్సులు కూడా లేరు.

There weren't any doctors.
There weren't any nurses, either.
There were neither doctors nor nurses.
We had no bandages.
And we had no medicines, either.
We had neither bandages nor medicines.
We had neither lorries nor bullock - carts.
There was neither food nor water.

అయితే ఇక్కడో విషయం గుర్తుంచుకోవాలి. ఈ Either లేక neither అనే వాటిని pronouns గా ఉపయోగిస్తే మాత్రం or, nor లను వాడనక్కరలేదు.

The blue pen is broken.

The red pen is also broken.
కనుక ఏదీ ఉపయోగపడదన్నమాట.
కనుక Neither of them is useful అని అనాలి. లేదా Neither is useful అన్నైనా అనాలి. సరోజ, వాళ్లక్క ఇద్దరూ అందంగానే ఉంటారు. కాని వారిలో ఎవరూ తెలివైన వారు కాదు.
Neither of them is clever or Neither is clever.
లండన్ వెళ్ళడానికి రెండు విమానాలున్నాయి. అవి రెండూ ముంబాయి నుంచే బయలుదేరతాయి. ఢిల్లీ నుంచి ఏదీ లేదు.
Neither of them touches Delhi.
Neither touches Delhi.
ఇక్కడ మరో విషయం గుర్తుంచుకోవాలి. ఈ Either, Neither అనేవి ఉపయోగించేటప్పుడు క్రియ ఎప్పుడూ ఏక వచనంలోనే ఉండాలి.
కనుక Neither the Airbus nor the Vayudoot is comfortable అనాలి. అంతేగాని are comfortable అని వాడకూడదు. అలాగే, Either today or tomorrow is holiday అనాలి గాని are holidays అనకూడదు.
The bus journey is tiring.
The train journey takes a long time.
Neither attracts me.
నేను వాడి స్నేహితుల నిద్దరిని కలిశాను. అయితే ఆ ఇద్దరిలో ఎవరూ మంచిగా అన్పించడం లేదు.
I have met both his friends Kiran and Murli. Neither seems to be good. కొన్ని ఉదాహరణలు చూద్దాం.
You can have either rice or chapathi; You can't have both.
She is neither his wife nor his sister. She is his cousin.
You can either wait until he comes back or come again tomorrow; whichever you like.
There was neither tea or coffee at the station and we had to drink water.
Hamlet అనే షేక్స్పియర్ నాటకంలో, Polonius తన కుమారునికి, అప్పు తీసుకోవడం గాని ఇవ్వడం గాని చేయవద్దని హితబోధ చేస్తాడు.
Neither a lender nor a borrower be.

46

# Common Adverbs - 1
# Back

She broke her back in a riding accident. ఈ వాక్యంలో back అనే పదం backbone లేదా వెన్నెముక అనే అర్థంలో ఉపయోగించబడింది కనుక ఇక్కడ noun అన్నమాట.

A back room అనే దానిలో ఒక బిల్డింగ్ వెనుక గది అని అర్థం వస్తుంది. ఇక్కడ back అనేది room అనే నామవాచకం గూర్చి తెలియజేస్తుంది. కనుక, ఇది ఈ సందర్భంలో Adjective (విశేషణం)గా వినియోగించ బడిందన్నమాట.

ఇకపోతే ఈ back అనేది - ఎక్కువగా ఉపయోగపడేది - క్రియను గూర్చి వివరించడానికే. అదెలాగో మనమిప్పుడు చూద్దాం.

సాధారణంగా BACK అనేది – 'ఒక పాయింట్ నుండి వెనక్కి' అనే అర్థంలో బాగా వాడబడుతుంది.

I stepped back to let them pass. Leela moved back to let the bi-cycle go past.

ఎవరైనా ఇంటిలోని వారు బయటకు వెళ్ళి తిరిగి వచ్చిన తరువాత, కాస్త అలసటగా కన్పించినా, ఆయాస పడుతున్నా వెనక్కి వాలి విశ్రాంతి తీసుకోమని మనం అనునయిస్తాం.

Sit back and relax.

ఏదైనా పనిలో పడి ఉన్నా లేక ఆలోచనలో మునిగి ఉన్నా వెనుక నుండి ఎవరైనా పిలిస్తే వెంటనే పట్టించుకోం. కాస్త గట్టిగా పిలిచినా, బాగా శబ్దమైనా వెనక్కి తిరిగి చూస్తాం.

She turned and looked back. తల దువ్వుకోవడంలో ఎన్నో రకాలు. ప్రస్తుతం వెనక్కి దువ్వుకోవడం ఫ్యాషన్.

He has combed his hair back.

ఇక మరో రకం - దూరం గూర్చి వివరించేటప్పుడు - దూరంగా జరగడాన్ని గూర్చి

తెలియజేసే సందర్భాలలో back వాడడం మామూలు.
ఏదైనా గొడవలు జరిగినా, ఊరేగింపులు చేసినా పోలీసులు ప్రవేశించి barrier ఉపయోగించి వారిని చెదరగొట్ట చూస్తారు. కాని ఒకోసారి ఏ మాత్రం ఫలితముండదు.
The barriers failed to keep the crowds back.
She was unable to keep back her tears.
పబ్లిక్ మీటింగ్‌లు కాని, ప్రోగ్రాంలు కాని ఉంటే, జనం ఇసుక వేస్తే రాలనట్లుంటారు. మనం కాస్త లేటయితే, వాళ్లను కాస్త వెనక్కి జరిగి మనకీ కొంచెం స్థలం ఇవ్వమని అడగడం సహజం.
Please stand back and give me some room.
The police ordered the crowd to stand back.
ఇకపోతే, యథాస్థానంలో తిరిగి ఉంచడానికి కూడా back అనే పదాన్ని వాడుతుంటారు. చక్కగా shelf లో పుస్తకాలను సర్దుకొనే వాళ్లకి, ఎవరైనా పుస్తకం తీసి, మళ్ళీ అక్కడ పెట్టకపోతే చాలా కోపం వస్తుంది.
Put the book back on the shelf.
పిల్లలు బంతి ఆట ఆడటం మొదలెట్టారంటే, అదెటు పోతుందో చూసుకోరు. అది ఇళ్లల్లోకి వెళ్తే ఇంట్లో వాళ్లకు చిరాకు, కోపం. కొద్దిమంది బంతిని ఇవ్వకుండా, లోపల దాచేస్తారు కూడా. అప్పుడు బంతికై పిల్లలు బతిమాలడటం, రోజూ జరిగే సంఘటనలే.
Please give me my ball back.
Could you give me back my pen?
I picked up and gave it back to him.
ఊరు వెళ్ళిన వాళ్లు తిరిగి ఎప్పుడొస్తాడని అడిగితే.
He will be back on Monday అంటాం. అలాగే, అక్కడకు వెళ్ళి తిరిగి రావాలంటే 'అదెంత! గంటలో వచ్చేయనూ!' అంటాం.
It takes me an hour to walk there and back.
కథలంటే పిల్లలు చెవి కోసుకుంటారు. ఏదైనా కథ చెప్తోంటే, మధ్యలో వచ్చినపిల్లలు, మొదట నుండి కథ మళ్ళీ చెప్పమని తెగ బతిమిలాడతారు.
Could you go back to the begining of the story?
అబ్బ! అసలే చలి రోజులు. తెల్లవారుజామునే లేవడమంటే మాటలా! కొద్ది మంది పిల్లలు లేచినట్లే లేచి, మళ్లీ ముసుగుపెట్టి నిద్రలోకి జారుకుంటారు.
Neela woke up briefly and then went back to sleep.
పెద్దవాళ్ళకు తమ పిల్లలు ఎదురుచెప్తే ఎంత కోపమొ!
We were right back, where we started, only this time without any

money.
అంతా చెప్పిన తరువాత, కొద్ది మంది 'ఇదంతా ఇప్పటిది కాదు, కొద్ది సంవత్సరాల క్రిందటిది' అంటూ మనలను దిగ్భ్రాంతిలో ముంచెత్తుతారు.
That was a few years back.
దారి తప్పడం,దారి మరచిపోవడం సహజం. తీరా విచారించేసరికి, మనం కొద్దిగా ముందే మలుపు తిరగవలసి ఉండేదని అర్థమవుతుంది.
We should have turned left five kilometres back.
పిల్లలు ఒక పట్టాన ఆగరు. ఒకరు ఒకటి కొడితే, వారు రెండిస్తానంటారు.
If he kicks me, I'll kick him back.
ఎవరైనా ఫోన్‌చేస్తే, మళ్ళీ మనం తిరిగి చేస్తాం. చేసినా, చేయకపోయినా, చేస్తామని అంటాం. I'll ring you back, later.

**47**

# Common Adverbs -2
# Down

ఎవరైనా అతిథులు ఇంటికి వచ్చినప్పుడు, వారిని కూర్చోమనడం సభ్యత.

Please sit down.

ఇందులో down అనే పదం sit అనే క్రియతో పాటు వస్తూ దానిని గూర్చి వివరిస్తుంది. ఇలా verb ను qualify చేస్తే దానినే adverb అంటారు.

ఈ down అనే పదం అనేక సందర్భాలలో వాడుతున్నారు. దీనిని సాధారణంగా 'క్రిందకు' అనే అర్థంలో' ఉపయో గిస్తున్నారు.

పుస్తకమో, పేపరో క్రింద పడిపోతే, మనం క్రిందకు వంగి తీసుకుంటాం.

She bent down to pick up her book.

పిల్లలుకుర్చీలపై నుండి, బెంచీలపై నుండి క్రిందకు దుముకుతూ ఉంటారు.

She jumped down off the chair.

The children were jumping up and down with excitement.

కొద్ది మంది, కాస్త పని చేయగానే అలసిపోయి, దేని మీదైనాకాస్త నడుం వాలుస్తారు. ఎవరైనా కాస్త అలసినట్లు కన్పిస్తే అలా చేయమని మనమే సలహా ఇస్తాం. అప్పటి వరకు పనిచేసిన ఆమె కాస్త వొత్తిగిల వలసి వచ్చింది.

She had to go and lie down for a while.

అంతెందుకు, మేడ మీద ఉన్నవారు క్రిందకు రావడాన్ని సూచించడానికి కూడా ఈ ప్రయోగాన్ని వాడతారు.

'ఆమె ఇంకా మేడ దిగలేదు' అనడానికి She's not down, yet అని అంటాం.

అప్పటి వరకు గొడవగా ఉన్న క్లాసు, టీచర్ లోనికి రాగానే ఒక్కసారి నిశ్శబ్దమైపోయింది.

The class settled down and she began the lesson.

ఇవి ఇలా ఉంటే, మనం దేనినైనా ఎత్తు నుండి కిందకుపంపడం చేస్తుంటాం. అంతెందుకు నూతిలో నీరుతోడేందుకు బకెట్‌ను క్రిందకు దింపుతాం కదా!

We let the bucket down by a rope.
ఏదైనా రాయడానికిలేదా నోట్ చేయడానికి లేదా గ్రంథస్థం చేయడానికి కూడా ఈ ప్రయోగం వాడుతుంటారు.
'నీవు దానిని నోట్ చేశావా? నేను ప్రతిదీ వ్రాసుకుంటూ ఉంటాను. లేకపోతే గుర్తుండటం కష్టం. ఇంతకూ ఆ ప్రయాణానికి ఏమేం కావాలో వ్రాసుకొన్నావా?' ఇలా అంటూ ఉంటాం.
Did you get that down?
I always write everything down.
Have you got me down for the trip?
Write down the address, before you forget.
Write down all the important numbers in the dairy.
ఈ అర్థాన్నిచ్చే copy down, note down, take down మొదలైన verb phrases అన్నీ వాడుకలో ఉన్నాయి. ఇకపోతే దేనినైనా తగ్గించడానికి, లేదా తగ్గడానికి కూడా down ఉపయోగిస్తుంటారు.
ఒక శబ్దాన్ని లేదాసంగీతాన్ని గాని, వేడిని గాని తగ్గించడానికై అవతలి వారికి చెప్తుంటాం.
Please turn the volume down.
Please turn the music down.
ఇక కదులుతున్న వాహనాల వేగం తగ్గించడానికి ఎన్నో సలహాలు, సూచనలు -
The car slowed down, as it approached the junction.
ఒకోసారి, కొన్ని వస్తువులను గట్టిగా తాకితే, అవి పడిపోతుంటాయి. కొన్ని సమయాల్లో మనమే కొట్టి పడేస్తాం కూడా. అగ్నిమాపక దళం, అవసరమైతే, దానికి వెనుకాడదు.
Fire fighters had to break the door down to reach the people, trapped inside.
పనిలో, నడకలో, పరుగులో కాస్త వేగం తగ్గించడానికి ఈ down అనే adverb ను ఉపయోగిస్తారు.
ఎవరైనా పని బాగా ఎక్కువ చేస్తుంటే, వాళ్లు అనారోగ్య పడతారేమోనని, కాస్త తగ్గించమని సలహా ఇస్తాం.
You must slow down a little or you'll make yourself ill.
శీతాకాలంలో, పాశ్చాత్య దేశాలలో రోడ్లపై మంచు పేరుకు పోయి, ప్రయాణం వేగంగా సాగనీయదు.
The ice on the roads was slowing them down.
ఇక మానసికమైన సమస్యల విషయానికొస్తే, ఎన్నో disappointments

ఎదురౌతుంటాయి. మీటింగ్‌లలో పెట్టిన proposals గానీ లేదా మనం ఇచ్చే offer లు గాని తిరస్కరింప బడుతుంటాయి.

Why did she turn down your invitation?

He has been turned down for ten jobs so far.

He asked her to marry him but she turned him down.

కొన్ని సమయాలలో systems సరిగా పనిచేయవు.

The telephone system has broken down.

The car broke down on the freeway.

ఒకోసారి ఆరోగ్యం దెబ్బతీయవచ్చు. అటువంటి పరిస్థితులలో కొద్దిమంది బాలెన్స్ తప్పి ఏడవడం మొదలుపెడతారు కూడా. అలాగే రెండు దేశాల మధ్య, గ్రూపుల మధ్య సంబంధాలు చెడిపోవచ్చు.

his health broke down under pressure of work.

He broke down and wept, when he heard the news.

Negotiations between the two sides have broken down.

ఇక మానసికమైన విషయాలు చాలా ఉంటాయి. అవతలి వారి సిగ్గును, రిజర్వ్‌డ్‌గా ఉండే స్వభావాన్ని మనం కాస్త తగ్గించే ప్రయత్నం చేయాలి.

We must break down the shyness of the newcomers in the party.

అలాగే అవతలి వారిలో మన పట్ల ఉండే వ్యతిరేకతను లేదా భయాన్ని మనం ఛేదిస్తేనే గాని, వారు మనకు దగ్గర అవరు.

Attempts must be made to break down the bariers of fear and hostility, which divide the two communities.

ఒకోసారి అవతలి వారికి మనం అనుకొన్నంత సాయపడలేం. అలాగే మనం ఆశించినంత విజయాన్ని పొందలేం కూడా.

I'm afraid she let us down badly.

She speaks English fluently but her pronunciation let her down.

(అదే ఆమెను విజయం సాధించనీయకుండా చేస్తుంది.

ఒకోసారి మనకు కాలసినదేమన్నా కొనుక్కొందామనుకున్నా, ఆ ప్రాంతంలో షాప్ లన్నీ మూసి ఉన్నాయి.

All the shops around here were closed down.

48

# Common Adverbs - 3
## Off

కరెంట్ పొదుపుగా వాడాలనే తలంపుతో మనం పిల్లలకు ఇచ్చే మొదటి సలహా
Please switch the lights off, as you leave.
ఇక్కడ switch అనే క్రియతో, ఆ పని ఎలా జరుగుతున్నదో చెప్పడానికి ఉపయోగించబడే పదం off. లైట్లు ఆర్పివేయమనే అర్థం వచ్చేలా దీనిని ఉపయోగిస్తాం.
అయితే ఈ switch off అనే దానిని, మనం ఒక దాని నుండి ఆలోచన విరమించడానికి, ధ్యాస మరల్చడానికి కూడా వాడతారు.
వాడికి ఫుట్‌బాల్ అంటే పడదు. అందుకని ఆ మాట విన్పించిందంటే, ఇక దాని topic వదిలిపెట్టేస్తాడు.
When he hears the word "food ball", he switches off.
విజయలక్ష్మికి కంప్యూటర్‌పై పనంటె ఎంత ఇష్టమో.
ఆవిడ ఆ పని గూర్చి ఆలోచించకుండా ఉండగలిగేది, ఒక్క సెలవుల్లో మాత్రమే.
The only time she really switches off is, when she's on vacation.
అలాగే, ఏదైనా పని ప్రారంభం కావడానికి లేక ఏదైనా కదలనారంభించడానికి లేక ప్రయాణం ఆరంభమైనా సరే - ఇటువంటి వాటిని start off ద్వారా సూచిస్తారు.
గుర్రం నెమ్మదిగా పరుగు తీయనారంభించింది.
The horse started off at a steady trot.
ఆ చర్చ కాస్త మందంగా ప్రారంభమైంది.
The discussion started off mildly enough.
చిన్న చిన్న ఎక్సర్‌సైజ్‌లతో మనం ప్రారంభిద్దాం.
Let's start off with some gentle exercises.
The leaves start off green, but turn red later.
I started off working quite hard, but it did not last.

ఇక, ప్రయాణం ఆరంబించడాన్ని set off అంటారు.
We set off for London just after ten.
ఒకోసారి, తలుపు తీస్తే అలారం మోగేటట్లు ఏర్పాటు చేస్తాం.
Opening this door will set off the alarm.
ఒకదాని తరువాత ఒకటిగా కొన్ని జరుగుతుంటాయి. దానికి ప్రారంభమన్నది ఎక్కడో జరగాలి.
Panic on the stock market set off a wave of selling.
దీపావళి రోజుల్లో పిల్లలు రోడ్డుపై టపాకాయలు కాల్చడం మొదలుపెడతారు.
A gang of boys were setting of f fireworks in the street.
పోలీసు సైరన్ విన్పించిందంటే చాలు, దొంగలు పరుగు తీస్తారు.
The thieves cleared off, when they heard the police siren.
విమానం గంట ఆలస్యంగా బయలుదేరింది.
The plane took off an hour late.
అలాగే, ఒక ప్రదేశాన్ని వీడిపోవడానికి కూడా take off అనే అంటాం.
When he saw her coming, he took off in the opposite direction.
ఏదైనా ఒక product కాని, ఐడియా గాని అతి త్వరగా విజయం పొందడం లేదా పాపులర్ కావడాన్ని take off అని అనొచ్చు.
వాళ్ళు ప్రారంభించిన పత్రిక త్వరలోనే పాపులర్ అయింది.
The new magazine has really taken off.
Her singing career took off after her TV appearance.
అంతే కాదు, ఒంటి మీద నుండి కోటు, కళ్లజోడు, టోపి మొదలైనవి తీసివేయడానికి కూడా take off అంటారు.
He took off his wet boots and sat near the fire.
అలాగే, బజారులో ఏదైనా కొంత రిబేటు ఇస్తుంటారు. లేదా తగ్గించి తీసుకొంటారు.
The shope manager took Rs.200/- off the bill.
ఇంతకీ, సెలవు తీసుకోవడం గూర్చి మనం ముచ్చటించనే లేదు.
I've decided to take a few days off next week.
కొద్ది మంది తమ వద్దనున్న వస్తువులను ఎలాగైనా వదిలించుకోవడానికి గాని, లేక డబ్బులు కావలసి కాని వాటిని తక్కువ రేటుకు అమ్ముతుంటారు. దానినే sell them off cheaply అంటారు.
ఇవన్నీ ఇలా ఉంటే, ఒంటిపై నున్న దుస్తులను ఒకదాని తరువాత ఒకటిగా తీసివేయడాన్ని strip off అంటారు.
He stripped off and ran down to the water.

అలాగే, చెట్టుయొక్క బెరడును గాని, లేదా పెయింటింగ్‌ను కాని తీయడానికి కూడా strip off అనే పేరు.
Strip off the existing paint; then only it is possible to paint another colour.
ఇక, పని మానివేయడానికి knock off అంటారు.
Do you want to knock off early today?
What time do you knock off work?
Let's knock off for lunch.
దొంగతనం చేయడం కూడా ఈ knock off అనే phrase తో వివరించవచ్చు.
He tried to knock off a video recorder from his neighbour's house.
ఏవైనా పనులు, మీటింగ్‌లు, సెమినార్లు cancel చేయడానికి put off అంటారు. చివరలో దానిని cancel చేయడం చాలా కష్టం.
It's too late to put it off now.
అమె తెలివైనదే కాని ఆమె పద్ధతి నచ్చక జనం దూరంగానే ఉంటారు.
She's very clever but her manner does tend to put people off.
అలాగే, పైపైన చూసి దేనిని కాదనకూడదు.
Don't put off by how it looks, it tastes delicious.
ఒక్కోసారి, ఎవరైనాశ్రద్ధగా ఏదో పనిలో మునిగిపోయినప్పుడు, దానిని ఎవరైనా డిస్టర్బ్ చేస్తే చాలా కోపమొస్తుంది.
Don't put me off, when I'm trying to concentrate.
The sudden noise put her off her game.
కారులో గాని, వ్యాన్‌లో గాని కొద్ది మంది లిఫ్ట్ ఇస్తుంటారు. ఎవరికి ఎక్కడ కావాలో అక్కడ వారిని దించేస్తుంటారు.
I asked the driver to put me off at the station.
కొన్ని సమయాలలో జరిగిన కొన్ని సంఘటనలు,మనలను కొన్నిటి పట్ల విముఖతను కనబరచేలా చేస్తుంటాయి.
The accident put her off driving for life.
అంతేకాదు, నిత్య జీవితంలో మనం వేసే వాయిదాలు, అంటే postpone చేయడం కూడా put off అనే అంటాము.
They have had to put off their wedding until Februrary.
ఒకోసారి వ్యక్తులు కాని లేక పరిస్థితులు కాని, కొద్ది మందిని ఆ ప్రాంతాలు వదిలి పారిపోయేలా చేస్తాయి. ఇలా తరమడాన్నే see off అంటారు.
The days saw them off in no time.

ఇకపోతే, మనం ఎవరైనా వ్యక్తులకు వీడ్కోలు చెప్పడానికై స్టేషన్‌కో, ఎయిర్‌పోర్టులో వెళ్తుంటాం. దానిని కూడా see off అనే అంటారు.

They went to station to see her off.

## 49

# రెండు విధాలుగా పనిచేసే

## One

One అనగానే ఒకసంఖ్యగానే చాలా మంది భావిస్తారు. కాని నిజంగా అది ఉపయోగపడే తీరుచూస్తే మనకు నిజంగా ఆశ్చర్యం వేస్తుంది. ఇటు నామవాచకం గాను అటు సర్వనామం (Pronoun) గాను దీనిని వాడుకొనే సౌలభ్యముంది.

మొదటి దాని విషయానికొస్తే అది Noun గా పనిచేయడం గూర్చి సంఖ్యలన్నీ నామవాచకాలే.

One is the smallest whole number.

Three ones are three.

The number 1,111,101 in words is One million, One hundred and elveven thousand, one hundred and one.

We have three daughters and one son.

సంఖ్యలతో పాటు ఇది determiner గా కూడా పనిచేస్తుంది. మరింతకీ determiner అని దేనినంటారని ఆలోచిస్తే, ఒక Noun ఎలా వాడబడుతుందో తెలియజేయడానికి దాని ముందర ఉండబడే the, some, any అనేవన్నీ determiners అని తేలుతుంది. ఇదుగో one కూడా అలాగే పనిచేస్తుంది. ఎవరికైనా ఏవైనా ఇవ్వాలంటే, ఒకటా రెండా - ఎన్ని కావాలని అడుగుతాం.

Do you want one or two?

ఒక్కోసారి, బస చేద్దామని వెళ్ళిన చోట, ఒక్కరికే రూము వుండవచ్చు.

There's only room for one person.

ఒకటి ఇచ్చిన తరువాత మరొకటి కావాలంటే -

One more please! I'll see you at one.

పోస్ట్‌మాన్ వచ్చాడంటేచాలు, ఎంత సంబరమో!

There were three letters and one was for you.
ఇకపోతే –
ఒకోసారి మనం భవిష్యత్తులో ఏదో చేయాలనుకొంటాం. కాని ఎప్పుడు చేయాలనేది నిర్ణయం కాదు. అలాగే అవతలి వారిని ఏదో ఒక రోజున ఫలానా పని చేయమనో, లేక ఇంటికి రమ్మనో చెప్తాం. ఇక్కడ కూడా ఎప్పుడు చేయాలనేది చెప్పం. ఇదుగో ఇటువంటి సందర్భాలలో one బాగా ఉపయోగపడుతుంది.
I'd like to go to Chennai again one day.
వచ్చే వారం ఏదో ఒక రోజు లంచ్‌కు రాకూడదూ?
Why don't we meet for lunch one day next week?
మళ్ళీ ఒకసారి తప్పనిసరిగా రావాలి.
Come again one day soon.
We must have a dinner together.
కొన్ని సమయాలలో, పాతసంగతుల గూర్చి చెప్తూ, ఎప్పుడూ జరిగిందీ ఖచ్చితంగా చెప్పకుండా, 'ఒకసారి కలిశాం' 'ఒకరోజు చూశాను' అంటూ చెప్తాం.
We first met each other one day in the park.
ఒక రాత్రంతా మాట్లాడుతూ ఉండిపోయాం.
One night we stayed up talking till dawn.
ఒకసాయంత్రం పని నుండి ఇంటికి వస్తుండగా, వాళ్లు ఎదుర్కొవడం జరిగింది.
He was attacked as he was walking home from work late one afternoon.
నిముష నిముషానికి ఆవిడేం చేస్తుందో ఆవిడకే తెలియదు.
She never seems to know what she's doing from one minute to the next.
ఒకోసారి, అవతలి వారితో మాట్లాడుతూ ఉన్న సమయంలో, ఎవరో మనకు తెలియని వ్యక్తి ప్రస్తావన రావచ్చు. అప్పుడు 'ఎవరో రామనాథం అట, మీకోసం వచ్చాడు'. అనో లేక 'ఎవరో సావిత్రి అట, మీకు ఫోన్ చేసింది' అనో అంటూ ఉంటాం. అటువంటి సందర్భాలలో, ఆ వ్యక్తి పేరుకు ముందు ఈ One వుంచడం ద్వారా, ఆ అర్థాన్ని పలికించవచ్చు.
There's one Savithri on the phone for you.
Would you like me to take a message?
Her lawyer is one Ramachandra.
ఏదైనా విషయాన్ని నొక్కి చెప్పాలంటే, 'అదొక్కటి మాత్రమే' 'అతనొక్కడే' అంటూ ఉంటాం.

ఏదైనా అత్యవసరం పరిస్థితిలో, నమ్మదగ్గ వ్యక్తి అతనొక్కడే.
He's the one person, you can relay on in an emergency.
ఏ రకమైన అనుభవం లేనివారైనా, expert కాకపోయినా సరే అటువంటి వాళ్లు వాడగలిగే కంప్యూటర్ ఇదొక్కటే.
This is the one type of computer that is easy to use for people. who aren't experts.
మనం చేయగల్గిన పని ఒక్కటే ఉంది.
There's only one thing we can do.
He's the one person I can trust.
Her one concern was for the health of her body.
We had one case, which dragged me for a couple of years.
He balanced himself on one foot.
There was only one gate into the palace.
మరొక రకమైన వాడకంఉంది. వేరే వాటితో పోల్చినప్పుడు, 'వాటిలా కాదు' అని చెప్పడానికి, 'ఒక్కటే' అని సూచించడానికి one బాగా వినియోగపడుతుంది.
The stereo has one tape deck. (రెండు లేవు)
One shop was open but the others were closed.
One expert says one thing but another says something different.
ఇవేగాక, మొత్తంలో ఒక దానిని సూచించాలన్నా, ఎక్కువ మందిలో ప్రత్యేకంగా ఏ ఒక్కరినో గూర్చి వివరించాలన్నా One వాడతారు.
మా స్నేహితులలో ఒకరు ఇంగ్లండ్‌లో ఉన్నారు.
One of my friends lives in England.
One of the shops was open.
This is one of the few great novels of the decade.
Tirumal Rao was one of the most experienced organisers on Campus.

**50**

# రెండు విధాలుగా పనిచేసే

## One - 2

ఇంగ్లీషు భాషలో One అనేది అటు number గాను, determiner గాను కాకుండా, ఇటు pronoun గా కూడా ఎలా పనిచేస్తుందో, తెలుసుకునే క్రమంలో, మనం ఇంతకు ముందు కొన్ని ఉదాహరణలు పరికించాం. మరి కొన్నిటిని ఇప్పుడు చూద్దాం.

Determiner గాను, Pronoun గాను ఉపయోగపడే దానిలో ఒక్కదానినే నొక్కించి చెప్పడం ఒక ఉపయోగం.

ఈ ఒక్క కారులోనే మా ఐదుగురు ఇరుక్కొని కూర్చోలేం బాబు!

Do you think five of us will manage to squeeze into one car?

ఇంత డేటా (information) ఈ ఒక్క disc సరిపోదు. మరొక CD కావాలి.

There's too much data to fit into just the one disc, we'll need at least two.

అంతా అలానోటిలో కూరుకొంటూ, ఆబగా తినకు, కాస్త నెమ్మదిగా (వేరు వేరుగా) తిను.

Don't gobble them up all at once. Eat them one at a time (separately)

ఒక దాని తరువాత మరొకటి చొప్పున పాత భవనాల నన్నిటిని కూలదోసి, వాటి స్థానంలో కొత్త వాటిని కదుతున్నారు.

One by one, the old buildings in the city have been demolished and replaced with modern tower blocks.

ఒకోసారి noun ను గూర్చి వివరించే Adjective గా కూడా one ఉపయోగిస్తుంటారు.

వాళ్ల అమ్మ ఉందే, చాలా దయగల మనిషి.

His mother is one (very) generous woman.

ఇక్కడ చాలా పెద్ద ఐస్‌క్రీమ్ దొరుకుతుంది.
That's one (very) big ice cream. You've got here.
నాకు ఉద్యోగం పోవడమనేది ఎంతో పెద్ద షాక్.
It was one hell of a (very great) shock to find out. I had lost my job.
ఒకరు అని చెప్పడానికి one ఎలా వాడతామో, అక్కడున్న ప్రతి ఒక్కరు అని చెప్పడానికి one and all అంటారు.
సుబ్బారావు తన ఉద్యోగానికి రాజీనామా చేశాడు.
ఆ వార్త అక్కడున్న అందరికీ ఆశ్చర్యకరమే.
The news of his resignation came as a surprise to one and all.
కొత్త పెళ్ళికూతురును అందరూ సాదరంగా ఆహ్వానం పలికారు.
The bride was cheerfully welcomed by one and all. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.
Happy new year to one and all.
మనం two in one అనే వాడకం వినే వుంటాం. రేడియో, టేప్‌రికార్డర్ కలిపి ఉన్నదానిని అలా అంటాం. అది మనుషులకు వర్తిస్తుంది. రెండు రకాలైన పనులు చేసేవారిని two in one అనీ, రెండుకన్నాఎక్కువ చేసేవారిని all in one అనీ అంటుంటారు.
She is a mother and company director in one.
It's public relations office, a press office and a private office all in one.
మనం ఏదైనా ఒకసారి చెప్పి, రెండోసారి మళ్ళీ చెప్పాలంటేనే కాస్త విసుగొస్తుంది. అటువంటిది రెండు, మూడుసార్లు చెప్పిన తరువాత – మళ్ళీ దానిని రిపీట్ చేయాలంటే ఎంత అసహనంగా ఉంటుందో చెప్పండి. ఆ కోపాన్ని అణచుకోలేక, 'నీకు నూటొక్క సార్లు చెప్పాను, వేయినొక్కసార్లు చెప్పాను' అంటూ ఉంటారు. ఈ వాడకం ఇంగ్లీషులోనూ ఉంది.
I've told you a hundred and one times. not to do it... but...
అలాగే, నేను చేయవలసిన పనులు చాలా ఉన్నాయి అని చెప్పడానికి కూడా ఈ ప్రయోగం ఉంది.
I can't stand around chatting -I've got a hundred and one things to do this morning.
జనాల చేతుల నుండి డబ్బులు నీకు వచ్చేలా చేయాలంటే సవాలక్ష మార్గాలు ఉన్నాయి.
There's a thousand and one ways of persuading people to give you

money.

మనకు తెలుగులో ఒక వాడకం ఉంది. గతం గూర్చి తలచుకొంటూ, 'ఏమిటో అన్నీ ఒకదాని తరువాత ఒకటి అలా గడిచిపోయాయి' అంటూ ఉంటారు. ఇలాటి దానికి ఇంగ్లీషులో one after another అని గాని, లేక one after the other అని గాని అంటారు.

నళినికి చాక్‌లెట్ బాక్స్ ఇచ్చామా - అంతే. ఒకదాని తరువాత ఒకటి తింటూ, మొత్తం బాక్స్ ఖాళీ చేస్తుంది.

Nalini can happily eat chocolates one after the other, until the box is finished.

One politician after another has promised to support our compaign, but none of them has done anything yet.

The bills kept coming in, one after another.

నలుగురు కూడి ఎన్నిటిపైననో చర్చిస్తుంటారు. అది ఇల్లు అయినా కావచ్చు లేదా అసెంబ్లీ, పార్లమెంట్ ఏదైనా కావచ్చు. అలా చర్చించిన విషయాలలో కొన్నిటిపై ఏకాభిప్రాయం కుదురుతుంది. Formal English లో అంటే దేనినైనా గ్రంథస్థం చేసేటప్పుడు, అంతా కలిసే ఒక నిర్ణయానికి వచ్చామని చెప్పడానికి as one అని అంటారు.

We have discussed the matter fully and are as one on our decision.

We spoke as one on this matter.

అలాగే ఒక నిర్ణయంలో అంతా ఒకటే అని చెప్పడానికి at one అంటారు.

We disagree on most things, but on this question, we are at one.

కొన్ని ప్రదేశాలలో ప్రకృతిని చూసి పరవశించిపోతాం.

This is a place, where you can feel at one with nature.

51

# రెండు విధాలుగా పనిచేసే

## One-3

I would like an icecream, do you have one?
ఈ వాక్యంలో icecream అనే noun నుమళ్లీ రిపీట్ చేయకుండా, one అనే పదం వాడితే సరిపోతుంది. అంటే ఇక్కడ ఇది pronoun లా పనిచేసిందన్నమాట.
ఇలాంటివే ఎన్నో వాక్యాలున్నాయి.
మన కారు చాలా సార్లు రిపేరు కొస్తుందని చెప్తే - కాని మనం క్రొత్తది త్వరలోనే కొంటున్నాం కదా అనే జవాబు.
Our car is always breaking down.
But we're getting a new one soon.
ఆమె క్రొత్త డ్రెస్ వేసుకొంది. అదే, ఎరుపు రంగుది.
She was wearing her new dress, the red one.
What made you choose the one, rather than the other.
అక్కడున్నవి ఎలా ఉన్నాయి?
How about those ones over there?
నా దగ్గర ఆ పుస్తకాలు ఉన్నాయి. కావాలంటే నీవు ఒకటి తీసుకోవచ్చు. నీకేది ఇష్టం చెప్పు.
I've got a few books on Chinese food.
You can borrow one, if you like.
Which one would you like?
I like that poem.
This one, they were talking about yesterday.
I want the key.
Which key do you want?

The one that is lying on the table.
పిల్లలకు అందేలా చాకెలెట్స్ ఉంచితే, వాటిని వాళ్ళు ఉంచుతారా? మెత్తనివన్నీ తినేసి, గట్టివి మాత్రం వదిలివేస్తారు.
There are only hard chocolates left. We've eaten all the soft ones.
పిల్లలను బజారు తీసుకువెళితే, ఎన్ని పేచీలోచెప్పలేము. ఇవి వద్దని ఇది చిన్నదని, అది చిన్నదని ఒకటే గొడవ.
This one is a bit small, have you got a slightly bigger one?
ఆఫీసుకు సంబంధించిన కాగితాలేమైనా extra కాపీలు కావాలని అడుగుతాం. అయితే కాపీలు అనే దానిని మళ్ళీ తిరిగి అనకుండా extra ones అని అంటాం.
Would you make a copy for everybody in the office and a few extra ones for the visitors?
ఈ ప్రయోగాలు చూండండి.
Could I have those ones, please?
Which cake would you like?
The one at the front.
I would rather eat French cuisine rather than English ones.
ఒకోసారి చుట్టూ ఎంతోమంది ఉన్నా, సాయానికి ఎవరూ రారు.
There were lots of people standing watching and not one of them offered to help.
ఉద్యోగానికి అప్లికేషన్లు పెట్టుకోవడమే కాని, ఒక్క జవాబూ రాలేదు.
I've received no replies to my job applications - not a single one.
ఇక, మరో రకం వాక్యాలుంటాయి. మనం ఎవరి గురించి గాని లేదా దేని గురించైనా గాని చెప్పాలనుకొంటే, వాటి పేరు చెప్పకుండా, one ద్వారా సూచిస్తాం.
The officer is the one, who gives orders.
This problem is one, that has caused us a lot of trouble.
Kesav is the one (person), with curly black hair.
ఇక ప్రత్యేకంగా వ్యక్తుల యొక్క అభిప్రాయాలనో లేక వారి గురించో చెప్పాలంటే one బాగా వాడతారు.
నీవు అలాంటి వాడివి కాదే!
You're not usually one, who complains about the service in a restautant.
వాడు తిండి అంటే పడి చస్తాడు.
He has always been one, that enjoys good food.

నేను ఖాళీగా కూర్చొనే వాడినే కాదు.
I've lways been active and never really been one to sit around and doing nothing.
వాడు ఏది పెట్టినా తింటాడు. ఏకూరా వద్దనడు.
He is never one to say no to any curry.
ఒకోసారి, మనం రెండింటిని పోల్చేటప్పుడు one వాడకం చాలా ఉపయోగపడుతుంది. పిల్లలకు రెండుచూపించి, ఏదో ఒకటే తీసుకో అని అంటాం.
You may have one or the other, but not both.
నేరము, స్వేచ్ఛ వేరేచేసి చూడలేం.
Crime and freedom are inseparable. You can't have one without the other.
ఈ బిల్లులన్నీ ఏదో రకంగా కట్టి తీరాలే!
These bills have to be paid one way or another.
మనమేం చేయాలో, ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలి.
We have to take a decision one way or another, about what needs to be done.
మరోరకం వాక్యాలుంటాయి. మనం జనరల్‌గా అందరికి వర్తించేటట్లు చెప్తాం. దానిలోను one ఉపయోగిస్తాం. ఎవరైనా, తమ పిల్లలు తమ కన్నా గొప్పవాళ్ళు కావాలనుకొంటారు.
One hopes that one's children will be more sucessful than one self.
ఏమైనా చిన్న చిన్న problem వస్తే ఎవరి కారు వారే రిపేర్ చేసుకోగలిగి ఉండాలి.
One ought to be able to carry out simple repairs on one's car by oneself. అయితే one self వాడకం formal situations లో మాత్రం వాడుతున్నారు. దీని స్థానంలో yourself వాడడం అమెరికన్ ఇంగ్లీషు.
ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమంటే, one లేదా ones అనేవి posssessive (my, your, Madhu's) తరువాత వాడకూడదు. అయితే one కు ముందు adjective ఉంటే వాడవచ్చు. Did you get any postcards? అని అడిగితే Yes. I bought four ones అనేది తప్పు. కాని Yes I bought four nice ones అనవచ్చు. ఏమంటే ఇక్కడ nice అనే adjective వాడబడింది.

# 52

## Partives - మొత్తంలో ఓ భాగం

మనం ఉపయోగించే లేదా చూసే ప్రతి వస్తువుకు కొన్ని కొలతలు ఏర్పాటు చేసుకొన్నాం. బరువులయితే మిల్లీ గ్రాములు, కిలో గ్రాములు, అని వాడుతుంటాము.
అయితే నిత్య జీవితంలో వాడే ఎన్నో వస్తువులకు, ముఖ్యంగా ఒక పెద్ద మొత్తంలో భాగమయితే మాత్రం వాటికి వేరే పేర్లు పెట్టి వ్యవహరిస్తుంటాం. రొట్టె ముక్క, సబ్బు బిళ్ళ, పాల చుక్క, వర్షపు చినుకు అనేవి కొన్ని, పిడికెడు బియ్యం, చిటికెడు ఉప్పు అనేవి మరికొన్ని వాడుకలో ఉన్నాయి. అలాగే ఒక బకెట్ నీరు, చంచాడు పంచదార అని కూడా ఉపయోగిస్తుంటాం.
A spoonful of sugar అనే దానిలో spoonful అనేది మొత్తంలో కొంత భాగాన్ని సూచిస్తుంది కనుక - ఇటువంటి వాటిని partives అంటారు.
రక్తపు చుక్కను a drop of blood అంటారు.
అలాగే వర్షపు చినుకులను drops of rain అని వాడతారు. 'వంటా-వార్పు'లో ఏదైనా తయారు చేయడానికి సూచలనలను చూడండి.
Mix a few drops of milk into the cake mixture.
ఇక్కడొక విషయం మనం గమనించాలి. blood, rain, milk వీటన్నిటిని Uncount Nouns అంటారు. అంటే ఇవన్నీ మనం లెక్కపెట్టలేమన్న మాట. కాని వాటి ముందు వాడే partives ఉన్నాయి. చూశారా - అంటే drop అనేది. ఇవి మాత్రం Count Nouns గానే వ్యవహరిస్తాయి. అంటే ఎన్ని చుక్కలో మనం లెక్క పెట్టవచ్చున్నమాట. అదే విధంగా చెక్క ముక్కను, తీగ ముక్కను a piece of wood, a piece of string అంటారు గదా. ఇలాంటివే మరికొన్ని ఉదాహరణలు చూద్దాం.
She wrote something on a piece of paper.
He had a large piece of land.
అలాగే కేక్, జున్ను, మాంసం మొదలైన వాటిని కూడా ఇలాగే వాడతారు.
a piece of cake,

a piece of cheese.
a piece of meat.
కంట్లో నలుసు పడడం ఎవరికైనా ఎదురయ్యేదే.
I've got a piece of grit in my eye.
ఏదైనా ప్రమాదం జరిగితే, రోడ్డంతా గాజు పెంకుల మయమవు తుంది.
There were tiny pieces of glass all over the road.
ఈ కోవలోనికి వచ్చే partives ఎన్నో ఉన్నాయి.
amount of / kind of / scrap of
blob of lump of / sheet of
dash of / mass of /
grain of speck of /touch of
heap of /pool of / trace of
ఏదైనా జరిగితే, ఎంత ఖర్చయిందని అడుగుతాం.
What is the amount of money, you spent this week?
హోమ్‌వర్కు ఎక్కువైందని పిల్లలు గొడవ చేయడం మామూలే.
We have a large amount of home work to do for tomorrow.
కొత్తగా రంగులు వేసినవి మనం చూసుకోకపోతే, మనకి మరకలు అవడం ఖాయం.
Swetha got a blob of paint on her dress.
అక్కడ గుంపుగా ఉన్న పొదలపై నుండి కుందేలు దూకింది.
The rabbit hopped out of a clump of bushes.
ఉప్పును రుచి అంటారు. ఏ వంటకంలోకి ఉప్పు కాస్త తగ్గినా రుచి ఉండదంటారు. అందుకే కొద్దిగా ఉప్పు తగిలించు' అంటూ అంటారు.
Add another dash of salt to the soup.
అలాగే గింజలను గాని, రేణువులను గాని grains అంటారు.
The breakfast cereal is made from grains of rice.
Grains of sand ran through Jhonsy's fingers, as she dug a hole near the shore.
రాళ్ళు కుప్పలా ఉంటే a heap of stones అంటాము.
Latha left a heap of books lying in the middle of her bed.
'కృష్ణుని చేతిలో వెన్నముద్ద' అనేవి మీరు వినే ఉంటారు. వెన్నముద్దను a knob of butter అంటారు.
The squirrel hid its nuts in a knob of the trunk of an old tree.
ఉబ్బెత్తుగా ఉండే దానిని కూడా knob అనే అంటారు.

జయ ఒక మట్టి ముద్దను తీసుకొని, దానితో మనిషి బొమ్మ చేసింది.
Jaya took a lump of clay and made a figure of a man out of it.
బయట దడి వద్ద, మంచు అంతా పేరుకుపోయింది.
A mass of snow piled up at the fence.
అలాగే ఒక దానిపై ఒకటి పేర్చడాన్ని pile అంటారు.
There is a pile of news papers on the floor.
Dinesh wrote down the telephone number on a scrap of paper.
(కాగితం ముక్క)
పొడవుగా, సన్నగా చేయబడిన ముక్కలను shreds అంటారు.
Naveen put shreds of paper in the bottom of shoe box.
పలుచని ముక్కలున్న బ్రెడ్‌ను sliced bread అంటారు గదా.
Would you put a slice of bread in the toaster for me?
ఎవరికైనా విషం ఇచ్చి చంపినట్లైతే, పోస్ట్‌మార్టంలో ఆ విషయం తెలుస్తుంది.
The postmortem revealed traces of poison in his stomach.
They found traces of poison in the dead man's blood.
There were traces of sugar at the bottom of the cup.
ఒక విషయం ఏమంటే pile, heap అనేవి రెండూ ఒకదాని బదులు మరొకటి వాడవచ్చు.

| | |
|---|---|
| a pile of sand | a heap of sand |
| a pile of straw | a heap of straw |
| a pile of a manure | a heap of manure |

అలాగే lump of అనేది కూడా చాలా వాటికి ఉపయోగిస్తారు.

| | |
|---|---|
| a lump of mud | a lump of cheese |
| a lump of coal | a lump of lead |

A heap of dirty clothes are waiting to be washed.
ఏమీ తినకుండా ఉంటే, 'కాస్త ఎంగిలి పడదాం రా' అంటారు.
Let's have a spot of lunch.
Would you like a spot of lunch?
He needs a spot of brandy.
What about doing a spot of work?

# 53

## Partives - 2

ఆకారాన్ని బట్టి ఒక పెద్ద మొత్తంలో చిన్న భాగాన్ని లేదా కొంత భాగాన్ని PARTIVES అంటారని మనం ఇంతకుముందు తెలుసుకొన్నాం. drop of, piece of, slice of మొదలైనవి ఇటువంటివే, అయితే ఆ పదార్థం లేదా వస్తువు ఉన్న ఆకారం పేరుతోనే దానిని ఉదహరించడం జరుగుతుంది. a ball of string దారాన్ని గుండ్రంగా బంతుల్లా చూడతారు గనుక, వాటిని అలాగే పిలుస్తారు. ఇందులో a ball of అనేది partive. తెలుగులో కూడా ఈ వాడకం ఉంది. స్త్రీలు కాలి వేళ్ళకు వెండి తీగను చుట్టుకొంటారు. వాటిని 'చుట్లు' అనే పిలుస్తారు గదా!

Here is a ball of wool.

నిట్టనిలువుగా పైకి వెళ్ళడం కాని, బారుగా ఉండడం కాని అయితే దానిని column అంటారు.

a column of smoke. a column of soldiers.

ఇటువంటివే మరికొన్ని చూద్దామా..

a ring of excited faces.

కమ్మీలుగా, తిన్నగా ఉంటే shaft అంటారు.

A shaft of sunlight pierced the gloom.

A shaft of moonlight fell on the lake.

చీకటిలో చొచ్చుకు పోయిన కాంతి కిరణం గాని, సరస్సుపై పడిన వెన్నెల కాంతి గాని – తిన్నగానే గదా ఉండేది!

ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరో విషయమేమంటే ఈ partives ఎప్పుడు Count Nouns గనుక, అవి బహువచనంలోనూ ఉండవచ్చు. అంతేగాక, వీటి తరువాత of వాడబడి, దాని తరువాతనే noun ఉంటుంది.

నలుచదరంగా ఉంటే అది square.

I want a square of cloth.

అలాగే పొడవుగా కర్రలాగే ఉండే వాటిని stick of అని వాడడంలో వింతేముంది!

a stick of chalk.
a stick of dynamite.
a stick of butter.
ఇదే విధంగా సన్నగా, పొడవుగా ఉండే ముక్కను strip అంటారు.
He has a strip of land.
Here is a strip of paper.
She had a tiny strip of garden.
The islands are separated by a narrow strip of water.
Thread అంటే దారం అని అర్థం ఉన్నా, సన్నగా, దారపు పోగులా ఉన్న వాటిని సూచించడానికి, దీనిని వాడతారు.
There are delicate threads of spider's web.
A thread of light emerged from the key hole.
ఇలాంటిదే మరో పదం tuft. కుచ్చులా ఉంటే tuft అంటారు. దీని వాడకం చూడండి.
a tuft of hair. a tuft of grass. a tuft of feathers.
Tufts of grass grew up between the stones.
The bird had a tuft of feathers on its head.
ఇప్పటివరకు మనం రకరకాలైన అకారాలనుపయోగించిన, పదార్థాలను లేదా వస్తువులను సూచించడం చూశాం. ఈ రకమైనవే గాక, మరో రకమైనpartives కూడా ఉన్నాయి. వాటియొక్క కదలిక, వేగం, ప్రవాహం మొదలైన వాటి ద్వారా కూడా ఒక దానిని వివరించడం partives యొక్క మరో లక్షణం.
ఏదైనా ద్రవం ఎలా కదులుతోంది అనే దానిని బట్టి చాలా రకాలుగా, ఆ ద్రవాలను ఉదహరిస్తారు. ఒక వేళ ఆ ద్రవం చుక్కలు చుక్కలుగా పడుతుందనుకోండి. దానిని dribble అంటారు.
a dribble of blood. Add a dribble of oil
అంతే కాదు – పిల్లల నోటి నుండి లాఆ జలం అలా కారుతూనే ఉంటుంది కదా. దానిని కూడా dribble అనే అంటారు. ఒకోసారి ద్రవం ఉన్నట్లుండి. ఒక్కసారిగా ప్రవహించడాన్ని gust అంటారు. మూత లూజుగా ఉన్న బాటిల్, మనం చూసుకోకుండా తలక్రిందులుగా చేస్తే జరిగేదిదే.
ఉన్నట్లుండి ఒకోసారి గాలి ఇలాగే వీస్తుంది.
A gust of wind blew his hat off.
మన అభిమాన హాస్య నటుడు స్టేజిపైన అభినయం మొదలు పెడితే, ఆ నవ్వును ఆపుచేసుకోగలమా?
Gusts of laughter greeted the commedian, as he danced out on the

stage.

ఒకోసారి, ఏదైనా చిన్న చిల్లు ఉండి, దాని గుండా ఎక్కువెక్కువగా ప్రవహించడం కూడా జరగవచ్చు. దీనికి GUSH అని పేరు.

We found a gush of blood from his wound.

కొన్ని సమయాలలో మనం చూపించే ఆసక్తి కూడా అటువంటిదే.

a gush of enthusiam. ఇవి కాకుండా, వేగంగా సన్నగా ధారగా పోవడాన్ని jet అంటారు. మొక్కలకు నీళ్లు పోసే పైపునకు ఎక్కడ కాస్త చిల్లు పడ్డా, నీరు వేగంగా బయటకు తంతుంది.

The pipe burst and jets of water shot across the backyard.

ఇక ధారలాగా, సన్నగా సెలయేటిలాంటి ప్రవహానికే STREAM అని పేరు.

A stream of blood flowed from the wound.

ఎడతెరిపి లేకుండా సాగేది కాని. లేక ఒక దాని వెంబడే మరొకటిగా సంభవించే పరిణామాలను కూడా ఇలాగే సూచిస్తారు.

I've had a stream of visitors.

The agency provided me with a stream of work.

There has been a steady stream of phone calls.

ఇకపోతే, లెక్కలేనంతగా, హద్దూ అదుపూ లేనంతగా సాగే వేటినైనా Torrent అనే పదంతోనే ఉదహరిస్తారు.

He let out a torrent of angry words.

54

# Partives - 3 సమూహాలు

ఏదైనా మొత్తంలో ఒక భాగాన్ని partive అంటారని మనం తెలుసుకొన్నాంగదా! వాటిలో మరికొన్నిటిని గూర్చి ఇప్పుడు ముచ్చటించుకొందాం.
కొన్ని వస్తువులు లేదా మొక్కలు లేదా జంతువులు, అంతెందుకు మనుషులను కూడా సమూహాలుగా మనం వ్యవహరిస్తుంటాం. A group of people అంటాం. అంటే మొత్తం జనంలో కొద్ది మందితో ఏర్పడిన ఒక గుంపు అన్నమాట. ఈ సమూహాలు కూడా partives జాబితాలోనికే వస్తాయి.
అయితే, ఇక్కడ మనం గుర్తుంచుకోవలసిన విషయమేమంటే- ఇవి ఎలాగూ సమూహాలు లేదా గ్రూపులను సూచించేవి కనుక partivesకు ఆ noun కు లింకుగా of ఉండడమే కాక, ఆ noun బహువచనం (plural Number)లోనే ఉంటుంది.
ఈ క్రిందివి చూడండి.
audience of / family of / head of
bunch of /flock of /team of
clump of / gang of / trouple of
company of / group of
TV లో ఒలింపిక్ గేమ్స్ ఎంతమంది చూశారని!
An audience of millions watched the Olympic Games on T.V. మనం నిత్య జీవితంలో తాళం చెవుల గుత్తి అని వాడతాం. పూల చెండు అంటాం. అలాగే ద్రాక్ష, అరటి పళ్ళ గుత్తుల గూర్చి చెప్పాలా! దీనినే bunch అంటారు.
a bunch of grapes.
a bunch of bananas.
a bunch of keys
She picked me a bunch of flowers.
Informal English లో కాస్త కించపరచే విధంగా మనుష్యుల సమూహాలకి ఇది

వాడతారు.
వాడి స్నేహితులంతా పనికిరాని వేళ్ళే.
His friends are just a bunch of hooligans.
అక్కడి జనం అంతా మోసగాళ్ళే.
Those peopole are a bunch of crooks.
ఎక్కువ పనులున్నా, చాలా ఇబ్బందులున్నా - ఇలాగే ఉదహరిస్తారు.
I have a whole bunch of stuff to do this morning.
The reorganisation will give us a whole bunch of problems.
అలాగే, ఎవైనా గుబురుగా ఉంటే వాటిని clumps అంటారు.
There are a clump of trees.
I saw a clump of bushes.
Here is a clump of hair.
నలుగురు కలిస్తే అది company అవుతుంది.
I travelled in the company of two film actors as far as Nagapur.
It's a family of four.
గొర్రెల మంద అని అంటూ ఉంటారు.
A flock of sheep have esaped on to the road.
ఆకాశంలో పక్షులు బారులుతీరి వెళ్తుంటే, ఎంత బావుంటుంది చూడడానికి.
Flocks of geese often fly in a v-shaped formation.
అయితే ఈ flock అనే పదం ఒక జంతువులకు, పక్షులకే పరిమితం కాలేదు.
గుంపులు, గుంపులుగా జనం వచ్చినా, ఈ ప్రయోగం చేస్తారు.
ముఖ్యఅతిథి చుట్టూ జర్నలిస్టులు ఎలా మూగుతారో!
A flock of journalists surrounded the chief guest.
స్కూలు ఉన్న పరిసరాల్లో, పిల్లలు గుంపులుగానే కన్పిస్తారు.
We see a flock of children in that area.
ఆ పురాతన భవంతిలోనికి టూరిస్టులు బిలబిలా చొచ్చుకు పోయారు.
A noisy flock of tourists / sight seers came into the building.
ఇక గాంగ్ విషయానికొస్తే, సాధారణంగా ఆ పదాన్ని దొంగలకు, జేబులు కొట్టే వాళ్ళకు వాడినా, కూలీలకు యువకులకు చివరకు పిల్లలకుకూడా దీనిని వర్తింపచేయవచ్చు.
A gang of armed robbers ware involved in a shoot-out with the police yesterday.
Police arrested a gang of pickpockets.

The gange of labourers were digging a hole in the road.
He was knocked down by a gange of school pupils.
Here is a gang of youths.
ఇక గ్రూపు అనేపదం చాలా వ్యాప్తిలో ఉంది. Group అంటే సమూహమని వేరే చెప్పనక్కరలేదు.
A group of us are going to the theatre this evening.
పశువుల మంద అనగానే a herd of cattle అని మనకు గుర్తొస్తుంది. అయితే ఈ herd అనే పదాన్ని cows, deer, elephants, goats మొదలైన వాటికి కూడా వాడతారు.
A herd of commuters got off the train.
రోజూ ఇంటి నుండి పనికి ఇలా ట్రెన్‌పై పోయే వారిని commuters అంటారు.
Team అనగానే కాస్త హుందాగా అన్పిస్తుంది.
A team of experts has / have been called in to investigate.
డాన్స్ ట్రూప్ అనేది ఎక్కువ వాడుకలో ఉంది.
A troupe of dancers from Beizing is one of the leading attractions of the festival.

55

# Partives - 4 కొలత పాత్రలు

She ate a bag of chips.
నూనెలో వేయించిన సన్నటి పొడుగాటి బంగాళ దుంప ముక్కలనే patato chips అంటారు.
పేర్లు ఏవైనా, వాటిని bags లో అమ్ముతారు గనుక మొత్తంలో కొంత భాగాన్ని a bag of అంటారు. ఇవే partives అంటే మరొక ఉదాహరణ చూడండి.
Don't eat that whole bag of sweets.
ఇలాగేద్రవ పదార్థాలనైనా సరే, వాటిని కలిగి ఉన్న పాత్రలను లేదా పెట్టెలను బట్టీ లెక్కించడం జరుగుతుంది. టీ చేయాలంటే, చెంచాడు పంచదార, రెండు చంచాల టీపొడి, సగం గిన్నె నీరు తీసుకోవాలంటారు. అలాగే ఒకబకెట్ నీళ్ళు పాలపాకెట్, జారుతో ఆరంజి జ్యూస్ ఇలాంటివి ఎన్నో వాడకంలో ఉన్నాయి.
అయితే ఇంగ్లీషు భాషలో ఇవి కాస్త ఎక్కువే.
bag of, bottle of, can of, crate of
barrel of, bowl of, carton of, cup of
basin of, box of, case of, packet of
ఆలీబాబా 40 దొంగలు కథలో పీపాలలో దొంగలను దాచి, తాము నూనె వర్తకులని చెప్పడం చాలా ఆసక్తికరంగా ఉంటుంది.
చెక్కతో చేసిన పీపాలనే Barrels అంటారు. వీటిలో నూనె ఒక్కటే కాదు. వైన్, బీరు మొదలైన ద్రవాలన్నీనిలువ ఉంచుతారు.
పీపాలలోని వైన్‌ను ఒకసారి చూశారు.
They got through the barrels of wine.
వాళ్ళు ఒక పీపా బీరును త్రాగివేశారు
They drank a barrel of beer.
ఆయిల్ పరిశ్రమలో 159 లీటర్ల నూనెను ఒక పీపానూనె అని లెక్క వేస్తారు.

In the oil industry, a barrel of oil is equal to 159 litres.
ఇలా ఈ ద్రవాలు కలిగి ఉన్నపాత్రలను లెక్కించడం ద్వారా వాటినే కొలమానాలుగా చేసేవారు.
Basin (బేసిన్) అనే వాడుక తెలుగులో కూడా ఉంది. వెడల్పాటి మూత గల్లి, గుండ్రంగా ఉండే పాత్ర ఇది.
A basin of oil.
వంటకాలను తయారుచేయడానికి కావలసిన నూనెను గాని, ఆ వంటకాలను గాని, దీనిలో నిలువ ఉంచుతారు.
తెలుగులో బాగా వాడుకలో మరో పదం Bottle అయితే పాశ్చాత్య దేశాలలో వైన్, బీర్ మొదలైన వాటిని bottles లోనే వాడుతుంటారు.
George uncorked another bottle of champagne and refilled their glasses.
John drank a whole bottle of wine.
అయితే జ్యూస్‌లు, సెంట్‌లు, after shave మొదలైనవి కూడా bottles పరంగానే వ్యవహరిస్తుంటారు.
Should I get you a two-litre bottle of lemonade?
She bought an expensive bottle of perfume in London.
He wants to purchase a bottle of aftershave.
కొన్ని పదార్థాలను Bowls తో లెక్కిస్తుంటారు.
అన్నం, పళ్ళు, పంచదార మొదలైనవే కాకుండా, సూప్, porridge లనుకూడా వాడుతుంటారు.
Oats అనే తృణ ధాన్యాలతో తయారైన oat-meal నే porridge అంటారు. దీనిని సాధారణంగా breakfast లో తీసుకొంటారు.
She kept a bowl of rice separately for the guests.
They need a bowl of sugar for the preparation of a sweet.
She eats a bowl of cereal every morning.
ఇక Box గూర్చి చెప్పనక్కర లేదు.
A box of matches అంటే అగ్గపెట్టే గదా!
He ate a whole box of chocolates, while others were watchingt the film.
They want a bucket of water అనే usage ఇక్కడ కూడా ఉంది.
They need a can of beans, a can of tune and a can of pine apple for the recipe.

మనం ఊరగాయలు పట్టినట్లే అమెరికన్‌లు తయారుచేసే ఒక వంటకానికి కావలసినవి ఇవన్నీ Tune అంటే ఒక రకమైన సముద్రపు చేప. ఇలా చేసి దీనిలో నిలువ ఉంచిన దానిని Canned Food అంటారు. అయితే బ్రిటిష్ వారు మాత్రం దీనిని Tinned Food అంటారు.

ఆహార పదార్థాను, ద్రవ పదార్థాలను నిలువ ఉంచే వాటిని Can అని అమెరికాలోపిలిస్తే, ఇంగ్లాండులో మాత్రం ఆహార పదార్థాలుంచే వాటిని Tins అని, ద్రవాలను ఉంచే వాటిని మాత్రం Cans అని అంటారు.

We drank a can of coke each.

I have drunk two cans of lemonade and I am still thirsty.

మనం పాల పాకెట్‌లు అన్నట్లే అక్కడ Milk cartons ఉంటాయి.

a carton of milk అంటారు.

అయితే, చిన్న పెట్టెలన్నీ పెట్టేటటువంటి పెద్ద సిగరెట్ డబ్బాను a carton of cigarettes అంటారు.

She was so thirsty that she drank
a carton of orange juice.

అలాగే, పెన్సిల్స్, వజ్రాలు పెట్టే వాటిని Case అంటారు.

I want a case of pencils.

ద్రవాలను నిలువ ఉంచే, చెక్కతో చేసిన ఒక రకమైన container ను Cask అంటారు.

a cask of wine.

a cask of water.

రవాణాకు ఉపయోగకరంగా, గాజు సీసాలు పెట్టే చెక్క పెట్టెను Crate అంటారు.

Here is a crate of empty bottles.

They gave an order for two crates of wine.

చివరగా, మనకు అవి సుపరిచితమైనది Cup.

ఏదైనా తయారుచేయాలంటే, two cups of flour and half a cup of butter కావాలంటారు.

సాయంత్రమయ్యే సరికి ఎవరికైనా కావలసినది a cup of tea.

56

# 'Ing''-Nouns

Leela sings songs.
Singing is one of her interests.
She belongs to a choir.
లీల పాటలు పాడుతుంది. ఆమెకు ఆసక్తిదాయకమైన వాటిలో పాడడం ఒకటి. పాడేవాళ్ళ జట్టులో ఆమె కూడా ఉంటుంది.

ఇక్కడ sing అనే క్రియకు, "ing" చేర్చగా, పాటలు పాడడం అనే Noun ఏర్పడింది. ఇలా verb కు అంటే దాని present tense form కు 'ing' చేర్చగా నామవాచకం ఏర్పడితే, వాటిని "ing'nouns" అని అంటారు. అలా ఏర్పడినవన్నీ కూడా ఆయా పనుల పేర్లన్న మాట.

ఇలా verb కు 'ing' చేర్చేటప్పుడు, మనం గుర్తుంచుకోవలసిన spelling rules కొన్ని ఉన్నాయి. కొన్ని క్రియలకు ప్రక్కన ing చేరిస్తే సరిపోతుంది.

eat + ing - eating
learn + ing - learning
fight - ing - fighting

అయితే, చివర "e" ఉన్న verbs కు ing చేర్చేటప్పుడు, ఆ "e" లోపిస్తుంది.

lose + ing - losing
make + ing - making

అలాగే, ఒకటే consonant (హల్లు) ఉన్న కొన్ని పదాలకు, చివర ఆ హల్లు మరొకటి చేర్చి తరువాత 'ing' కలుపుతారు.

Stop + ing - stopping
blot + ing - blotting

సరే, ఇవన్నీ ఇలా ఉంచుదాం. ఈ విధంగా ఏర్పడిన 'ing'-nouns లో కొన్ని సాధారణమైనవి.

అంటే eating, sleeping, drinking, playing, jumping మొదలైనవి.

అయితే ఇక్కడ మనం ముచ్చటించవలసిన ముఖ్య విషయమే మిటంటే, ఇలా ఏర్పడిన కొన్ని 'ing'-nouns వాటి మూలమైన verbs ను dominate చేస్తున్నాయి. అంటే,

అసలు ఆ verbs వాడకం తక్కువే. ఎటొచ్చీ ఈ నామ వాచకాలే విపరీతమైన ప్రాధాన్యతను సంతరించుకొన్నాయి. కొన్నిటిని చూద్దాం.

Angling అంటే గాలం వేసి చేపలు పట్టడం.

Angling is his favourite hobby.

దేనినైనా ఆశించి, ఒక పనిని చేయడానికి కూడా angling అని అంటారు.

Angling for praise is not good.

అవతలివారి పొగడ్తకోసం ఆశించి, ఏదైనా పనిచేయడం అంతా మంచిది కాదు.

అలాగే, Blakberry అనే ఒక రకమైన పళ్ళను ఏరుకోవడాన్ని blackberrying అంటారు. ఇది పాశ్చాత్య దేశాలలో ఎక్కువ. మన వైపు కూడా రేగుచెట్టు క్రింద ఉదయమే పళ్ళు ఏరుకొనే వాళ్ళు ఎంతో మంది ఉంటారు.

Shall we go blackberrying?

పడవలో షికారు పోవడాన్నే boating అంటారు.

They spend much time in boating.

ప్రస్తుతపు రోజుల్లో క్రికెట్ అంటే తెలియని వారు, bowling గూర్చి విననివారు చాలా తక్కువ మంది ఉంటారేమో.

The Indian captain opened the bowling.

అలాగే, తేలికగా ఉండే చిన్న బోట్‌ను canoe అంటారు. దీనిలో ప్రయాణం చేయడాన్నే canoeing అంటారు. Canoe అనే పదం noun కూడా గనుక. "ing" చేర్చినా, "e" అలాగే ఉంటుంది.

They often go canoeing in the evening.

His brother died in a canoeing accident.

పాశ్చాత్య దేశాలలో ఒక అలవాటుంది. సెలవులలో వారం ఎక్కువ దూరాలుప్రయాణించడానికి ఒక Truck లాంటి vehicle ను ఉపయోగిస్తారు. దీనిలోనే వంట చేసుకోవడానికి, పడుకోవడానికి ఏర్పాట్లుంటాయి. దీనికి ఇంజన్ ఉండదు. దీనిని ఒక కారుకు తగిలిస్తారు. దీనినే caravan అంటారు. ఇలా దీనిలో ప్రయాణించడాన్నే caravanning అంటారు.

Comping and caravanning attract people of all ages.

మనది ప్రజాస్వామ్య దేశం. ఎన్నికలలో అభ్యర్థులు ఓటరు దేవుళ్ళ చుట్టూ తిరుగుతూ, తమ వాగ్దాటితో వారిని ప్రసన్నం చేసుకొని, తమ పార్టీని గెలిపించుకోచూస్తారు. దీనినే electioneering అంటారు.

The MP's speech was dismissed by his opponents as crude electioneering.

57

## 'Ing"-Nouns-2

ఒక క్రియకు 'ing' చేర్చగా, అది నామవాచకంగా మారుతుందని, అది ఆ పని యొక్క పేరు అని మనం ఇదివరకే తెలుసుకొని ఉన్నాం.
ఇలా ఏర్పడిన కొన్ని Nouns వాటి మూలమైన verbs కన్నా ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్నాయి. వీటితో పోలిస్తే ఆ క్రియల వాడకం తక్కువే.
ఒకరకమైన క్రీడ ఉంది. ఒక చిన్న aircraft . దానిలో ఇంజన్ ఉండదు. కేవలం ఒక ఫ్రేమ్, రెండువైపులా రెక్కలుండి, అది గాలిలో ఎగురుతుంటే, సాహసికుడు ఆ ఫ్రేమును పట్టుకొని వేలాడుతూ ఉంటాడు. దీనినే...
hang-gliding అంటారు.
She has taken hang - gliding.
ఇటువంటిదే మరొకటి skiing. చెక్క, metal లేదా ప్లాస్టిక్‌తో చేసిన పొడవైన బద్దలువంటి వాటిని కాళ్ళకు బిగించుకొని, మంచుపై జారడాన్ని skiing అంటారు.
దీనిలో downhill skiing అని, cross-country skiing అనే రకాలున్నాయి.
They went skiing in France in March.
పర్వతారోహణ అంటే ఎంత మందికి ఆసక్తి. దానినే mountaineering అంటారు.
They went mountaineering last week.
It was a great mountaineering expendition.
మరో సాహస కృత్యముంది. విమానం నుండి పేరాచూట్ తగిలించుకొని క్రిందకు దూకడం.
దీనినే paragliding అంటారు.
When the aircraft was in trouble, the pilot went paragliding and saved himself.
దొంగతనాలు చాలా రకాలు. ఏదైనా షాప్‌నుండి కాని లేదా departmentl stores నుండి కాని, డబ్బులు చెల్లించకుండా, వస్తువులు తెచ్చేయడాన్ని లేదా దొంగతనం చేయడాన్ని shoplifting అంటారు.
He was charged with shoplifting.
She was formed for shoplifting,

Shoplifiting is a crime.
ఏదైనా క్రొత్త ప్రదేశానికి వెళ్ళి, అక్కడ ఉన్న భవంతులు, కట్టడాలు చూడడం, అలాగే వేరేవేరు ప్రదేశాలలోని విశేషాలను చూడడం అంటూ చాలా మందికి మహా ఇష్టం. మనస్సును అహ్లాద పరిచే వాటిలో ఇదొకటి. దీనినే sightseeing అంటారు.
ఇద్దరు కలిసి మాట్లాడుకొంటుంటే, తామేం ప్రదేశాలు చూశారో, ఏయేప్రదేశాలు చూడడానికి టైము దొరకలేదో చెప్పుకొంటారు.
I would like to go sightseeing
You went to Europe last week. Did you have a chance to do any sightseeing there?
Some people like to lie on the beach, But I prefer sightseeing.
We spent several days sightseeing in London.
My brother did a bit of sightseeing in Paris.
But there was no time to go sightseeing in Rome.
ఇప్పుడు మరికొన్ని ఆటల గురించి తెలుసుకొందా.
పాదం సైజులో ఉండి, ముందు భాగంలోను, వెనుక భాగంలోను చక్రాలు కలిగి ఉన్న చెక్కముక్కను skateboard అంటారు. దీనిని ఒక కాలికి కట్టుకొని, మరొక కాలుతో నేలపై బలంగా తోసుకుపోతుంటే, తారు రోడ్డుపై అతివేగంగా వెళ్ళవచ్చు. దీనినే skateboarding అంటారు.
Swimming లో చాలా రకాలున్నాయి. దీనిలో ఒక రకం, తల కూడా పూర్తిగా నీటిలో ఉంచి చేసేమునుగీత, మరి వీళ్ళకు గాలి అందేదెలా? అందుకనే ఒక గొట్టాన్ని నోటిలో ఉంచుకొని రెండవ కొనను నీటి మట్టానికి పైన ఉండేలా చూసుకొని ఈదుతుంటారు. దీనినే snorkelling అంటారు.
They went snorkelling along the great Barrier Reef.
ఇక మరో రకమైన ఆట ఉంది. ఇది కూడా ఒక రకమైన ఈదడమే. అయితే దీనిలో అలలతో పాటే పైకి తేలుతూ, ఆ నురగతో పాటే వెళ్ళడం. అదే surfing.
If the waves are big enough, we'll go surfing.
They go surfing every weekend.
ప్రస్తుత ప్రపంచంలో కంప్యూటర్ అనేది చాలా మందికి అలవాటుగా మారింది. ఏ చిన్న సమాచారం కావాలనుకొన్నా Internet లోనికి వెళ్ళడం సర్వసాధారణమైపోయింది. దీనిని కూడా surfing అనే అంటారు.
I was surfing the net looking for information on Indian Music.
మంచి శరీర సౌష్టవం కోసం, ఎవరైనా చేసేది weightlifting.
కొద్ది మందికి ఏవీ కొనే ఉద్దేశం లేకపోయినా, అలా బజారులో షోకేసుల్లో పెట్టిన వస్తువులను చూసుకొంటూ పోతారు. దీనినే Window shopping అంటారు.

58

# 'Ing''-Nouns -3

Verb నకు 'ing' చేర్చడం వలన ఏర్పడే Nouns గూర్చి మనం ఇంతకు ముందు చర్చించుకొన్నాం. అవేగాక, ఈ రకంగా ఏర్పడిన మరికొన్ని పదాలున్నాయి. ఒక పనిలేదా విధానం వలన వచ్చే ఫలితాలను ఈ Nouns సూచిస్తాయి. ఒకోసారి ఒక ప్రత్యేక సంఘటనను కూడా తెలియజేయవచ్చు.

మనం చెప్పుకోబోయే వాటిలో విశేషమేమంటే, ఈ ఏర్పడిన Noun యొక్క అర్థం ప్రత్యేకంగా ఉండి, కొన్ని సందర్భాలలో మాత్రమే ఉపయోగిస్తారు. వాటిలో కొన్నిటిని మనమిప్పుడు ముచ్చటించుకొందాం.

ప్రతి పనికి ఒక ప్రారంభం, ప్రతి ఘటనకు ప్రథమార్థం ఉండనే ఉంటాయి. అదే Beginning అంటే. We are going to London at the beginning of June.

She has been working there since the beginning of last summer.

క్రిందటి వేసవి నుండి ఆమె అక్కడ పనిచేస్తూనే వుంది.

The birth of their first child marked the beginning of a new era in their married life.

వారి ప్రథమ సంతానం, వారి దాంపత్య జీవితంలో ఒక క్రొత్త అధ్యాయానికి నాంది పలికింది.

I have read the whole book from beginning to end and still can't understand.

మొదటి నుండి చివర వరకు చదివినా, ఒక్క ముక్క అర్థం కాలేదు.

ఒకో ఉద్యోగం మొదట్లో బాగున్నా, తరువాత బోర్ కొడుతుంది.

I enjoyed my job in the beginning but I'm bored with it now.

ఏదైనా భవంతిని చూడగానే building అనే పదం టక్కున వచ్చేస్తుంది. అసలది build అనే క్రియ నుండి వచ్చిన విషయమే గుర్తుకురాదు.

The once empty site was now covered with buildings.

ఒకప్పుడు ఖాళీ స్థలం నేడు భవంతులతో నిండిపోయింది సుమా!

Houses and churches are buildings.
The World Trade Centre is now one of the world's tallest buildings.
Building is a sweet improvising.
అలాగే పిల్లలు బొమ్మలు వేసుకోవడాన్నే Drawing అంటారు. చాలా మందికి pencil drawing బాగా వస్తుంది. అయితే కొద్ది మంది charcoal drawing అంటే బొగ్గుతో బొమ్మలు గీయడంలో సిద్ధహస్తులు.
It is a drawing of a yacht. (పడవ బొమ్మ)
I am not very good at drawing.
Raja Kumar is fond of drawing.
Bharath is interested in Mechanical drawing.
శాస్త్రవేత్తలు రీసెర్చి చేసి ఎన్నో క్రొత్త విషయాలు కనిపెడు తుంటారు. అలా కనిపెట్టబడినవే. Findings.
The findings of the commission will be published today.
పిల్లల సంరక్షణపై ఆ కమిటి కనుగొన్నవన్నీ త్వరలో ప్రచురించ బడనున్నవి.
అలాగే hear అంటే వినడం అని అందరకు తెలుసు. కాని దానికే ing చేర్చగా ఏర్పడ్డ hearing అనే noun కు మాత్రమే ప్రత్యేకమైన అర్థాలున్నాయి.
ఒక కోర్టులో, జడ్జి ముందు వినిపించే వాదోపవాదాలు Hearing అనబడతాయి.
Court hearing.
disciplinary hearing.
అలాగే, ఒక వ్యక్తి ఎటువంటి వాడైనా, అతని అభిప్రాయాలెటు వంటివైనా, తన వాదనను విన్పించే అధికారముంది అతనికి.
His views may be unfashionable but he deserves a hearing.
అటువంటి అవకాశాన్నే fair hearing అంటారు.
He got a fair hearing.
They gave her a fair hearing.
అదే విధంగా, Hearing కు మరో అర్థం ఉంది.
బాగా వినగలిగే శక్తి లేదా వినికిడి శక్తి అంటే అదే.
He is getting old and his hearing isn't very good.
Ramayya's hearing is getting worse.
'ఒకరు వింటుండగా' అనే అర్థంలో కూడా ఈ hearing అనే పదాన్ని వాడుతారు.
It is within somebody's hearing.
She shouldn't have said such things in your hearing.
నీవు వింటుండగా, అంటే నీవు అక్కడ ఉండగానే, ఆమె అలా అని ఉండాల్సింది

కాదు.

Don't talk about it in her hearing.

అలాగే, కోర్టులో వాదనలు గూర్చి కొన్ని వాక్యాలు చూద్దాం.

Disciplinary hearing will examine charges against them.

I think we should give him a fair hearing.

She felt that her proposal hadn't been given a fair hearing.

# 59

## 'Ing"-Nouns- 4

క్రియా రూపాలకు 'ing' చేర్చడం వలన, అవి నామ వాచకాలవు తాయని మనం తెలుసుకొన్నాం. ఆ రకంగా ఏర్పడిన "ingNOUNS" కొన్ని పదాలు, క్రియలకు భిన్నమైన అర్థాలలో ఉపయోగపడతాయి. ఈ క్రింది పదాలు, అటువంటి వాటిలో కొన్ని మాత్రమే.

| | | |
|---|---|---|
| Meaning | saying | suffering |
| Meeting | setting | thriving |
| Offering | showing | warning |
| painting | sitting | |

వీటిని ఎలా ఉపయోగించవచ్చో, ఇప్పుడుచూద్దాం. Meaning అంటే అర్థమనే భావనలో సాధారణంగా వాడతారు.

What's the meaning of this word?

One word can have several meanings.

అయితే, ఒక్కొక్కరు మాట్లాడే దానిలో గూడార్థం ఉండవచ్చు. ఒక నవల వ్రాయటంలో అంతరార్థం వేరే ఉండవచ్చు.

I don't quite get your meaning.

His novels often have a hidden meaning.

"అదేమిటి, అలా చూస్తున్నావు? ఆ చూపుఏదో కోపాన్ని సూచిస్తుందే?"

Your look is full of meaning.

ఒకోసారి, "ఎందుకిలా చేసావు, దీనర్థం ఏమిటి?" అని నిలదీస్తుంటారు.

What's the meaning of this? I explicitly told you not to leave the room.

'మనం జీవించే దానికి ఒక కారణం ఉండాలి' అని అనుకొనే వారు కొద్దిమంది. 'తాను అనుకొన్నది పొందలేకపోతే జీవించి అర్థం లేదు' అనుకొనేవారు మరికొందరు.

He says his life has lost its meaning since his wife died.

When Sunitha failed to get the first rank. she thought that her life

seemed to have lost all meaning
అక్కడ ఫాక్టరీ పెట్టడం, ఎంత మంది జీవితాలకో కొత్త మలుపు నిచ్చింది.
It gave new meaning to their lives.
ఇక meeting ను గూర్చి తెలియనివారుండరు. మనం నిత్యము దానిని ఎన్నో రకాలుగా వాడుతునే ఉంటాము.
We attended a meeting.
The meeting was held in Assembly hall.
The students union would like to have a meeting to select their representative. Mr. Rao, ex-president chaired the meeting.
ఇకపోతే, భగవంతునికి సమర్పించే దానిని offering అంటారు.
These sacrifices are essentially offerings to the gods.
అంతేకాదు - జనం వినియోగించుకోవడానికో, చదవడానికో తయారు చేయడం కూడా offering అనే అనబడుతుంది.
This is the latest offering from an Indian.
ఇళ్ళల్లో పెయింటింగ్స్ తగిలించుకోవడం అందరికీ ఇష్టమే.
రవివర్మ పెయింటింగ్స్ అంటే ముచ్చటపడని వారుండరు.
I'd like to hang a painting here.
I've always admired Ravi Varma's paintings.
Here is a collection of paintings by Mohan.
This place is famous for cave paintings
జనాల నోటిలో నానేవే, క్రమంగా నానుడిలవుతాయి. అవే Sayings.
As the saying goes, "Don't count your chickens. before they are hatched."
ఇక setting విషయానికొస్తే, ఒక అవసరానికి తగినట్టుగా అక్కడుండే వాతావరణం, సామాగ్రి వగైరా...
వేరువేరు పరిసరాల్లో, మనుషులు వేరువేరుగా ప్రవర్తిస్తారు.
People used to behave differently in different social settings.
క్రిస్మస్ జరుపుకోవడానికి అనువైన setting.
It was the perfect setting for a wonderful christmas.
అంతే కాదు. బంగారపు ఆభరణాలపై రాళ్ళు పొదుగుతారు కదా! దానిని కూడా setting అనే అంటారు.
'There's a ruby in a heavy gold setting.
అలాగే, ఒక వ్యక్తి కాని, పార్టీకాని ఎంత బాగా లేక ఎంత చెడ్డగా పనిచేస్తున్నాయో,

అందరికీ తెలిసేటట్లు చేయడమే showing అంటే.
We hope the strong showing of our party in the elections.
On last week's showing, the team is unlikely to win today.
అలాంటిదే మరో పదం sitting, కోర్టు గాని, పార్లమెంట్ కాని ఒక నిర్ణయం తీసుకోవడం కొరకు, సమయం వెచ్చించడాన్ని sitting అంటారు.
అలాగే పెళ్ళిళ్ళలో గాని, ఫంక్షన్‌లలో గాని ఒక పంక్తికి భోజనాలు పూర్తిచేయడానికి పట్టే సమయం కూడా, A hundred people can be served at one sitting.
I read the book in one sitting. ఇకపోతే, శారీరక, మానసిక బాధలనే suffering అంటారు.
Death finally brought an end to her suffering.
ఆమె పడే బాధనుండి ఆమెను, మృత్యువే విముక్తి చేసింది.
War always causes widespread human suffering.
అలాగే, అటుపోటులు తట్టుకొంటూ క్రమంగా ముందుకు పోవడాన్ని thriving అంటారు. a thriving city.
ఇక warning అంటే తెలియని వారుండరు.
Doctors issued a warning against eating any fish caught in the rive.
He gave her a fair warning.
The authorities gave the people adequate warning of the cyclone.
అధికారులు ప్రజలకు ముందుగానే తుఫాను హెచ్చరికలు జారీచేసారు.

**60**

# Feeling

Verb యొక్క present tense రూపానికి 'ing' చేరడం వలన, అది NOUN (నామవాచకం)గా ఉపయోగపడుతుందని మనం తెలుసుకొన్నాం. వాటిలో భాగంగా feel అనే క్రియకు 'ing' చేర్చగా ఏర్పడ్డ 'feeling' అనే 'ing'NOUN' ను గూర్చి మనం కాస్త ముచ్చటించుకొందాం.

నిజానికి, ఈ పదం విషయంలో జరిగేమంటే feel అనే క్రయ వాడకానికి, దీనికీ తేడా ఉంది. అంతేకాదు feeling అనే పదం ఎంతో ప్రత్యేకతను సంతరించుకొంది. ఎన్నో రకాలుగా దీనిని ఉపయోగిస్తారు.

ఇద్దరు ఫ్రెండ్స్ కొద్దికాలం ఒకరికి దూరంగా మరొకరు ఉండాల్సి వస్తే, ఆ బాధచెప్పనలవి కాదు. అది ఇద్దరిలోనూ ఉంటుంది.

Madhu: I've to go to city to continue my studies for two years. I'm going to miss you.

Mohan: The feeling is mutual.

ఒకోసారి, ఇతరుల ప్రవర్తన వలన మనం ఎంతో వేదన పడుతుంటాం. ఆ బాధను అర్థం చేసుకొనే స్నేహితుడుంటే, అది ఎంతో ఓదార్పునిస్తుంది.

Meena: I really resent the way he treated me.

Madhu: I know the feeling.

లీలకు తన మనోభావాలను వ్యక్తం చేయడం ఇష్టం ఉండదు.

Leela hates talking about her feeling.

ఒకోసారి, సంభాషణలో మనం పొరపాటుగా ఏమైనా మాట్లాడితే, అది అవతలి వారిని గాయపరచవచ్చు. దానిని గ్రహించి, మనం, అలాంటి ఉద్దేశ్యంతో మాట్లాడలేదని చెప్పడం చాలా సభ్యతగా ఉంటుంది.

I didn't mean to hurt your feelings.

Don't think otherwise.

ఒకో విషయంపై మాట్లాడేటప్పుడు కొద్దిమంది, ఎంతో భావోద్వేగతతో, ఎమోషనల్‌గా

మాట్లాడతారు. స్వంత ఇళ్ళులేని వారి దుస్థితిపై విజయ ఎంతో ఆవేశంగా ఉపన్యసించింది.
Vijaya spoke with feeling about the plight of the homeless.
సంగీతం ఆలపించినా వాయిద్యాలు ఉపయోగించినా, పూర్తిగా మనసు దానిపై పెట్టి, దానిలో లీనమైతేనే దాని ప్రభావం అప్రతిహతంగా వుంటుంది.
Hari Prasad plays the flute with great feeling.
కొద్దిమంది ప్రకృతిలో పులకించిపోతారు. రంగులు వారిలో రకరకాలు స్పందనలు కలుగజేస్తాయ.
Savithri has a wonderful feeling for colour.
ప్రకృతి అందానికి పరవశించని వారిని, స్పందించడం తెలియని వారని అంటుంటారు.
You have no feeling for the beauty of nature.
ఒక్కోసన్నివేశం కొద్దిమందిలో ఆసక్తిని రేపితే మరికొందరిలో విచారాన్ని కలుగజేస్తుంది. ఒకోసారి మనకి విచిత్రమైన భావాలు కలుగుతాయి. కొద్దిమందికి ఒంటరైనట్లుగా అన్పిస్తే, మరికొద్దిమందికి ఎవరో తమను వెంటాడుతున్న భావన కలుగుతుంది.
I've a feeling we're being followed.
She had a feeling of excitement on seeing this.
He has a feeling of sadness.
ఇతరుల బాధను అర్థం చేసుకోని వారిని కఠినాత్ములని అంటారు.
Giri has no feeling for the sufferings of others. He is hardhearted.
కొద్దిమంది విడిపోయినా కూడా, మనసులో ప్రేమ అలాగే ఉంటుంది.
Saritha still has a lot of feeling for Dinesh.
కొన్ని సమయాలలో, ఒక పనిచేయాలా వద్దా అనే దానిపై చాలా సందిగ్ధంలో పడతాం. సరళ కూడా అటువంటి పరిస్థితిలో ఉంది. చేస్తున్న ఉద్యోగం వదిలిపెట్టాలా, వద్దా అనే మీమాంసలో పడింది.
Sarala had mixed feelings about giving up her job.
కొన్ని సమయాలలో ఇతరుల పట్ల వ్యతిరేకత పుడుతుంది.
There was a lot of bad feelings between the two groups of students.
కొన్నిటి పట్ల మన అభిప్రాయాన్ని లేదా వ్యతిరేకతను చెప్పడం అవసరపడుతుంది.
I don't have any strong feelings about it one way or the other.
I got the feeling that he didn't like me.
I had the nasty feeling that we were los2t.
ఇవన్నీ వ్యక్తిగతమైతే. జనాభిప్రాయం తెలియజేయాలంటే feeling అనే పదం బాగా ఉపయోగపడుతుంది.

There seems to be a general feeling that the elections willbe in june.
The general feeling of the meeting was against the decision.
Public feeling is being ignored by the governments.
ఇకపోతే, స్పర్శజ్ఞానాన్ని తెలియజేయడానికి కూడా feeling అనే వాడుతారు.
He lost all feeling in his toes.
'Coin diver' అనే కథ అందరికీ ఎందుకు నచ్చుతుందంటే, దానిలోని పాత్ర లన్నీ సహజ భావాలను ప్రతిఫలిస్తాయి.
The characters have normal feelings of love, devotion, joy, sorrow, harted and jealousy.
దయ, సానుభూతి మొదలైనవి tender feelings అయితే, కోపం, ఆవేశం మొదలైనవి strong feelings గా కవులు వర్ణిస్తారు.
అంతేకాకుండా, మన వ్యక్తిగత అభిప్రాయాలను (personal feelings) ఎప్పుడో ఒకప్పుడు అందరూ తెలియజేసేవారే.
ఏదైనా కొనడంలో అభిప్రాయం తెలియజేసేది ఒకరైతే, ఆలస్యం చేయకుండా ఏదో ఒక చర్య చేపట్టాలని సూచించేది మరొకరు.
My own feeling is that we should buy the cheaper one.
Her feeling is that we had better act quickly or it will be too late.

61

# వీటిని లెక్కించలేం Uncount Nouns

నామవాచకం అనగానే ఏదో ఒక దాని పేరని ఎవరికైనా అర్థం అవుతుంది. అది జీవి కావచ్చు, వస్తువు కావచ్చు. ఊరు కావచ్చు లేదా పేరు కావచ్చు లేదా గుణాలు, లక్షణాలు కావచ్చు. అయితే వీటిలోకొన్నింటిని లెక్కించగలం. అంటే అవి ఎన్నో మనం చెప్పవచ్చునన్నమాట.

There is a boy in the street.

There are thirty boys in the class.

అంటే, మొదటి వాక్యంలో నామవాచకం ఏక వచనంలో అంటే singular number లో ఉన్నది. అదే రెండవ వాక్యంలో అది బహు వచనంలో - అంటే plural number లో ఉన్నది. కాని కొన్ని వాక్యాలు అలా కావు.

Electricity is potentially dangerous. Courtesy costs nothing.

పై వాక్యాలలో electricity, courtesy లను మనం ఏక వచనంలోనే ఉపయోగిస్తాం. బహు వచనాలలో వాడం.

ఇటువంటి వాటినే uncount nouns అంటారు.

వీటిలో మనం గుర్తుంచుకోవలసిన మరో విషయం ఏమంటే, verb అనేది subject ను బట్టి ఉంటుంది. కనుక ఈ వాక్యాలలో verb కూడా ఏకవచనంలో వాడబడడం గమనించవచ్చు. 'is', 'costs' అనేవి ఏక వచనాన్నే తెలియ జేస్తాయి గదా!

ఇక, ఇటువంటి Nouns గూర్చి చెప్పుకోవాలంటే, మనం మొదట రాజ్యాంగపరమైన వాటివైపు దృష్టి సారించాలి. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, న్యాయము, శ్రమ మొదలైన పదాలన్నీ ఇలా ఉపయోగింపబడేవే.

They believed that local democracy was essential to good government.

The military government promised to restore democracy with in one year.

మంచి ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం అవసరమని వారు నమ్మారు. సంవత్సరంలోపు పునరుద్ధరిస్తానని మిలిటరీ ప్రభుత్వం వాగ్దానం చేసింది.

They are fighting to gain their freedom from foreign rule.

Children are allowed much more freedom these dayss.

పరాయి పాలననుండి స్వేచ్ఛ కావాలని ఒకచోట పోరాడుతుంటే, పిల్లలకు అతి స్వేచ్ఛ ఇవ్వబడుతుంది, ప్రస్తుత రోజుల్లో

They are demanding for their rights and justice.

Justice delayed is justice denied.

న్యాయం ఎప్పటికప్పుడు అమలు జరుగుతూ ఉండాలి. ఆలస్యంగా న్యాయం లభించినా, అది జరగనట్లే లెక్క.

Liberty గూర్చి ఎంత బాగా వివరించారో!

Liberty is not licence.

Liberty cannot exist without discipline.

ఇక గుణగణాలు, భావావేశాల విషయానికొస్తే అవన్నీ కూడా uncount nouns గానే పరిగణింపబడతాయి.

ప్రేమ గూర్చి ఎన్నో చెప్తారు. ప్రేమ గుడ్డిదని, తొలి చూపులోనే ప్రేమ అని, అది అన్నిటిని జయిస్తుందని, ప్రేమతో, ఇష్టంతో చేస్తే ఏ పనైనా తేలికవుతుందని అంటుంటారు.

Love is blind.

It was love at first sight.

Love conquers all things.

Labour is light, where love does pay. ---

Love makes all hard hearts gentle.

Love lightens labour and sweetens sorrow.

అలాగే మనిషికి శీలమే ప్రధానమని, అదే విధిని నిర్ణయిస్తుందని చెప్తారు.

Character is destiny.

Character is fate.

Character is a priceless possession.

కోపం, ఆవేశం మంచిది కాదని, అది లేనివాడే మంచివాడని అంటారు.

Anger punishes itself.

Anger dies quickly with a goodman.

అలాగే, speech is silver and silence is gold అని మీరు వినే ఉంటారు.

అదే విధంగా అందం, ఒంటరితనం, విచారం, పేదరికం, మృత్యువు మొదలైన

పదాలన్నీ ఈ కోవలోనికే వస్తాయి.
Beauty is but skin deep.
Solitude is the mother of wisdom.
Sorrow is always dry.
Poverty is not a sin.
Poverty breeds strife.
Death is the grand leveller.
Death lays its icy hands on kings too.
అలాగే యవ్వనము, వృద్ధాప్యము కూడా అటువంటివే.
Old age is a heavy burden.
అంతే కాకుండా మరికొన్ని పదాలు కూడా uncount nounsగా పరిగణింప బడుతున్నాయి.

| | | | |
|---|---|---|---|
| evil | success | luck | sleep |
| existence | failure | magic | strength |
| experience | | | |

ఈ పదాలు ఏకవచనంలో ఉన్నాయనడానికి ఒకటే గుర్తు ఆ వాక్యంలో వాడబడే verb ఒకవేళ 'be form' అయినట్లయితే 'is' ఉంటుంది లేదా 'main verb' గనుక అయితే, ఆ క్రియారూపానికి "s" గాని "es" కాని వచ్చి చేరుతుంది.
నిత్యజీవితంలో వాడే మరికొన్ని ఉదాహరణలు చూద్దామా..
Nature does nothing in vain.
Nature is the true law.
ప్రకృతిలో వృధా అయ్యేదేమీ లేదు, అదే నిజమైన చట్టం.
Mercy surpasses justice.
న్యాయానికి కూడా అతీతమైనది కరుణ.
Truth ever triumphs.
సత్యం ఏనాటికైనా విజయం సాధిస్తుంది.
We're going to have a picnic, if weather is good enough.
అయితే, కొన్ని పదాలున్నాయి. అవి మిగిలిన భాషలలో countbale గా చెలామణి అయినా, ఇంగ్లీషులో మాత్రం uncount Nouns గానే ఉపయోగిస్తారు.
hair, advice, furniture, money, research, spaghetti, traffic, progress మొదలైన పదాలన్ని అటువంటివే.

62

## Uncount Nouns -2

మనం నామ వాచకాలలో లెక్కింపబడని వాటిని గూర్చి చర్చించుకొంటున్నాం. అంటే, వీటిని ఇన్ని అని చెప్పలేం. కనుక వీటిని ఏకవచనంలోనే ప్రయోగించాలి. అయితే కొన్ని పదాలు మనలను తికమక పెడుతుంటాయి. ఎలాగంటే ఆ పదాల చివర 's' ఉంటుంది. కాని అవి plural nouns కావు.

వీటిని మూడు విభాగాలుగా మనం పరిగణించవచ్చు. మొదటివి శాస్త్రాలకు సంబంధించినవి. వాటిని కాస్త ముచ్చటించుకొందాం.

ఒక సంఘంలో కాని, పరిశ్రమలో కాని డబ్బు ఎలా, వేటివేటికి ఖర్చు అవుతున్నదో తెలియపరచే ఆర్థిక శాస్త్రమైన economics ఈ కోవలోనికి చెందినదే.

He studied economics and politics at Yale.

ప్రస్తుత రోజుల్లో Electronics అంటే తెలియని వారెవరూ ఉండరు.

టి.వి. కంప్యూటర్ మొదలైనవన్నీ నడిచేవి ఈ శాస్త్రం ఆధారంగానే.

Electronics is my favourite subject.

ఒకతరం నుండి, మరొక తరానికి ఏ లక్షణాలు, ఎలా సంక్రమిస్తాయో తెలియజేసే శాస్త్రమే Genetics.

అలాగే, ఒక భాషను గురంచి అధ్యయనమే Linguistics.

ఎంతో requirement ఉండి, ఎంతోమంది మనుష్యులతో నిండి ఉన్న సంస్థను నడపడం అనేది చాలా క్లిష్టమైన పని అటువంటి దానిని నిర్విఘ్నంగా ప్లాన్ చేసి, నడపగల practical organisation Logistics అంటారు.

We need to look at the logistics of the whole aid operation to the flood victims.

The logistics of moving the company to a new building is nearly very difficult.

ఇకపోతే Mathematics అంటే తెలియని వారెవరు ఉండరు.

Many students are afraid of Mathematics.

యంత్రాలు, వాటి కదలిక, వాటిని కదిలించే శక్తి మొదలైన వాటి గురించిన శాస్త్రాన్నే Mechanics అంటారు.
The students are learning basic mechanics.
ఇక మరో శాస్త్రముంది. పిల్లలు పుట్టడంపై చేసే ప్రత్యేక అధ్యయనమిది. దీనినే Obstretrics అంటారు.
అలాగే కాంతి, ఉష్ణము, ధ్వని మొదలైన వాటి గురించి భౌతిక శాస్త్రమే Physics.
According to many, physics is a tough subject.
ఏదైనా సమాచారాన్ని, తత్సంబంధిత సంఖ్యలను, గ్రాపులద్వారా లేదా బొమ్మల ద్వారా తెలియజేసేదే Statistics.
ఇవేగాక, కళాసౌందర్యానికి సంబంధించిన మరో శాస్త్రముంది. అదే Aesthetics. .దీనినే అమెరికన్ ఇంగ్లీషులో Esthetics అని కూడా వ్రాస్తారు.
ఇవిగాక గాలి, పైకెగరడం మొదలైన వాటి గూర్చిన అధ్యయనాలు కూడా ఉన్నాయి. మనలో ఉండే గుండె, ఊపిరితిత్తులను దృఢపరచడానికి చేసే exercises ను Aerobics అంటారు. ఈ రకమైన వ్యాయామం చేసేటప్పుడు, ప్రక్కనే మ్యూజిక్ కూడా ఏర్పాటు చేయబడుతుంది.
She goes to aerobics twice a week.
గాలిలో విమానం చేసే విన్యాసాలనే Aerobatics అంటారు. అలాగే గాలిలో కదలికలను, ఎలా కదులుతున్నాయో చేసే అధ్యయనాన్ని Aerodynamics అంటారు. ఇక విమానాల నిర్మాణము, అవి గాలిలో ఎగిరేలా చేసే ప్రక్రియను గూర్చిన అధ్యయనమే Aeronautics.
ఇక, "S" చివర వచ్చే పదాల మరో విభాగం ఆటలను గూర్చి ఉంటాయి.
Billards ఆట పేరు వినే ఉంటారు. ఒక పెద్ద టేబిల్‌పై, ఆకుపచ్చని టేబిల్ క్లాత్ పరచబడి, దానిపై ఉన్న రంగురంగుల బంతులను, ఒక పొడవైన stickతో ఆ టేబిల్ కంతల్లోనికి, ఒక క్రమ పద్ధతిలో పంపడమే ఈ ఆట. దీనిలో ఉపయోగించే pole ను cue అంటారు.
They are interested in billards.
అలాగే Bowls అనే ఆట ఉంది. బయట పచ్చిక బయలులో గాని, లేదా లోపల ప్రత్యేకంగా తయారుచేసిన గ్రౌండ్‌లో గాని, ఆటగాళ్ళ ఒకపెద్ద నలుపు బంతిని, తెల్ల బంతిని దగ్గరగా తీసుకురావడమే ఈ ఆటలోని ముఖ్యమైనది.
BOWLS is one of the most popular sports in Britain.
పేకాటను Cards అంటారు గదా.
He's never been very good at cards.
She won Rs.300 at cards.

Shall we have a game of cards?
మరో ఆట ఉంది. ఒక గుండ్రంగా ఉన్న బోర్డుపైకి, చిన్న చిన్న బాణాల వంటి వాటిని విసిరి, అవి కావలసిన స్థలంలో గుచ్చుకొనేలా చేయడమే ఈ ఆట. ఆ విసరే బాణాన్నే dart అంటారు గనుక, ఈ ఆట పేరు Darts.
He participated in a darts tounament.
అలాగే, తెలుపు నలుపు గడులపై పన్నెండు పావులను కదుపుతూ, ఇద్దరు ఆడే ఆటనే Draughts అంటారు.
ఆసియా దేశాల్లో బాగా ప్రాచుర్యం పొందిన మరొక ఆట ఉంది. దీనిలో చెక్కతో గాని, ప్లాస్టిక్‌తో గాని తయారైన ప్రత్యేక ఆకారంలోని బొమ్మలు నిలబెట్టబడి ఉంటాయి. దూరం నుండి ఒక బంతిని నేలపై విసరడం ద్వారా వీటిని పడగొట్టే ఆటను Skittles అంటారు.
Skittles is an interesting game.
మరొక ఆసక్తికరమైన ఆట ఉంది. ఒక స్పూను వంటి చిన్న వస్తువును, ఒక వైపున దేనితోనైనా నొక్కి వదిలితే అది వెళ్ళి కాస్త దూరంలో ఉన్న కప్పులో పడాలి. ఈ ఆటనే Tiddly winks అంటారు.
ఇక "S" చివర వచ్చే, మరో విభాగానికి చెందిన పదాలు, అనేక వ్యాధులను సూచించేవి. "S" చివర ఉన్నా కూడా ఇవన్నీ ఏకవచన పదాలే.
మనిషిలో ఇన్‌సులిన్ లోపించడం వలన వచ్చే చెక్కర వ్యాధి Diabetes.
శరీరంపై తట్టు రావడం లేదా ఎర్రటి పొక్కులు రావడాన్నే 'చిన్నమ్మవారు' లేదా Measles అంటారు.
గొంతువద్ద వచ్చే గవద బిళ్లలను Mumps అంటారు. పిచ్చి కుక్క కరిస్తేవచ్చే వ్యాధి Rabies.
పోషకాహార లోపం వలన పిల్లలలో వచ్చే ఎముకలు కృశింపచేసే వ్యాధిని Rickets అంటారు.
అయితే ఇక్కడ మనం గుర్తుంచుకోవలసిన విషయం ఒకటుంది. శాస్త్రాలలో politics లాంటి పదాలను, అదే అర్థంలో ఉపయోగిస్తేనే ఏకవచనంలో ఉపయోగించాలి. కాని అదే ఒక వ్యక్తి యొక్క పని లేదా activities ను తెలియజేసేటట్లయితే మాత్రం plural number వస్తుంది.
His politics are extreme.
అంటే అతనివి తీవ్రవాద అభిప్రాయాలన్నమాట.
The economics of the project are very encouraging.

63

# Uncount Nouns - 3

## ఒకే ఒక్కటి

The sun was shining.
The atmosphere is very relaxed.
నామవాచకాలనేవి వస్తువుల పేర్లు. ఇవి ఒకటి ఉండవచ్చు లేదా ఎక్కువగానూ ఉండవచ్చు. ఒక్కటే ఉన్నట్లైతే singular number లేదా ఏక వచనంతో సూచించడం, ఎక్కువగా ఉండేటట్లయితే plural number వాడడం చేస్తూ ఉంటాం.
అయితే కొన్ని వస్తువులు అవి సృష్టిలో ఒకటి మాత్రమే ఉండేటట్లయితే, దానికి ఏక వచనం మాత్రమే ఉంటుంది. ఒకవేళ అలాకాక, ఒక రకమైన మిగిలిన వాటికి భిన్నంగా ఉంటూ, తమ ప్రత్యేకతను చాటుకొంటున్నా ఇక వాటికి ఏకవచనంలో ననే తెలియజేయాలి. అటువంటి నామవాచకాలనే Singular Nouns అంటారు.
పైన చెప్పిన వాక్యాలలో Sun, atmosphere అనేది ఒక్కటి మాత్రమే ఉంటాయి. కనుక ఈ రెండూ కూడా singular nouns అనే పిలువబడతాయి. అయితే వాటి ప్రత్యేకతను సూచించడం కొరకు, వాటి ముందు 'the' అనే determiner ను వాడడం జరిగింది.
ఇప్పుడు మరికొన్ని ఉదాహరణలు చూద్దాం.
గ్రౌండ్‌లో పెద్ద పెద్ద నెరలున్నాయ.
There were huge cracks in the ground.
చంద్రుడింకా మా కిటికీవైపు తొంగి చూడనే లేదు.
The moon had not yet reached my window.
టాంకులు మండడం వలన గాలిలో పొగ సుడి తిరుగుతుంది.
Burning tanks threw great spirals of smoke into the air.
అతనెప్పుడు గతాన్ని తలుచుకొంటూ, భవిష్యత్తు పట్ల భయపడుతూ ఉంటారు.
He's always thinking about the past and worrying about the future.

ఇందులో గ్రౌండ్, చంద్రుడు, గాలి, గతం, భవిష్యత్తు అన్ని ఒక్కొక్కటి మాత్రమే ఉన్నాయి

ఇవేకాకుండా మరో రకమైన singular nouns ఉంటాయి. వాటిలో కామన్‌గా ఉండే వస్తువులు, స్థలాల గురించి చెప్పినా, అవి చెప్పిన సందర్భాన్ని బట్టి అవి ఏదో ఒక దానిని మాత్రమే సూచిస్తాయి.

మీరు విశాఖపట్నంలో ఉన్నారనుకోండి. నేను యూనివర్శిటీలో పనిచేస్తున్నాను అని చెప్పారనుకోండి. దానర్థం మీరు ఆంధ్రా యూనివర్శిటీలో పనిచేస్తున్నట్లన్న మాట. క్రింది ఉదాహరణలు చూడండి.

I work at the university (Andhra University)

In many countries, the market is small numerically.

Their company looks good only because the competition looks bad.

You've all missed the point.

ఈ వాక్యాలలోని market, competition, point అనేవి ఆ సందర్భం తెలిసిన వారికి మాత్రమే అర్థమవుతాయి. అవి ముఖ్యంగా ఏవో ప్రత్యేకమైన వాటిని మాత్రమే సూచించడం వలన, వాటి ముందు "the" అనే determiner వాడబడి, singular number లో ఉన్నాయి.

ఇవి గాక, మరో రకం వాక్యాలుంటాయి. ఒక్కోసారి మనకు పనులెన్ని ఉన్నా, ఒకో సమయంలో ఒక్క పనిని మాత్రమే చేయగలం. అటువంటి సందర్భాలలో, వాటి ప్రత్యేకతను సూచించడానికి, ఆ పదానికి ముందు "a" అనే determiner ను ఉపయోగిస్తారు.

I went and had a wash.

Vinod gave it a try.

ఇక్కడ wash, try అనేవి singular nouns. వాటి ముందు 'a' వాడబడింది. ఇక్కడ మనం గమనించవలసిన మరో ముఖ్య విషయం ఏమంటే ఈ వాక్యప్రయోగంలో verb కు ఉండే అర్థం తక్కువ.

మొత్తం అర్థాన్ని అంతటిని ఆ singular noun మాత్రమే తెలియజేస్తూ ఉంటుంది. ఇందులో స్నానం చేయడం, ప్రయత్నం చేయడం అనే రెండు అర్థాలు అలా nouns నుండి వచ్చినవే.

ఇలాంటివే కొన్ని ఉదాహరణలు చూద్దాం.

She had a shower.

We were having a joke.

Venu gave a grain of sheer delight.

ఇదిలా ఉంటే, ఒకే verb తో వాడబడిన singular verb ఎంత ప్రాచుర్యాన్ని

పొందాయంటే, అవి చివరకు idioms గా మారిపోయాయి.
I'd like very much I have a voice in decision.
Is'nt it time we made a move?
have a voice, make a move అనే phrases బాగా వాడుకలో ఉన్నాయి.
మరో రకమైన వాక్యాలు చూద్దాం.
Decision making is an art.
ఈ వాక్యంలో is అనే auxiliary verb తరువాత object గా వచ్చిన 'art' అనే singular noun కు 'an' అనే determiner లింక్‌గా బాగా ఉపయోగపడింది.
ఇటువంటివే మరికొన్ని ....
The quickest way was by using the car.
It was a risk but he decided it had to be taken.
They were begining to find girl's visits rather a strain.
ఇంకో రకమైన వాక్య ప్రయోగంలో the వాడబడిన singular nouns తరువాత of తో ప్రారంభమయ్యే prepositional phrase వస్తుంది. అదెలాగంటే.
Cultivate the art of reading upside down.
ఇందులో art అనేది singular noun అయితే, of reading అనేది prepositional phrase అన్నమాట.
We want to reduce the risk of break down of our vehicles.
He collapsed under the stress of heavy work load.
ఇక మరో రకం వాక్యాలు చూడండి
There was a note of satisfaction in his voice.
Srinivas allowed his pace to slacken.
ఈ వాక్యాలన్నిటిలో కూడా వేరువేరు determiners వాడబడ్డాయి.
ఇక మరికొన్ని structures, ఒక ప్రత్యేక అర్థంలో వాడబడిన singular noun యొక్క set, కాలక్రమేణా idioms మారిపోయాయి.
What happens down there, is none of my business. It's a pity I can't get to him.

64

# Uncount Nouns -4
# Mass Nouns

మనం రెస్టారెంట్‌కు వెళ్ళి "three coffees అంటాము. అంటే మన అర్థం "Three cups of coffee" అని మాత్రమే. దీనిలో జరిగేదేమంటే అవతలి వ్యక్తి లేదా పారకుడు అర్థం చేసుకోగలడనే నమ్మకం ఉన్నట్లయితే "cups of" అనే quantifier ను ఉపయోగించము. కేవలం వాటియొక్క quantity ని తెలిజేస్తూ పోతాం. ఇందులో మరొకటుంది. నిజానికి coffee అనేది ఎంతో లెక్కించలేనటువంటి uncount noun దానిని 'మూడు కాఫీలు' అని చెప్పి countable nouns పరగణిస్తాం. ఇదిగో ఇటువంటి వాటినే Mass Nouns అంటారు.

ఈ Mass Nounsను రకరకాల తినుబండారాలకు కూడా ఉపయోగిస్తుంటాం. We spent two hours talking over coffee and biscuits in her study.

We stopped for a coffee at a small cafe.

ఇకపోతే uncount nouns అంటే మనం లెక్కించలేనివి గనుక వాటి చివర "S" రాదు. కాని ఇక్కడ, మనం నిత్య జీవితంలో ఉపయోగించడంలో వాటిని count nouns గా treat చేస్తుంటాం.

Cheese అంటే జున్ను. దీనిలో goat's cheese అని, cheddar cheese అని ఎన్నో రకాలుంటాయి. సాధారణంగా వీటి గురించి ప్రశ్నించడం ఇలా ఉండాలి.

Would you like a slice of cheese with your bread?

అయితే, జున్ను ముక్కలను, నిత్య జీవితంలో అమ్మడం, కొనడం చేస్తుంటారు. కనుక, వాటిని cheeses అనడం అలవాట యింది.

I am found of soft French Cheeses.

అలాగే cake ను, a picce of cake లేదా a slice of cake అనాలి. కాని ఆ ముక్కలను cakes అని వ్యవహరిస్తున్నారు.

Two potato cakes, please అని అడుగుతాం. కోకాకోలాను informal గా coke అంటారు.

అయితే వాడుకలో Can I have a diet coke?
అని అడగడమే సబబు.
అలాగే Juice అనేది ఏ దేశంలోనైనా చెలామణి అయ్యేదే.
మనం నిజంగా పద్ధతి ప్రకారం అడగాలంటే..
Two cartons of apple juice, please అనాలి.
కాని అంత ఓపికగా అడగలేం.
Two apple juice, please అని అడిగేస్తాం. అయితే వీటిలో రకాల గూర్చి చెప్పేటప్పుడు మాత్రం lemon juice, orange juice అని విడివిడిగా చెప్పకుండా juices అని అంటుంటాం.
ఆహారంలో వచ్చే మరొక పదార్థం salad.
వీటిలో ఎన్నో రకాలు డైనింగ్ టేబిల్ దగ్గర, వీటి గూర్చి countable గానే వ్యవహరిస్తారు.
Serve the risotto with a mixed salad.
Is cold meat and salad, Ok for lunch?
ఇందులో risotto అనేదొక ఇటాలియన్ వంటకం. Rice, vegetables, meat కలిపి ఉడకబెట్టి తయారుచేస్తారు దీనిని.
ఇక soup అంటే తెలియని వారెవరూ ఉండరు. సాధారణంగా, Would you like a bowl of soup? అని అడుగుతుంటారు.
A bowl of tomato soup, a bowl of chicken soup అని ఎన్నోన రకాలుంటాయి.
వీటిని బజారులో అమ్ముతుంటారు.
ఇంగ్లాండులో అయితే వీటిని tinned soups లేదా packet soups అంటారు.
అదే అమెరికాలో అయితే canned soups లేదా packaged soups అంటారు.
అలాగే milk, tea కూడా వీటికోవలోనికే వస్తాయి. పాలల్లో skimmed milk, pasteurized milk అనే వేరువేరు రకాలుంటాయి.
సాధారణంగా పాలను a glass of milk అని గాని లేదా a carton of milk అని గాని వ్యవహరిస్తుంటారు.
Do you take milk in your tea?
అదే విధంగా tea ని కూడా
I'd love a cup of tea, please.
Two teas, please.
How do you like your tea, strong or weak?
I'm not much of a tea drinker.

How about a nice cup of tea? That'll make you feel better.
ఇక curry అనేది పూర్తిగా మన దేశం యొక్క పదమే. మసాలాలు వేసి ఘాటుగా ఉండే curry ను, a hot curry అని, అవి కాస్త తక్కువగా ఉంటే a mild curry అని అంటారు.
Would you like some more curry?
ఇలా తినుబండారాలే కాక, మిగిలిన uncount nouns ఎన్నిటినో Mass Nouns గా వ్యవహరిస్తున్నారు.
Ribbon అంటే సన్నగా, పొడవుగా ఉండేది. ఇది paper లేదా plastic లేదా cloth ribbon. అయితే కొంత కాలతను ribbons అనడం ఆనవాయితీ అయింది. అలాగే soap అనేది కూడా uncountable noun.
సాధారణంగా వీటిని a bar of soap అని గాని piece of soap అని గాని అనాలి. కాని మనం She bought me box of prettily coloured soaps అని అనేస్తున్నాం.
అదే విధంగా paint అనేది మరొకటి.
The wall needs another coat of paint.
There were so many paints to choose.
అంటే ఎన్నో రకాలను మనం ఉదహరిస్తున్నామన్నమాట.
Oil paints, water colours అని కలిపి అనేస్తుంటాం. ఇక ఆయిల్ అనేది మరొకటి. దీనిలో రకాల గూర్చి ఆయిల్స్ అని చెప్తే, అవి రకరకాల నూనెల గూర్చి చెప్పడం జరుగుతుంది.
Plastics అనేవి మరొక ఉదాహరణ. ఇది కూడా వీటిలోని రకాలను తెలియజేస్తాయి.

65

# Plural Nouns - 1

Goods అంటే వస్తువులు - కాని good అంటే వస్తువు కాదు. ఏదైనా నామ వాచకానకి 'ఎస్' చేర్చడం వల్ల, అంతకుముందు ఏకవచనంలో ఉన్నది కాస్తా బహువచనంగా మారుతుంది. ఇది సాధాణ ప్రక్రియ. కాని కొన్ని పదాల విషయంలో అలా జరగదు. అంటే కొన్ని పదాల చివర 'S' చేరడం వలన, ఒక ప్రత్యేక అర్థం వస్తుంది. ఆ పదాన్ని Plural number లో వ్యవహరంచినా, దానికి ఏక వచన రూపం సాధారణంగా ఉండదు.

Goods train అనేది మన నిత్య జీవితంలో భాగమైపోయింది. ఎన్నో వస్తువులను, సామానులను ఒక ప్రదేశము నుండి మరొక ప్రదేశానికి చేరవేసే రైలు అది. అలా చేరవేయబడే వస్తువులనే goods అంటారు. వీటిలో కొన్ని చౌకగా దేరికేవి, మరికొన్ని ఖరీదైనవి ఉంటాయి. కొన్నిఎక్కువ కాలం పనికి వచ్చేవయితే, మరికొన్ని అతి త్వరలోనే పోతుంటాయి.

Cheap goods perishable goods
Expensive goods durable goods

ఇంతకీ చెప్పొచ్చేదేమంటే, goods లాంటి పదాలను బహు వచనంలోనే ఉపయోగించుకోవాలి. వస్తువులను అమ్మేవాళ్ళు, వాటిపై ఆకర్షణీయమైన తగ్గింపు ధరలను (discount) ప్రకటిస్తుంటారు.

There is a 25% discount on all eletrical goods until the end of the week.

అలాగే, కొన్ని కంపెనీలు house insurance లో మన వ్యక్తిగత వస్తువులను కలపరు.

The house insurance will not cover our personal goods.

ఇందులో మరో విషయముంది. మన ఇంటిలోని వస్తువు లన్నింటిని goods and chattels అంటారు. Judging by appearances can be misleading.

ఒక మనిషి వేషధారణ చూసి మోసపోగూడదు అంటారు. అంటే, ఒక మనిషి బయటకు కన్పించే తీరు, ప్రవర్తన మొదలైన వాటిని చూసి మనం వేసే అంచనాలు, ఒకోసారి

తప్పుతుంటాయి.

Appearances can be deceptive.

ఇక్కడ Appearances అనే పదం కూడా ఈ plural nouns జాబితాలోనికే వస్తుంది. అయితే, పైపైన చూడడం వలన కొద్దిమంది ప్రవర్తనపై మనమొక అభిప్రాయానికొస్తాము. దానిని వివరించడానికి by all appearances లేదా to all appearances మొదలైన వాటిని వాడతాము.

By all appearances, they are good friends.

To all appearances, their marriage is fine, but I think, she gives him a bad time in private.

అలాగే, కొద్ది మంది లోలోపల తామెలా ఉన్నా, పైకి మాత్రం అంతా బాగుందన్నట్లుగా నటిస్తుంటారు.

When she lost all her money, she was determined to keep up appearances.

మనం ఏ పనిచేయాలన్నా డబ్బు అవసరం కదా! అలా వేటికైనా అయ్యే ఖర్చును EXPENSES అంటారు. ఖర్చులలో చాలా రకాలున్నాయి. అవి ఇంటికి కావచ్చు, ప్రయాణానికి కావచ్చు. వైద్యానికి కావచ్చు.

| | |
|---|---|
| travel expenses | medical expenses |
| household expenses | legal expenses |
| holiday expenses | funeral expenses |

అలాగే సామాన్యంగా జీవించడానికయ్యే ఖర్చును living expenses అంటారు.

She wants some financial help to meet expenses of an emergency.

Can, I give her something towards expenses?

కొద్దిమంది సంపాదించేది, వారి ఖర్చులకు బొటాబొటిగా సరిపోతుంది.

The payment he gets barely cover his expenses.

ప్రయాణాలకయ్యే ఖర్చులను కొన్నిసార్లు ఆఫీసువాళ్ళే భరిస్తుంటారు. అయితే వాటికి approval కావాలి.

I need to get my expenses approved. అలా ఆఫీసు చెల్లించడాన్నే all expenses paid అంటారు.

She's going on a trip to Newyork, all expenses paid.

ఇలా ఖర్చును గూర్చి ముచ్చటించుకొనేటప్పుడు మనం ఐశ్వర్యం గూర్చి కూడా చెప్పుకోవచ్చు. ఒక మనిషికి చాలా పెద్ద మొత్తంలో డబ్బుండటాన్ని Riches అంటారు. విలువైన, అందమైన వస్తువులకు కూడా ఇది వర్తిస్తుంది.

His carreer brought him fame and riches.

She donated a sizeable portion of her riches to children's charities.
ఖనిజ సంపద, చమురు సంపద ఏ దేశానికైనా చాలా అవసరం.
The country has great oil and mineral riches.
అలాగే, మరో పదం Talks నిజానికి talk అంటే కేవలం మాట్లాడడం మాత్రమే. కాని రెండు సంస్థలు లేదా దేశాల మధ్య జరిగే చర్చలను మాత్రం talks అంటారు. వీటిలో ఎన్నోరకాలుంటాయి. కొన్ని direct talks అయితే మరికొన్ని face to face talks. అలాగే, secret talks కూడా ఉంటాయి.
Talks were held in Madrid about the fuel crises.
చర్చలంటూ ఉన్న తరువాత, తినడానికేమైనా ఏర్పాటు చేయబడతాయి కూడా. ఇక్కడే కాదు, కాంటీన్‌లలో గాని, బయట గాని దొరికే తినుబండారాలను refreshments అంటారు.
Refreshments will be available at the back of the hall.
Light refreshments will be served during the break.
కొన్ని ట్రైన్‌లలో ఈ ఏర్పాట్లు కూడా ఉంటాయి.
Tickets include the price of refreshments in some trains.
అదే విధంగా figure అంటే అర్థం బొమ్మ అయినా, Figures అనేద మాత్రమే సంఖ్యలనే తెలియజేస్తుంది.
చెక్కుపై అక్షరాలలోను, అంకెలలోను మొత్తాన్ని సూచించాలి.
Write the amount in words and figures. I looked quickly down the column of figures. The job vacancies are now in double numbers.
Are you good at figures?
I'm afraid I don't have a head for figures.

66

# Plural Nouns-2

**The Heavens Open** అంటే భారీ వర్షం కురవడం

Heaven అంటే స్వర్గమని అందరకు తెలుసు. అయితే ఆ heaven అనే పదానికి "S" చేరడం వలన ఏర్పడే heavens అనే పదాన్ని మాత్రం 'ఆకాశం' అనే అర్థంలో వాడతారు.

'తోక చుక్క అదిగో' అంటే ఆకాశంలోని కెవరైనా చూడడం మామూలే.

We stared up at the heavens trying to see the comet.

You can see many stars in the heavens on a clear dark night.

Four tall trees stretched up to the heavens.

అలాగే, the heavens open అంటే మాత్రం వర్షం కుండపోతగా కురియడం అన్నమాట.

Just as we got to the park, the heavens opened.

అసలు విషయం ఏమిటంటే.. కొన్ని పదాలకు చివర "S" చేరినట్లయితే, వాటి అర్థం మారి అవి plural nouns గా ఉపయోగపడతాయి. ఆ జాబితాకు చెందిన ఈ క్రింది పదాలకు సాధారణంగా Definite determiner అయిన "the" ముందు ఉపయోగించబడుతుంది.

| | | | |
|---|---|---|---|
| authorities | mains | races | waters |
| foundations | odds | rains | wilds |
| heavens | pictures | | sights |

అవెలాగో ఇప్పుడు చూద్దాం...

authority అనగానే, అధికారము, ప్రమాణము అనే అర్థాలుమనకు గోచరిస్తాయి. కాని authorities అంటే మాత్రం – ఏదైనా నిర్ణయం తీసుకోగలిగిన అధికారముండి, బాధ్యత గలిగిన వ్యక్తులు లేక సంస్థ అనే అర్థంలోఉపయోగపడుతుంది.

ఆరోగ్య సమస్యను చూడాలంటే, అది వైద్యాధికార బృందం పనేకదా!

The health authorities are investigating the problems.

ఏదైనా సమస్య ఉంటే తత్సంబంధిత అధికారులకే తెలియ జేయాలి.
We have decided to report the matter to the concerned authorities.
అలాగే, rain అంటే వర్షమని అందరికి తెలుసు. అంతేకాదు, "come rain" అంటూ ఆహ్వానిస్తాం కూడా. కాని Rains అనేది మాత్రం వర్షాకాలాన్ని సూచిస్తుంది.
మూడేళ్ళుగా వర్షాలు లేకపోతే ఎంత కష్టం.
This is the third year in a row that the rains have failed. Villagers are now waiting for the rains to come, so that the rice will grow.
Once the rains came in September.
పూర్వం "the pictures" అంటే సినిమా అనే అర్థం. అయితే ప్రస్తుతం కూడా informal Englishలో అంటే - స్నేహితుల మధ్య పిచ్చాపాటీ మాటలలో దీనిని ఉపయోగిస్తున్నాం.
Shall we go to the pictures tomorrow?
Why tomorrow? Let's go to the pictures tonight.
ఇంతకీ picture అంటే బొమ్మ అనే అర్థం.
ఇటువంటిదే మరో పదం foundations. నిజానికి foundation అంటే పునాది. అయినా, foundations అనేది మాత్రం మూల సిద్ధాంతాలను సూచిస్తుంది.
This issue has shaken the foundtions of Indian polities.
He helped to lay the foundations of English Drama.
ఏదైనా బిల్డింగ్ ఉన్నదంటే, దానికి కరెంట్, నీరు, గ్యాస్ మొదలైనవి లోనికి వచ్చే ఏర్పాట్లు ఉండాలి కదా. అలా లోనికి కనెక్షన్‌లు ఏ పాయింట్ దగ్గర ఉంటుందో, దానిని MAINS అని అంటారు.
ఆ ఇంటికి ఇంకా కనక్షన్‌లు ఇవ్వలేదు.
The house is not yet connected to the mains.
అలాగే కరెంట్ పోయిందంటే, mains వద్ద పోయిందని, ఏదైనా పని చేయాలంటే mains off చేయాలని అంటుంటారు. The electric supply has been cut off at the mains.
Plug the transformer into the mains, switch off the electricity at the mains, before starting work.
ఏదైనా పరుగుపందానికి, పోటీకి race అని వాడుతూ ఉంటారు. కాని the races అనగానే మనకు గుర్రపు పందెం గుర్తుకు వస్తుందంటే, ఆ పదం ఎంత బాగా popular అయిందో అర్థం చేసుకోవచ్చు.
He often has a day at the races.
They want to "go to the races."

క్రొత్త ప్రాంతాలను చూడాలని, వింతలు, విడ్డూరాలు తెలుసుకోవాలని ఎవరికుండదు చెప్పండి. ఇలాంటి ఆసక్తి కలిగించే, చూడదగ్గ ప్రదేశాలనే Sights అంటారు.
We spent a fortnght in Jaipur, looking at all the sights.
They are going to Paris for the weekend to see the sights.
ఇలాంటి మరో పదమే Waters. నీటికి బహువచనమేమిటా అని ఎవరికైనా ఆశ్చర్యం కలుగవచ్చు. కాని ఈ క్రింది ఉదాహరణలు చూడండి.
We were still in British Waters.
They are fishing in International Waters.
ఒక దేశానికి సరిహద్దులో గాని, లేదా దానికి సమీపంలో గాని ఉన్న సముద్ర తీర ప్రాంతాన్నే Waters అంటారు. అంతేకాదు. నదులలో, సరస్సులలో లేదా సముద్రంలో దాని కొంత భాగాన్ని కూడా Waters అనే వ్యవహరిస్తారు.
In the shallow waters of the gulf of Maxico, oil rigs attract shoals of fish and fishermen too.
This species is found in the coastal waters around the Indian Sea.
అలాగే కొద్ది మందికి, జనావాసాలకు దూరంగా, ఎవరూ రాని ప్రదేశాలలో నివసించే అలవాటుంటుంది. అటువంటి ప్రాంతాలనే the Wilds అంటారు. They live in a firm, somewhere out in the wilds.She lives some where in the wilds of Borneo.

67

## Plural Nouns-3

**Her likes and dislikes are different**

ప్రతి వారికి కూడా యిష్టాలు, అయిష్టాలు, భావావేశాలు, అవసరాలు, కోర్కెలు అలాగే ఇబ్బందులు ఉంటాయి. వీటన్నిటిని కూడా కేవలం బహువచనంలో ఉండే Plural Nouns ద్వారానే తెలియజేస్తాము. అయితే ఇవన్నీ వ్యక్తులకు సంబంధించినవి కనుక Possessive Determiners అయిన my, our, your, his, her, their మొదలైన పదాల తరువాతనే వీటిని సాధారణంగా వాడుతుంటారు.

Likes, dislikes, attentions, feelings, terms, troubles, travels, wants, reactions మొదలైన పదాలన్నీ ఈ కోవలోనికే వస్తాయి.

ఒక వ్యక్తి యొక్క భావేశాలనే Feelings అంటారు. కొద్ది మంది తమ లోపలనున్న మథనను భయటకు చెప్పుకోవడానికి ఇష్టపడరు. కొద్దిమందికి అవతలివారు ఏ కాస్త చనువు తీసుకొన్నా, వీరి మనసు గాయపడుతుంది. ఇది గమనించిన ఎదుటివారు నచ్చచెప్పచూస్తారు.

He hates talking about his feelings.

It offended her feelings.

I didn't mean to hurt your feelings.

She hurt his feelings, when she didn't say hello to him.

కొద్ది మంది ఎప్పుడూ వేరువేరు ప్రదేశాలు చూడాలని, ఎక్కడెక్కడికో తిరగాలని తెగ ఆరాటపడతారు. క్రొత్త ప్రదేశాలు చూడందే వీరికి నిద్రపట్టదు. ఇలా వేరువేరు స్థలాలకు, ముఖ్యంగా ఇతర దేశాలకు తిరగడాన్నే Travels అంటారు. ఇక తిరిగినవారు, అక్కడ విషయాలను గ్రంథస్థం చేస్తే, మరికొద్ది మంది వాటి ఆధారంగా నవలలే వ్రాస్తుంటారు.

Here is a record of her travels in the Far East.

He described some of the things he had seen on, during his travels.

This novel is based on his travels in India.

ఇంతకీ నీ ప్రయాణమెప్పుదు? మధుర కూడా వెళతావా?

When are you off on your travels?
కష్టాలనేవి ప్రతి ఒక్కరికీ సహజం. పీత కష్టాలు పీతవి అంటారు. అయితే కొద్ది మందికి family troubles ఉంటే, మరికొద్ది మందికి financial troubles ఉంటాయి. అయితే ఇతరులతో చెప్పుకొని సేదతీరేవారు కొందరు.
She was in the phone for an hour telling her troubles.
ఇంతకీ మన కష్టాలు తీరినట్లు లేవు.
Our troubles are not over yet.
ఏదైనా కంపెనీ కాని, సంస్థ కాని, స్థాపించబడిన తొలి దశలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనక తప్పదు. ఇటువంటి బాలారిష్టాలనే Teething troubles అంటారు.
ఇక ఇష్టాయిష్టాల విషయానికొస్తే, అవి వ్యక్తివ్యక్తికీ వేరువేరుగా ఉంటాయి.
We all have our likes and dislikes.
I've told her all my likes and dislikes.
High-class restaurants aren't for the likes of us.
She didn't want to associate with the likes of me.
పోలీసులకు ఎవరి మీదనైనా అనుమానం కలిగిందంటే, వారిని వెంబడించి, వారు ఎటుపోతున్నది, ఏం చేస్తున్నదీ కనుక్కొంటారు. ఇలా జాగ్రత్తగా గమనించబడిన వారి కదలికలనే Movements అంటారు. మనం అనుకోకపోయినా కూడా మనప్రక్కనున్నవారు, మనతో ఉన్నవారు ఎలా పోయి, ఏం చేస్తున్నారో తేలికగా తెలిసిపోతుంది.
The police are keeping a close watch on the suspect's movements.
I don't know his movements this week.
ప్రతి మనిషికీ ఏవో అవసరాలు, కోరికలు ఉంటాయి. వీటినే Wants అంటారు. కొద్దిమందికి అన్నీ తీరినా కూడా వారు సంతోషంగా ఉండరు.
Al his wants were satisfied but still he is not happy.
ఆమెకు జీవితమంతా పిల్లల అవసరాలను తీర్చడంతోనే సరిపోయింది.
She spent all her life pandering to the wants of her children.
అలాగే అవసరాలు కూడా human wants, bodily wants అని ఎన్నో రకాలు.
ఇకపోతే, ఇద్దరి మధ్య గాని, రెండు సంస్థల మధ్యగాని ఏదైనా ఒప్పందం జరగాలంటే దానిలో ఎన్నో షరతులుంటాయి. అవే Terms అంటే కొద్దిమంది ఏ పనైనా వాళ్ళ షరతుల ప్రకారమే పూర్తిచేస్తారు.
He will only take up the job on his own terms.
If I agree to do it, it will be on my own terms.
I'm not doing it on your terms.

షరతులనేవి ఎన్నో రకాలు. కొన్ని అనుకూలమైతే, మరికొన్ని తేలికైనవి ఉంటాయి.
They sell furniture at very reasonable terms.
She spoke in growing terms.
We want to negotiate a loan on favourable terms.
He bought the car on easy terms.
The letter was brief and couched in very polite terms.

కొద్దిమంది అతి చురుకుగా కదలగలుగుతారు. అదీ ప్రమాదకరమైన పరిస్థితులలో అయితే, నేర్పరి అయిన వాళ్ళు చేసే వేగవంతమైన కదలికలనే Reactions అంటారు.
He is a skilled driver with quick reactions.
His reactins at the moment saved them.

ఇవేగాక attentions అనే మరో పదముంది. కొద్దిమంది ఎదుటివారి పట్ల తమకుండే ప్రేమ లేక గౌరవం వలన, వారి పట్ల అరుదైన దయనుగాను, వినయ విధేయతలు చూపుతూ ఉంటారు. సాధారణంగా పురుషులు స్త్రీల పట్ల చూపే ఇటువంటి ప్రవర్తననే Attentions అంటారు. ప్రతి నిముషం ఇంత గౌరవాన్ని చూపుతుంటే, ఎదుటివారు బిడియపడకుండా ఎలా ఉండగలరు?
She felt embarrassed by his persistent attentions.

68

# Plural Nouns-4

**She kept her looks even in oldage**

కొన్ని పదాలకు, అంటే కొన్ని నామ వాచకాలకు చివర "S" చేర్చడం ద్వారా, ఒక ప్రత్యేక అర్ధమిచ్చే బహువచన రూపమేర్పడు తుంది. ఈ అర్థంతో వేరే ఏకవచన రూపమంటూ ఉండదు. అందుకే వీటిని Plural Nouns అంటారు.

ఇంతకుముందు, మనం వేరువేరు determiners తో వాడబడే plural nouns గూర్చి చర్చించుకొన్నాము.

ఈ క్రింది ఉదాహరణలు చూడండి.

Luxury hotel was to be used as headquarters.

General Krishna Rao arrived at his headquarters yesterday.

We didn't want to dampen spirits, which were required to remain positive.

Pallavi has been keeping up the spirits of her family and friends.

పై వాక్యాలలో headquarters, spirits అనేవి రెండూ plural nouns. అయితే వీటి ముందు his, the మొదలైన determiners వాడను వచ్చు. లేదా అవి లేకుండా కూడా ఈ plural nouns ను ఉపయోగించవచ్చు.

ఇటువంటి పదాల గురించి కాస్త ముచ్చటించుకొందాం.

Arm అంటే ముంజేయి అని మనకు తెలుసు. కాని ఆ పదానికి కాస్తా 'S' చేరి arms అయితే, అది 'ఆయుధాలు' అనే అర్థంలో ప్రయోగింపబడుతూ ఉంది.

ఆయుధాలన్న తరువాత, అవి ప్రభుత్వం వద్దనే ఉండాలి. లేదా వారి అనుమతి అయినా పొంది ఉండాలి. అలా కాకుంటే పట్టుకొంటారు.

ఇక్కడ arms cache అంటే ఆయుధాలు దాచిన స్థలము అని అర్థం.

An arms cache was discovered in Prakasam District.

నక్సలైట్లకు ఆయుధాలు సరఫరా చేస్తే, ఎవరినైనా అరెస్ట్ చేస్తారు.

They have been charged with supplying arms to Naxalites.

ఆయుధాలు విసర్జించమని ప్రభుత్వం పిలుపునివ్వవచ్చు. అవసరమైతే ఆయుధ ధారణకు సిద్ధమేనని వారు ప్రకటించవచ్చు.
The chief Minister has called on them to laydown their arms.
They are ready to take up the arms, if they have to.
ఏదైనా నేర్చుకోవాలంటే మొదటి నుండి నేర్చుకోవాలి. ఆ ప్రాధమిక సూత్రాలనే BASICS అంటారు.
The Basics of education are reading, writing and simple arithmatic.
వీటినే 3Rs అంటారు. We need to go to (the) basics, if we have to understand anything clearly.
అసలు దేనికైనా back to basics approach ఉండాలి. Everybody really must learn the basics of first aid.
మనం ఏ పని చేయాలన్నా కొన్ని ప్రాథమిక వస్తువులు (minimum things) అయినా ఉండాలి. ఇటువంటి వాటినే essentials అంటారు.
The room was furnished with the bare essentials: a bed, a chair and a table.
జీవించడానికైనా సరే అత్యవసర వస్తువులు లేకపోతే కష్టం.
When we go on a holiday, we must only take the bare essentials.
I only had time to pack the bare essentials.
The studio has all the essentials like heating and running water.
This weekly column will teach you the essentials of English grammar.
అలాగే ఏదైనా కావాలనుకొంటున్నా, దేనినైనా తిరస్కరిస్తున్నా, ఒక కంపెనీ కొంటున్నా, ఒక ఉద్యోగం వదిలి వేస్తున్నా ఏదో కారణం ఉంటుంది. ఎవరినైనా నమ్మాలన్నా, నమ్మగూడదన్నా దానికేదో reason ఉంటుంది. అటువంటి వాటినే grounds అంటారు.
I have no grounds for compliant.
What were his grounds for wanting a divorce?
We have grounds to believe that she has been lying to us.
She refused their offer on moral grounds.
He was released from his duty on health grounds.
సరైన సాక్ష్యం లేకపోతే, కేసు కొట్టివేయబడుతుంది.
The case was dismissed on the grounds that there was not enough evidence.

ఏదైనా సంస్థ ఉంది, అది వేర్వేరు ప్రదేశాలకు విస్తరించ బడినట్లైతే, ఆ సంస్థ ఒక స్థలాన్ని కేంద్రంగా చేసుకొని, అక్కడ నుండే, అది అన్ని శాఖలను పర్యవేక్షిస్తుంటుంది. సంస్థ యొక్క అటువంటి కేంద్ర స్థానాన్నే Head quarters అంటారు. అయితే ఈ పదంలో విశేషమేమంటే, దీనిని ఏకవచనంలోను, బహువచనం లోనూ కూడా ఉపయోగించవచ్చు.

Our hearquarters is / are in Secunderabad.

He is now based at headquarters.

Headquarers in New Delhi has/have agreed.

Several companies have their headquarters in the area.

దీని తరువాత మరో ముఖ్యమైన పదం looks, ఒక వ్యక్తి యొక్క రూపం, అది కూడా, ఎంత ఆకర్షణీయంగా ఉన్నారని తెలియచేసేది Looks .

I like her looks.

కొద్దిమంది వయస్సు పెరిగేకొద్ది ఆకర్షణీయంగా తయారవుతారు.

Rekha's looks improved as she grew older.

కొద్దిమంది బరువు పెరిగి, కాస్త ఆకర్షణ తగ్గినట్లగుపిస్తారు.

He put on weight and started to lose looks.

ఆమెకు వృద్ధాప్యం వచ్చినా, ఆకర్షణ తగ్గలేదు సుమా!

She kept her looks even in old age.

మనం ఏం చేయాలన్నా డబ్బుకావాలి. అలాంటి డబ్బునే Means అంటారు. మన ఆదాయాన్ని కూడా తెలియ జేస్తుంది.

వాడు కావాలనుకొంటే, వీధిలో సగం ఇళ్ళు కొనగలడు.

He has the means to buy half the houses, in the street if he wants to.

Have you means to support a family?

అలాగే ధనవంతుణ్ణి a man of means అంటారు.

అన్నట్లు మనం ఎక్కడికైనా వెళ్ళామనుకొండి, మనం ఎవరో ఏమిటో తెలియజేసే I.D. కార్డు మొదలైన పేపర్లు అడుగుతారు. వాటినే Papers అంటారు. అంతేకాదు లైసెన్స్ మొదలైన official documents అన్నిటిని papers అనే వ్యవహరిస్తారు.

69

## Plural Nouns-5

**Bearer of good tidings**

పూర్వపు రోజుల్లో ఎవరైనా శుభవార్త తీసుకొని వస్తే, వాడిని Bearer of good tidings అని అనేవారు. ఏమంటే tidings అంటే వార్తలు అనే అర్థం వుంది.

Madhu brought glad tidings.

మనకు నిత్య జీవితంలో బాగా ఎక్కువ వాడకంలో వున్న ఒక పదం thanks. ఎవరైనా మనకు సాయం చేస్తే ధన్యవాదాలు తెలియజేయడమన్న మాట.

Thanks a lot for lending me the money.

Many thanks for your support.

How can I express my thanks to you for all you've done?

Thanks are due to all those, who worked so hard for so many months.

సంభాషణలో ఇది బాగా చోటు చేసుకొంటుంది.

"Here's the change."

"Thanks very much."

అలాగే, పలకరింపుల్లో కూడా -

"How are you?"

"Fine, thanks."

దేనినైనా మర్యాద పూర్వకంగా తిరస్కరించడం జరుగుతూ వుంటుంది.

"Would you like some more?"

"No, thanks."

అయితే, దీనికి thank you కు తేడా వుంది. పెద్దవారితో గౌరవ సూచకంగా వాడే Formal English లో Thank You వాడతారు. స్నేహితుల మధ్య సాగే Informal English లో Thank వాడడం పరిపాటి. ఒక రకంగా Thanks అనేది American English కూడా, This boy has inherited his father's brains and

mother's looks.
ఈ పిల్లవాడు తండ్రి తెలివితేటలు, తల్లి అందం పుణికి పుచ్చుకొన్నాడు. ఇక్కడ brains అంటే మేధస్సు లేక తెలివితేటలనే అర్థంలో ఉపయోగిస్తారు.
కొద్ది మందికి తెలివి తేటలున్నా, బద్ధకముంటే, అంతా వృధా కదా?
He's (He has) got brains but he's (He is) too lazy to use them.
కొన్ని పనులు చేయాలంటే తెలివితేటలుండాలి.
It takes brains to think something like that.
కొదిమంది కలిసి పనిచేసారంటే, వారిలో అసలు plan చేసే వాడు ఒకడే ఉంటాడు.
Ramu was the brains behind the venture.
ఏదైనా కట్టడానికో లేక మరేదైనా పెద్ద ప్రాజెక్టుకో ఖర్చును Costs అని సూచిస్తారు.
కొన్ని సమయాలలో అడ్వర్‌టైజ్‌మెంట్‌కు ఎక్కువ కాకుండా చూసుకోవాలి.
We need to cut our advertising costs.
The use of cheap labour helped to keep costs down.
ఏదైనా పని చేయడానికో, వేటినైనా కలపడానికో, ఎవరినైనా ఇల్లు కనుక్కోవడానికో, ఇచ్చే చిన్న చిన్న సూచనలనే Directions అంటారు.
Simple directions for assembling the model are printed on the box.
We asked a policeman and he gave us directions to General Hospital.
ఒక వ్యక్తి గురించో, లేక సంఘటన గురించో పూర్తి వివరాలు లేక సమాచారాన్నే Particulars అంటారు.
The policeman took down all the particulars of the burglary.
The nurse asked me for my particulars.
ఒకదేశం లేదా సంస్థ యొక్క కార్యక్రమాలను ఎలా గ్రంధస్థం చేస్తే. వాటిని annals అంటారు.
The signing of the Treaty of Rome was the greatest event in annals of European integration.
Have you seen the Annals of the Zoological Society?
కాఫీలో మిగిలిన అడుగును Dregs అంటారు. అంటే, డికాక్షన్ మొదలైనవన్నమాట.
She threw the coffee dregs down the sink.
అలాగే ఎందుకూ పనికిరాని, ఉపయోగం లేని వాటిని కూడా Dregs అనే వ్యవహరిస్తారు
The dregs of Society.
The dregs of humanity.

ఇంతకీ మరో విషయం తెలుసా, వివాహ వేడుకలను Nuptials అంటారు.

The nuptials were performed by the local priest.

అదే విధంగా అంత్యక్రియలను Obsequies అంటారు.

royal obsequies

state obsequies.

ఎవరైనా అందించే సహాయ సహకారాలనే Auspices అని వ్యవహరిస్తారు.

The community centre was set up under the auspices of a governvolentary organisation

పనిచేసే వారికి వారం వారం ఇచ్చే సొమ్ము (కూలి)ని Wages అంటారు.

The shops pay very low wages.

They are demanding an increases in wages.

ఒక ప్రదేశానికి లేదా పట్టణానికి ఉండే చుట్టుప్రక్కల ప్రాంతాలనే Environs అని పిలుస్తారు.

Oxford and its environs are worth a visit.

The people living in the immediate environs of a nuclear plant are in danger.

సినిమా థియేటర్లలోను, కొన్ని రెస్టారెంట్‌లలోను ఒక బోర్డు వుంటుంది. "ఎవరి సామాన్లు వారే జాగ్రత్త చేసుకోవలెను" అని ఇలా, వ్యక్తిగత సామానులనే Belonginsgs అంటారు. She lost all her belongings in the fire. అలాగే, ఏదైనా ఒక విధిని నిర్వర్తించాలంటే, అనుభవము, సామర్థ్యము లేదా శిక్షణ వుండాలి. అటువంటి వాటినే Credentials అంటారు.

He has all the credentials for the job.

She was asked to show her press credentials to the court.

ఏదైనా ఒక బిల్డింగ్ ఉన్న స్థలమూ, దాని చుట్టు ప్రక్కలను Surroundings అంటారు.

70

## Plural Nouns-6

A pair of Trousers

ఇంగ్లీషు భాషకున్న ప్రత్యేకతలు ఇన్నీ అన్నీ కావు. అయితే ప్రపంచంలోని ఎన్నో భాషలలోని పదాలను తనలో కలిపేసుకొని, నానాటికీ విస్తృతమౌతున్న ఈ అంతర్జాతీయ భాషకు ఆ మాత్రం ప్రత్యేకతలు ఉంటాయి మరి.

ఇక ప్రస్తుత విషయానికొస్తే Cloth అనే పదానికి Cloths అనే పదానికి చాలా తేడా ఉంది. Cotton cloth, Woolen Cloth అనే వాడకాల్లో, Cloth అంటే వస్త్రం అనే అర్థం వస్తుంది. అయితే Clothes అంటే మాత్రం మనం వేసుకొనే కుట్టిన దుస్తులని అర్థం. ఇందులో woollen అనేది బ్రిటీష్ స్పెల్లింగ్ కాగా woolen అనేది మాత్రం american spelling.

ఈ clothes అనే పదానికి signgular Number లేనట్లే, మనం వేసుకొనే దుస్తులెన్నో Plural Numbersలో వ్యవహరించ బడుతూ ఉంటాయి.

నడుము నుండి పాదాల వరకు మనం వేసుకొనే ఫాంటులనే, బ్రిటిష్‌లో Trousers అంటారు. రెండు కాళ్ళకు వేసుకొంటాం కనుక ఇలాంటి దుస్తులను plural number లో మాత్రమే సూచిస్తారు. లేదా a pair of అని వాడతారు.

He has a pair of grey trousers.

He dropped his trousers.

వీటినే అమెరికన్లు Pants అంటారు. ఈ పదం వ్యాప్తిలోనికి రావడానికో కథ ఉంది. పూర్వం నాటకాలలో Pantaloon అనే హాస్య పాత్ర వుండేది. ఆ పాత్రధారుడు ఎప్పుడూ పొడవైన, బిగుతుగా ఉన్న ఎరుపురంగున్న trousers వేసుకొనేవాడు. అప్పటి నుండి ఆ tight fitting trousers ను ఆ పాత్ర పేరు మీద 'పాంటలూన్' అని పిలిచేవారు. అదే క్రమంగా pants అయింది.

ఈ pants లో కూడా మార్పులొచ్చాయి. పాదాలకు పైన బిగుతుగా వుండేదల్లా, వెడల్పుగా ఉన్న బెల్‌బాటమ్ ఫాంట్స్ వాడుకలోని వచ్చాయి. ఇటువంటి వాటిని

Flared Trousers అనిగాని Flares అని గాని పిలుస్తారు.

David went to market to purchase a pair of flares.

ప్రస్తుత కాలంలో, జీన్స్ పాంట్లు రాజ్యమేలుతున్నాయి. ఈ jeans పట్ల యువత బాగా ఆకర్షితమౌతుంది.

He has a faded pair of blue jeans.

నిజానికి jeans అనే పేరు.అది ఉత్పత్తి అయ్యే స్థలం పేరుగా వచ్చింది. ఇటలీలోని జెనోవా ప్రాంతంలో లభించే ఒక రకమైన cotton నుండి ఈ jeans తయారుచేయబడుతుంది. అయితే ఆ నగరాన్ని ఫ్రెంచివారు genes అని పిలిచేవారు కనుక, ఈ రకమైన దుస్తులకు jeans అనే పేరు నిలబడిపోయింది.

ఇంగ్లాండులో మరో రకమైన దుస్తులు వాడకంలో ఉన్నాయి నడుము నుండి క్రింది వరకు వేసుకొని Trousers తో పాటు చాతీభాగాన్ని కప్పుతూ మరో రకమైన పొడుగు, దానిని పట్టి ఉండేలా, భుజాలపై నుండి సన్నటి బెల్ట్‌లు ఉంటాయి. వీటినే Dungarees అంటారు. భారతదేశంలో లభించే Dungus అనే ఒక రకమైన cotton నుండి తయారైనవి గనుక వీటికాపేరు వచ్చినదని అంటారు. పనులు చేసేటప్పుడు వీటిని వాడతారు.

His dungarees were covered in grease.

ఇక పైజామా సంగతే వేరు. పర్షియన్ భాషలో Pac అంటే 'కాలు' అని, Jama అంటే 'దుస్తులు' అని అర్థం. వీటిని అమెరికాలో Pajamas అంటారు. అడుగున trousers తో పాటు, పైన షర్ట్ కూడా వేసుకొనే, సాధారణ దుస్తులనే pajamas లేదా pyjamas అంటారు.

He needs a new pair of pyjamas.

ఆటలాడుకొనేటప్పుడు సౌకర్యవంతంగా ఉండడానికి నడుము నుండి మోకాలివరకు వేసుకొనే వాటిని SHORTS అంటారు.

He has a pair of tennis shorts

Raj Kumar was wearing a T-Shirt and Shorts.

ఇకపోతే స్త్రీలు, ఆడపిల్లలు వేసుకొని అండర్‌వేర్‌లను Knickers అంటారు. వీటినే అమెరికాలో Panties అంటారు.

A pair of black cotton knickers.

కాళ్లకు బాగా పట్టినట్లుండి, కాస్త సాగే గుణమున్న గుడ్డతో తయారైన Trousers ను Leggins అంటారు. వీటిని సాధారణంగా స్త్రీలు ధరిస్తారు.

అలాగే సర్కస్‌లో feats చేసేవారు, నృత్యంలో పాల్గొనేవాళ్ళు కాళ్ళకు పూర్తిగా అంటిపెట్టుకొని ఉండేవి వాడతారు. వీటిని Tights అని అంటారు. అమెరికాలో వీటిని Pantyhose అని పిలుస్తారు.

ఇకపోతే నడుము క్రింద నుండి మోకాలి వరకు లూజుగా ఉండి, మోకాలి క్రింద పట్టినట్లుండే దుస్తులను Knicker Bockers అని వ్యవహరిస్తారు. వీటిని ప్రాచీన కాలంలో బాగా వాడేవాళ్ళు. ఇప్పుడు కూడా కొన్ని పర్వదినాలలో వీటిని ధరిస్తారు. అదే విధంగా ఏదైనా పనిచేస్తుంటే, మన దుస్తులు పాడవకుండా, పైన వేసుకొనే వాటిని Overalls అంటారు. వీటినే అమెరికాలో Coveralls అంటారు. ఇలాంటివే మరికొన్ని పదాలున్నాయి. చేతికి వేసుకొనే తొడుగులలో, బొటన వేలికి వేరుగాను, మిగిలిన చేతికి వేరుగాను ఉండే దానిని Mitten అంటారు. Pinafore, snood వంటి పదాలన్ని దుస్తులకు సంబంధించినవే. కాకపోతే, కొన్ని వస్తువులున్నాయి. వీటిలో ప్రతి దానికి రెండేసి భాగాలు కలిపి ఉంటాయి. మనం వాడే కళ్ళజోడు, బూట్లు, మేజోళ్ళు, కత్తెర మొదలైనవన్నీ అటువంటివే. వీటిని బహువచనంలోనే వ్యవహరించాలి. A Pair of spectacles అని దానిని formal English లో వాడతారు. వీటినే informal గా spects అని కూడా అంటుంటారు. అమెరికన్ ఇంగ్లీషులో Glasses అనేది వాడుకలో ఉంది. వీటిలో reading glasses, dark glasses అనే రకాలున్నాయి. ఇక పనిముట్లు విషయానికొస్తే కత్తెర గురించి ముందు చెప్పుకోవాలి. రెండు వేరువేరు ఇనుప భాగాలను కలిగి ఉంటుంది. కనుక వీటిని a pair of scissors అని అంటారు. అలాగే చిన్న పట్టకారును Pincers అని వ్యవహరిస్తారు. గోడలలోని మేకులు ఊడదీయడానికి దీనిని ఉపయోగిస్తారు. అదే విధంగా పొదలవలె పెరిగిపోయిన మొక్కలను cut చేయడానికి Shears లేదా a pair of garden shears ను వాడతారు. చిన్న చిన్న రెమ్మలను కత్తిరించడానికి Secateurs ను ఉపయోగిస్తారు. అలాగే తీగను వంచడానికి, కత్తిరించడానికి Pliers ను వాడితే, ఏదైనా వస్తువులనుపట్టుకోవడానికి, పొడవుగా వుండే పట్టకారు Tongs ను వుపయోగిస్తారు. రెండు కాళ్ళకు వేసే సంకెళ్ళను Fwrrwea అని వ్యవహరిస్తారు. ఇంతకీ మరొకటుంది. కమ్మరి పనిచేసే కొలిమిలో రెండు భాగాలను కలిగి ఉండే గాలి తిత్తిని Bellows అంటారు. a pair of bellows.

a pair of pincers
a pair of shears
a pair of pliers
a pair of tongs

# 71

## Compound Noun

Noun అనగానే ఏదో ఒక దాని పేరని ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. ఆ పేరు చెప్పగానే మనకా వస్తువు లేక ప్రదేశం వెంటనే కళ్ళముందు కదలాడుతుంది. అయితే కొన్నింటిని గూర్చి చెప్పడానికి, ఇతరులకు అర్థమయ్యేలా చేయడానికి ఒక్కపదం సరిపోదు Book అనగానే, ఎన్నో రకాల Books ఉంటాయి. మరి అడ్రస్‌లు వ్రాసే పుస్తకాన్నే Address Book అంటారు.

కొద్ది మందికి ప్రతి సంవత్సరం ఒక క్రొత్త అడ్రస్ బుక్ ప్రారంభించడం అలవాటు.

Some people write out a new address book every year.

ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా personal computer ఉంటే బావుంటుంది కదా!

How would one choose a small personal computer?

కొన్ని డబ్బాలకు మూతలు ఒక పట్టాన రావు. అందుకని can opener ను వాడుతుంటారు.

Where did you hide the can opener?

ఈత నేర్చుకోవాలంటే, swimming pool కు వెళ్ళి నేర్చుకోవడం ఎంతైన శ్రేయస్కరం. అదొక మంచి exercise కూడా. ధనవంతు లయితే వారి ఇంటిఆవరణలోనే ఒక swimming pool ను కట్టించుకొంటారు.

They have a private swimming pool.

పైన చెప్పుకొన్న personal computer, can opener, swimming pool మొదలైనవన్నీ రెండు పదాలతో ఏర్పడిన నామ వాచకాలే. వీటినే Compound Nouns అంటారు.

పదాలను ఎక్కువగా ఉత్పత్తి చేయడానికి ఇంగ్లీషు భాషలో బాగా వాడబడే పద్ధతి ఇది.

పైన చెప్పినవన్నిటిని Countable Compound Nouns అంటారు. అంటే, వీటికి బహువచనముండి, అవి ఎన్నో మనం చెప్పుకోవచ్చునన్న మాట. ఇటువంటివే మరికొన్నిటిని చూద్దామా!

మనం రాత్రివేళ ఏ వేళ నిద్రలేవాలన్నా Alarm clock వాడుతుంటాము.
ఒక దేశానికున్న వాయు సేనను Air force అంటారు. Indian Air Force is very famous in the world.
అలాగే ఒక దేశానికున్న వైమానిక సాధన సంపత్తినే air power అంటారు. అంతెందుకు ఒక దేశం వేరొక దేశంపై విమానం నుండి బాంబులను వేస్తూ చేసే దాడిని air raid అంటారు.
పసి పిల్లలు మాట్లాడే ముద్దు పలుకులనే baby talk అంటారు.
ఈ రోజుల్లో చాలామంది పిల్లలకు డబ్బా పాలు baby milk వాడుతున్నారు.
అంతెందుకు, మనం ఉపయోగించే bus stand, bus conductor, bus stop మొదలైన పదాలన్నీ bus నుండి వచ్చినవే గదా?
ఎవరికైనా గుండె నొప్పి వచ్చిందంటే, అందరికి భయమే.
Ramana had a heart attack three years ago.
ఈ రోజుల్లో High Court అంటే తెలియనివారు, High Schoolకు వెళ్ళనివారు, film stars ను అభిమానించని వారు అరుదు.
ఇప్పటి వరకు మనం చెప్పుకొన్న compound nouns అన్నీకూడా రెండు పదాలు ప్రక్క ప్రక్కన ఉంచగా ఏర్పడినవే. మరో రకం పదాలు చూడండి.
చిన్న పిల్లలను చిన్న బండిలో ఉంచి, తీసుకొంటూ వెళ్తుంటాం కదా. అదే baby-sitter అంటే పిల్లనుఎత్తుకొని భోజనం చేయలేము కదా?
Can't you find a baby-sitter and come over dinner?
కొద్ది మంది, ఇతర భాషలు నేర్చుకొని విదేశాలలో ఉన్నవారితో, ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూ ఉంటారు.
The only experience he has got of foreign language is pen friends.
ఈ compound noun లో ఆయా పదాల మధ్య hyphen లేదా చిన్న గీత ఉంది. మనం తెలుగులో ఉపయోగించే పదాలైన కోడలు, అల్లుడు, తోడికోడలు, తోడల్లుడు మొదలైన వాటికి ఇంగ్లీషు భాషలో ప్రత్యేకమైన పదాలేమీ లేదు. కేవలం ఈ coupound nouns మాత్రమే ఆ అర్థాలను సమకూరుస్తాయి.
daughter-in-law, son-in-law, sister-in-law, brother-in-law, father-in-law మొదలైనవి.
Her brother-in-law lives in China with his family.
ఇటువంటివే మరికొన్ని compound nouns చూద్దాం. తల్లి దండ్రులలో ఎవరో ఒకరిని మాత్రమే కలిగి ఉన్న కుటుంబాలను one-parent family అంటారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిపి ఏర్పడిన సంఘాన్ని Parent Teacher Association అంటారు.

They are the children from one-parent families.
Another route is by active participation in a Parent-Teacher Association.
ఇటువంటివే Letter-box, looker-on, cover-up, passer-by మొదలైన compound nouns.
ఇక మరో రకం ఉన్నాయి. వీటిలో ఆ రెండు పదాలు కలిపే ఉంటాయి. స్కూలులో పిల్లలు ఎక్కువగా football, volleyball మొదలైన ఆటలు ఆడుతూ ఉంటారు. కాలికి వేసుకొనేచెప్పులు మొదలైన పాద రక్షలను footwear అంటారు. కాలి అడుగు జాడలను foot prints అని, కాలి అడుగుల సవ్వడిని footsteps అని అంటారు.
He followed the footprints of his father.
Walking along the darkened street, he heard foot steps close behind him.
అయితే, ఈ compound nouns ఇలామూడు రకాలుగా ఏర్పడడానికి కారణం ఏమైఉంటుందా అని భాషావేత్తలు తలలు బాదుకొన్నారు.
J.N.Hook అనే రచయిత ఉద్దేశంలో, ఈ compound nouns ఏర్పడడం మూడు దశలలో జరిగి ఉండవచ్చని వాటిని గూర్చి మనం తరువాత ముచ్చటించు కొందాం.

72

# కొన్ని వర్ణనలు - 1
# Fairy Tales

Our grand father knew hundreds of fairy tales, and we always loved to hear them.

మంత్ర తంత్రాలున్న కథలు, తాతయ్యకు వందలకొద్దీ వచ్చు. అవి వినడమంటే మాకెంత ఇష్టమో!

పై వాక్యంలో Fairy Tales అనే పదం Componund Nouns కు ఉదాహరణ.

అలాగే అగ్నిప్రమాదం సంభవించినప్పుడు, వాటిని ఆర్పడానికి వచ్చే fire engine కాని, ఆ ప్రమాదం నుండి బయట పడడానికి, ఒక భవనం నుండి వచ్చేదాని fire escape కాని, ఇంట్లో నిప్పునార్పే fire extinguisher కాని, ఈ పదాలన్నికూడా Compound Nouns గానే వ్యవరింపబడతాయి.

ఇక మనం నిత్య జీవితంలో ఉపయోగించే handball, handbag, teacup, armchair, weekend మొదలైనవి కూడా Compound Nouns అయినా కూడా, రెండు పదాలు కలిసిపోయి ఉంటాయి.

మరికొన్నిటిలో మొదటి పదం ఒక అక్షరమే కావచ్చు. మనం వాడే T-shirt రోగులు తీయించుకునే X-ray అనేవి వీటికి ఉదాహరణలుగా చెప్పుకోవచ్చు.

కొన్ని సమయాలలో ఈ Compound Nouns లో మొదటి పదం adjective (విశ్లేషణం) కూడా కావచ్చు.

ఫోటో స్టూడియోలో రీలును కడిగే రూమును darkroom అని కలిపి వ్రాయాలి. అంటే ఇది Compound Noun అన్న మాట.

కానీ a dark room అని వాడినట్లయితే మొదటి పదం adjective గానే ఉపయోగపడి, ఒక చీకటి గది అనే అర్థం వస్తుంది.

ఇటువంటివే కొన్ని పదాలు చూడండి.

Geetha grows a lot of tomatoes in her greenhouse.

The teacher is writing on the blackboard.
Their conversations were taken down in shorthand by a secretary.
She brought the hotplate for cooking food.
ఈ Compound Words ఇన్ని రకాలుగా ఏర్పడడానికి J.N.Hook తన History of English Language లో ఇచ్చిన వివరణ ఏమిటంటే-
మొట్టమొదటిగా మన అవసరాలను బట్టి, వీలునుబట్టి రెండు పదాలను కలిపి వాడడం మొదలుపెడతారు. ఉదాహరణకు Ball ను కాలితో తన్నుతూ కాక, పైన ఏర్పరచిన ఒక Basket లో వేయడమనే ఆట ప్రారంభమైన మొదటిరోజుల్లో ఆ రెండు పదాలను ప్రక్కప్రక్కన చేర్చి basket ball అని వ్యవహరించేవారు. ఇది తొలిదశ.
కాలక్రమేణా, ఇది బాగా ప్రాచుర్యం పొంది, ఆ రెండు పదాల మధ్య చిన్న గీతతో దానిని basket-ball అని వ్రాయడం, ప్రింట్ చేయడం ప్రారంభించారు.
ఇక ఈ ఆట బాగా వ్యాప్తిలోనికి రావడంతో ఆ రెండు పదాలను కలిపి వేసి, basketballగా వ్యవహరించడం జరుగుతుంది.
అయితే, ఈ రకమైన వివరణకు, మిగిలిన భాషావేత్తలు అంత సుముఖంగా లేరు. ఏమంటే High School అనే Compound Nounను దాదాపు 100 సంవత్సరాలుగా వాడుతూనే ఉన్నా ఆ రెండు పదాలను వేరువేరుగాను ఉపయోగిస్తున్నారు.
ఇక, ఇప్పుడు మరికొన్ని Compound Nouns గూర్చి ముచ్చటించుకొందాం.
ఈత నేర్చుకొనే కొలనునే Swimming pool అంటాము కదా! అంటే, ఆ పనిచేయడాన్ని వివరించే క్రియకు ing form చేర్చగా ఏర్పడ్డ నామవాచక రూపాన్ని. ఈ Compound Noun లో తొలి పదంగా వాడతారు. Swimming అనేది అటువంటి పదమే. దీనిని gerund అని అంటారు కూడా.
ఇటువంటివే కొన్ని ఉదాహరణలు చూడండి.

| | | |
|---|---|---|
| breaking news | | dailing tone |
| dining hall | booking office | living faith |
| dining car | fitting room | rocking horse |
| sleeping pills | flying squad | running commentary |
| sleeping sickness | hunting ground | running water |
| parking meter | living room | saving bank |
| leading man | washing machine | waiting room |
| packing case | measuring jar | flying saucer |
| frying pan | sweeping machine | |

shopping centre riding school

రైల్వేకు సంబంధించి ఏదైనా train లో భోజన, ఫలహారాలు చేయడానికి ఉపయోగపడే ప్రత్యేక కంపార్ట్‌మెంట్‌ను dining car అంటారు. ఆఫ్రికా దేశాల్లో కొన్ని కీటకాలు కుట్టినట్లయితే, వారు క్రమంగా నిద్రావస్థకు చేరుకొని, కొద్ది కాలంలో చనిపోతారు. ఇటువంటి వ్యాధిని sleeping sickness అంటారు. కొన్ని రెడీమేడ్ బట్టల దుకాణాలలో, అవి వేసుకొని సరిపోవో లేవో చూసుకోవడానికి ప్రత్యేక గదులుంటాయి. వాటినే fitting rooms అంటారు.

మరికొన్ని compound nouns ఉంటాయి. వాటిని మనం లెక్కించలేం. అవన్నీ uncountable compound nouns.

| | | |
|---|---|---|
| air conditioning | dry-clearing | science fiction |
| mineral water | fast-food | table tennis |
| birth control | water-skiing | washing powder |
| chewing gum | junk food | fancy dress |
| old age | first aid | common sense |
| stainless steel | food poisoning | do-it-yourself |

Old age is sickness only. if one makes it so.

కొన్ని compounds nouns కేవలం ఏకవచనంలోనే ఉపయోగింపబడతాయి.

| | | |
|---|---|---|
| arms race | generation gap | open air |
| bain drain | long jump | death penalty |
| cost of living | space age | human race |
| dress circle | public sector | general public |

చదువుతున్న వారంతా ఉద్యోగాలకు విదేశాలకు పోవడాన్నే bain drain అంటారు.

Our country suffered a huge braindrain in recent years.

**73**

# compound adjectives

మనం ఏదైనా వస్తువును గురించి గాని, ఎవరైనా వ్యక్తి గురించి గాని చెప్పాలన్నా, ఎవరి గుణగణాలైనా వర్ణించాలన్నా కొన్ని పదాలు అవసరం. వాటినే ADJECTIVES అంటారు. good, clever, lazy, dull, high, low మొదలైన పదాలన్ని అటువంటివే.

కాని ఒక్కోసారి కేవలం ఒక్క పదం మాత్రమే సరిపోక మరికొన్ని పదాలను వాడతాం. ఇతరులకు అర్ధమయ్యేలా ఏదో ఒక దానితోపోల్చిమరీ చెప్తాం. వర్ణించడానికి ఉపయోగపడే ఇటువంటి పదాల సమూహాన్నే Compound Adjectives అంటాం.

Ravi Teja was a curly-haired, sun-tanned, blue-eyed, rosy-cheeked, thin-lipped, broad-shouldered, left- handed, long - legged, flat-footed youngman, wearing an open-necked shirt, brand-new, tight-fitting jeans and open-toed sandals.

ఇవన్నీ ఒక మనిషిని చూడగానే అతని ఆకారాన్ని, అతని దుస్తులు మొదలైన వాటిని గూర్చి వివరించే పదాలు. అదే ఒక వ్యక్తి కారెక్టర్ గూర్చి చెప్పాలంటే ఆ పదాలు వేరు.

ఒకమ్మాయిని గూర్చి వేళాకోళంగా చేసిన ఈ వర్ణన చూడండి.

Manasa was absentminded (మతిమరుపుగల) easy-tempered (సంతోషంగా ఉండే), warm-hearted (దయాగుణం గల) and quick-witted (తెలివైన) ఇక ఈ పదాల గూర్చి కాస్త వివరంగా చర్చిద్దాం.

ఎవరైనా తన ధ్యాసలో తానుంటూ, బయట ఏం జరుగుతున్నదీ పట్టించుకోని వారిని absent-minded persons అనే దాని వాడకం హెచ్చు. She absent mindedly left her umbrella on the bus...

జీవితాన్ని తేలికగా తీసుకొంటూ దేనిగురించి కూడా పెద్దగా వర్రీ అవకుండా, దేనిపైనా త్వరగా కోపం తెచ్చుకోకుండా ఉండే మనస్తత్వాన్ని easy-going అంటారు.

Our teacher is very easy-going, she doen't mind ifwe turn up late.

Sarish is a friendly, easy -going type of guy.
ఇక, ఇతరులతో స్నేహంగా మెసలుతూ, నవ్వుతూ, నవ్విస్తూ ఉండేవారిని good-humoured అంటారు.
The walkers were good-humoured despite the bad weather.
They made a good-humoured remark.
అలాగే ఎప్పుడూ ప్లెజంట్‌గా ఉంటూ, చూడాలనిపించే ముఖాన్ని good-natured face అంటారు.
అంతేకాదు. ఇతరుల పట్ల దయగా ఉంటూ,ఎవరికైనా సాయం చేయడానికి ముందుకు వచ్చే మనస్తత్వం గలిగిన వారిని good-natured people అంటారు.
అన్నట్లు, అందంగా, ఆకర్షణీయంగా ఉన్నవారిని గూర్చి good-looking అనే compound adjective ను వాడతారు. సాధారణంగా ఇది స్త్రీలకే వాడుతున్నా, మగ వారిని గూర్చి కూడా ఇలా చెప్పవచ్చు.
He is very good-looking but not terribly bright.
అదే విధంగా, ఇతరులతో స్నేహంగా, ఆత్మీయంగా ఉండేవారిని warm-hearted అంటారు.
She is a good warm-hearted woman.
ఇకపోతే, కొద్దిమంది ఉంటారు. ఎదుటివారు ఏమైనా అంటే, ఏమాత్రం తడుముకోకుండా, నవ్వుతూ టక్కున సమాధాన మిస్తారు. ఇటువంటివారే పరిస్థితులను అర్థం చేసుకొని, చప్పున నిర్ణయాలు తీసుకోగలరు. ఇటువంటివారినే Quick witted persons అంటారు.
ఇంతకీ ఆ అమ్మాయి గురించిన వివరాలింకా పూర్తిగాలేదు. కాస్త వెటకారంగా చెప్పేవారికి మరిన్ని పదాలుంటాయి.
Perhaps she is a little big-headed. (తన గురించి తాను గొప్పగా ఫీలవడం) two-faced (పైన ఒక రకంగాను, లోన మరో రకంగాను ఉండడం) self-centred (అహం భావంగా ఉండడం) and stuck-up (ఎందరిలో ఉన్నాతానే importantగా అనుకోవడం.
మరి ఈ పదాల గురించి మరింత వివరంగా తెలుసుకొందాం.
అవతలివారెవరైనా, ఎంత స్థాయిలో వారైనాసరే - అటువంటి వారెవరిని పట్టించుకోనంత గర్వం ఉంటుంది కొద్ది మందికి, వారినే big-headed persons అంటారు.
She is so big-headed!
కొద్దిమంది మనతో బాగానే మాట్లాడతారు. కాని మనం లేని సమయంలో మన గురించి బయటి వారితో తక్కువచేసి మాట్లాడతారు.ఏమాత్రం నిజాయితీ లేకుండా,

ఒక్కో మనిషి దగ్గర ఒక్కో రకంగా మాట్లాడే వీరినే two-faced అంటారు. I don't trust her-I suspect she's a bit two-faced.

మరి కొద్దిమంది ఎంతసేపూ వారి గురించే తప్ప, ఇతరుల యొక్క కష్టనష్టాల గూర్చి గాని, మిగిలినవారి ఫీలింగ్స్ గూర్చి గాని అసలు పట్టించుకోరు. వారి ధ్యేయమల్లా వారి పని పూర్తికావడమే. ఇటువంటి వారే self centred.

Ramesh is a self-centred, ambitious and bigoted man.

వాళ్ళు పట్టిన కుందేలుకు మూడే కాళ్ళని వాదించే వాళ్ళనే Bigoted people అంటారులే.

ఇక stuck-up people అనే వాళ్ళు చూశారూ, వారిదృష్టిలో అవతల వారి కన్నా తామే గొప్ప అని, తమ ఆలోచనలేఉన్నతమైనవని, మిగిలిన వారంతా తమతో మాట్లాడే అంత స్థాయిలో లేనివారని, వీరి ఉద్దేశ్యం. అందుకే ఎవరి తోను ఎక్కువగా సాన్నిహిత్యంగా ఉండరు.

ఇలాంటివే మరికొన్ని పదాలున్నాయి. కొద్దిమందిని కదిపితే చాలు, వాళ్ళ ఇబ్బందులు, బాధలు గూర్చి చెప్పడం మొదలుపెడతారు. వీరికి ఎంతసేపూ వారి గురించే ఆలోచన. ఇటువంటి వారిని self-absorbed అంటారు.

She is very self-absorbed. She talks to you to death about her health problems.

కొద్దిమంది బాధలు ఎవరు చేసినవీ కావు.స్వయం కృతాలు. Most of Jyothy's problems are self-inflicted.

కొద్దిమంది అయితే ఇతరులతో ప్రమేయం లేకుండా తమంతట తామే టైటిల్స్ ఇచ్చేసుకొని ఏదో ఉద్ధరిస్తున్నట్లు పోజుపెడతారు.

The self-styled saviour of his people is in fact a dictator.

The media appears to be full of self-styled "experts" who are happy to give their views on subjects that they actually know very little about.

74

# compound adjectives - 2

మనం ముందు చెప్పుకొన్నట్లు, ఒక వ్యక్తిని గాని, సంఘటనను గాని వర్ణించేటప్పుడు మరింత వివరంగా చెప్పాలంటే దానితోనో పొల్చి ఒకటికన్నా ఎక్కువ పదాలతో చెప్తాం. ఉదాహరణకి ఎవరికైనా కాస్త జుట్టు తెల్లబడిందనుకోండి. వెంటనే అతనిని Grey-Haired person అంటారు.

అయితే, ఇలా ఎక్కువ పదాలతో ఏర్పడిన Compound Adjectives అనేవి ఎలా ఏర్పడతాయి. అనే విషయాన్ని మనం కాస్త వివరంగా ముచ్చటించుకొందాం.

Grey-hair అనే దానిలో మొదటి పదం adjective (అంటే విశేషణం) కాగా, రెండవ పదం Noun . అయితే దీని చివర "ed" చేర్చగా, మన compound adjective ఏర్పడిందన్న మాట.

కొద్దిమంది చాలా సంకుచితంగా ఆలోచిస్తారు. ఇతరులు చెప్పిన వాటి గురించి కొద్దిగా కూడా ఆలోచించరు. వినరు కూడా.

ఇటువంటి వారినే Narrow-minded people అని, ఇటువంటి భావాలు, ఆలోచనలను narrow-minded opinions, narow-minded views అని అంటారు. అలా కాకుండా విశాల భావాలు కల్గిన వారిని Broad-minded persons అంటారు.

అలాగే కొద్దిమంది, దేనిలోనూ rigid గా ఉండకుండా క్రొత్త భావాలకు స్వాగతం చెప్తుంటారు. ఇతరుల అభిప్రాయాలను అర్థం చేసుకొని, మన్నిస్తారు. ఇటువంటి వారినే open-minded people అంటారు.

ఇలా open అనే adjective తో ప్రారంభమయ్యే compound adjectives మరికొన్ని ఉన్నాయి.

ఏమీ లక్ష్యం లేకుండా, కాలపరిమితి లేకుండా కొనసాగే వాటిని open-ended అంటుంటారు.

They are not willing to enter into open-ended discussions.

Our contract is open-ended

It is an open-ended housing policy. It may change according to needs.
ఇతరుల ఎడల సుహృద్భావనతో, ఏ రకమైన సాయం చేయడానికైనా వెనుకాడని వారిని open-hearted persons

అంతెందుకు షర్ట్ వేసుకొన్నప్పుడు అందరూ టై కట్టుకోరు కదా! అందుకని కాలర్‌వద్ద బటన్ పెట్టుకోకుండా ఉంటారు. అటువంటి చొక్కాలనే open necked shirts అంటారు.

అన్నట్లు cold-blooded murder అని ఎప్పుడైనా విన్నారా? ఏమాత్రం దయాదాక్షిణ్యం లేకుండా, అతి క్రూరంగా చేసిన హత్య. ఇలా నిర్దాక్షిణ్యంగా అవతలి వారని చంపేవాడిని Cold-blooded killer అంటారు.

ఒక దంపతులున్నారు. అతనేమో ఎదుటివారి ఇబ్బందులను గాని, బాధలను గాని అర్థం చేసుకోడు. ఒకవేళ తన వలన వారికి హాని కలిగినా ఏమీ పశ్చాత్తాపడడు. అతను cold-hearted person. కాని అతని భార్య చాలా మంచిది. ప్రతివారి కష్టాన్ని గమనించి, వారికి తనకు తోచిన సాయాన్ని చేస్తుండేది.

Somaiah is cold-hearted.

But his wife is a good and warm-hearted woman.

కొంత మంది కాలానుగుణంగా మారలేరు. పాత భావాలనే పట్టుకు వేలాడతారు.

She is a bit old-fashioned in her outlook.

My parents are old-fashioned about relations and marriage.

అంతే కాదు, కాలాన్ని బట్టి వస్తువులు, మోడల్స్ మారి పోతుంటాయి. ఇవేకాదు భావాలు, అభిప్రాయాలు కూడా. అవన్నీ old - fashioned అని తీసిపారేస్తుంటారు.

Old-fashioned clothes. Old-fashioned furniture.

Old-fashioned ideas. "Wireless" is an old-fashioned word for "radio".

మీనాక్షికి ముక్కుమీద కోపం. సరైన కారణమేమి లేకపోయినా కూడా అందరి మీదా ఇంతెత్తున లేస్తుంది. అటువంటివారినే short-tempered people అంటారు.

సురేష్‌కు ముందాలోచన కించిత్తు కూడా ఉండదు. అప్పటికీ పని అయిపోతే చాలు. దానవలన భవిష్యత్‌లో ఏమైనా కష్టానష్టాలున్నాయా అన్న ఆలోచనే ఉండదు. వాడొక short-sighted person.

అయితే ఇలా వ్యక్తులే కాదు, సంస్థలు, ప్రభుత్వాలు కూడా దూరాలోచన లేకుండా తాత్కాలిక ప్రయోజనాల కోసం ఏవో చేస్తుంటాయి. అవసరమైనవి ఎన్నిటినో ప్రక్కనపెట్టేస్తాయి. సాంకేతిక రంగంలో సరైన పరిశోధనలకు ఖర్చుపెట్టడానికి, ముందుకు రాకపోవడం ఇటువంటిదే.

It is vey short - sighted of the government not to invest in techno-

logical research.

I know it's a short sighted policy.

అన్నట్లు కొద్దిమందికి దృష్టిలోపం ఉంటుంది. కొద్దిమంది కంటికి దగ్గరగా ఉన్న వస్తువులును మాత్రమే చాలా క్లియర్‌గా చూడగలరు. దూరంగా వున్న వస్తువులు వారికి ఆనవు. వారిని కూడా short-sighted people అని అంటారు.

She is short-sighted.

అలాగే దూరంగా ఉన్నవస్తువులను మాత్రమే బాగా చూడగల్గి, దగ్గరగా ఉన్న వాటిని సరిగా చూడలేనివారుంటారు. వారే long-sighted persons.

మనకు వచ్చిన కొన్ని ఫీలింగ్స్ కాని అనుభవాలు గాని చాలా కాలం మదిలో అలా నిలిచిపోతాయి. కొన్ని పరిస్థితులైనా అంతే. ఎంతకూ మారవు. అటువంటి వాటినే long-lived. అంటారు. చిరకాల స్నేహం అటువంటిదే.

Their friend ship is long-lived.

మరికొన్ని భాషలు, బంధాలు పరిస్థితులు కేవలం తాత్కాలిక మైనవి. త్వరగానే మారిపోతాయి.

I had a few relationships at college, most of which were fairly short-lived.

అన్నట్లు ఏదైనా సంస్థగాని, ఫ్యాక్టరీ గాని, దానికి సరిపడా పనివాళ్ళుంటేనే బాగా నడుస్తుంది. కాని కొన్ని సంస్థలు స్టాఫ్ కొరతతో ఇబ్బంది పడుతుంటారు. వాటినే short-handed అంటారు. ఎక్కువమంది సెలవులో ఉన్నా ఇంతే.

A lot of people are on holiday this month.

So we are a bit short-handed.

పూర్వకాలంలో కవులు, శాస్త్రవేత్తలు, అధ్యాత్మిక భావాలున్నవారు జుట్టు బాగా పెంచుకొని, జులపాలతో ఉండేవారు. వారే long-haired people అంటే.

They are long - haired intellectuals.

సుబ్బారావు మాట్లాడడం మొదలుపెట్టాడంటే ఒక పట్టాన ఆపడు. ఇవతలి వాళ్ళు ఏమనుకొన్నా, ఏమైపోయినా వాడసలు పట్టించుకోడు.

Subba Rao is a long - winded speaker.

అంతేకాదు, ఎక్కువ పదాలతో చాలా పెద్దదిగా ఉండే ఉత్తరం గాని, ఉపన్యాసం గాని, long-winded అనే పిలువబడుతుంది.

That was the most long - winded speech, I have ever had to sit through.

Chalapathi is long winded and boring lecturer.

75

# compound adjectives -3

మిమ్మల్నెవరైనా starry-eyed అన్నారనుకోండి. మీరసలు ఊరుకోవద్దు. ఏమంటే, ఎప్పుడూ ఊహలలో, కలలలో విహరిస్తూ అవే వాస్తవాలనే భావనతో ఉండే వారినే starry-eyed అంటారు.

He is easy to be starry-eyed about a place, you have never been to.

ఎప్పుడైనాసరే నిజంకన్నా ఊహ బావుంటుంది కదా?

ఇంతకూ ఇలా రెండు, మూడు పదాలతో ఏర్పడిన adjectives (విశేషణాలు)ను, compound adjectives అంటారని మనం ఇదివరలో తెలుసుకొన్నాం గదా! సాధారణంగా, ఈ పదాల మధ్య hyphen (చిన్న గీత) ఉంటుంది.

వీటిలో కొన్ని ఒక adjective నకు ప్రక్కన noun ఉంచి "ed" చేర్చగా ఏర్పడినవి. ఉష్ణ రక్త జంతువులను hot-blooded animals అని, శీతల రక్త ప్రాణులను cold-blooded animals అని అంటారు.

వీటిలో hot, cold అనేవి విశేషణాలు కాగా, blood అనే నామ వాచకానికి "ed" చేర్చగా ఏర్పడినవి.

ప్రస్తుత రోజుల్లో soft-ware రంగం వైపు విపరీతంగా ఆకర్షింపబడుతున్నారు. ఏమంటే, ఆ ఉద్యోగంలో జీతం బాగా దొరుకుతుంది.

It is a well-paid job.

కానీ, కాంట్రాక్ట్ టీచర్‌కు వచ్చేది చాలా తక్కువ.

He is just a poorly-paid teacher.

ఈ రకమైన compound adjectives లో, మొదట ఒక adjective లేదా adverb వచ్చి, దానిని ఒక veb యొక్క మూడవ రూపం (past-participle) తో కలుపుతారు.

పై పదాలలో well, poorly అనేవి adverbs కాగా, paid అనేది pay అనే verb యొక్క మూడవ రూపం.

ఇటువంటివే మరికొన్ని పదాలను చూద్దాం.

వేటి గురించైనా కానీ లేదా ఎవరి గురించైనా గాని మంచిగా చెప్పాలంటే ఈ well అనే పదంతో ప్రారంభిస్తారు.
పరిస్థితులకు అనుగుణంగా నడుచుకొనే వ్యక్తిని well-adjusted person అంటారు.
సమయానుకూలంగా, అర్థవంతంగా వ్యవహరించడాన్ని well-advised అంటారు.
"ఆమె ఇప్పుడే ఈ సమస్యను పరిష్కరించడం మంచిది. వాడు డాక్టర్ని వెంటనే కలవడంసరైన పని. టిక్కెట్లు ముందుగానే బుక్ చేయడం మంచిది." అని అంటూ ఉంటారు.
She would be well-advised to tackle this problem urgently.
He would be well-advised to see the doctor about that pain.
You would be well-advised to book in advance.
కొద్ది మంది ఎటువంటి పరిస్థితులోను తొణకరు.
His response was well-balanced.
ఎవరైనా ఆరోగ్యం కాపాడుకోవాలంటే అన్ని సమపాళ్ళలో ఉన్న well-balanced diet తీసుకోవడం ఎంతైనా మంచిది.
సత్ప్రవర్తన కలిగిన పిల్లలను well-behaved children అంటారు.
The audience was surprisingly well-behaved.
పూర్వం ఉన్నత కుటుంబాల నుండి వచ్చి, మర్యాదగా నడుచుకొనే వారిని well-bred అనేవారు.
She is a well-bred young lady.
ఆమె ఎంత సభ్యత కల్గిన కుటుంబంలో పెరిగిందంటే, తన నిరాశ, నిస్పృహలను బయటకు కనపరచదు.
She was too well-bred to show her disappointment.
అవసరమైన వస్తువులన్నీ వుండి, సౌకర్యవంతంగా ఉండే భవనాన్ని కాని, హెూటల్‌ను కాని well-appointed అని వాడతారు.
The hotel has spacious, well-appointed public rooms and bedrooms.
అంతే కాదు, మాటలు తూచి తూచి వాడడాన్ని well-chosen అంటారు.
He introduced the visitors with a few well-chosen words.
ఒకరి యెడల స్నేహపూర్వకంగా, అనుకూలంగా ఉండడాన్ని well-disposed అంటారు. He shows well-disposed nature towards her.
అలాగే ఎవరైనా తలదువ్వుకొని పరిశుభ్రంగా, నీట్‌గా కన్పిస్తే well-groomed hair అని, మంచి ఫ్యాషన్ దుస్తులు గాని, లేక ఖరీదైన దుస్తులు తీసుకొంటే well-dressed అని, సంస్కారం ఉట్టిపడేలా ప్రవర్తిస్తే well-mannered అని, బాగా పేరు పొందితే well-known అని అంటారు.

అంతెందుకు ఎవరైనా ఏదైనా పని బాగా చేసినట్లైతే, మనం well-done అని అభినందిస్తాం.

You have passed your driving test. well done.

అలాగే ఎక్కువసార్లు చదవబడిన పుస్తకాన్ని a well-thumbed book అని, ఎక్కువగా వాడబడిన రోడ్‌ను a well-trodden road అని, ఎక్కువసార్లు వేసుకొన్న దుస్తులయితే, a well-worn sports jacket అని వాడుతుంటారు.

అదే విధంగా, ఏదైనా మంచిది కానట్లయితే ill అనే adjective తో ప్రారంభమయ్యే comound adjective ను వాడతారు.

ఒక పని సరైనది కాదని చెప్పడానికి ill-advised అంటారు.

He would be ill-advised to travel on his own. Her remarks were ill-advised.

చూడండి, కొద్ది మంది పని మొదలుపెడతారు గాని, దానికి సరైన ప్లాన్ ఉండదు. అటువంటిది ఫెయిల్ అయిందని బాధపడితే ఎలా?

His project was ill-conceived.

మనం సొసైటీలో రకరకాల మనుష్యులను చూస్తూ ఉంటాము. ఇతరులతోఅమర్యాదగా ప్రవర్తించే ill-mnnered people ఉంటారు. ప్రతి దానికి కోపం తెచ్చుకొని ఊరికే మండిపడితే ill-tempered persons. అంటారు.

ఇక మరికొద్ది మంది ఉంటారు. వాళ్ళు బయట ఎటువంటి విమర్శకు అంత త్వరగా గాయపడరు. కొన్ని ఉద్యోగాలకు అటువంటి లక్షణం అవసరం.

She has to be pretty thick-skinned to survive as a politician.

రాజకీయాల్లో రాణించాలంటే ఇది తప్పనిసరి.

He does need to be thick-skinned to survive as a politician.

కాని జరుగుతున్నదేమిటో అర్థం చేసుకోనంత slow-witted గా ఉండకూడదు. కొద్ది మంది ఇతరుల పట్ల దయతో ప్రవర్తిస్తూ ఉంటారు. వారు open-hearted గా ఉంటారు. అలాగే మరి కొద్ది మంది ఇతరుల అభిప్రాయాలను కూడా మన్నిస్తూ open-mindedగా ఉంటారు.

He is quite open minded about that subject.

కొంత మంది అయితే అవతలి వారు చెప్పే దానితో ఎంతో ఆశ్చర్యానికి లోనై, నోరు తెరుచుకొని ఉండిపోతున్నారన్నమాట. అలాగే shock అయినా కూడా.

They stared open-mouthed at the extent of the damage.

ఇక ఇవన్నీ కాకుండా, బయట ఏ చిన్నది జరిగినా ఎవరు కించిత్తు బాధపడినా బాహ్యాపరిస్థితులకు త్వరగా affect అయ్యే thin-skinned people కొద్దిమంది అయితే,

76

## compound adjectives - 4

ఒక మార్గంలో వాహనాల రాకపోకలకు ఒక వైపు వెళ్ళడానికి మాత్రమే అనుమతించడాన్ని one-way traffic అంటారు. ఇది మనకు నిత్య జీవితంలో అనుభవ పూర్వకమైన విషయమే. అయితే, గ్రామర్ పరంగా ఆలోచిస్తే, ట్రాఫిక్ అనేది నామవాచక పదం కనుక దాని గురించి చెప్పే one-way అనేది adjective అనే మాట. అయితే ఈ adjective కూడా, రెండు పదాలతో ఏర్పడినది కనుక compound adjective అంటారు.

ఇక, ఈ one-way అనే దానిని గూర్చి ఆలోచిస్తే దీనిలో మొదటిది సంఖ్యను తెలియజేస్తుంది. రెండవది noun. అలాగే one-track mind అనే దానిని గూర్చి తెలుసుకొందాం. 'ఒక విషయం గురించి మాత్రమే ఆలోచించడం' అది దీని అర్థం. కొన్నికార్యక్రమాలుంటాయి. వాటిలో కొన్నిటికి, ఎవరో ఒకరు మాత్రమే పూర్తి బాధ్యతతో అన్నీ తానై చేస్తాడు. అది పురుషుడైతే one-man show అని స్త్రీ అయినట్లయితే one-woman show అని అంటారు.

ఇకపోతే, కొన్ని ఆటలలో ఇరుపక్షాలు సమానంగా ఉండవు. ఒక జట్టు మరో జట్టుతో ఏ రకంగానూ సరిపోదు. కనుక అతి తేలికగా ఓడిపోతుంది. దానినే one-sided contest లేదా one-sided match అన అనొచ్చు. సుబ్బారావుతో ఎవరైనా మాట్లాడడానికి జడుస్తారు. ఏమంటే వాళ్ళు మాట్లాడడానికి ఏమీ వుండదు. అందుకు అవకాశం కూడా ఇవ్వడు. అంతా తాను మాట్లాడడంతోనే సరిపోతుంది.

It is a one-sided conversation.

ఈ compound adjective లో number + past participle ఉంటాయి.

అన్నట్లు కథలలో ఒంటి కంటి రాక్షసులుంటారు తెలుసుగా.

On the way, he met a one-eyed monster, అదే విధంగా, కొన్ని కత్తులకు రెండు వైపులా పదును వుంటుంది.

I want a two-edged knife.

Here is a two edged blade.

కొన్నిటి వలన మంచి ఎలా జరుగుతుందో, అంతే చెడు కూడా వుంటుంది. కీర్తి రావడం వలన పేరు రావడంతో పాటు, చిక్కులు కూడా ఎదురౌతాయి.

Fame can be a two-edged sword.

కొన్ని మాటలు ఎలా ఉంటాయంటే మనల్ని తిట్టినటూ తెలియదు, పొగిడినట్లు తెలియదు.

It is a two edged remark.

మెహన్ మాటలు నమ్మడానికి వీలులేదు. మనతో ఒక మాట చెప్పి, బయటకు వెళ్ళి మరొకటి చెపుతాడు.

Mohan is a two-faced man.

హాస్టల్‌లో ఎక్కువ మంది పట్టడానికి వీలుగా two-tier cots వాడతారు.

శ్రీకాంత్ తల్లిదండ్రులు ఎప్పుడో విడిపోయారు. అతను తల్లితోనే ఉంటాడు. ఇదొక one-parent family.

ప్రతి వాహనానికి కూర్చునే వారి సంఖ్యను నిర్ణయిస్తారు. మనం వాడే మోటార్ బైక్స్ అన్నీ కూడా two-seater వాహనాలే.

Once we travelled by a ten-seater minibus. It is a car with four-mile drive.

ఇక్కడొక విషయం మనం గుర్తుంచుకోవాలి. మనం ఎక్కడైనా మూడు రోజుల ట్రిప్ వేసామనుకోండి.

It is a three-day visit అనాలి.

కాని three-days visit అని day అనేదానియొక్క plural number వాడకూడదు.

అయితే దానిని మరోలా చెప్పవచ్చు.

It is a three day's visit.

It is a visit of three days.

ఇక వయస్సు చెప్పడం విషయానికొస్తే దీని వాడకం ఎక్కువ.

He is only a three-day-old boy.

She is a thirty-year-old mother of four.

అంతేకాదు, మూడు అనే సంఖ్యతో compound nouns కాస్త ఎక్కువే వున్నాయి.

కరెంట్‌కు సంబంధించి, మూడు రకాలుగా ఉపయోగపడే three-way switch మనం బాగా వాడుతుంటాం.

అంతెందుకు– ముగ్గురు కూర్చొని జరిపే సంభాషణను a three-way discussion అంటారు.

అలాగే మూడు గ్రూపులు ఉండే పోటీని three - some competition అంటారు.

అన్నట్లు Three D సినిమాలు తెలుసుకదా. మామూలు సినిమాలకయితే, పొడవు,

వెడల్పు మాత్రమే ఉంటాయి. కాని వీటిలో లోతు కూడా కన్పిస్తూ, మన ప్రక్కనే ఉన్నట్లు అన్పిస్తుంది. వీటినే 3-D సినిమాలని కూడా అంటారు. వీటిని చూడడానికి ఒక ప్రత్యేక అద్దాలు కలిగిన కళ్ళజోడు ఉంటుంది.
These glasses allow us to see the film in three_D.
పరుగు పందాలలో, ఒక ప్రత్యేక రకమైనది ఉంది. దీనిలో పాల్గొనే వాళ్ళు ఇద్దరిద్దరు కలిసి ఒక జట్టుగా ఉంటారు. ఒక పిల్లవాని కుడి కాలును, రెండవ వాడి ఎడమ కాలును కలిపి కట్టి, పరుగు పందెంలో పాల్గొనమంటారు. ఇదే three-legged race అంటే.
ఫర్నిచర్‌లో ఒక రకముంది. ఒక సోఫా దాని రెండువైపులా match అయ్యే రెండు కుర్చీలను కలిపి three-piece suite అంటారు. దీనినే అమెరికాలో living-room suite అని పిలుస్తారు.
పూర్వం పందిరి మంచాలు ఉండేవి. వాటి యొక్క నాల్గు కోళ్ళ నుండి పైకి కర్రలుండి, పైన ఫ్రేమ్ ఉండేది. ఆ ఫ్రైమ్ నుండి దోమతెర వేయడానికి వీలవుతుంది. దీనినే four-poster bed అంటారు.
అన్నట్లు five-star hotel అని దేనినంటారో తెలుసా? అన్ని సౌకర్యాలు కల్గిన అధునాతన హోటల్ అన్నమాట.
ఏదైనా బహుమతిని ఇద్దరు కలిపి పంచుకొంటే, They divided the prize fifty-fifty.
దేనికైనా 'మొట్టమొదటిది' అని చెప్పుకోవడం తరచుగా జరుగుతూ వుంటుంది. బ్యాంకు రుణాలతో, మొట్టమొదటగా ఇల్లు కొనుక్కొనే వాడిని first time buyer అంటారు.
అంతెందుకు first-class, second-class ticket అంటూ ఉంటాయి కదా?
ఒకోసారి అగ్నిప్రమాదం జరిగి, ఎవరికైనా వళ్ళు కాలడం జరుగుతూ వుంటుంది. దీనిలో మూడు రకాలున్నాయి.
కొద్దిగా కాలి, వెంటనే డాక్టర్ వద్దకు తీసుకువెళ్తే నయమై పోయినట్లైతే అది first-degree burn.
అలాకాక, బాగా కాలిపోయి వంటిపై బొబ్బలు వచ్చేసి కాస్త సీరియస్ అయితే అది second-degree burn.
అయితే, వళ్ళు పూర్తిగా కాలిపోయి, శరీరం ఛిద్రమై ప్రాణాపాయమైతే దానిని third-degree burn అంటారు.
న్యూస్ రిపోర్టర్లు కూడా first-hand information నే కోరుకొంటారు. ఏమంటే అది వారు స్వీయ అనుభవంతో సంపాదించినది కాబట్టి.
ఎవరైనా హత్య చేసారని తేలితే ఏ పరిస్థితులలో చేసాడనే దానిని పూర్తిగా పరిగణనలోనికి తీసుకొంటారు న్యాయమూర్తులు. అటువంటి వాటిల్లో కావాలని,

ప్లాను ప్రకారం చేసిన హత్యను first-degree murder గా తీసుకొని, దానిని సీరియస్‌గా పరిగణిస్తారు వారు.

ఏదైనా పనిని, ఒకే ఒక్కడు, ఇతరుల సాయం తీసుకోకుండా సాధిస్తే దానినే single-handed achievement. అంటారు.

It is a single handed voyage across the Atlantic.

He built his house single-handed.

77

# compound adjectives - 5

రక్తం రుచి మరిగిన పులిని అదుపులో ఉంచడం కష్టం. అందులోనూ మనుష్యులను చంపి తినేవయితే, మరీ ప్రమాదం.

ఇందులో tiger అనేనామవాచకాన్ని గూర్చి చెప్పే man-eating అనేది విశేషణం (adjective) అన్నమాట. ఈ adjective కూడా ఒకటికన్నాఎక్కువ పదాలు ఉండడం వలన compound adjective అని పిలువబడుతుంది.

ఈ compound adjective లో మొదటి పదం (man) నామవాచకాన్ని సూచించగా, verb యొక్క present participle (ing' form) రెండవ పదంగా వ్యవహరింపబడుతుంది.

ఇలాంటి పదాలైన good-looking, smooth-taking అనే compound. లో మొదటి పదం విశేషణమే (good, smooth) అయితే మరికొన్నిటిలో adverb కూడా ఆస్థానం ఆక్రమించ వచ్చు.

ఇలాంటివే మరికొన్ని compound adjectives గూర్చి చూద్దాం.

ఏదైనా సినిమాకు అవార్డు రావడమంటే, బాగా చెప్పుకోదగిన విషయమే. అది నంది అవార్డు కావచ్చు. ఫిల్మ్ ఫేర్ అవార్డు కావచ్చు లేదా ఆస్కార్ అవార్డు కావచ్చు.

It is an award-winning film.

He is an award winnig author.

అలాగే T.V serialsకు లేదా డిజైన్ మొదలైన వాటికి కూడా అవార్డులు వస్తాయి. కొన్నిటిని చూసినా, వాటి గురించి తెలుసుకొన్నా మనం దానిని మెచ్చుకోకుండా ఉండలేం. అంతగా అవి మన మనసును ఆకట్టుకొంటాయి. awe - inspiring అంటే అదే.

నయాగరా జలపాతం అటు వంటిదే.

Niagara Falls really is an awe-inspring in size and design.

సంగీతకున్న కంప్యూటర్ పరిజ్ఞానం చూస్తే ఎవరికైనా మతిపోతుంది.

Sangeetha's knowledge of computers is quite awe - inspiring.

అంతే కాదు - కొన్ని భవనాలను చూసినా అంతే.
The building was awe-inspring in size and design.
భయానకమైన కథలు విన్నా, అటువంటి సినిమాలు చూసినా - అంతెందుకు - అర్ధరాత్రి ఏమైనా అరుపులు విన్నా, భయంతో రక్తం గడ్డకట్టుకుపోతుంది.
It was a blood-curdling story.
We heard a blood-curdling scream yesterday night.
కొన్ని ప్రశ్నలు బుర్రలు తొలిచి వేస్తాయి. జవాబుకోసం కొట్టుకు చస్తాము అటువంటివే brain - storming questions అంటే.
కొద్దిమంది ప్రాణాలకు తెగించి, అత్యంత ప్రమాదకరమైన ఫీట్లు చేస్తుంటారు.
It was a death-defying leap from an aircraft.
పరుగు పందేల వంటివి ఎంత ఉత్కంఠ భరితంగా ఉంటా యంటే, ఊపిరి బిగబట్టి మరీ చూస్తాము.
It was a breath-taking finish to the race.
కొన్నిటిని చూస్తుంటే ఎంత ఆశ్చర్యానికి లోనవుతాయంటే, ఊపిరితీసుకోవడం కూడా మరచిపోతాము.
Yesterday we witnessed a breath-taking view of the mountains.
He spoke with breath-taking beauty.
ప్రభుత్వం తీసుకొన్ని కొన్ని నిర్ణయాల యొక్క ప్రభావం ఇంతింత అని చెప్పలేం. అది ఎంతో మంది ప్రజలపైన, ఎంతో భూబాగాన్ని విస్తరించి ఎన్నో తరాల వరకు కూడా విస్తరించవచ్చు. అటువంటి వాటినే far-reaching effects అంటారు.
అణు విచ్ఛేదనం ఎన్ని ఫలితాలకో దారితీసింది.
far-reaching implications
far-reaching-changes
far-reaching - reforms
ప్రస్తుత రోజుల్లో కొన్న దుస్తులు గాని, బూట్లుగాని త్వరలో చిరిగి పోవడమో, పాడయి పనికిరాకుండా పోవడమో జరుగుతుంది. కాని పూర్వపు రోజుల్లో కొన్నవి ఎంతో నాణ్యంగా ఉండి, ఎంతకాలమైనా చెక్కు చెదరకుండా ఉండేవి. నిజంగా hard-wearing అంటే అవే.
I purchased this carpet many years ago. It is still in good condition. It is a hard-wearing carpet.
పూర్వం పిండి రుబ్బాలంటే రుబ్బురోలు వాడేవారు. ఇప్పుడయితే ఎంచక్కా గ్రైండర్స్ ఉపయోగిస్తున్నారు. కాలం, శ్రమ ఎంత కలిసి వస్తుందో చూశారా!
Presently, we are using labour-saving electric appliances such as

food mixers.

There are a lot of modern labour-saving devices such as washing machines and dish washers in the market.

గీత, సురేఖల స్నేహం ఈనాటిది కాదు. వాళ్ళు ఎలిమెంటరీ స్కూలు నుండి కాలేజీ వరకు కలిసి చదివారు. వాళ్ళ పెళ్ళిళ్ళు అయి పిల్లలు పుట్టినా కూడా ఇంకా అది కొనసాగుతూనే వుంది. వాళ్ళది చిరకాలం స్నేహం.

Their friendship is long-lasting.

The two families have a long. lasting relationship.

కొద్ది మంది ప్రవర్తన ఎంత ఇబ్బంది కరంగా, వేధింపుగా వుంటుందంటే ఇవతలి వారు తట్టుకొంటున్నకొద్దీ అవి కొనసాగుతూనే వుంటుంది. దానినే long suffering అంటారు.

Although he keeps leaving her, his long-suffering girlfriend always takes him back.

అలాగే కొద్ది మందికి ఆవేశం వస్తే పట్టలేం.

బిగ్గరగా ఉద్రేక పూరితంగా, దెబ్బలాడినట్లుగా మాట్లాడతారు. అలాగే కొద్ది మంది రాజకీయ నాయకులు కూడా జనాన్ని రెచ్చగొడుతూ, అవతలి వారిని తిడుతూ ఉపన్యసిస్తుంటారు. ఇటువంటి వాటినే tub-thumping అంటారు.

He gave a tub-thumping speech.

She is a tub-thumping campaigner.

ఏదైనా సంస్థ గాని దేశం గాని త్వరితంగా అభివృద్ధి చెందుతుంటే, అది fast-growing economy పాటిస్తుందన్న మాటే.

ఈ మధ్యకాలంలో పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా, road-widening scheme ను ప్రవేశపెట్టింది. ఒకో పని చేయాలంటే, ఎవరైనా వెనుకడుగు వేస్తారు. ఏమంటే అది చాలా కాలాన్ని తినేస్తుంది కనుక.

It is a difficult and time-consuming process.

Producing a dictionary is a very time-consuming job

అంతెందుకు – keeping a house clean can be a time-consuming job.

కాని, తనువు మనసు మమేకమై సాధించినవి కొన్ని రికార్డు బద్దలు కొడతాయి. పాత వాటిని అధిగమించి, చరిత్రలో నిలిచిపోతాయి.

It was a record-breaking speech.

Company profits are rising and it looks as though this is going to be a record-breaking year.

అన్నట్లు, నోరూరించే వంటకాలు తెలుసుగా Look at those mouth watering cakes

# 78

## compound adjectives - 6

నేడున్న పరిస్థితులను గూర్చి ఎవరైనా ఎలా చెప్తారు?
Middle-class people లో awareness బాగా పెరిగింది. ముఖ్యంగా middle-aged people లో కష్టపడే తత్వం ఉట్టిపడుతుంది. వాళ్ళు part-time jobs కూడా చేస్తున్నారు. Late-night hours కష్టపడుతున్నారు. Air-conditioned offices లో పనిచేస్తున్నారు.
పైన చెప్పుకొన్నవి రెండు పదాలతో కూడిన adjectives ఉన్న నామవాచకాలే. ఇలా ఒకటికన్నా ఎక్కువ పదాలతో కూడిన adjectives (విశేషణాల)ను, Compound Adjectives అంటారని, మనం ఇదివరలో తెలుసుకొన్నాం. అయితే, ఇప్పుడు చెప్పుకొన్న వాటిని classifying compound adjectives అంటారు. వాటిని గూర్చి కాస్త వివరంగా తెలుసు కొందాం.
ప్రస్తుత రోజుల్లో రాత్రంతా తెరచుకొని ఉండే హోటళ్ళకు కొదవ లేదు. పూర్తి రాత్రి జరిగే పార్టీలకు కూడా కొదవలేదు.
There is an all-night cafe in our centre.
I attended an all-night party in Green Park Hotel.
కొద్దిమంది పిల్లలు గాని, పెద్దలు గాని అనేక విషయాల్లో తమప్రావీణ్యతను కనబరుస్తున్నారు.
He is an all-round athlete.
She is a fantastic all-round sportswoman.
ఈ మధ్యకాలంలో పేరున్న నటీనటులను ఎక్కువ మంది పెట్టి సినిమాలు తీస్తున్నారు. వాటికే ధన వర్షం కురుస్తుంది.
His latest film featured a multi- star cast.
విద్యాలయాల్లో పాఠాలు చెప్పడంతోపాటు, దృశ్యశ్రావణ సామాగ్రిని వాడి, పిల్లలకు చెప్పినవి మనసుకు హత్తుకుపోయేలా చేస్తున్నారు.
The school's audio-visual equipment includes videos and cassettes.

ఇళ్ళల్లో ఫ్రిజ్ వాడకం ఎక్కువైంది. కాయగూరలు, పళ్ళు మొదలైనవి పాడైపోకుండా, వాటిల్లో ఉంచి, రోజుల తరబడి వాడుకొంటున్నారు.
They always use freeze-dried vegetables.
She likes freeze - dried coffee.
వార్తాపత్రికల అమ్మకం బాగా పెరిగింది. ఆసక్తికరమైన వార్తలన్నీ మొదటిపేజీలోనికెక్కుతున్నాయి.
The story of their adventure made front-page story.
The divorce of the actor made front - page news.
కొన్ని మ్యూజియంలలో జంతువుల బొమ్మలు పెడతారు. అవి అచ్చం ఆ జంతువుల ఎంత సైజులో ఉంటాయో, అవీ అంతే ఉంటాయి.
There is a full-scale model of an elephant at the museum.
అంతే కాదు. ఈ రోజుల్లో ఒక ఎంక్వైరీ జరిగినా, ఒక పరిశోధన జరిగినా, అలాగే ఒక దాడి చేసినా, అన్నికోణాలలోనూ సంపూర్ణంగా వుండేలా జరుగుతున్నాయి.
It was a full-scale investigation.
The government has ordered a full-scale inquiry into the train crash.
The dispute between the countries nearly developed into a full-scale war.
న్యూస్ పేపర్లలో full-page advertisements ఎక్కువై పోయాయి. బ్యాంకులు మొదలైన సంస్థలు కూడా. కస్టమర్లకు పూర్తి సేవలు అందించ ప్రయత్నిస్తున్నాయి.
She needs to find a good full-sevice bank.
నేటి పిల్లలకు కూల్ డ్రింక్స్ అంటే తెగ మోజు అందులోనూ బాగా చల్లగా ఉండే ice-cold cooldrinks అంటే ఇక చెప్పనక్కరలేదు.
I'd love an ice-cold coke.
ఒకోసారి, విపరీతమైన చలిలో, మన చేతులుమనకే అలా అన్పిస్తాయి.
My hands were ice-cold.
I felt her hand and it was ice cold.
పూర్వకాలం చెప్పులు కుట్టేవారు. అలా చేతితో తయారుచేసిన బూట్లనేవాడేవారు.
I like hand-made shoes.
కాని ప్రస్తుతం యంత్రయుగం. అంతా Machine-made things తో ప్రపంచం నిండిపోయింది.
సాధారణంగా ఒక పని పూర్తికావాలంటే దానిని పూర్తిచేయడానికి ప్రత్యేకంగా ఎవరినో ఒకరిని ఎన్నుకొంటాం. అతడే hand-picked worker. ఒక్కో ప్రోగ్రాంకు కావాలని ఎంచుకొన్ని ప్రేక్షకులనే పిలుస్తారు.

They are all hand-picked audience.
ఏదైనా కష్టపడితే గాని దాని విలువ తెలియదని అంటూ ఉంటారు. అంత కష్టపడి సాధించుకొన్న దానిని వదలుకోవడం కష్టం.
It is his hard-earned cash. He cannot leave it.
We finally managed a hard earned draw.
కొద్దిమందికి ఇతరుల కష్టాలు చూసి కరిగిపోయే మనస్తత్వం ఉంటుంది. వీరినే soft-hearted people అంటారు.
కాని ఇవేమీ పట్టించుకోని hard-hearted people కూడా ఉంటారు మరి.
ప్రస్తుత రోజుల్లో మోటారు వాహనాల వాడకం మరీ ఎక్కువైపోయింది. అందుకనే కాలుష్యాన్ని తగ్గించేందుకు సీసం లేని lead-free petrol ను వాడుతున్నారు.
ప్రజల్లో క్రొత్త రకాల వస్తువుల పట్ల బాగా క్రేజ్ ఏర్పడింది. అంతవరకు మార్కెట్‌లోనికి రానటువంటి brand new వస్తువులంటే జనం ఎగబడుతున్నారు.
She bought a brand new computer.
How can he afford to buy himself a brand-new car?
His coat looked as if it was brand new.
టీవీల వాడకం పెరిగాక, వాటిని దూరం నుండి ఆపరేట్ చేసే remote control ను ఉపయోగించడం మొదలుపెట్టారు. ఒక్క టీవీలనే మాటేమిటి, ఈ రోజుల్లో remote-controlled equipment వాడని ఫీల్డ్ లేదు.
There is a remote-controlled model air-craft.
మన నాయకుల గౌరవార్థం నిలువెత్తు శిలా ప్రతిమలను ప్రతిష్ఠించడం మన ఆనవాయితి. వాటినే life-size statues అంటారు. (Life -size statueof the Prime Minister.)
ఇలాగే ప్రతిమలు కాని, బొమ్మలు కాని లేదా మరేదైనా కాని నిజమైన వనిపించేవాటిలో ఉన్నా లేక నిజ జీవితాన్ని ప్రతిబింబిస్తున్నా వాటిని lifelike things అంటారు.
I saw the life like portrait of Sri Vivekananda.
The mask was so lifelike, it was quite frightening.
ఒకప్పుడు దూర ప్రాంతాలకు వెళ్ళాలన్నా కబురు పంపాలన్నా కష్టం కాని, ఇప్పుడలా కాదు. ఎక్కడి నుండి అయినా వార్తలు మోసుకువచ్చే long-distance phone calls ఉంటాయి. ఎంత దూరమైనా సరే ఇట్టే తీసుకొని పోగల long distance flights ఉన్నాయి.
ఎవరు ఎక్కడ ఏ చిన్న రంగంలో ప్రతిభను చూసినా, క్షణాల్లో ఆ విషయం ప్రపంచం చుట్టేస్తుంది. వెంటనే అతడు world-famous అవుతున్నాడు.
His books are world-famous.

కాని, మానవుడు ఏం చేసినా, ఎంత సాధించినా, ఈతి బాధలు పడుతూనే ఉన్నాడు. పేదరికంతో కొంతమంది అలమటిస్తుంటే, ప్రకృతి వైపరీత్యాలతో ఏంచేయాలో పాలుపోని స్థితిలో మరికొద్దిమంది బ్రతుకీడుస్తున్నారు.

Some are poverty-stricken and others are panic-stricken.

వీరు గాక, ఇంకా కొద్ది మంది భగ్న హృదయులవుతున్నారు.

She was broken-hearted, when her boy friend left her.

Rama Rao was broken hearted, when his wife died.

ఏది ఏమైనా పవన్‌లాగ దేనికీ అతృత పడకుండా happy-go-lucky గా బ్రతకాలి.

79

# compound adjectives - 7

మనం ఇదివరలో చెప్పుకొన్నట్లుగానే, ఒకటికన్నా ఎక్కువ పదాలతో ఏర్పడిన Adjectives (విశేషణాలు)ను compound Adjectives అంటారు. వాటిలో భాగంగానే ఇప్పుడు రంగులకు సంబంధించిన కొన్నిటిని గూర్చి ముచ్చటించుకొందాం.

పాశ్చాత్యుల శరీర వర్ణం తెలుపు గనుక, తెల్లగా ఉన్న వాటిని flesh-coloured things అని అనడం పరిపాటి. ఇది ఎక్కువగా డ్రెస్‌కు సంబంధించిన వాటికి ఉపయోగిస్తారు. ఇంతకూ tights అంటే స్త్రీలు నడుము నుండి పాదం వరకు వంటికి పట్టినట్లుగా బిగుతుగా ఉండే ఉడుములు (దుస్తులు) అన్న మాట.

బాగా తెల్లగా ఉండే వాటిని వివరించడానికి snow-white అని వాడతారు. అంటే మంచు అంత తెలుపు అన్నమాట.

She has put clean snow-white sheets on the bed.

కొద్దిమందికి జుట్టు తెల్లగా ఉంటుంది.

He has got short snow-white hair.

She stroked the rabbit's snow-white fur.

తెలుపులో కాస్త grey colour కాని పసుపు రంగు కాని కలిస్తే, ఆ రంగు మంచి కాంతివంతంగా ఉంటుంది. దానినే off-white అంటారు. ఇళ్ళలో ఎక్కువగా ఈ రంగు వేస్తారు.

The walls were painted off-white.

ఇక ఎరుపు విషయానికొస్తే రక్తవర్ణం అంటే చాలా మందికి ప్రీతి.

She wore red-blood dress.

అలాగే, నీలి రంగుకు సంబంధించిన shades ్ చాలా ఉన్నాయి. electric-blue, ice-blue, royal-blue, sky-blue మొదలైన వన్నీ ప్రాచుర్యం చెందినవే.

She prefers ice-blue dress.

Leela Krishna Kumari is wearing sky blue shirt.

He is in royal-blue uniform.

ఆకు పచ్చరంగులో బాగా చిక్కని రంగు అంటే, కొద్దిమంది ఇష్టపడతారు. దానినే

bottle-green అంటారు.
She bought a bottle green sari.
ఆకు పచ్చరంగులో కాస్త పసుపురంగు కలిస్తే ఏర్పడే రంగునే pea-green అంటారు.
Satyanarayana has a pea-green shirt.
బాగా కాంతివంతంగా ఉండే greenishనే yellow colour- lime-green అంటారు.
They have decided to have the house painted with lime-green.
అదే విధంగా ముదురు గోధుమ రంగునే nut-brown colour అంటారు.
The suspect has nut brown sari.
He bought nut-brown shoe polish.
అలాగే సిమెంట్ రంగులో కూడా dove grey, pearl-grey మరియు iron grey అనేవి ఉన్నాయి.
బాగా brightగా ఉండే pink colourనుshocking-pink అంటారు. అంటే కొట్టిచ్చినట్లు కన్పించేదన్నమాట.
ఇక నలుపు విషయానికొస్తే, అందరూ ఎక్కువగా ఇష్టపడేది blue-black అయితే, చిక్కని నలుపు రంగును jet-black colour అంటారు.
She was born with jet-black-hair.
అసలా మాటకొస్తే ఈ రంగులను నిత్యజీవితంలో ఎన్నెన్నో సందర్భాలలో వాడతారు. ఆఫీసులో ఫ్యాన్ క్రింద కూర్చొని, బట్టలు నలగకుండా ఉండి ఉద్యోగం చేసేవారు white-collar people అయితే, శారీరక శ్రమ చేసేవాళ్ళు, వళ్ళు వంచి కష్టపడేవారు Blue-collar people Blue-collar person లేదా గా వ్యవహరింపబడతారు.
కొద్దిమంది ఆలోచనలు ఎలా ఉంటాయంటే ఏ రకంగాను ప్రాక్టికల్‌గా సాధ్యమయ్యేవి కావు. ఎప్పుడూ అలా గాలిలో విహరిస్తుంటారు. అటువంటి ఆలోచనా సరళిని Blue-sky thinking అంటారు.
అంతే కాదు. కొన్ని పరిశోధనలు కూడా అటువంటివే. వాటినే Blue-sky researches అని పేరు.
ఇవే గాక, మరికొన్ని compound Adjectives ఉన్నాయి. అవి రెండుకన్నా ఎక్కువ పదాలతో ఏర్పడినవి.
మన నిత్యజీవితంలో రోజువారీ చేసే పనులు కొన్ని ఉంటాయి. అలాగే ఏదైనా సంస్థ అయినా సరే, కొంత schedule ఉంటాయి. అవే day-to-day activities.
స్కూలు యొక్క రోజువారీ కార్యక్రమాలను సరోజిని పర్యవేక్షిస్తుంది.
Sarojini has been looking after the day-to-day running of the school.
కొద్దిమంది ?ుగిలిన వారితో మెలగేటప్పుడు ప్రాక్టికల్‌గా, రీజనబుల్‌గా ఆలోచించి, ఇతరులకు తమ సహాయ సహకారాన్ని అందిస్తుంటారు. షాలిని అటువంటిదే.

Shalini was friendly and down-to-earth and quickly put me at my ease.

అటువంటి విధానాన్ని down-to-approach అంటారు.

జీవితమంతా హాయిగా, ఏ బాదర బందీ లేకుండా వుండాలని కోరుకొంటారు. కాని అది సాధ్యంకాదు కదా!

Life was never going to be so free and easy.

కొద్దిమంది మధ్య సంబంధాలు కూడా అలాగే ఉంటాయి.

Theirs is a free and easy relationship.

ప్రపంచంలో ఎంతో మంది జీవన్మరణ పోరాటం సాగిస్తున్నారు.

It is a life, and death struggle for them.

సెలవులు, పండుగ దినాలు వచ్చినప్పుడు, మనం రోజూ చేసేవాటికి భిన్నంగా చేయాలని అనుకొంటాము. అందుకనే ఏదైనా ప్రత్యేకమైన ప్రదేశాని (resort) కి వెళ్తుంటారు.

They went on a trip to an out-of-the way resort.

He went out-of-the-way to help her.

కొన్ని సమయాల్లో మనకు కాలసిన సమాచారం వచ్చినా, అది పాతదైనట్లయితే మనకు పెద్ద ఉపయోగం ఉండకపోవచ్చు.

These figures are out-of-date.

It is an out-of-date map.

80

# ఎత్తును గూర్చి చెప్పడం ఎలా?

ఎవరినైనా వర్ణించేటప్పుడు ఆరడుగుల అజానుబాహుడని గొప్పగా వ్రాసేవారు. దానినే ఇంగ్లీషులో చెప్పాలంటే, పైన చెప్పిన విధంగా అనాలి.

మనకు నిత్యజీవితంలో ఈ 'కొలతలు' అనేవి తప్పనిసరి అవుతాయి. అవి ఎత్తుకు సంబంధించినవో, దూరానికి సంబంధించినవో కావచ్చు. లేదా వైశాల్యానికో, ఘన పరిమాణానికో లేక బరువుకు సంబంధించినవో కావచ్చు.

వీటికి సంబంధించిన మానాలు రెండు వాడుకలో వున్నాయి. మనకేమిటి, ఇంగ్లాండులో imperial system అనేది, metric sysem అనేవి చలామణిలో వున్నాయి.

ఇందులో మొదటిదైన imperial system కు సంబంధించినవైన inch, foot, yard, mile అనేవి దూరానికి వర్తిస్తే, acre, pint, quart, gallon, ounce అనేవి వైశాల్యానికి, ఘన పరిమాణానికి ఉపయోగిస్తారు. ఇక బరువుకు మాత్రం pound, stone, hundred weight, ton అనేవి వాడుకలో వున్నాయి.

ఇక ప్రస్తుతం వ్యాప్తిలో వున్న మెట్రిక్ విధానంలో centimetre, metre, kilometre, hectare, litre, milligram, gram, kilogram, tonne అనేవి units of measurements.

అయితే, ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే, కొలతల విషయానికొచ్చేసరికి, బహువచనానికి feet అనే కాకుండా Foot అని కూడా వాడవచ్చు.

She is five feet three inches tall.

లేదా

She is five foot threee inches tall.

మనం కొలతలకు సంబంధించి చెప్పాల్సి వచ్చినప్పుడు కొన్ని మెళకువలు తెలుసుకోనట్లయితే, ఎన్నో సందర్భాలలో తికమక పడవలసి వస్తుంది.

The fish was about eight feet long.

ఈ వాక్యంలో measurement noun అయిన feet అనేది be రూపమైన was తరువాత వచ్చింది. ఇటువంటివి measure లేదా weigh అనే క్రియల తరువాత కూడా ఉపయోగిస్తారు.

It measures approximately 26 inches wide, X 25 inches long.

It weighs fifty or more kilos.

బ్యాగ్ బరువుగా వున్నదనుకోండి. దానిలో ఏం పెట్టారు. అంత బరువున్నదని విసుక్కొంటాం.

What on earth have you got in this bag, Mani?

It weighs a ton.

వీటిలో మరో రకమైన వాడకం చూద్దాం.

The spears were about six foot long.

The water was fifteen feet deep.

Here is a room 2 metres wide.

ఈ వాక్యాలలో measurement nouns అయిన feet, metres అనే వాటి తరువాత long, deep, thick వంటి adjectives వాడబడుతున్నాయి.

ఇటువంటివే మరికొన్ని వాక్యాలు చూడండి.

The swimming pool is 5 mitres wide.

The river is over 500 metres broad at its wider part.

The table is six feet long.

The report is only three pages long.

ఇక్కడ మనం గుర్తుంచుకోవలసిన విషయం ఒకటుంది.

It is two pounds heavy అనగూడదు.

It is two pounds in weight అనాలి.

ఈ రకంగా in వాడబడే వాక్యాలను కొన్నిటిని చూద్దాం.

It was close on ten feet in height.

They are thirty centimetres in length.

There are deposits measuring upto a kilometre in thickness.

This is a block of ice one cubic foot in size.

He put on nearly a stone in weight.

అంటే అతను, 6.35 కేజీల బరువు పెరిగాడన్న మాట.

అలాగే ఏదైనా స్థలం వైశాల్యం గూర్చి చెప్పాలంటే in area అని వాడతారు.

Meadow Farm is 50 square kilometres in area.

అలాగే in size అని కూడా వాడతారు.

The field was ten acres in size.
దీనితోపాటు, మరో రకంగా కూడా కొలతలను వివరించవచ్చు.
It is a 5 foot 9 inch bed.
ఇందులో మనం ఏ వస్తువునైతే వర్ణించాలనుకొంటామో, ఆ నామ వాచకానికి ముందు, మనం కొలతలను చెప్పవచ్చు.
We want 12x12 inch tiles.
నేల మీద గాని, గోడకు గాని వేసే పలకలనే tiles అంటారు కదా. పై కప్పున వేసే పెంకులు కూడా tiles అనే పిలువ బడతాయి.
It is a twenty five-kilogram bag of rice.
I want a five - pound bag of lentils.
ఇక్కడ గమనించవలసిన విషయమేమంటే, inch, pound మొదలైనవన్నీ ఏక వచనంలోననే వాడాలి.
ఇకపోతే, మనం ఏదైనా వస్తువు యొక్క పూర్తి సైజు చెప్పాలంటే దాని యొక్క పూర్తి కొలతలను చెప్పాలి. అప్పుడే అవతలి వారికి సరిగ్గా అర్థమవుతుంది. అంటే, మనం ఆ వస్తువు యొక్క పొడవు, వెడల్పు, ఎత్తు లేదా మందం, లోతు మొదలైనవి స్పష్టం చేయాల. అప్పుడు ఆ వేరు వేరు కొలతలకు మధ్య and గాని by గాని ఉంచాలి. ఏదా ఎక్స్ అనే గుర్తును కూడా వాడవచ్చు.
The island measures about 25 miles by 12 miles.
Lake Nyasa is 450 miles long by about 50 miles wide.
The box measures approximately 26 inches wide X 25 inches deep X 16 inches high.
There are planks of wood about three inches thick and two feet wide.
అలాగే కొన్ని సందర్భాలలో మనం వేగాన్ని గూర్చి చెప్పవలసిన అవసరం వస్తుంది. అలాంటి సమయాల్లో దూరం గూర్చి చెప్పే mile లేదా kilometer అనే వాటి తరువాత per, a, an మొదలైన పదాలు వాడిన పిదపనే time noun ను వాడాలి.
The car could do only forty-five miles per hour.
Wind speeds at the airport were 160 kilometres per hour.
Warships move at about 500 miles per day.
ఇంతకూ కాంతి వేగం తెలుసా?
The speed of light is 300 million metres per second.

**81**

# వయసు గూర్చి చెప్పడం ఎలా?

మనం నిత్యమూ ఎదుర్కొనే ప్రశ్న వయసు గురించే, ఎవరైనా తమ వయస్సు సరిగ్గా చెప్పేస్తే చిక్కే రాదు. తమపూర్తి వయస్సు చెప్పేటప్పుడు సాధారణంగా 'Be' రూపం తరువాత సంఖ్య రావడం కద్దు.

I was nineteen and he was twenty one.

I am only 43.

అలా కాకుండా, Years old అని కూడా వాడతారు.

She is twenty - five years old.

He is thirty years old.

The baby was only a few years old.

In those days, most people left school, when they were only fifteen years old.

పూర్వపు రోజుల్లో, చాలా మంది పదహేను సంవత్సరాల వయస్సులోనే బడిమానివేసేవారు.

At thirty years old, he was already, earning Rs.3 Lakh a year.

30 ఏళ్ళ వయస్సులోనే, అతడు సంవత్సరానికి మూడు లక్షలు సంపాదిస్తున్నాడు.

'ఫలానా వయసున్న వ్యక్తి' అని చెప్పాల్సి వస్తే మాత్రం, అప్పుడు, ఆ కాలాన్ని సూచించే నెల, సంవత్సరం అనేవి మాత్రం ఏక వచనంలోనే ఉంటాయి.

22 సంవత్సరాల విద్యార్థి.

A twenty-two-year old student.

She is a five month-old baby.

ఇద్దరు 14 సంవత్సరాల పిల్లలు వచ్చారిక్కడకు.

Two fourteen year - old boys came here.

ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమిటంటే, వయస్సు, కాలము, old అనే మూడింటికి మధ్య hyphen గుర్తు ఉంటుంది.

కొన్ని సమయాలలో చివర boys అని లేకుండా కూడా వాడతారు.
ఐదు సంవత్సరాల వయసున్న పిల్లల క్లాస్ ఇది.
This is a class for five year-olds.
ఇలా వయస్సు చెప్పేది మనుషుల గురించి మాత్రమే కాదు. కట్టడాల గూర్చి, వ్రాసిన కాగితాల గూర్చి కూడా వ్యవహరి స్తుంటారు.
Mr. Rao has a rattling ten-year-old car.
కారు నడుస్తున్నప్పుడు బాగా శబ్దం అవుతుండడాన్నే rattling అంటారు.
ఆరు సంవత్సరాల క్రితం చేసుకొన్ని ఒప్పందాన్ని ఉల్లంఘించారు వాళ్ళు.
They violalated their six year old agreement.
కొన్ని సమయాల్లో వయస్సు గూర్చి చెప్పాలంటే of తరువాత సంఖ్యను వాడతారు.
She is a child of six.
ఒక్కోసారి aged అని కూడా వాడవచ్చు.
He has two little boys aged about nine and eleven.
అయితే, ఇలా వయస్సు ఖచ్చితంగా చెప్పడం అన్ని సమయాల్లోను సాధ్యం కాదు. అంతకు తక్కువనో లేక, దానికన్నా ఎక్కువనో చెప్పాల్సి వస్తుంది. ఒక్కోసారి సుమారు వయస్సు చెప్పడం కూడా జరుగుతుంది.
He was in his sixties.
అంటే అతని వయస్సు 60-69 సంవత్సరాల మధ్యలో అన్నమాట.
He didn't earn much till he was in his forties.
These are the groups, who are now in their thirties.
I could run fast, when I was in my teens.
కొన్ని సమయాల్లో, వయస్సు గూర్చి చెప్పవలసి వస్తే, వాటి దశలను వివరించే early-mid, middle లేదా late పదాలను వాడుతుంటారు.
He was then in his late seventies.
అతను అప్పుడు ఏడు పదులు దాటిన వయసులో ఉన్నాడు.
She is in her mid twenties.
Jhonsy is ony in her early forties.
ఇక మరో రకంగా చెప్పాలంటే ఆ వయసు ఏభై సంవత్సరాలకు మించినదనో, లేదా అరవై సంవత్సరాల లోపే అనో అనవచ్చు. ఇటువంటి సందర్భాలలో over, under పదాలు ఉపయోగిస్తారు.
He was well over fifty.
She was only a little over forty years.
There weren't enough people, who were under 25.

అయితే above లేదా below వాడాలంటే, వాటి తరువాత the age of అని చెప్పి, సంఖ్య చెప్పాలి.

55 percent of them were below the age of twenty one.

We cannot accept children above the age of 10.

సుమారుగా ఒకే వయసున్న వారి సమూహాన్ని గూర్చి చెప్పే ఈ వాక్యాలు చూడండి.

The over-sixties do not want to be turned out of their homes.

అరవై పైబడిన వాళ్ళెవరూ తమ ఇల్లు దాటి బయట ఎక్కడా వుండదలుచుకోరు.

Schooling for under-fives should be expanded.

మరికొన్ని ఉదాహరణలు చూద్దాం.

She is a woman in her early thirties.

We should extend help for elderly ladies over 65.

She had four children under the age of five.

ఒక్కో సందర్భంలో ఒకరి వయస్సు మరొకరి వయస్సుతో పోల్చవలసి వస్తుంది.

ఫ్రాన్స్‌లో జాన్ వయసున్నవారు నేషనల్ సర్వీస్‌లో వున్నారు.

It is easy to make friends because you are with people of your own age.

నీ వయసున్న వారితో బాగా కలుస్తావు గనుక, నీకు స్నేహం చేయడం తేలికే.

భవనాల గురించైతే పదులు, వందల సంవత్సరాలు చెప్తాం.

The house was about thirty years old.

కొన్ని శిలల వయస్సు లక్షల సంవత్సరాలుండవచ్చు.

These rocks are 200 million years old.

అదే విశ్వాంతరాళం గూర్చి మాట్లాడేటప్పుడు కోట్ల సంవత్సరా లని చెప్పవలసి వస్తుంది.

It is at least a thousand million years old.

ఇలా వయస్సు గురించి ముచ్చటించుకొనేటప్పుడు, వయస్సు మళ్ళిన వారి సంగతి కూడా పట్టించుకోవాలి. వారిని aged అని వ్యవహరిస్తారు.

This hospital was built to meet the needs of the aged.

Sarala has two rather aged aunts. Service for the sick and the aged is the greatest service.

# 82

## Around two months ago

ఎవరినైనా వయస్సును గూర్చిగాని, కాలాన్ని గూర్చి గాని లేదా కొలతలు మొదలైన వాటిని గూర్చి ప్రశ్నించినప్పుడు, చాలా సమయాల్లో వారు ఖచ్చితంగా చెప్పలేరు. సుమారుగా అనో, దరిదాపుగా అనో, దగ్గర దగ్గరగా అనో జవాబు చెప్తారు. ఇంగ్లీషు భాషలో కూడా అంతే.

"ఎప్పుడు ఈ పని నుండి బయటపడ్తున్నావ్?"

"దగ్గర దగ్గర 5 గంటలకు."

"What time are you leaving work today?" About five."

about అంటే సుమారుగా అనే అర్థంలో ఉపయోగిస్తారు.

ఈ వస్తువు రేటెంత? "దాదాపు రు.300"

It costs about Rs.300.

They waited about an hour.

He arrived about ten.

నాలుగురకాల స్వీట్సు ఉంచి, వాటిలో నీకేది ఇష్టమని అడిగితే ఏం చెప్తారు?

I like almost all of them.

She is almost thirty.

ఆమెకు దాదాపు 30 సంవత్సరాలుంటాయి.

వాడు వెళ్ళేటప్పటికి, దాదాపు 6 గంటలు అవుతుంది.

It was almost six O'clock, when he left.

ఒకోసారి, మనం ఏదైనా వస్తువు రిపేరుకు పెట్టే ఖర్చు, దాదాపు కొత్త దాని రేటంత వుండవచ్చు.

It will cost almost as much to repair it as it would to buy a new one.

Almost all the passengers on the ferry were French.

వస్తు, వాహనాలను, మనుష్యులను తీసుకొని పోయే పెద్ద పడవను Ferry అంటారు.

ఒకో ప్రాంతంలో కొద్దిరోజులున్నామంటే, అక్కడ ప్రతీ రాత్రీ దోమల బాధే.

We were bitten by mosquitoes almost every night.
ఇలాంటిదే మరో పదం approximately.
They journey took approximately seven hours.
ఒకో పని ఎన్నాళ్ళు పడుతుందో, దాదాపు ఎంత ఖర్చవుతుందో, ఖచ్చితంగా చెప్పలేం. మన అంచనా మాత్రం చెప్తాం.
The job will take approximately three weeks and cost a pproximately Rs.3000.
మరో రకమైన వాడకం చూద్దాం.
She is around six feet tall.
It happened around two months ago.
He arrived around four O'clock.
The cost would be somewhere around Rs.5000.
ఇవి కాక, a minimum of, more than, over మొదలైన వాడకాలు, సంఖ్యకు ముందు వస్తాయి.
అతనికి కనీసం 26 ఓట్లు కావాలి.
He needed a minimum of 26 Democratic votes.
ఈ స్కూలులో 1,500పై చిలుకు విద్యార్థులు చదువుతున్నారు.
It is a school with more than 1500 pupils.
బ్రిటిష్ వాళ్ళు ఈ దీవులలో వేయి సంవత్సరాలకు (పైనే) వున్నారు.
The British have been on this island for over a thousand years.
nearly 20,000 demonstrators crowded into the square.
మరికొన్ని పదాలైన more, plus, minumum అనేవి సంఖ్య లేదా amount తరువాత వస్తాయి.
We have a choice of three or more possibilities. వాళ్ళకు కనీసం వారానికి రూ. 5000/- కనీసం వస్తూ వుండాలి. They should be getting Rs.5000/-a week minimum.
'కనీసం' అని అర్థం వచ్చే "at least" అనే వాడకాన్ని సంఖ్యకు ముందుగాని, తరువాత గాని ఉపయోగించవచ్చు.
She had at least a dozen houses.
I must have slept twelve hours at least.
ఒకోసారి మనం సుమారుగా చెప్పే సంఖ్య కాని amount కాని, అసలు కన్నా కాస్త ఎక్కువగానే ఉండవచ్చు. ఇటువంటి సందర్భాలలోనే a maximum of, less than, nearly, under, upto మొదలైనవి వాడతాం.

ఆ కంపెనీ నగరంలోని రమారమి 100 రెస్టారెంట్‌ల వరకు సరకు సప్లై చేస్తుంది.
The company now supplies almost 100 of city's restaurants.
మూడు సంవత్సరాలకు మించకుండా ఈ అప్పులను తీర్చి వేయాలి.
These loans must be repaid over a maximum of three years.
నేడు ఉష్ణోగ్రత 27 డిగ్రీల సెంటీగ్రేడ్‌కు చేరుకోవచ్చు.
The temperature will reach a maximum of 27$^{O}$C today.
ఆమెవద్ద దాదాపు 50 డాలర్లున్నాయి.
She had nearly 50 dollars.
మేము దాదాపు 3 నెలల లోపు ఆ పనిని పూర్తిచేయగలిగాము.
We managed to finish the entire job in three months.
వారికి ఏడు వారాల లోపు వయసున్న కుక్కపిల్ల వుంది.
They have a puppy less than seven weeks old.
అలాగే odd, or so, there about అనే వాటిని కూడా ఉపయోగిస్తుంటారు.
వాడికి సుమారు వంద ఎకరాల వరకు భూమి ఉంది.
He has a hundred odd acres.
దగ్గర దగ్గర అర నిముషం పాటు ఇద్దరి నోట మాట రాలేదు.
For half a minute or so, neither of them spoke.
వాళ్ళు హైదరాబాద్‌లో దాదాపు 40 సంవత్సరాల పాటు వున్నారు.
They have lived in Hyderabad for 40 years, or there abouts.
ఇక్కడ నీరు భూమిలో దాదాపు 20 నుండి 30 మీటర్ల అడుగున వుంటుంది.
The water is some twenty to thirty metres beneath the ground.
ఒకో సమయంలో మనం, అంకెను సరిగ్గా చెప్పకుండా రెండంకెలు చెప్పి, వాటి మధ్యలో ఉంటుందనీ చెప్తాం. ఇటువంటి సందర్భాలలో between మరియు and కాని from-to కాని లేక to గాని ఉపయోగించాలి.
Most of the farms around here are between four and five hundred years old.
Their hospital groups contain from ten to twenty patients.
These peasants own two to five acres of land.
As average rate of anything between 25 and 60 percent is usual.
It is a job that takes anything from two to five weeks.

83

# Foreign compound adjectives

ఏదైనా నామ వాచకాన్ని గూర్చి వివరించే దానిని adjective (విశేషణం) అంటారని, అది ఒకటికన్నాఎక్కువ పదాలతో ఉన్నదైతే, దానిని Compound adjective అంటారని, మనం ఇదివరలో తెలుసుకొన్నాం.

దీనికి సంబంధించిన మరో ముఖ్య విషయమేమంటే, ఇంగ్లీషు భాషలో ఎన్నో ఇతర భాషలకు సంబంధించిన పదాలు వచ్చి చేరాయి. వాటితో పాటే చేరిన కొన్ని Compound Adjectives ను, మనం యధాతథంగా ఉపయోగించేస్తున్నాం.

అటువంటి కొన్నిటిని గూర్చి మనం ముచ్చటించుకొందాం. నిజానికి ఇదొక French Phrase. ఫ్రెంచి భాషలో దీని అర్థం of luxury అంటే ఖరీదైన, అన్ని సదుపాయాలుగల, విలాసవంతమైన అని అర్థంలో ఉపయోగించబడుతుంది. They stayed in a de-luxe hotel in Paris.

కొద్ది మందికి పది మందిలో ఎలా నడుచుకోవాలో తెలియదు. ముఖ్యంగా high class circleలో గాని, పార్టీలలో గాని అనుచితమైన కామెంట్లు, మితిమీరిన ప్రవర్తన చేస్తుంటారు. అటువంటి వాటినే de-trop అని వర్ణిస్తుంటారు. I thought her remarks about Rani's recent problems were rather de-trop. ఇదికూడా ఫ్రెంచి భాష నుండి వచ్చినదే.

ఫాషన్లకు గాని, విలాసవంతమైన జీవితానికి గాని ఫ్రాన్స్ పెట్టిందిపేరు. మనకు భోజనానికి సంబంధించిన dinner, supper మొదలైన పదాలన్నీ ఆ భాష నుండి వచ్చినవే. ఏదైనా హొటల్‌లోని పదార్థాలు a-la-carteగా ఉన్నాయంటే, వాటి అర్థం, వాటికి వేరే ధర చెల్లించాలన్న మాట. అది భోజనం రేటులో రాదన్నమాట.

అదే విధంగా, రెస్టారెంట్‌లో ఏదైనా ఆర్డరు చేసేటప్పుడు, మనకు కావలసిన పదార్థం పేరు చెప్పి a-la-mode అంటే, దానితో పాటు ice-cream కూడా ఇవ్వమని అర్థం. Please bring an apple pie a-la-mode.

మనం నిత్య జీవితంలో ad-hoc అనే పదం బాగా ఉపయోగిస్తుంటాం.

An ad-hoc meeting was held to deal with the problem.
అంటే, ఆ మీటింగ్ వాళ్ళ ప్లాన్‌లో లేనిది, కొన్ని ప్రత్యేక పరిస్థితులలో, సముచితమైన నిర్ణయాలు తీసుకోవడానికి జరిగిన ప్రత్యేక మీటింగ్ అన్నమాట. అలాగే కొన్ని ఉద్యోగాలు కూడా పర్మినెంట్‌గా వేసుకోకుండా, ఎంత పీరియడ్‌కు అవసరమో, అంత వరకే వేసుకొంటున్నారు.
He was appointed on ad-hoc basis.
ఇలాంటి compound adjectives చాలా వరకు లాటిన్ భాష నుండి వచ్చినవే.
సాధారణంగా ఎక్కడైనా performance ఇవ్వాలన్నా, speech ఇవ్వాలన్నా, కాస్త ప్రిపేరయి, ప్రాక్టీస్ చేసి వస్తారు. అయితే కొన్ని సమయాల్లో అటువంటిదేమీ లేకుండానే, స్టేజి ఎక్కవలసి ఉంటుంది. అలా అనుకోకుండా ఇచ్చేవాటినే ad-lib అంటారు.
She gave an ad-lib speech.
He delivered her lines ad-lib.
కొద్దిమంది వారు వయస్సులో ఉన్నప్పుడు చక్కగా ఆలోచించ గల్గి, తీరా కాస్త వయసు పైపడినప్పుడు ఆ శక్తి కోల్పోతారు. అయితే మరి కొద్దిమంది మాత్రం ఎంత వయసు వచ్చినా, ఏ పరిస్థితులలోనైనా, తొట్రుపడక, కంట్రోల్‌లో వుంటారు. ఆలోచనాశక్తి బాగుంటుంది. ఇలా తన చర్యలకు తాను బాధ్యతవహించడాన్నే compos mentis అంటారు.
She was quite old at the time but she was still compos mentis.
ఆమె అలా అన్నప్పుడు, ఆమె పూర్తి తెలివితోనే ఉందా?
Are you sure she was fully compos mentis, when she said it?
ఏదైనా అసలేం జరుగుతుందో చెప్పాలంటే, de facto అని వివరిస్తారు.
ఆ జనరల్ దేశం యొక్క నిజమైన కంట్రోలు తన చేతుల్లోకి తీసుకొన్నాడు.
The geneal took de-facto control of the contry.
ఈ నగరం త్వరితంగా ఆర్థక ప్రపంచానికి కేంద్రంగా రూపుదిద్దుకొంటుంది.
The city is rapidly becoming the de-facto centre of the financial world.
అదే చట్టబద్ధంగా జరిగితే, దానిని de-jure అంటారు. He held power de-jure and de-facto.
వరదలు, తుపానులు మొదలైన విపత్తులు సంభవించినప్పుడు గాని, ఏమైనా ప్రమాదాలు జరిగినప్పుడు గాని, ప్రాణనష్టం జరిగితే, ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తుంది. అలా ఇవ్వాలని రూలేమీ లేదు. ప్రభుత్వం దయతలచి ప్రజలకు సాయపడాలనే తలంపుతో ఇచ్చేదే ex-gratia.
The Chief Minister anounced an ex-gratia of Rs 5 lakh to all those,

who had lost their lives in the bomb blast.
ప్రభుత్వం, దాని ఆదాయం గాని, ఖర్చుగాని వ్యక్తి ఒకింటికి ఎంత అయిందో లెక్క గడతారు. తలసరి ఆదాయాన్నే per capita income అంటారు. capitulam అంటే లాటిన్ భాషలో 'తల' అని అర్థం. Per capita income rose sharply, last year. అలాగే నెల ఒకింటికి అని చెప్పాలంటే per mensum అని, సంవత్సరానికి అనాలంటే per annum అని వ్యవహరిస్తారు.
ఇక, అయిన ఖర్చును గాని, పూర్తిచేసిన పనిని గాని వాటాల ప్రకారం చూడాలన్నా, నిష్పత్తిలో లెక్కలు కట్టాలి. అటువంటి దానిని pro-rata అని వాడతారు. ఉత్పత్తి ధరలు పెరిగినట్లైతే వస్తువుల ధరలు కూడా అదే నిష్పత్తిలో పెరుగుతాయి మరి.
If costs go up, there will be a pro-rata ıncrease in prıces.
ఏదైనా కేసుకు సంబంధించి, విచారణ జరుగుతున్నప్పుడు, మొట్టమొదట దేనిపై నిర్ధారణకు వస్తారో, అది చాలా ముఖ్యం. దానినే Prima-facie అంటారు.
There is a prima-facie evidence agaınst him.
అలాగే, ఏదైనా సహేతుకమైన వాదన ఉన్నట్లైతే, దానిని a-prıori అంటారు.
the boys have wolked a long way, so they must be tired
It is freezying outside. You must be cold a priori.
అన్నట్లు, మీరు కాలేజీకి వెళ్ళి bona-fide certificates తీసుకొంటారు గదా. అలాగేLaboratory Record లో bonafide certificate అని ఉంటుంది. లాటిన్ భాషలో దీని అర్థం ఏమిటంటే, అది నిజంగా జరిగినది, అందులో అసత్యమేమీ లేదని తాఖీదు ఇవ్వడమన్నమాట.
Is it a bonafide, reputable organisation?

84

## compound nouns-3

The opposition party staged a walk-out fom the assembly.
ప్రతిపక్షంవారు సభ నుండి వాక్ అవుట్ చేస్తారు.
ఈ రకమైనది నేటి వార్తల్లో సామాన్యమైపోయింది. ఇంతకీ walk-out అంటే ఏమిటి? ఒక సమావేశంలో తీసుకొన్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూగాని లేక తాము చర్చించడానికి అవకాశాన్ని ఇవ్వకపోవడాన్ని ఖండిస్తూగాని, ఆ సభను బహిష్కరిస్తూ బయటకు వచ్చివేయడాన్ని walk-out అంటారు.
ఇక దీనిలోని వ్యాకరణాంశాలను పరిశీలిస్తే walk అనే క్రియ ప్రక్క out అనే prepositionను ఉంచి, దానిని నామవాచకంగా ఉపయోగించారన్న మాట. ఈ నామవాచకం రెండు పదాలతో ఏర్పడినందున, దీనిని compound noun అని వ్యవహరిస్తారు.
ఇలా verb+prepositionలతో ఏర్పడిన కొన్ని compound nouns గూర్చి ముచ్చటించుకొందాం.
అన్నట్లు కార్మికులు చేసే ఆకస్మిక సమ్మెను కూడా walk-out అనే అంటారు.
In response to the pay-offer, there was a walk-out at the factory.
అలాగే ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడేవారిపై తీసుకొనే కఠిన చర్యను crack-down అంటారు.
నేరాలపై వారు తీసుకొనే కఠిన చర్యలు విజయవంతంగా కొనసాగుతాయని పోలీసు వర్గాలు ధీమాతో ఉన్నారు.
Police Officers are confident that their successful crack-down on crime will continue. There is a military crack-down on student protestors.
There is going to be a crack-down on public spending.
'జైలు నుండి ఖైదీల పరారీ' అనే వార్తలు వింటుంటాం. దీనినే break-out అంటారు.
There has been a break-out from the local prison.

Last month, there was a mass break-out from a top security prison.
ఏదైనా కంపెనీ గాని, సంస్థ గాని ఎల్లప్పుడు ఒకేలా ఉండదు. అలా ఉండకూడదు కూడా. మారుతున్న పరిస్థితులను బట్టి కొన్ని మార్పులు జరుగుతూ ఉంటాయి. ఆయా సంస్థలను లేదా కంపెనీలను అభివృద్ధిలోనికి తీసుకొని రావడానికి ఎన్నో మార్పులను shake-up అంటారు.
Last month saw a tremendous shake-up in personnel.
Personnel అంటే ఆ సంస్థలోని ఉద్యోగులు లేదా పనివారు.
అలాగే కొన్ని పరిస్థితుల వలన, ఆ కంపెనీ గాని, సంస్థ గాని రెండు మూడు ముక్కలవడం కూడా సంభవిస్తుంది. ఏదైనా సంస్థగాని లేక బంధం కాని విడిపోవడం లేదా తెగిపోవడాన్ని break-up అంటారు.
సోవియట్ యూనియన్ అలా విడిపోతుందని మనమెప్పుడైనా అనుకొన్నామా?
We never expected the break-up of the U.S.S.R.
అదే విధంగా వ్యాపారం రంగానికి, ఆర్థిక రంగానికి సంబంధించి, ఇటువంటి Com pound nouns ను బాగా ఉపయోగిస్తారు.
ఒకో వ్యాపార సంస్థ, బలహీనంగా ఉన్న వేరొక వ్యాపార సంస్థను కొనివేయడం ప్రస్తుత రోజుల్లో పరిపాటయింది.
The take-over of one of our leading hotel chains has just been anounced.
ఏ వ్యాపారంలోనైనా ఉత్పత్తులను అమ్ముకోవడానికి shops లేదా stores కావాలి. అటువంటి వాటినే outlets అంటారు.
వాళ్ళ వస్తువులు అమ్ముకోవడానికి కొత్త షాపులు కావాలను కొంటున్నారు.
They are trying to find some new outlets for their products.
The business has 34 retail outlets in this state alone.
అషాఢ మాసం వచ్చిందంటే బంగారం ధర తగ్గుతుంది. బట్టల కొనుగోలుపై డిస్కౌంటులతో జనాలను ఊదరగొట్టిస్తారు. ఇలా unseason లో ఇలాంటి ధరల తగ్గింపును cut-back అంటారు.
Cutbacks will be essential until the recession is over.
ఏదైనా సంస్థ అన్న తరువాత, దాని యొక్క వార్షిక turn-over ఎంతని ఎవరైనా తెలుసుకొంటారు. అంటే ఆ సంవత్సరంలో అది ఎంత ధర ఉన్న ఉత్పత్తులను అమ్మగలిగింది అన్నమాట.
The firm has an annual turn-over of Rs.85 million.
They made of profit of Rs.10 crore on a turn-over of Rs.100 crore.
సాంకేతిక రంగాలలో ఈ compound nouns బాగానే వాడతారు.

ఒక ప్రాజెక్ట్‌లో విజయం సాధించడానికై మనం పెట్టే కాలము, విజ్ఞానం, ఆలోచనలు మొదలైన వాటన్నిటిని input. ఆ ప్రాజెక్టు యొక్క ఫలితం లేదా ఉత్పత్తులను output అంటారు.

What the computer produces depends on the quality of the input.

Output has increased thanks to new technology. అన్నట్లు, స్కూలుగాని, కాలేజీ గాని మధ్యలో మానివేసే వారిని dropouts అంటారు.

ప్రస్తుతం మనం ఉన్నది అణుయుగంలో, అణు విస్ఫోటనం తరువాత, గాలిలో ఉండిపోయిన ప్రమాదకరమైన రేడియో ధార్మిక రేణువులనే fall-out అంటారు.

It will be a long time before the consequences of fall-out from Chernobyl are no longer felt.

మనకు కావలసిన matter టైప్ చేసుకొని, కంప్యూటర్‌లో కాపీ తీసుకోవచ్చు. దానినే print out అంటారు.

I can easily get you a print out of the latest figures.

ఏదైనా సాధించడంలో కన్పించే పురోగతినే break through అంటారు.

A break through has been made in AIDS research.

ఇలాంటివి నిత్యజీవితంలో మరెన్నో compound nouns వాడుకలో ఉన్నాయి. ఏదైన ఒక పద్ధతి అవలంభించడం వలన కలిగే సమస్యలు లేదా నష్టాలను drawbacks అంటారు.

There are drawbacks are well as advantages to every situation.

మనం ఏదైనా కార్యక్రమం చేస్తుంటే దానిపై సలహాలు, కామెంట్స్ ఎంతో అవసరం. వాటినే feedback అంటారు.

T.V. companies always welcome feedback from viewers.

రోడ్డు ప్రక్కన, వాహనాలు కొద్దిసేపు నిలుపడానికి ఉండే ఖాళీ స్థలాన్ని lay-by అంటారు. అలాగే నగరానికి బయట నుండి పోయే రోడ్డును by-pass అంటారని మనకందరకు తెలుసు.

We parked in a lay-by on the by-pass.

85

# Different types of expressions - 1

సాధారణంగా పేర్లు తెలియజేసే వాటిని Nouns అని, పనిచేయడాన్ని verb అని వ్యవహరిస్తుంటాము. నిజానికి finish అనే పదానికి పూర్తిచేయడమనే అర్థంలో క్రియగా వాడుతుంటారు.

The play finished at 10.30 p.m.

He hasn't finished speaking.

కాని మనం పైన టైటిల్‌లో చెప్పుకొన్న వాక్యంలో finish అనే పదం వేరే రకంగా ఉపయోగించబడింది. ఏదైనా ఆటను అతి తక్కువ margin లో పూర్తిచేసి గెలవడాన్ని close finish అంటారు. అలాగే మరో వాక్యం చూద్దాం.

దీనర్థం 'అంతం కొరకు పోరాడు' అని. ఈ సందర్భాలలో finish అనే క్రియా పదం ఇక్కడ noun వలె ఉపయోగ పడుతుందన్న మాట.

అలాగే, ఏదైనా కథ, పూర్తిగా అసత్యమని తోచిందనుకోండి. ఇలా చెప్పాలి.

The story was a lie from start to finish.

అదే విధంగా bend అంటే వంగడం లేదా వంచడం అని అర్థం. కాని ఏదైనా రోడ్, ఎక్కడన్నా వంపు తిరిగి ఉన్నదనుకోండి ఆ వంపును bend అనే అంటారు.

There is a sharp bend in the road, near the post office.

ఇక పోతే, bite అంటే కొరకడం లేదా కోరడం అనే అర్థంలోనే వ్యవహరిస్తాం కదా?

'మీ కుక్క కరుస్తుందా?' అది అడగాలంటే.

"Does your dog bite"? అని అంటాం.

కాని, ఈ ప్రయోగం చూడండి.

She took a couple of bites of the sandwich.

ఆమె కొద్దిపాటి సాన్‌విచ్ తీసుకొంది.

He didn't eat a bit of his dinner.

వాడు ఒక్క ముద్ద ముట్టుకోలేదు / తినలేదు.

అలాగే, పాము కాటు ప్రాణాపాయం కదా.

The bite of snake is generally fatal.

ఇక cut అనగానే, తెగడం అని అందరకు తెలుసు.
She cut her finger on a piece of glass.
Workmen cut a hole in the pipe.
అలాగే, అతని ముంజేయిపై తెగిన గాయం నుండి రక్తం కారుతోంది.
Blood poured from the deep cut on his arm.
Evey little cut helps to cut a tree down.
ప్రతి చిన్న దెబ్బ చెట్టును పడగొట్టడానికి ఉపయోగపడుతుంది.
ఇక drink అనే పదం చూద్దాం.
వాతావరణం వేడిగా ఉంటే, ఎవరైనా నీరు ఎక్కువగా త్రాగాలి.
In hot weather, one should drink plenty of water.
ఆమె కాఫీ త్రాగదు. She doesn't drink coffee.
ఈ రెండు వాక్యాలలో ఈ పదం క్రియగానే ఉపయోగ పడుతుంది.
కాని cool drinks అంటే ఎవరైనా ఇష్టపడతారు.
Can I have a drink?
అలాగే వాహనాలను వేగంగా నడపవద్దని చెప్పే Don't drive so fast అనే బోర్డులు ఎల్లెడలా కన్పిస్తాయి.
ఇలా verb గా ఉపయోగించబడే drive అనే పదాన్ని 'కారులో ప్రయాణం' అనే noun గా ఎంతో బాగా వాడతారు. (కారులో షికారు).
Let's go for a drive. It was a drive through the mountains.
Will she go out for a drive?
ఒకోసారి పుస్తకాలు క్రింద పడి పోతుంటాయి.
Several of the books had fallen on the floor.
అలాగే రోమన్ సామ్రాజ్య పతనం తరువాత, ఎన్నో మార్పు లొచ్చాయి.
Many changes took place, after the fall of the Roman Empire.
దేశంలో విలువలు పడిపోతుంటే ఎంత బాధగా ఉంటుంది?
షేక్స్పియర్ తననాటకంలో ఇలా అంటాడు.
What a fall was there my country men?
అదే విధంగా, పిల్లలకు ఆహారం పెట్టడాన్ని feed అంటారు.
The baby can't feed itself, yet.
They have a large family to feed.
అలాగే, తినే ఆహారాన్ని కూడా feed అనేవ్యవహరిస్తారు.
గుర్రాలకు దానా లేదు.
There is no feed for the horses.

శ్రమపడి వచ్చిన వారికి ముందు స్నానం, తరువాత మంచి భోజనం కావాలి.
They needed a bath and a good feed.
He was given two biscuits at one feed.
ఆమెకళ్ళు అశ్రువులతో నిండిపోయాయి.
Her eyes suddenly filled with tears.
స్కూలులో అన్ని ఖాళీలు నిండిపోయాయి.
The school is filled to capacity.
అయితే ఆ పార్టీలో వారు తినగల్గినంత, త్రాగగల్గినంత.
They have had their fill in the party.
ఏదైనా fix చేయడం మనం చూస్తూ వుంటాం.
They fixed the rent at Rs.5,000/- a month.
కాని, ఏదైనా ఇబ్బందికరమైన పరిస్థితిలో ఇరుక్కొంటే?
He is in a fix.
ఎవరైనా, ఏదైనా వస్తువును పట్టుకోవడం సహజం.
She was holding a large box.
కాని, ఎవరిపైనన్నా వుండే పట్టునో, లేక ప్రభావాన్నో hold అనే అంటారు.
The law has another hold on him.
What she knew about his past, gave her a hold on him.
He struggled to get a hold of his anger.
అలాగే, ఆమెకు ఎంతో మందిని గూర్చిన సమాచారం తెలుసునని చెప్పడానికి.
She is in the know అంటారు. వాడు రాజీనామా చేస్తున్నాడు. నాకు తెల్సిన వారు చెప్పారు. Somebody in the know, told me, he is going to resign.
ఇక lead విషయానికొస్తే నడపడం, దారి తీయడం అని అర్థం.
The teacher led the children out into the grounds.
కాని, నాయకత్వాన్ని కూడా lead అనే అంటారు.
Nehru took the lead and the whole country followed him.
రెండవ రౌండ్‌లో లీలాకృష్ణ ముందుంది. Leela Krishna took the lead in the second round. అలాగే lift అనగానే పైకి ఎత్తడం అని స్ఫూరిస్తుంది.
She lifted the lid of the box and peered in.
కాని, వాహనంపై వెళ్ళే వాళ్ళని lift ఇవ్వమని అడుగుతాం.
He gave us a lift in his car. Purchase అంటే కొనడమే కాదు. కొన్న వస్తువు కూడా. "We made our purchase and left.
ఒక కొట్టువాడిచ్చే ఈ హామీ చూడండి.
If you are not satisfied with your purchase, we will give a full refund.

86

# Different types of expressions - 2

**The crowd yelled encouragement at the players.**

ఆడేవాళ్ళను ప్రోత్సహిస్తూ జనాలు అరవడం ప్రారంభించారు.

ఎవరైనా కోపం వచ్చినా, బాధ కల్గినా లేక పట్టరాని ఆనందంతో కూడా అరుస్తారు.

He yelled at the other driver.

She yelled out in pain.

They yelled with excitement.

అయితే, విశేషమేమిటంటే, తోడేళ్ళు అరవడాన్ని కూడా yell అనే అంటారు.

Wolves yell.

నిజానికి, చాలా జంతువులకు ప్రత్యేకమైన అరుపులు ఉన్నాయి. అవి చేసే వేర్వేరు శబ్దాలకు ప్రత్యేకమైన పదాలున్నాయి. ఇంతకీ చెప్పొచ్చేదేమంటే, ఆ ప్రత్యేక పదాలను మనుష్యులకు కూడా వర్తిస్తారు.

కప్పలు బెకబెకలాడడం వింటుంటాం కదా!

The frogs croaked in the pond.

అలాగే కాకిలాగే ఉండే Raven పక్షి అరుపును కూడా ఇలాగే అంటారు.

Ravens croak.

అయితే, కొద్దిమంది మాట్లాడడం కూడా ఇలాగే ఉంటుంది. ఒకోసారి గొంతు బాగా లేకపోయినా కూడా, మాట ఇలాగే ఉంటుంది.

He had a sore throat and could only croak.

ఒకో సమయంలో ఎంతకీ గొంతు పెగలదు.

He managed to croak a greeting.

భయపడినప్పుడు, కొద్దిమంది ఎంత వేగంగా మాట్లాడుతారంటే, ఎదుటి వాడికి దానిని అర్థం చేసుకోవడం బ్రహ్మ ప్రళయ మౌతుంది. దీనినే gibber అంటారు.

నిజానికి ఈ రకమైన శబ్దాలు చేసేవి కొన్ని రకాల కోతులు.

Apes gibber.

Hari was afraid. He was a gibbering wreck.

అన్నట్టు గాడిద ఓండ్ర పెట్టడం తెలుసుకదా!
Donkey brays.
కొద్దిమంది మనుష్యులు మాట్లాడడం కాని, నవ్వడం కాని ఎంత కర్ణకఠోరంగా ఉంటుందంటే, ప్రతి ఒక్కరు వారిని తప్పించుకు తిరుగుతారు.
He brayed with laughter.
Subba Rao has a braying voice.
ఇక మరో రకమైన శబ్దం విషయానికొస్తే, కుక్కలు మొరిగే ముందు, కోపంగా గురగురమంటూ, గొంతులో నుండే శబ్దాలు చేస్తాయి. దీనినే growling అంటారు. ఎలుగుబంట్లు కూడా ఇలానే అంటాయి.
The bear growled, when we get to close to its cage.
ఆవేశంలో కొద్దిమంది ఇలానే శబ్దం చేస్తారు.
"Who are you?" he growled at the stranger.
ఒకోసారి వ్యంగ్యంగా, లో గొంతుకతో ఎదురు సమాధానం ఇస్తారు కొద్ది మంది.
She growled a sarcastic reply.
అన్నట్లు అంబోతులు రంకె వేయడం తెలుసుగదా.
The bull bellowed in the pasture.
ఎవరైనా కోపంగా, బిగ్గరగా అరవడాన్ని bellow అంటారు.
The angry man bellowed at the boys, who had broken his window.
ఒకోసారి ఏనుగులు ఎలాంటి శబ్దం చేస్తాయంటే, మంచి వేగంగా వెళ్ళే వాహనాన్ని సడెన్‌గా బ్రేక్ వేస్తే వచ్చే కీచు శబ్దం అన్నమాట. దానినే squeal అంటారు. అన్నట్లు పందులు కూడా ఇలానే అరుస్తాయి.
The pigs were squealing.
The car squealed to a halt.
There was a squeal of brakes, as the speeding car came to a stop.
పిల్లలు గెంతుతూ ఇలానే అరుస్తారు.
Children were running, squealing with excitement.
Anitha squealed with delight, when she saw all her presents.
మన ఇళ్ళల్లో తిరుగాడే పిల్లిపిల్లలు 'మ్యావ్, మ్యావ్' అంటూ అరవడం మనం చూస్తూనే వుంటాము.
The kitten mewed pitifully.
అయితే, పిల్లులు సంతోషంగా వున్నప్పుడు, సౌకర్యవంతంగా వున్నప్పుడు అది చేసే సన్నని, కీచు కీచు శబ్దాన్ని purr అంటారు.
The cat purred, when I petted it.

అయితే, కొద్ది మంది సంతోషంతో తలమున్కలైనప్పుడు చేసే శబ్దాలు ఇలాగే ఉంటాయి.
He was purring with satisfaction.
అలాగే మేకలు, గొర్రెల యొక్క అరుపునే bleat అంటారు. The lamb gave a faint bleat.
కొద్ది మంది బాగా బలహీనంగా ఉన్నా, దేని గురించైనా ఫిర్యాదు చేసేటప్పుడన్నా, ఇలాంటి గొంతుకతోనే మాట్లాడతారు.
"But I have only just got here" he bleated feebly.
పాము బుసకొడుతుంది కదా!
The frightened snake hissed at them.
ఒకోసారి మన అసంతృప్తిని, అనంగీకారాన్ని ఇలాగే తెలియ జేస్తాము.
The fans hissed, when the umpire called a strike.
He hissed at them to be quiet.
ఇక సింహగర్జన గురించి వేరే చెప్పాలా!
We heard the lion roar.
అయితే బిగ్గరగా ఎవరైనా అరచినా, నవ్వినా ఇలాగే వుంటుంది.
The crowd roared.
The fans roared out their approval.
Everyone at the party roared at his jakes.
మరి ఇప్పుడు పక్షుల గురించి చూద్దామా!
వీటి కిచ, కిచ శబ్దాలు వినసొంపుగా వుంటాయి.
We heard the chirp of a cricket.
ఉల్లాసంగా, ఉత్సాహంగా మాట్లాడడాన్ని కూడా Chirp అనే అంటారు.
ఇక, పక్షుల కిలకిలా రావాల గూర్చి చెప్పేదేముంది.
We heard the twitter of birds in the trees outside our window.
పెద్ద ప్రాముఖ్యత లేని విషయాన్ని కూడా కొద్దిమంది త్వరత్వరగా, ఎంతో ఉద్వేగంతో చెప్తారు. ఇలా మాట్లాడడాన్ని twitter అంటారు.
Everyone was in a twitter on the last day of school before summer vacation.

87

# Different types of expressions - 3

ప్రతాప్‌రెడ్డి దంపతులు బజారుకు వెళ్ళే హడావుడిలో వున్నారు. అయితే వారి పాపను గౌరికి అప్పజెప్పి వెళ్ళాలని ఆమెకోసం చూస్తున్నారు. ఇంతలో గౌరి రావడం, పాపను ఆమెకిచ్చి, వారు బజారుకు వెళ్ళడం జరిగిపోయింది.
ఇలా తల్లీతండ్రి బయటకు వెళ్ళిపోతే, వారు లేని సమయంలో వారిపిల్లలను సాకడాన్నే baby-sit అంటారు.
Gouri regularly baby-sits for them.
My older sister baby-sits forthe neighbours on Friday nights.
Raju is baby-sitting the neighbour's children.
Take the baby along, if you can't find anyone to baby-sit.
ఇక వ్యాకరణాంశాల విషయానికొస్తే come, go మొదలైన క్రియలన్నీ ఒకే పదం మాత్రమే కలిగి ఉంటాయి. అయితే కొన్ని క్రియలు రెండు లేక మూడు పదాలతో వుంటాయి. వీటినే compound verbs అని అంటారు. రెండు పదాలున్న ఈ క్రియలలో present participle అయిన ing కాని, లేక మిగిలిన tenses యొక్క రూపాలు గాని, రెండవ పదానికే వర్తిస్తాయి.
ఇటువంటి compound verbs కొన్నిటిని గూర్చి, కాస్త ముచ్చటించుకొందాం. మోహన్ స్నేహితులతో కలిసి జీప్‌లో షికారుకు వెళ్ళాడు. అడవిలో కొద్ది దూరం వెళ్ళగానే అటు నుండి పోయే మార్గం కన్పించకపోవడంతో వాళ్ళు ఆ జీపును వెనక్కు తిప్పారు. అలా వెళ్ళిన దారిలోనే తిరిగి వెనక్కి మళ్ళడాన్ని back-track అంటారు.
The path suddenly disappeared and they had to back-track.
అలాగే కొద్ది మంది తేలికగా మాట మార్చేస్తుంటారు. తాము తీసుకొన్ని నిర్ణయాలు గాని, చెప్పిన మాటలు గాని వెనక్కి తీసుకొంటారు. ఇలా మార్చివేయడాన్నే back-pedal అంటారు. కొత్త పన్నులు వేయాలనే ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొనేలా చేసింది ప్రజా నిరసన వెల్లువ.
The protests have forced the government to back-pedal on plans to introduce a new tax.

పట్టణానికి బయలుదేరిన సుందరం, ఆ రోజు బస్సుల బంద్ అని తెలిసి హతాశు డయ్యాడు. చివరకు ఆ దారిన వెళ్తున్న కారును ఆపి, వారిని బ్రతిమాలి, దారిలోనే తన గమ్యం చేరుకొన్నాడు. ఇలా రోడ్డుపై నిలబడి, వెళ్తున్న కారులో lift అడిగి ఉచితంగా ప్రయాణించడాన్ని hitch-hike అంటారు.

Ravi and Somu hitch-hiked into town.

It is not wise to hitch-hike on your own.

చాలా మంది అధికారంలో ఉన్న వారికి అడుగులకు మడుగు లొత్తుతుంటారు. వారు ఏం చెప్తే అదే సరైనదంటూ, వారి కోసం ఏమైనా చేస్తామంటారు. దీనినే kow-tow అంటారు. భరత్‌కు ఇటువంటివంటే అసలిష్టం వుండదు.

Bharath resents having to kow-tow-to anyone or anything.

భాస్కర్‌కు ఒక చిత్రమైన అలవాటుంది. ఫోన్ బాక్సులలో ఎవరైనా మాట్లాడుతున్నా, అద్దాల వెనుక ఎవరేమైనా అనుకొంటున్నా, ఇట్టే చెప్పేస్తాడు. నిజానికి వారు మాట్లాడేదేమి విన్పించదు అతనికి. కాని ఆ పెదవుల కదలికలను బట్టి, మాట్లాడేదాన్ని పసిగట్టగలడు. దీనినే Lip-read అంటారు.

Bhaskar had learned to lip-read.

రేడియోలో గాని, టి.వి.లోగాని పాట వస్తే చాలు స్వేత ఇక మన మనిషి కాదు. పైకి పాడకపోయినా కూడా ఆ పాటకు అనుగుణంగా పెదవులు కదుపుతూ వుంటుంది. దీనినే lip-sync అంటారు.

Swetha lip-synced to a film song.

కృష్ణమూర్తిని ఎవరూ నమ్మరు. వాడు ప్రతిదీ చాలా నిజాయితీగా, సిన్సియర్‌గా ఉన్నట్లు చెప్తాడు. కాని అదంతా నటనేనని వారికి అర్థమైంది. ఇలాపైకి ఒకలా, లోన మరోలా ఉండడాన్నే play-act అంటారు.

ఇటువంటి వారిని చూసిన తరువాత, ఒకోసారి నిజాయితీగా ఉన్న వారిని కూడా నమ్మలేరు.

He thought she was play-acting but infact she had really hurt herself.

బాగా సాఫీగా ఉన్న రోడ్డుపై చక్రాలున్న బూట్లు వేసుకొని, జారుతూ పోవడం అంటే పిల్లలకు ఎంతో సరదా. ఇలా వెళ్ళడాన్నే roller-skate అంటారు.

If you keep to the rules you may roller-skate.

రాజుకు ఏ పని చెప్పినా, అది సరిగ్గా పూర్తిచేయడు. ఎంతసేపూ వాయిదాలు వేస్తుంటాడు. రెండురోజుల్లో చేయాల్సిన పని, పది రోజులు పట్టినా పట్టొచ్చు. ఇలా నాన్చుడు చేస్తూ పనులు వాయిదావేయడం,నిర్ణయాలు తీసుకోవడానికి ఎక్కువ సమయం తీసుకోవడాన్నే shilly-shally అంటారు.

Stop shilly-shallying and make up your mind.

వినోదాలలో ఎన్నో రకాలు. శీతల దేశాలలో మంచుపై కాలి బూటుకు ఇనుపబద్దను తగిలించుకొని జారడాన్ని ice-skate. అంటారు.

They like ice-skating.

కొద్దిమందైతే, నీళ్ళలో ఏదో చిన్నదానిపై నిలబడి కదులుతున్న బోట్‌కున్న తాడును పట్టుకొని నీటిపై జారుతూ ఆనందిస్తుంటారు. దానిని Water-ski అంటారు.

ఇవన్నీ ఇలా వుంటే, కీబోర్డు చూడకుండా టైప్ చేయడాన్నే tough-type అంటారు.

ఇకపోతే, రాము స్నేహితులతో కలసి ఎప్పుడూ బజార్లు తిరుగుతూ షాపుల్లోను, షోరూముల్లోనూ పెట్టిన వాటిని చూస్తూ వెళుతుంటారు. ఇలా కొనడం చేయకుండా ఊరకే అల్మైరాల్లోవి చూస్తూ తిరగడాన్ని window-shop అంటారు.

They want to go window-shopping.

**88**

# Gerunds

**Walking is good for you**

నాజూకుగా ఉండడానికి గాని, ఆరోగ్యంగా ఉండడానికి గాని ఏ డాక్టరైనా ఇచ్చే సలహా నడక మంచిదనే. ఇలా మనం నిత్యమూ చేసే కొన్ని పనులలోని మంచి చెడులను గూర్చి, వాటి వలన వచ్చే లాభనష్టాల గూర్చి ఎన్నో చెప్తుంటారు.

Dancing is a good physical exercise.
Smoking is injurious to health.
Drinking is bad for health.
Walking in the sun is harmful.
Bathing in the sea is adventurous.
Riding is an exercise.

ఇక, ఈ వాక్యాలలో వ్యాకరణాంశాలను పరిశీలిస్తే, ప్రతి వాక్యానికి subject (కర్త)గా వ్యవహరించే ప్రతి పదం కూడా, ఒక Verb నకు ing చేర్పుగా ఏర్పడినదే. ఇలా ఏర్పడిన వాటినే Gerunds లేక verbal Nouns అని కూడా వ్యవహరిస్తారు. ఈ gerunds ఎన్ని రకాలోమనమిప్పుడు ముచ్చటించుకొందాం.

పైన చెప్పుకొన్న అన్ని వాక్యాలలోనూ ఈ gerunds కర్త స్థానంలోనే వున్నాయి. అంటే అవి వాక్యానికి subject గా వ్యవహరిస్తున్నాయన్నమాట. ఇటువంటివే మరికొన్నిటి గూర్చి తెలుసుకొందాం.

ఒక్కొక్కరికి చేపలు పట్టడం హాబీ.
Fishing is his favourite hobby.
ఏది ఏమైనా దొంగతనం నేరమే.
Stealing is a crime.
ఇతరులకు సాయం చేయడమనేది చాలా మంచి అలవాటు.
Helping others is a good habit.

పొదుపు కూడా ఒక ఆదాయం లాంటిదే
Sparing is a great revenue.
మనకు నిద్రకూడా అవసరమే.
Sleeping is necessary for life.
ఇలాగే కొన్ని పనులు చేయడం తేలిక. మరికొన్ని కష్టం. కొన్ని పనుల వలన ఉపయోగముంటుంది మరికొన్ని చేయడం తెలివి తక్కువ.
Learning Telugu is easy.
Learning Music is difficult.
Reading books is useful.
Wasting money is foolish.
క్రికెట్ ఆడడం ఎంతో ఉత్కంఠగా ఉంటుంది TV అయితే అందరికీ ఎంత ఆసక్తిగా ఉంటుందో!
Playing cricket is exciting.
Watching T.V is interesting.
ఇకపోతే, మరికొన్ని వాక్యాలలో ఈ Gerunds object (కర్మ)గా వ్యవహరిస్తాయి
ప్రతివారు కూడా కొన్ని పనులు చేయడానికి సుముఖత చూపుతారు. మరికొన్ని పనులు చేయడమంటే చెప్పలేనంత ఇష్టం
Some people enjoy spending money.
Sunil enjoys playing cricket.
Balu likes flying kites.
My sister loves eating sweets.
Yashwanth likes reading novels.
Jhonsy s hobby is inventing computer games.
కొద్దిమందికి ప్రమాదకరమైన పనులు చేయడమంటే ఇష్టం. మరికొద్దిమందికి కొన్ని పనులంటే ఎంత అసహనమో.
Some people like doıng dangerous things.
Mani hates washing dishes.
ఇటువంటివే మరికొన్ని వాక్యాలను చూద్దాం.
సునీత పుస్తకం చదవడం పూర్తి చేసింది.
Sunitha finished reading the book.
సరీష్ ఎక్సర్‌సైజ్‌లు చేయడం ప్రారంభించాడు.

Sarish finished doing exercises.

సీత బట్టలు సర్దడం మొదలు పెట్టింది.

Seetha began packing their clothes.

నారాయణ సిగరెట్లు త్రాగడం మానివేసాడు.

Narayana stopped smoking cigarettes.

మరో రకమైన వాక్యం చూడండి.

అమ్మకు చేపలు వండడం బాగా వచ్చు.

My mother is good at cooking fish.

ఈ వాక్యంలో cooking అనేది gerund. అయితే ఇది వాక్యంలో of అనే preposition తరువాత ఉపయోగించబడింది. ఇలా gerund ఒక విభక్తి ప్రత్యయ సమూహం తరువాత రావడం 3వ రకం.

కమలమ్మకు గాస్ స్టౌ వాడడం అంటే తగని భయం.

Kamalamma is afraid of using gas stoves.

నీరజ బట్టలు ఉతకడంతో అలసిపోతుంది.

Neeraja is tired of washing clothes.

డబ్బు ఖర్చు చూసి రమణకు ఆందోళన ఎక్కువ.

Ramana is worried about spending money.

బేబికి స్వీట్స్ తినడం అంటేచెప్పరానంత ఇష్టం.

Baby is fond of eating sweets.

ఏమైనా తప్పు విషయం చెప్పాలంటే సరిత నెర్వస్ అవుతుంది.

Saritha is nervous of saying wrong things.

చెట్లు నరకడానికి నేనసలు ఒప్పుకోను.

I don't agree with cutting down trees.

సౌందర్యకు ప్రైజ్ రావడంతో అందరూ అభినందించారు.

All congratulated Soundarya on getting the prize.

గిరిజ కోసం వేచి యుండడంతోనే శ్రీధర్ అలసిపోయాడు.

Sridhar was tired of waiting for Girija.

మోహిని స్కూలుకు ఆలస్యంగా రావడంతో ఫైను వేసారు.

Mohini was fined for coming late.

Tirumala Rao is clever at teaching Geometrey

Ganesh is proud of having fought a good fight.

He was delighted at having found his son.

The boy was ashamed of having been beaten in the class.

నిత్య జీవితంలో వీటి వాడకం గూర్చి చూద్దాం ఇలా.

"కాస్త జరుగుతారా" అని మర్యాదగా అడగడం

Would you mind moving a little?

సాయంత్రం నీవు వస్తే బావుంటుంది.

How about coming round this evening?

చూడడం కన్నా ప్రత్యక్షసాక్ష్యం మరేముంటుంది?

Seeing is believing.

* * *

## ఇతర రచనలు

- మన ఇంగ్లీషు
- కంప్యూటర్ మావయ్య కథలు
- పదాలతో పదనిసలు
- పదాల వెనుక కథలు

SceESS$7$357

సుందరయ్య గ్రంథాలయ సంస్థ
ACC No. 118701
హైదరాబాద్ - 500032

Ellipses అంటే ఏమిటి?
Partives అని వేటినంటారు?
Ing - Nouns వాడకం ఎలా?
one - way traffic, grey - haired people మొదలైన పద సమూహాల వ్యాకరణ విశేషాలేమిటి?
Informal English వాడుకలో మెళకువలేమిటి?
ఇలాంటివే మరెన్నో విశేషాలను వివరించే ప్రాక్టికల్ ఇంగ్లీష్ వ్యక్తి జీవితంలో గ్రామర్‌ను మరోకోణంలో ఆవిష్కరించటానికి చేసిన చిరు ప్రయత్నమే ఇది.
(ఆంధ్రభూమి దినపత్రికలో 2సం॥లు ధారావాహికగా నడచిన శీర్షిక.)

## దిలీప్ కుమార్



ఏలూరు వాస్తవ్యులైన Rtn దుంగా దిలీప్‌కుమార్, కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల శాఖకు చెందిన జవహర్ నవోదయ విద్యాలయాలలో వైస్ ప్రిన్సిపాల్‌గా పని చేసి 2009లో పదవీ విరమణ తరువాత, ఏలూరు, ది ఇండో - ఇంగ్లీషు స్కూలు నందు 2015 వరకు ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం ఏలూరు, శ్రీ వెంకటేశ్వర కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్‌లో ఫిలాసఫీ లెక్చరర్‌గా కొనసాగుతున్నారు.

ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి, విశాలాంధ్ర, వార్త దినపత్రికలలో, ఇంగ్లీషు, సైన్స్ మరియు విద్య తదితర అంశాలపై వీరి వ్యాసాలు ప్రచురితమవడమే కాకుండా, AIR విజయవాడ, పోర్ట్‌బ్లయర్ కేంద్రాల నుండి వీరి ప్రసంగాలు, నాటికలు కూడా ప్రసారమయ్యాయి.

ప్రజాశక్తి బుక్‌హౌస్
PSBH